సంపుటము VII
నెం. 3

22 సెప్టెంబరు 1992
మంగళవారము,
(శక సం॥ 1914,
భాద్రం – 31)

## విషయ సూచిక


| | | | పేజీ నెం. |
|---|---|---|---|
| 1. | వివరణ నిమిత్తం కోరిన అంశం: 19-9-1992 తేదీ టేపుల్లోని అసభ్య పదజాలము గురించి. | .. | 92 |
| 2. | సభా కార్యక్రమము. | .. | 114 |
| 3. | ముఖ్యమంత్రి తరఫున వైద్య ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన – ఆర్మూరు తాలూకాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద మునిగిపోయిన భూముల గురించి. | .. | 123 |
| 4. | ప్రకటన: | .. | 124 |
| 5. | సభా కార్యక్రమము. | .. | 124 |
| 6. | వివరణ నిమిత్తం కోరిన అంశం: — రాష్ట్రంలో ప్రైయివేటు వైద్య, దంతవైద్య కళాశాలల మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్ మెంట్ మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన. | .. | 128 |
| 7. | అనుబంధము | .. | 215 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1992.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఏడవ సమావేశము : ఇరవైమూడవ రోజు)

---

మంగళవారం, 22 సెప్టెంబరు, 1992.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

**వివరణ నిమిత్తం కోరిన అంశం:**

**— 19-9-1992 తేదీ టేప్పులోని అసభ్య పదజాలము గురించి**

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం. 6593.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందుపూర్):- అధ్యక్షా, నేను లేని సందర్భములో ఈ సభలో ఏదో నేను పరుషముగా మాట్లాడినట్లు కొందరు శాసనసభ్యులు గౌరవనీయురాలైనటువంటి ఒక సోదరి కూడా అనుకుందని నాకు తెలియవచ్చింది. కాబట్టి, దాని విషయములో చెప్పడం నా ధర్మముగా మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ సభకు, అధ్యక్షా, తెలుగుభాష పదాలు ఉన్నాయి, సందర్భాన్ని బట్టి మనము అర్థం తీసుకోవాలె కాని మనం ఇష్టం వచ్చినట్లుగా ప్రతీది కూడా దూషణ క్రింద తీసుకోకూడదని తమకు సవినయంగా మనవి చేస్తున్నాను. అనాడు ప్రత్యేకంగా....

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, టేపు చూసే ఉంటారు. సోదరీమణి చెప్పిన దాని మీద నేను చెప్పినట్లుగా కాదు. అక్కడి నుంచి కొంతమంది గౌరవనీయ శాసనసభ్యులు లేచి 'తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మీరు ఎందుకు రాజీనామా చేయలేదు' ఇది ఎందుకు చేశారు అంటే ప్రజాస్వామికంగా చేసినది కాదు కాబట్టి నేను తెలుగు సామెతను మాత్రం కోట్ చేశాను ఒక భాగాన్ని...

(కొందరు అధికార పార్టీ గౌరవ సభ్యులు 'ఆహా' అన్నారు)

శ్రీ ఎన్.టి. రామారావు:- చెప్పమంటే, అయ్యా.....

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- వీరిద్దరు ఎందుకు లేస్తారు మంత్రులు. చెప్పేది పూర్తిగా వినమనండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- సామెతలో కొంత భాగాన్ని చెప్పాను. మళ్ళీ చెప్ప వచ్చును కాని ఒకటి అశ్లీలము అనుకున్న తరువాత అది మాత్రం తిరిగి చెప్పను. అది కనుక ఎవరికైనా బాధ కలిగించినట్లయితే, కష్టం కలిగించినట్లయితే నా విచారాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను. ఇదే సందర్భముగా - I am again pressing for Adjournment Motion. మరి ప్రజలకు అప్రజాస్వామికంగా ప్రవర్తించి, మరి ఈ దుర్విధానముతో ఈనాడు ప్రజల కళ్ళు రుద్దడానికి సాహసించిన ఈ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రిగా కొన సాగడానికి వీలులేదు. మరి ఆరోగ్యశాఖ మంత్రి నేను కామాముట్టుకోలేదు, ఫుల్‌స్టాప్ ముట్టుకోలేదు అని రికార్డు టేంపర్ చేసినందుకు ఆరోగ్యశాఖ మంత్రి కూడా అధికారములో కొనసాగడానికి లేదు. కాబట్టి వీరిద్దరిని కూడా ఇమ్మీడియేడ్‌గా అర్హత పోగొట్టుకున్న వారిని - I am again pressing for the Adjournment Motion.

(Interruptions)

Mr. Speaker:- The House is not in order. My duty is now, to bring the House in order but one can think, that it pains me, and yesterday also it pained me. One time, everybody is trying to speak. If you continue like this - I don't bother and within no time, I will go out. Let me tell that --

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, మీరు.....

మిస్టర్ స్పీకర్:- కోఆపరేషన్ లేకుండా - ఎక్కడి కోఆపరేషన్? కూర్చోమంటే అక్కడ నలుగురు, ఇక్కడ నలుగురు లేచి నిలుచుంటే.......

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఉభయ పక్షాలను కూర్చోమని మీరు సలహా ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- నేను అందరిని కూర్చోమనే సలహా ఇస్తున్నాను. మీరు జరిగిన దానికి, టేపు చిన్నదానికి పొరపాటు, నిరసన తెలిపి ఉంటే, మీగతా అన్నీ అడ్జర్నమెంటు అంటే వారు లేస్తూ ఉంటారు, వీరు లేస్తూ ఉంటారు.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా......

న్యాయశాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- సామెత చెప్పాను అంటున్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– రాజకుమారిగారు, నేను మాట్లాడకేపోతిని. ఈ హడావిడి ఎందుకు క్వశ్చన్ అవర్ నడిచేది లేదని అందరికి తెలిసాక ఇంక ఎందుకు మనము?

చక్కెర, వాణిజ్య, ఎగుమతుల ప్రోత్సాహం శాఖామంత్రి (శ్రీ మహమ్మద్ జానీ):– క్వశ్చన్స్ అవసరం అన్నది సమస్య కాదు.

మిస్టర్ స్పీకర్:– మీరు ఎందుకు లేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎవరో ఒకరి వేరే రానివ్వండి...

శ్రీ మహమ్మద్ జానీ:– నిన్న ఈ సభలో జరిగిన తరువాత – మా సబ్మిషన్, ఆ టేపులో ఏమి ఉందో ఈ సభకు తెలియాలి.

మిస్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి, మంత్రివర్యా కూర్చోండి, ఛీఫ్‌విప్‌గారు కూర్చోండి. నేను మిమ్మలను కూర్చోమన్నాను, ఒక్క నిముషం కూర్చోండి. ఇప్పుడు నేను చెప్పేదానికి మీరు అడ్డుపడితే ఎట్లా? అడ్డుపడకూడదని ఎవరికి చెప్పాలి ఇంక? మంత్రివర్యులకు, నేను మాట్లాడంగా అధ్యక్షా, అని మాట్లాడితే ఇక నేను ఏమి మాట్లాడ తాను. నేను ఎవరినీ ఎలా చేయలేదు. చేసే వాళ్లను చేస్తాను. మీరు, వారు మాట్లాడడం తప్ప ఇంక ఏమీ లేదు కదా ఈ వేళ. నేను ఎలా చేస్తాను. I am going to adjourn.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జానీ:– ఈ సభలో....

మిస్టర్ స్పీకర్:– నేను మాట్లాడుతున్నాను అన్నాను – Neither the Leader of the Opposition nor in this side (Treasury Benches side) నేను మాట్లాడుతున్నప్పుడు మీరు మినిమమ్ ఫాలో చేయక – మీరు చెప్పిన దానిలో నేను అన్నారు, మీరు విచారము వ్యక్తం చేస్తాను, క్షమాపణ చెపుతాను అని జరిగింది మాత్రము వాస్తవముగా వచ్చిన పదజాలం అపోజిషన్ లీడర్స్ అంతా విన్నారు.

కార్మికశాఖా మంత్రి (శ్రీ పి. జనార్ధనరెడ్డి):– ఆయనకు వినసియ్యండి.

మిస్టర్ స్పీకర్:– మీరు చెపితే నేను ఊరుకుంటాను.

శ్రీ కె. వీరారెడ్డి:– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– నేను ఇస్తాను కూర్చోండి. Please take your seats I said. అందరికి ఇస్తాను అన్నాక మీకు ఓపిక లేకుంటే మీరు ఏమి రూల్స్, నార్మ్స్ చెపు తారు? చెప్పే దానిలో విచారం, క్షమాపణ ఉందని మేము అనుకొని మీకు ఎలా చేస్తాము. అందులో ఆడ్జర్నమెంటు అని వచ్చే అవసరం లేకుండా చెప్పి సాఫీగా నడుస్తుంది ఇంక

ఇప్పటికైనా - మీరు ఏమి అడుగుతారు, వారు ఏమి అడుగుతారు అంటే నేను అసలు ఛాన్సే ఇవ్వవద్దనుకున్నాను. మీరు లేచిన దానికి ఇవ్వవలసి వస్తోంది. ఇది మనము నడవవలసిన ధర్మంగా నేను అన్నాను - డైరక్ట్‌గా అందరికి కనపడ్డది కనుక మీ వైపు నుంచి ఏదయినా క్షమాపణ, విచారం అన్న మాటకు ఇస్తే దానితో అడ్జర్నమెంటు మోషన్ అనడం బాగాలేదు. I will come to you. I will give you.

(Interruptions)

8.40 ఆయన విచారాన్ని వ్యక్తంచేస్తామంటే చెప్పనివ్వరా? ఇట్లా మనమే మాట్లాడితే ఇక ఆయన
ఉ. ఎందుకు క్షమాపణ చెప్పాలి? వెళ్ళిపోతారు.....

రోడ్లు, భవనాలు శాఖా మంత్రి (శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి):- నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పాక మీ అందరికీ అవకాశం ఇస్తానని చెప్పానుకదా? మంత్రులకు తప్ప ఎవరికి వద్దా? మంత్రులకు ఇవ్వాలంటే ఇస్తాను, మీరు కూర్చోండి..

శ్రీ మహమ్మద్ జానీ:- మంత్రులకు ఇవ్వడం ఏమిటి? ......

మిస్టర్ స్పీకర్:- ముందు కూర్చుని నేను చెప్పేది వినండి, మీకు అవకాశం ఇస్తాను అన్నాను. కూర్చోండి, కూర్చోండి, కూర్చోండి....

(Interruptions)

Don't talk all these things - please don't talk like that.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, ఈ ప్రజాస్వామ్య శాసనసభమీద నాకు అత్యంత గౌరవం ఉంది. నేనేమీ దీని విషయంలో సాక్ష్యాలు అడగలేదు. ఈ వార్త విన్నాను, పత్రికలలో చూశాను. ఎవరైనాసరే గౌరవ సోదరీసోదరులు ఏమాత్రం కష్టపడ్డా సరే నా విచారాన్ని వ్యక్తంచేయడం నా ధర్మంగా నేను భావించాను. అంతేతప్ప సాక్ష్యం ఉంటే విచారాన్ని వ్యక్తంచేస్తానని నేను అనలేదు. ఎవరు బాధపడ్డా, కష్టపడ్డా వారందరికీ నాయొక్క క్షమాపణను వ్యక్తం చేస్తున్నాను... దీనిలో అభిమానం ఏమిటండీ?.....

(ఇంటరప్షన్స్)

(ఈ సందర్భంలో శ్రీమతి నన్నపనేని రాజకుమారి మాట్లాడేందుకు లేచినిలుచున్నారు)

(శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ పి. నాగేశ్వరరావు మరియు తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు గౌరవ సభ్యులు లేచి నిలుచున్నారు.)

శ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర):- వారి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడడం ఏమిటండీ?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వరా?

మిష్టర్ స్పీకర్:- ఒక్క సెకండ్ ఆగితే అవకాశం ఇస్తానన్నాను కదా? అటూ, ఇటూ మనసు బాధపెడితే ఎట్లా? Unless it is in order, I cannot dictate to anybody anything--

శ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం):- ఇక్కడ ఏమైనా జరిగితే అన్‌కండిషనల్‌గా క్షమాపణ చెప్పిన తరువాత అంతటితో ముగించిన ప్రిసిడెంట్స్ ఉన్నాయి·····

(ఇంటరప్షన్స్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- తమషాగా ఉందా····

(ఈ సందర్భంలో తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవ సభ్యులు కొందరు ఒక్కుమ్మడిగా లేచినిలుచున్నారు)

(అధికారపక్షమువైపునుండి ఒక గౌరవ సభ్యుడు నార్మ్స్ లేవా?)

మిస్టర్ స్పీకర్:- మనకు కూడాలేనట్టుగానే ఉంది· ఎవరు మాట్లాడినా పత్రికలు స్వేచ్ఛగా వ్రాస్తాయి, ఎవరికి నార్మ్స్ ఉన్నాయి, ఎవరికి లేవు అనేది వ్రాస్తాయి· బాధ ఎందుకు? ఎవరిమీద వ్రాయించుకోవాలని ఉంటే వారు వ్రాయించుకోండి· I am not allowing anybody, please, if you go on like that standing.

(Interruptions)

No - I have not allowed. I have never allowed the Adjournment Motion. About the discussion, it has to be initiated by the Leader of the Opposition, whatever the discussion may be -- బేసిక్ పాయింట్ నేర్చుకోండి····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- బేసిక్ పాయింట్ చెప్తాను·

మిస్టర్ స్పీకర్:- బేసిక్ పాయింట్ నాకేమి చెప్తారు? నేను మీకు చెప్తాలి· There is no solution for it unless the basic points are known. There is no decorum -

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఎజెండాగురించి మీరు రియల్జైజ్ చేయండి···

మిస్టర్ స్పీకర్:- నేను చేసేది ఏమిటి? మీరు చేయాలి....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను రియలైజ్‌చేసిన అంశాన్ని మీకు మనవి చేస్తున్నాను. ఎజెండాలో లేని అంశాలు ప్రతిరోజు ఎజెండాను ఎక్కుతున్నాయి. రామారావు గారు క్షమాపణ చెప్పారు కాబట్టి ఇంతటితో దీనిని ముగించాలి. దీనిని ముగించి ఎజెండాలోని అంశాలను మీరు నిర్దాక్షిణ్యంగా చేపట్టండి, ఇందులో మీరు కాంప్రమైజ్ కాకండి. ఒక్కసారైనా ఎజెండా ప్రకారం పోతున్నామని ప్రజలకు చెప్పగలగాలి...

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికైనా మీకు అర్థమయినందుకు నేను సంతోషిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాకు అర్థమైంది....

మిస్టర్ స్పీకర్:- మీరు అంటే అందరూ.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సభ ఎటుపోతోందో నాకు అర్థం కాకుండా ఉంది. ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చర్చకు మీరు పర్మిట్ చేశారు....

మిస్టర్ స్పీకర్:- టు అవర్స్ డిస్కషన్‌కు నేను ఎలౌచేశాను, ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎలౌచేయలేదు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలౌ అన్నాను, అలాంటప్పుడు కమిట్ ఎట్లా అవుతాను?

Sri Ch. Vidyasagara Rao:- Sir, it has to be initiated by the Leader of the Opposition. మీరు డిస్కషన్‌ను ప్రారంభించమనండి, వారు ప్రారంభిస్తారు. తరువాత ఎజెండాలోని అంశాలను తీసుకోండి

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా....

(అంతరాయము)

Mr. Speaker:- No - I cannot allow on the Adjournment Motion.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎజెండా ప్రకారం తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- మూడు రోజులు చర్చ జరిగింది కనుక దీనిపై వారికి (శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డిగారికి) ఒక్క ఛాన్స్ ఇచ్చి ఎజెండాలోకి పోతాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, ఈవేళ పత్రికలలో చూశాను. ప్రతిపక్ష నాయకులు ఎన్.టి. రామారావుగారు నా గురించి ఏదో అసభ్య పదజాలం వాడారని ఈ రోజు పేపర్లో చూడడం జరిగింది. వారేమన్నారో నేనూ, ప్రజలందరు కూడా తెలుసుకోవాలి. నేను పత్రికలలో వచ్చినదానిపై ఆధారపడి ఇక్కడ చెప్పడంలేదు....

మిస్టర్ స్పీకర్:- రికార్డులో ఆ పేరురాలేదు, అందరూ విన్నారు. ఇలాంటివి ఇటు వినిపించు, అటు వినిపించు అంటే అలాంటి నార్మ్స్ పెట్టదలచుకోలేదు.....

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- నేను చెప్పేది వినండి. వారు అన్నది వినవలసిన అగత్యం నాకు లేదా?

మిస్టర్ స్పీకర్:- లోపల టేపు పెట్టాను, నేను వినిపిస్తాను రండి.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- రామారావుగారు ఎంతో మంచి నటులని మీకు తెలియనిది కాదు కానీ.....

(తెలుగుదేశం గౌరవ సభ్యులనుంచి అభ్యంతరము)

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- నన్ను ఎలౌ చేశారు, నా బాధను వ్యక్తపరచనివ్వండి. తమకు నా బాధను విన్నతరువాత....

శ్రీ కె. విద్యాధరరావు:- మాట్లాడడానికి మంత్రులకు ఒక పద్ధతిలేదా?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- మంత్రులైనా, ఇంకెవరైనా మొట్టమొదట ఇక్కడ సభ్యులు. ఆ తరువాతే మంత్రులం అయ్యాము. ప్రతిపక్ష నాయకులు మంచి యాక్టర్ అని అందరికి తెలుసు. వారు చేసిన పాత్రల ప్రభావం వారిపైన ఉందేమో, *** వారు అన్నది ఏమిటో ఈ శాసనసభకు, ప్రజలందరికీ తెలియాలి. అందువల్ల ఆ టేప్‌ను వినిపించవలసిందని నేను మిమ్ములను వినయపూర్వకంగా కోరుతున్నాను.

Mr. Speaker:- No - I cannot allow this - this has become the order of the day.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- ***

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పవలసింది చెప్పారు, ఇక కూర్చోండి....

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- నేను అడిగినదానికి సమాధానం ఇవ్వాలి..

మిస్టర్ స్పీకర్:- టేప్‌ను ప్లేచేసేందుకు నేను ఎలౌ చేయను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- ***

Mr. Speaker:- I have not allowed such things. You cannot claim that right. Nothing will go on record. I want to tell that I have the ruling that I will now allow such things here. The problem is over.

*** Expunged as ordered by the Chair.

3.50 జె.సి. దివాకర్‌రెడ్డిగారు అడిగిన దానికి యిక్కడ ప్లే చేయనవసరం లేదు. Problem will be over yes, nobody likes that the discussion should go –

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– రికార్డులోకిపోయింది....

న్యాయశాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):– అహా... ఎంత బాగా రికార్డులోకి పోయింది బోడెపూడిగారూ... నిన్న విన్నరికార్డు మర్చిపోయారు....

మిస్టర్ స్పీకర్:– యిట్‌విల్‌బి ఎక్స్‌పంజ్డ్... ఏద్కైనా మనం – ఓపిక లేక తప్పు పదజాలం వాడినా పొరపాటే....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మీ యిద్దరికి నమస్కారంచేయాలి. బ్రహ్మాండంగా వున్నది...

(ఇంటరప్షన్స్)

ఒక్క మనవి....

మిస్టర్ స్పీకర్:– వారికి యిస్తున్నాను....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మీ యిద్దరికి నమస్కారము పెడుతున్నాను.

(శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ టి. వెంకటేశ్వరరావుగారినుద్దేశించి)

(ఇంటరప్షన్)

నిన్న ఒక శాసనసభ్యురాలు గురించి సభలో ప్రస్తావన జరిగింది. బెల్లంకొట్టిన రాయిలా కూర్చున్నారు. ఈనాడు రికార్డుల నుంచి తొలగించండి ముందర ముందర లేచి మాట్లాడితే నమస్కారం పెట్టకపోతే ఏమి చెప్పాలండి వీరికి?

(తెలుగుదేశం గౌరవ సభ్యులు అనేక మంది లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:– ఆయన మాట్లాడితే మీరు లేస్తున్నారు.... మినిమమ్ నారమ్స్ తెలియదు. నేను అవకాశం యిచ్చాను... మీకు ఇస్తాను – కూర్చోండి.... ఏద్కైనా వుంటే చెప్పండి – తప్పు అంటే ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– తమతో ఒకటే మనవి చేస్తాను – నిన్న మహిళా శాసనసభ్యురాలు ఒక అంశాన్ని లేవనెత్తారు. ఆ సంగతి వారు చూసుకుంటారు. వారు చెప్ప వలసింది చెప్పారు – మేము చెప్పవలసింది చెప్పాము. దాని మీద రామారావుగారు వచ్చి క్షమాపణ చెప్పుతామని అన్నారంటే, సరే – ఏమి చెప్పుతారో విందాము అనుకున్నాము.

కాని వారు రెండవ అంశముగా క్షమాపణ చెప్పినా మొదటి అంశంగా వారు తెలుగుభాషను తెలుగు సంస్కృతిని గురించి ఒక సామెతను గురించి వారు ప్రస్తావించడం చూస్తే, – తెలుగు జాతి, తెలుగు సంస్కృతిని, తెలుగుభాష గౌరవం పోయే విధంగా మాట్లాడారు· దయచేసి, క్షమాపణ చెప్పినమాట ఏది అయితే వున్నదో –

(Interruptions)

Subject to the agreement of the lady Members, I am not going to say anything about it - but - that should not go into the records. The first portion of the reply – కాస్త వినండి? ఫస్టు పోర్షన్ ఆఫ్‌ది స్టేట్‌మెంటు – ఏది అయితే వున్నదో – అది రికార్డులోకి పోరాదు· వారు తెలుగుభాషనే అగౌరవపరచే రీతిలో అన్నారు· సామెతలు వుంటాయనంటే, మాట్లాడిన పదాలను తిరిగి యిక్కడ చూసివారు విన్నారు, మీరు విన్నారు అది తెలుగు భాష యొక్క సంస్కృతి, తెలుగుభాషలో అది అయినా దాని యొక్క సామెతను ఉద్దేశించి మాట్లాడారు· Sir, if you are satisfied, please tell us.

Mr. Speaker:- No, I am not satisfied - హౌస్ రన్ అయినప్పుడు శాటిస్‌ఫై అవుతాను···

శ్రీ డి·కె· సమసరసింహారెడ్డి:- హౌసు రన్ కావాలనే మావాళ్ళు కోరుతున్నారు· సభా గౌరవాన్ని కించపరచే ధోరణిలో మాట్లాడితే సభ ఎలా నడుస్తుందండి? రెండవ అంశం– I leave it to the lady Members – నాకు అర్థం అయినకాడికి, ఆరోజు సభలో, నిన్నకూడా మనవి చేశాను· వారుఏమి మాట్లాడారో నేను వినలేదు – టేపు విందామని – Sir, I am on my legs.

(Interruptions)

నాకు తెలియదు అన్నా – ఏ ఏ అంశాలలో వారు మాట్లాడింది దృష్టిలో తెచ్చుకున్నప్పుడు– Sir, let me continue - I am on my legs. I am raising a very fundamental issue Sir - Our Constitution is a three wheeler Sir. వారు మాట్లాడిన సందర్భం, పరిస్థితి చూసినప్పుడు నేనుతమతో మనవి చేశాను – Sir, our Constitution is a three wheeler one.

(Hon. Members from both the sides were standing, shouting)

(Interruptions)

శ్రీ ఎం· నర్సింహులు:–(ఆ పేరు) అధ్యక్షా····

Mr. Speaker:- Please sit down - I have not allowed anybody. I have allowed him.

(Sri D.K. Samarasimha Reddy)

You must know the minimum norms-you must know that I have allowed him. Please all of you, take your seats. మినిమమ్ నారమ్స్ లేకుంటే ఏమి చేయలేను మిమ్మల్ని...

శ్రీ ఎం. నర్సింహులు:- మంత్రులు అయితే ఎంతసేపు అయినా మాట్లాడవచ్చు..

Sri D.K. Samarasimha Reddy:- The people will know it. Sir. Our Constitution is three wheeler. The first one is, the Legislature - The second one is the Executive - and the third one is Judiciary -

The Legislature and the Executive, యివి సమ్మిళితమ్మైనడుస్తున్నప్పుడు, మనందరికి జుడిషియరీయొక్క గౌరవాన్ని నిలుపవలసిన బాధ్యత మనప్కై వున్నది But we cannot make a statement or anything denigrating the Judiciary-నిన్న రామారావుగారు నేను టేపు విన్న పిదపనాకు అర్థమయింది ఏమిటంటే, వారు ఎడ్జర్నమెంటు మోషన్ మూవ్ చేసినప్పుడు గౌరవశాసనసభ్యురాలు, ఇంకోసభ్యుడు వారు లేచి అయ్యా, మీ మీద కోర్టు తీర్పువుందికదా అని చెప్పి చూపించారు - వారి మీద 7 కేసుల లోపల కోర్టు తీర్పు యిచ్చింది. ఒక జడ్జికాదు, ఇద్దరు కాదు. ఐదు మంది జడ్జిలతో, ఫుల్‌బెంచి తీర్పు యిచ్చింది. అంటే దాన్ని తీసుకుని, వారు అన్నపదజాలం ఉచ్చరించను. మీరు పర్మిషన్ యిస్తే, చెప్పమంటే చెబుతాను. అన్నప్పుడు హైకోర్టు తీర్పును వారు ఎక్కడ పెట్టుకోమన్నారంటే - హైకోర్టుకు, జడ్జిలకు ఆ గౌరవమా మీరు యిచ్చేది న్యాయవ్యవస్థను గురించి, ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడేది వారా అధ్యక్షా...

(Interruptions)

He must convey his unconditional apology - then only we will be able to go along - Among the three wheels of our Constitution - if any one of the wheels go - it cannot work out - Our Democracy will perish.....

మిస్టర్ స్పీకర్:- ప్రొమాఫేసి వుంటే మాట్లాడండి. యీ విధంగా లేవనిస్తే - You must see to the apology first.

(Interruptions)

Is it the way? you must see to the apology first - then only we will avoid - ఇక్కడ మాట్లాడినంక వస్తాను అన్నాను. విద్యాసాగరరావు చెప్పినా,

నాగేశ్వరరావు చెప్పినా, ఆరుగురు చెప్పినా మీరువినరు అని తెలిసిందే. మీకు యిస్తాను అన్నాను. ఇంతమంది లేచే అలవాటు మానుకోండి?...

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– శనివారం జరిగిన సంఘటన.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– అన్నిరికార్డులకు పోతేనే మంచిదేమోననిపిస్తుంది. ప్రజలు అయినా తెలుసుకుంటారు. డెకోరం ఆఫ్‌ది అసెంబ్లీ – ఎన్నోసార్లు ఎక్స్‌పంజ్ చేశాను.

శ్రీ ఎం. నర్సింహులు:– ***

మిస్టర్ స్పీకర్:– యిట్ యీజ్ నాట్ గొ టుది రికార్డు – నేను మాట్లాడనివ్వి మీకు వస్తాను.

(ఇంటరప్షన్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– క్షమాపణ చెప్పారు.....

శ్రీ ఎం. నర్సింహులు:– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– యిట్ యీజ్ నాట్ గొ టుది రికార్డు – చెప్పవమ్మా.....

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– మొన్న శనివారం జరిగిన సంఘటనలో జరిగింది మీ దృష్టికి తీసుకొచ్చి, నిన్న మళ్లీ నేను అసెంబ్లీలో చాలా మంది...

శ్రీ ఎం. నర్సింహులు:– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– వారు కూర్చోరు – మీకు కూర్చుండే అలవాటు ఉండాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– శనివారం జరిగిన సంఘటన గురించి మేము మీ దృష్టికి తీసుకువచ్చి, టేపులను వినిపించండని అంటే, హౌసులో వినిపించాలని అంటే లోపల వినిపించారు – యీ అపోజిషన్ లీడర్స్ అంతా విన్నారు. విన్న తరువాత వారు అక్కడ బాధను వ్యక్తంచేయడం జరిగింది. ఆ సంఘటన, వారు వినబట్టే క్షమాపణ చెప్పడానికే వచ్చారని అన్నారు. ఇక్కడ ఒకటి గమనించండి. టేపు చేసిన దాంట్లోగాని, లేకపోతే టేపులోగాని వున్నది ఏమిటంటె, విద్యాధరరావుగారు వాడిన పదాలు నా యొక్క, యీ

*** Expunged as ordered by the Chair.

భారతదేశ స్త్రీకి ఏ పసుపు కుంకుమలు అయితే ప్రధానంగా భావిస్తామో ఆ భారతదేశపు స్త్రీకి, ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన ఒక తెలుగింటి ఆడపడుచును కించపరచేవిధంగా అయిదవ తనాన్ని కించపరచేవిధంగా అన్నారు. చెప్పమనండి - యీ సభలో చెప్పుతాను - రికార్డును యిక్కడ ప్రజలకు వినిపిస్తారా, లేదాయని అడిగితే చూపమంటారు. లేదు చెప్పవద్దు అన్నారు. మీ పర్మిషన్ లేకుండా చెప్పదలచుకోలేదు. నా అయిదవ తనాన్ని ఆనాడు కించపరచే విధంగా నన్ను విధవను చేసే విధంగా ఆ వాక్యాన్నిచెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- క్షమాపణ చెప్పారు...

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- క్షమాపణ చెప్పితే పోతుందాసార్... నాకు జరిగిన అవమానం పోతుందా సార్? మళ్ళీ మాధవరెడ్డిగారు గవర్నమెంటు చీఫ్ విప్‌ను *** అని అన్నారు. అంటే ఏమిటి సార్? మాధవరెడ్డిగారు క్షమాపణ చెప్పాలి. శ్రీ కె. విద్యాధరరావుగారు క్షమాపణ చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- యుమస్టు ఆస్కిది అపాలజి...

(ఇంటరప్షన్స్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- స్త్రీజాతి మొత్తానికి - సుమంగళి - మొత్తానికి అవమానపరచే విధంగా విద్యాధరరావుగారు అన్నారు. అయన ఊతపదమని అసభ్యకరమైన పదజాలాన్ని అన్నారు. ఒకసారి గౌరవసభ్యుడు దివాకర్‌రెడ్డిగారిని అని, ఒకసారిసభను అన్నాను అని, తెలుగుభాష సామెత అని అంటే బూతులు తిట్టి, నా మాంగల్యం తెగిపోవాలనుకుంటే, మేము విధవలు కావాలని వారు కోరుకుంటే నా మొత్తం బొట్టు మాసిపోవాలని కోరుకుంటే, ఇది తెలుగు సామెతా? వారు అన్నారు - అన్నారని మూడు రోజులు అనందంగా చర్చ జరిపారే... చీఫ్ విప్‌గా అర్హత లేదన్నారే.. చెప్పనీయండి సార్... వివరణ చెప్పనీయండి... విద్యాధరరావుగారు, వెంకటేశ్వరరావుగారు ఏమిటండి. నేనూ ఒక యింటి ఆడపడుచునే - దయచేసి, ఆయన తెలుగు సామెత అన్నప్పుడు ఎందుకు మీరు అభ్యంతరం చెప్పరండి? ఎందుకు అభ్యంతరం చెప్పరండి? విన్నారు కదా అండి? విన్నారు కదా అండి దేవులారా... విన్నారు కదా అండి... అయ్యో, అయ్యో అన్నారు కదండి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- మమ్మల్ని చెప్పనీయడం లేదు...

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- మాట్లాడింది తప్పు అన్నారు - ఆ రోజు పార్టీలో వుంటే అధ్యక్షా, నన్ను మానసికంగా చిత్రవధ చేస్తున్నారు...

(ఇంటరప్షన్స్)

---

*** Expunged as ordered by the Chair.

గత ఐదేళ్ళ నుంచి - 1984 నుంచి చిత్రవధ చేస్తున్నారు. నా ఇంటి మీద దాడి చేయడం. బూతులు తిట్టడం, ప్రతిక్షణం చిత్రవధ చేస్తున్నారు. సభ్యలందరికి నేను వినిపించాలి. 9.00 ఆయన సామెత అని అంటే తమరు మెదలకుండా కూర్చుంటారే. సమర్థిస్తారే కనీసం తి. సామెత కాదు రామారావుగారు అని తమరు అనలేదే? వాళ్ళు అన్నది పొరపాటని, మమ్మలను మాట్లాడనియ్యక సభ జరపమని అంటున్నారే? ఏమిటి సర్ ఇది? నేను అన్న దానికి భగవంతుడి మీద, బిడ్డల మీద ప్రమాణం చేసినా కూడా దాని మీద మూడు రోజులు చర్చ జరిపారే నన్ను ఎంత ఘోరంగా తిట్టారో మాధవరెడ్డిగారితో క్షమాపణ చెప్పించాలి. విద్యాధరరావుగారితో క్షమాపణ చెప్పించాలి. ఎన్.టి. రామారావుగారితో వారు అన్నది పొరపాటని అనిపించారు కానీ సామెత అనేది ఎందుకు సర్? ప్రపంచమంతా సామెత కాబోలని అనుకుంటారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. కూర్చోమని అంటే కూర్చోకుంటే, ఈవిడ ఎక్కడి చీఫ్ విప్. ఏమి అనాలీ, ఎవరెవరికి చెప్పాలి ఇదంతా మీరు కూర్చుంటే గదా? You are doing a very wrong thing. I must call for the remarks. మీరు కూర్చుంటే నేను చెబుతాను. దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడే దానిలో మొదలు ఛేంబర్‌లో ఒకటి మాట్లాడుతారు. క్లారిఫికేషన్ ఇచ్చినప్పుడు క్షమాపణ చెప్పారు. ఆ క్లారి ఫికేషన్స్ అయిపోయాయి. క్షమాపణ చెప్పడం జరిగింది. మాధవరెడ్డిగారు ఎలా అన్నారన్న దానికి మాధవరెడ్డిగారిని కూడా నేను అడుగుతాను. రికార్డులో వచ్చింది గనుక వారు చెప్పాలి అన్నారు. అందులో తప్పు లేదు. నేను ఏమి చెబుతున్నా వినకుండా మీకు చెప్పడమే అలవాటు. నేను అన్నిటికి క్షమాపణ చెబుతున్నాను అని రామారావుగారు అన్నారు. తరువాత మాధవరెడ్డిగారు మీరు ఇలా అన్నారు, రికార్డులలో వున్నది, దానికి విచారం చెబుతారా, లేదా అని నేను వారిని అడుగుతాను. నన్ను అడిగే అవకాశమే ఇవ్వకుండా మీరు వున్న సబ్జక్టును డైవర్టు చేస్తే మీరే నష్టపోతారు.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- సర్, విద్యాధరరావుగారు, మాధవరెడ్డిగారు రామారావుగారు ముగ్గురికి సంబంధించినది. పోనీ ఎన్.టి. రామారావుగారు నన్ను ఉద్దేశించి అనలేదు అన్నారు. క్షమాపణ చెప్పారు. కానీ అదే సమయంలో తెలుగు సామెతను వాడాము అంటే ఎంత అవమానకరంగా వుంటుందో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- మీరే మాట్లాడండి. కూర్చోమంటే కూర్చోరు. ఇంక క్షమాపణ ఎక్కడి నుంచి వస్తుంది?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- పసుపుకుంకుమలు వున్న ఒక స్త్రీని 'గుండు గొరగడం', 'సిగ తరగడం' అంటే అది తెలుగు సామెతా?

మిస్టర్ స్పీకర్:- రెండు చెవులతో వింటే నేను చెబుతాను. కూర్చోండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- 'విధవ' అంటే తెలుగు సామెత సర్?

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. How do you control others? మాధవరెడ్డిగారు అన్నది కూడా నేను చూస్తాను. అడుగుతాను. విద్యాధరరావుగారు అన్ కండిషనల్ అపాలజీ చెప్పారు. ఎన్.టి. రామారావుగారు మొదటి లైన్ కాక క్లారిఫికేషన్ అడిగి క్షమాపణ చెప్పారు. మాధవరెడ్డిగారిని కూడా అడుగతాను.

(అంతరాయం)

శ్రీ క. వీరారెడ్డి (అమరచింత):- చేసిన తప్పుకు క్షమాపణ చెప్పుకోవాలి - వారు అన్నారు కాబట్టి చెప్పుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- వేరే సబ్జెక్ట్ తీసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఆయన ఒక్కరు క్షమించమని అంటే మిగతా అన్నీ సమసిపోతాయా? .....

మిస్టర్ స్పీకర్:- నేను వినదలచుకోలేదు. మీరు వాక్అవుట్ చేస్తారు. మీరు ఎందుకు మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. నేను వినకుండానే అయిపోయిందా. మాట్లాడుతూ వుండండి. ఇంకో గంట సేపు మాట్లాడండి. మినిమమ్ నార్మ్స్ కూడా తెలియవు. మీరు ఏమి నార్మ్స్ పాటిస్తారు? నేను ఎవ్వరిని ఎలౌవ్ చేయడం లేదు. రోశయ్యగారు మొదటి లైన్ అయినా వినండి. క్షమించమని అన్న తరువాత మిగతా క్లారిఫికేషన్‌కు వెళ్లడం అయింది. అన్ కండిషనల్ అపాలజీ రెండవది వచ్చింది. మాధవ రెడ్డిగారి పదజాలం అందరం విన్నాము. విచారిస్తున్నాను అంటే అది అయిపోతుంది. ఇక ఏమయినా వుంటే తరువాత చెప్పండి.

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):- నా విజ్ఞప్తి ఏమిటంటే ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగిన తరువాత, నిన్న టేపులు తమరు మేము విన్న తరువాత మనం ఊహించినది ఏమిటంటే పెద్దలు రామారావుగారు వచ్చి పెద్ద ఉపోద్ఘాతం లేకుండా

జరిగిన దానికి విచారం వ్యక్తం చేస్తూ, కించపరచాలని అనలేదనే మాట అంటారు అనుకున్నాం. కానీ వారు ఎలా భావించారో తెలియదు కానీ వారు మొట్టమొదట చెప్పిన మాట మాత్రం అసలు ఆంధ్రుల సామెతలు, ఆంధ్రుల ఆచారాలే కొంచెము అపార్థానికి దారి తీసే విధంగా వున్నాయన్నారు. తమరిని కోరేది ఏమిటంటే ఆ చెప్పిన మాటలు రికార్డులలోకి వెళ్ళకుండా వారే ప్రతిపాదిస్తే....

Mr. Speaker:- There is no objection for that.

శ్రీ కె. రోశయ్య:- రెండవది, మాధవరెడ్డిగారు మాట్లాడిన మాటలు కూడా విన్నాం. మాధవరెడ్డిగారు జరిగిన దానికి వారు వాడిన మాటలు, పదాలు అనండి దానికి విచారం వ్యక్తం చేయడం హుందాగా, గౌరవంగా వుంటుంది. సభను నడుపుకోడానికి వీలుగా వుంటుందే తప్ప వారు అలా కూర్చుని వుంటే.....

మిస్టర్ స్పీకర్:- నేను వారిని అడగనే లేదు. నేను అడిగితే వారు తప్పు చేశామని చెబుతారు.

శ్రీ కె. రోశయ్య:- రామారావుగారిని అడిగారా? అడగలేదే. వారురాగానే లేచి చెప్పారు. మాధవరెడ్డిగారు కూడా అలాగే లేచి చెప్పాలి తమరు అడగడం, మేము అడగడం కాదు.

మిస్టర్ స్పీకర్:- మాధవరెడ్డిగారు నేను, ఇంక మిగతా వారందరు పదజాలం విన్నాము. విచారం వ్యక్తం చేయాలి. మీరు స్టేట్‌మెంట్ ఎక్కువ ఇస్తే నేను ఎలౌవ్ చేయను.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):- అధ్యక్షా, మహిళలు అంటే గౌరవం. తెలుగు దేశం పార్టీపరంగా మహిళలను అగౌరవపరచాలని ఏనాడూ చూడలేదు. తప్పుని తప్పుగా ఒప్పుకునే ధైర్యం మా దగ్గర ఉంది. శ్రీమతి నన్నపనేని రాజకుమారిగారు *** 9.1(

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇదెక్కడండీ? అన్‌కండిషనల్‌గా ఒక్క మాట చెప్పడానికి - ఆమె బాధపడి ఉంటే, నేను అన్నట్టుగా అయితే - అంతే ఏమిటి? వాటభారతం. రోగానికి మందు వేస్తేరోగం పెరిగేట్టయితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- మాధవరెడ్డిగారూ, నేను విన్నాను సభలో, అందరూ విన్నారు. అన్నారు. చేసిన దానికి విచారం వ్యక్తం చెయ్యాలి.

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- జరిగిన దానికి విచారం తెలియచేస్తున్నాను. సంతోషమా?

మిస్టర్ స్పీకర్:- ఇంక ఈ విషయం ముగిసింది. అన్‌కండిషనల్ అపాలజీ వచ్చింది. ఏదయినా మొదటి పదజాలం ఉన్నా, దానిని రికార్డులోకి పోనివ్వడం లేదు.

(ఇంటరప్షన్స్)

చెప్పేది వినండి. ఇంక ఇవ్వను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.. His statement has denigrated the judiciary. He has insulted the judiciary in this country. I am making this submission with all humility at my command. This is a very serious thing. You cannot allow the public representatives to denigrate the judiciary.

మిస్టర్ స్పీకర్:- అన్నిటికి అనే. చేసిన దానికి క్షమాపణ.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అన్నిటికి కాదు. He must categorically say about the judiciary.జ్యుడిషియరీని కించపరుస్తారా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీకు అటూ, ఇటూ వాగ్వివాదాలు తప్ప ఏమీ అవసరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- చెబుతున్నాను సర్. వినాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- హైకోర్టు జడ్జిమెంట్ తీసుకుపోయి ఎక్కడో గుచ్చుకోమని చెబుతాడా? హైకోర్టు జడ్జిమెంట్ మీద కామెంట్స్ చేస్తాడా? వారిది ఇదెక్కడి ధర్మం? ఇదెక్కడి న్యాయం?

మిస్టర్ స్పీకర్:- నేను జ్యుడిషియరీ మీద కామెంట్స్‌కి అనడం లేదు. జ్యుడిషియల్ వచ్చిన దాని మీద అట్లా 'పెట్టుకోపో' అన్న దానికి విచారాన్ని వ్యక్తం చేశారు. అటువంటిది చేస్తే మంచిది కాదు. మీరు అర్థం చేసుకోండి.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా····

మిస్టర్ స్పీకర్:- జ్యుడిషియరీ కాగితాల మీద ఒక పదజాలన్ని వాడితే మంచిది కాదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- జ్యుడిషియరీ ఇక్కడ రాలేదు· అది రాలేదు· ఆ రోజు మా పార్టీ నాయకుడు కూడా చెప్పారు· ఆ క్వశ్చనే ఎరైజ్‌కాలేదు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మీరు అనుమతిస్తే వారన్నది వర్డ్సుతో సహా చెబుతాను· అన్నదానిని వినాలంటే·

మిస్టర్ స్పీకర్:- నేను ఎలవ్ చెయ్యడం లేదు·

Sri D.K. Samarasimha Reddy:- Then make him to tender apology.

మిస్టర్ స్పీకర్:- నన్ను మాట్లాడనివ్వండి· ఎవరూ మాట్లాడకుండా మీరు ఒక్కరే మాట్లాడితే లాభం లేదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మనందరం కలసి ఈ హౌస్‌ని నడుపుకోవాలి· ఈ హౌస్‌లో చాలాసార్లు ఎవరయినా కానీ అన్‌పార్లమెంటరీగా మాట్లాడితే క్షమాపణ చెప్పిన తరువాత తిరిగి ఎప్పుడూ కొనసాగలేదు·

Mr. Speaker:- No. That is not the point. I am not allowing that.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- నిన్న విద్యాధరరావుగారు అన్‌కండిషనల్‌గా అపాలజీ చెప్పారు· వినండి సార్· క్లారిఫై చేస్తున్నాను· నిన్న విద్యాధరరావుగారు అన్ కండిషనల్‌గా అపాలజీ చెప్పిన తరువాత అదే ఇష్యూ ఈ రోజు చర్చించాము·

శ్రీ కె· విద్యాధరరావు:- మీరు ఎక్స్‌పంజ్ చేశారు· మళ్ళీ ఈ రోజు····

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పాను· నేను అప్పుడే కొట్టిపారేశాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మీరు రికార్డు చూపారు· మేము అన్‌కండిషనల్‌గా చెప్పాము· అపాలజీ చెప్పిన తరువాత మళ్ళీ చర్చించుకోవడం అంటే ఏమిటి? హౌస్ రన్ చేసే ఉద్దేశం లేదా? చెప్పమనండి· రన్ చేసే ఉద్దేశం లేకపోతే ఎందుకు? 'ఈ ఇష్యూనే కొనసాగించాలి' అంటే అదే వారి కల్చర్ అయితే చెప్పమనండి· బేషరుతుగా మేము అపాలజీ

చెప్పిన తరువాత ఇంకా కొనసాగించడం ఎందుకు? ఈ హౌస్‌లో ప్రెసిడెంట్ ఉందా? అపాలజీ చెప్పిన తరువాత కూడా చర్చ కొనసాగుతుందా? ఏమిటిది?

మిస్టర్ స్పీకర్:- దిస్ ఈజ్ నాట్ గుడ్. చెప్పిన తరువాత, నన్ను అడగనివ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జ్యుడిషియరీ క్వశ్చన్ ఎందుకు వచ్చింది ఇక్కడ?

Mr. Speaker:- It is not necessary. That is not a good thing. I am not giving to you. Why do you stand?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు అడిగిన దానికి క్లారిఫికేషన్. ఆ రోజున జ్యుడిషియరీ అనే ప్రశ్న ఎందుకు వచ్చింది? అవతల వైపు వాకౌట్ చేస్తే, కాగితాలు విసిరితే, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే రామారావుగారు అన్నారు తప్ప, జ్యుడిషియరీ క్వశ్చన్ ఎక్కడ? సమరసింహారెడ్డిగారు అతి తెలివి ఉపయోగించి, వక్రీకరించి, చిత్రీకరించి మాట్లాడితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- సమరసింహారెడ్డిగారూ, ఒక సబ్జెక్టు క్లోజ్ చెయ్యడానికి అన్నిటికీ వర్తించేట్లు తీసుకోండి అన్నారు. క్షమాపణ అయింది. జరగదు అనుకుంటే నేను మంచిగా అనుకోను. I have already said that.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తమరితో ఒక మనవి. చెయ్యెత్తి దణ్ణం పెడతాను. Whenever the Executive exercises its arbitrary power it is only the Judiciary that comes to the rescue of everybody here or outside. It is the Judiciary which is in the highest pedestral. We cannot belittle the Judiciary. We must categorically say about the Judiciary.

మిస్టర్ స్పీకర్:- ఆ మాట వచ్చినందుకే క్షమాపణ. అన్నిటికీ క్షమాపణ...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వినండి సర్.

మిస్టర్ స్పీకర్:- నేను వినదలచుకోలేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- పట్టుదలకు పోకండి, తమరు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. న్యాయం చెయ్యవలసిన బాధ్యత ఉంది.

మిస్టర్ స్పీకర్:- మీరంతా చెయ్యనివ్వడం లేదు.

Sri D.K. Samarasimha Reddy:- Judiciary is one of the wings of the Constitutional machinery. We have got responsibility to protect the rights and the respect of every wing of the Constitution.

మిస్టర్ స్పీకర్:- నేను ఎలవ్ చెయ్యడం లేదు. మనం అందరం మాట్లాడితే బాగా లేదు. నేను చెప్పేది వింటే నన్ను ప్రొటెక్ట్ చేసినట్లే. I am declaring it. The objection has not been raised by that side.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వింటాను, కూర్చుంటాను. తరువాత నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరికీ ఇవ్వకుండా, ఒక విషయం చెబుతాను. క్షమాపణ అని వచ్చినప్పుడు....

శ్రీ ఎం. నరసింహులు:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, నన్ను చెప్పనివ్వండి. క్షమాపణ అన్నిటికీ తీసుకోవాలని నేను అంటే ఎప్పుడయితే అబ్జెక్షన్‌రాలేదో అప్పుడే అన్ని పదాలకూ క్షమాపణ అవుతుంది. నేను అన్నప్పుడు అబ్జెక్షన్‌రాలేదు కనుక క్షమాపణే. నేను డిక్లేర్ చేస్తున్నాను. మళ్లీ చెబుతున్నాను. నేను ఆ మాట అన్నప్పుడు ఆ పక్షం నుండి అబ్జెక్షన్ రాలేదు కనుక అన్నిటికీ చెప్పినట్లే. తరువాత ప్రొసీడింగ్స్‌కు పెడుతున్నాను. We are now going to the Question-hour. Nothing has to be raised on that point. I have already said it. I have declared that. I am not allowing anything. I hope you will hear me.

Mr. Speaker:- Nothing has to be raised on that point. I have declared that. I am not allowing anything. Again I have to allow them. It is not a good thing. Please hear me. It is my appeal to you. అన్నిటికి క్షమాపణే. అన్నిటికి వర్తిస్తుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సర్....

మిస్టర్ స్పీకర్:- నో. నథింగ్. మీరు కూడా నా రెస్క్యూకి రావాలి. 24 గంటలూ మీరు చెప్పినట్లే కాదు. నేను మీకు చెప్పాను. డిక్లేర్ చేశాను. అన్నిటికీ వచ్చిందా అంటే అబ్జెక్షన్ రాలేదు కనుక అన్నిటికీ చెప్పినట్లే. ఇక వద్దు మళ్లీ. సభ నడవద్దు అనుకుంటే పాయింట్స్ తీసుకోండి. నేను ఎవరినీ ఎలవ్ చెయ్యడం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- దయచేసి వినండి. నో సబ్మిషన్.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఒక్క విషయం మనవి చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- అంటే అందరికి మళ్ళీ అవకాశం ఇవ్వాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇక భవిష్యత్తులో అందరి తరఫున ఎవరు ఏమన్నా, మీరు చెబుతామని రూలింగ్ ఇస్తామంటే నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్:- క్షమాపణ చెప్పారంటే కూడా....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- చెప్పలేదు. ఆయన స్పెసిఫిక్‌గా జ్యుడిషియరీకి చెప్ప లేదు. ఆయన స్పెసిఫిక్‌గా చెప్పాలని నా మనవి.

మిస్టర్ స్పీకర్:- అన్నిటికీ వర్తిస్తుంది అన్నప్పుడు....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆయన తరఫున మీరు చెబుతామంటే ఎట్లా?
శ్రీ ఎ. మాధవరెడ్డి:- ***

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- *** అనడానికి ఆయనెవరండీ? ఇదేం వ్యవహారం ఈ సభలో?

మిస్టర్ స్పీకర్:- ఇది రికార్డులోకి పోదు, ఇక కూర్చోండి.

శ్రీ పి. కృష్ణమూర్తి:- *** అనడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- నేను ఒక్క మాట చెబుతాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇదేనా మాకు రక్షణ?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- అది రికార్డులోకి పోదు. మాధవరెడ్డిగారు కూర్చోండి. ఈ సభను నడపదలచుకోలేదా?

*** Expunged as ordered by the Chair.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఈ తెలుగుదేశం పార్టీ వచ్చినప్పుడు ఎవరు పడితే వారు అడ్డగోలుగా రావడం వల్ల ఈ వ్యవస్థ వచ్చింది, ఈ భాష, ఈ పరిస్థితికి ఇక్కడకు వచ్చింది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి తీవ్రంగా అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:– ఏదీ కూడా రికార్డులోకి పోదు. కూర్చోండి ఇంక. నన్ను ఎక్స్‌ప్లెయిన్ చెయ్యనివ్వండి. ఏ ఇష్యూ కూడా రికార్డులోకి పోదు. ఎప్పుడయితే అబ్జెక్షన్ రామారావుగారి నుంచి రాలేదో అన్నిటికి క్షమాపణే. అన్నిటికీ వర్తిస్తుంది అంటే దానికి అభ్యంతరంరాలేదు. కనుక ఇక వాదించే అవసరం లేదు. క్వశ్చన్‌కి వెడతాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– మీకు ఏం కావాలి? ఈ ఇష్యూ మీద చెప్పరాదు. నేను ఎలవ్ చెయ్యడం లేదు. నేను ఎవరికీ ఇవ్వను. "మైక్ కిస్‌కూ భీ ఎలవ్ నైకర్ రహా హూ", ఐ యాం నాట్ గివింగ్ మైక్, ఐ యాం నాట్ ఎలవింగ్. ఐ యాం గోయింగ్ టు క్వశ్చన్స్.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి....

మిస్టర్ స్పీకర్:– ఇంకా ఏదయినా భాష ఉంటే చెప్పండి. నేను ఇవ్వడం లేదు. మీకు ఏ భాష వస్తుందో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– తమరు ఒప్పుకున్నారు అని చెబితే సరిపోతుందా?

మిస్టర్ స్పీకర్:– మీకు ఏ భాష వస్తుంది? ఆయన ఒప్పుకున్నారు కనుకనే చెప్పాను. క్వశ్చన్ అవర్ మీకు అవసరం లేదా? ఆయన ఒప్పుకున్నారు, నేను చెబితే అబ్జెక్షన్ పెట్టలేదు. అన్నిటికీ వర్తిస్తుందా అంటే అభ్యంతరం చెప్పలేదు అంటే క్షమాపణ చెప్పినట్లే. ఆయన ఒప్పుకున్నారు కనుకనే చెప్పాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– రేపటి నుంచి అందరూ ఏదో అని క్షమాపణ చెబితే సరిపోతుందా?

మిస్టర్ స్పీకర్:– రాజుగారి పెద్ద భార్య మంచిది అంటే.....

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– కాదు.....

మిస్టర్ స్పీకర్:— నన్ను మాట్లాడనివ్వండి. మూడు భాషలలో చెప్పాను. మరాఠీ, కన్నడంలలో కూడా చెప్పమంటే చెబుతాను. ఏ భాషలో చెప్పమంటే ఆ భాషలో చెబుతాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:— బాధితులం అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:— నేను ఎలవ్ చెయ్యడం లేదు. సమరసింహారెడ్డిగారు చెప్పారు. రికార్డులోకి వచ్చింది. ఎవరు ఏమి చేసినా వస్తుంది. అభ్యంతరం పెట్టలేదు అంటే దానిని కూడా ఒప్పుకున్నట్లే అయింది. నేను మిమ్మల్ని ఎలవ్ చెయ్యడం లేదు. క్వశ్చన్ తీసు కుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:— క్షమాపణ....

మిస్టర్ స్పీకర్:— క్వశ్చన్ వద్దా? కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:— అన్నిటికి వర్తిస్తుంది అని చెప్పాను కనుక మీకు ఎటువంటి అభ్యంతరం ఉండరాదు. ఆ ఇష్యూ అయిపోయింది. కూర్చోండి.

## సభా కార్యక్రమము

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. దాని మీద.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— ఆయన చెప్పలేదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:— చెప్పారు. అభ్యంతరం చెప్పలేదు కనుక ఇక ఒప్పుకోవాలి. తాడు తెగే వరకూ లాగరాదు. లాగితే తెగుతుంది. నేను రామారావుగారిని అడిగాను. అభ్యంతరం చెప్పలేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— ఆయన స్పెసిఫిక్‌గా...

మిస్టర్ స్పీకర్:— లేదు అన్నాను. రికార్డులోకి పోవడం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:— ఆయన ఒప్పుకున్నారు. ఒప్పుకున్న తరువాత ఇంకెందుకు? దగ్గరలో హాస్పటల్ పెట్టించండి. హార్ట్ ట్రబుల్ వస్తుంది ఇట్లాగయితే.

మిస్టర్ స్పీకర్:— అబ్జెక్షన్ లేదని వారు అన్నారా?

శ్రీ పి. నాగేశ్వరరావు:– అన్నారండీ.

మిస్టర్ స్పీకర్:– అన్నారా? అంటే ఆ ఇష్యూ అయిపోయింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. ఫ్రెష్‌గా ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్:– నేను డిస్‌ఎలవ్ చేశాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రీజన్స్ చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్:– మీకు వస్తుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రీజన్స్ చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్:– నేను మొన్నా రిజెక్ట్ చేసాను. నిన్నా చేశాను. నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ డిసలౌ చేసాను. ఐ హేవ్ డిసలవ్.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఫ్రెష్‌గా ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్:– నేను దానిని డిసలౌ చేసాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రీజన్స్ చెప్పాలి కదా? నిన్న ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్:– నేను చెబుతున్నాను. డిసలౌ చేసాను. మీకు పంపుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మాకు రీజన్స్ రాలేదు. నిన్న ఇచ్చాము. రోజు రోజుకూ కొత్త పరిస్థితి వస్తోంది. ఒకసారి రాజీనామా ఇచ్చామన్నారు. ఒకసారి ఇస్తామంటున్నారు. అర్ధరాత్రి ఏదో ఇచ్చామన్నారు. సర్ ఒకసారి ఇవ్వమన్నారు మేము ఇక్కడ ఏదో అడిగాము.

మిస్టర్ స్పీకర్:– నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇక్కడ చెప్పలేదు ఇచ్చినట్లు. విద్యాసాగరరావుగారు అడిగితే మీరు అలౌ చేస్తున్నారా అంటే డిసలవ్డ్ అని మూడు సార్లు చెప్పాను. రెండు గంటల డిస్కషన్‌కొరకు ఎలౌ చేసాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– తరువాత మేము రాజీనామా ఇవ్వమని అడిగాము. మేము అన్నాము ఆరోజు. నైతిక బాధ్యత మీద చేయమన్నాము. ఇవ్వము అన్నారు. తరువాత పై నుంచి ఏదో వచ్చిందన్నారు. రోజు రోజూ కొత్త ఘటనలు వస్తున్నాయి. కొత్త అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:– నేను దాని మీద డిసలౌ చేసాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అట్లా ఎట్లా సర్? కనికరించి – కొత్త సిట్యుయేషన్...

మిస్టర్ స్పీకర్:- ఏ సిట్యుయేషన్ వచ్చినా ఐ హావ్ డిసెలౌడ్ యువర్ అడ్జర్న్‌మెంట్ మోషన్.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఢిల్లీ నుంచి వచ్చి కూర్చున్నారు కూడా. ఢిల్లీ నుంచి వచ్చి కూర్చున్నా వాళ్ళకు వినపడడం లేదు.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు ఇచ్చింది నేను అనాడు టూ అవర్స్ డిస్కషన్‌కు ఎలౌ చేసాను. ఎన్నో ఇస్యూస్ మైనారిటీ ఇస్యూలు కానీ ఏవి కానీ వెళ్ళి పోతున్నాయి. పోస్ట్పోంగ్ చేసినవి పడిపోతున్నాయి. ఏ ఇస్యూరావడం లేదు. ఎవరికీ లాభ పడడం లేదు. హౌసు దీని కొరకు లేదు. ఏ విషయం డిస్కషన్‌కు రావడంలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒక కొత్త పరిస్థితి వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- నేను కొత్త పరిస్థితి వచ్చినా డిసలౌ చేసాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వినండి. మాకు చెప్పకుండా చేస్తే ఎలా? మేము అనాడు మీ మాటను ఖాతరు చేసి అంగీకరించి కూర్చున్నాము. ఒక కొత్త పరిస్థితి వచ్చింది. నేను మూడు రోజుల నాడు....

మిస్టర్ స్పీకర్:- అడ్జర్న్‌మెంట్ మోషన్?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు సంబంధించి కొత్త పరిస్థితులు వచ్చాయి.

మిస్టర్ స్పీకర్:- నేను దానిని డిసలౌ చేసాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము ఢిల్లీ నుంచీ వచ్చిన నాటి గురించి ఇచ్చాము. ఢిల్లీ నుంచి హై కమాండ్ వారు వచ్చారు. ఇక్కడ ఎవరూ లేరు. దేరీజ్ నో గవర్నమెంట్. రాజీ నామా ఇచ్చారా, లేదా? ఏమీ తెలియడం లేదు. ఈ కొత్త పరిస్థితిలో చర్చించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్:- నేను రెండు గంటల డిస్కషన్‌కు ఎలౌ చేసాను. I stand by it. I abide by it.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు దానికే స్టాండ్ అవండి. మేము కూడా అవుతాము. వచ్చిన కొత్త పరిస్థితులలో మేము ఇచ్చాము. హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చి మూడు రోజులు గడచిపోయింది. హైదరాబాదు, ఢిల్లీ వణికిపోయింది. అందరూ వణికిపోయారు. ఇప్పుడు కొత్త పరిస్థితి వచ్చింది. కొత్త పరిస్థితి ప్రకారంగా కొత్తది ఇచ్చాము అడ్జర్న్ మెంట్.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:– కొద్దిగా ఆగితే తెలుస్తుంది. ఎవరూ హడావిడి పడవలసిన అవసరం లేదు. ఎవరు మంత్రులో, ఎవరు కాదో మాకు తెలియదు ఇప్పుడు.

మిస్టర్ స్పీకర్:– అది అనవసరం. ఎవరికయినా పార్టీ వ్యవహారాలు మనకు సంబంధం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అందుకని మేము కొత్త పరిస్థితిలో అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇచ్చాము. వారు పవర్‌లో ఉన్నారో లేదో మాకు తెలియడం లేదు.

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పాను కదా. మళ్ళీ ఎందుకు? నేను డిసలౌ చేస్తాను

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఆమోదించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– డిసలౌ చేసాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, తమరు మొన్న డిసలౌ చేసిన మాట నిజమే. అందుకని నేను కొత్త వివరాలు చెబుతాను. ఇవ్వాళ ఏదీ కాదనలేని సత్యం. వారూ పేపర్లే కోట్ చేస్తున్నారు. తమరు కాదంటే మళ్ళీ మనం చేయాలి. గజం మధ్య పలాయనం మిధ్య. వారూ పేపర్లే, మేమూ పేపర్లో – పేపర్లను కాదని అంటూనే పేపరు విషయాలలోకి పోతున్నాము. ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు రాజీనామా ఇచ్చారని పేపర్లలో వచ్చిన వార్త. యదార్థం అవుతాయా? రోజుకో వార్త – మొన్న ఇవ్వలేదన్నారు. ఇవ్వాళ ఇచ్చామన్నారు. అసలు ప్రభుత్వం ఉన్నదో, లేదో అర్థం కావడం లేదు. అందువల్ల ప్రస్తుతం రాష్ట్రం అనిశ్చిత పరిస్థితిలో ఉంది. ఎవరు రూల్ చేస్తున్నారో, ఎవరు రూల్ చేయడం లేదో తెలియడం లేదు. సమ్మతి మంత్రులు ఒకవైపు, అసమ్మతి మంత్రులు మరొక వైపు, సమ్మతి వర్గం ఒకవైపు, అసమ్మతి వర్గం మరొకవైపు. మా ఆవేదన అర్థం చేసుకోండి.

మిస్టర్ స్పీకర్:– మీకు కావలసింది అడగండి. అవన్నీ వద్దు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఈ పరిస్థితి వల్ల దీనిని ముందు చర్చించకుండా ఈ బిజినెస్ నడవడం సరయినది కాదు. సాధ్యం కాదని నా విజ్ఞప్తి. మరొక సారి పునరాలోచించి మా అడ్జర్న్‌మెంట్ మోషన్ అంగీకరించి తమరు చర్చకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– రైట్. ఇటీజ్ డిసలౌ.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, మొన్న మీకు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన సంగతి తెలుసు. ఆరోజు తమరు అంగీకరించలేదని కూడా మాకు తెలుసు. అయినప్పటికి కూడా ఏ రోజుకారోజు కొత్త విషయాలు వస్తున్నాయి. ప్రజలందరికి తెలుస్తున్నాయి. ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ వాళ్ళ ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయి. ఈ ముఖ్యమంత్రిని

దిగిపోమ్మని ఆదేశాలు వచ్చాయి. ఈయన దిగనన్నా కూడా వత్తిడి తెచ్చి దిగమన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి రాజీనామా ఇచ్చారని ప్రజలందరికీ తెలుసు. ఇక మనం తెలియలేదు అనుకుంటే కాదు.

మిస్టర్ స్పీకర్:— అలా చేయమని అడుగుతున్నారు. You want to allow the adjournment motion?

శ్రీ ఎన్.టి. రామారావు:— ఈరోజు కూడా ఇచ్చాము. ఏ రోజుకారోజు కొత్తగా..

మిస్టర్ స్పీకర్:— అడ్జర్న్మెంట్ మోషన్ ఎలా చేయమంటున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు:— ప్రతిరోజూ ఇస్తున్నాము. మొన్న ఇచ్చాము డిసలౌ చేసారు. నిన్న ఇచ్చాము. ఇవ్వాళ కూడా ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:— ఎన్నడు ఇచ్చినా సిద్ధాంతం ఒక్కటే.

శ్రీ ఎన్.టి. రామారావు:— కాబట్టి అది ఈనాటితో జరిగిపోయే సమస్య కాదు. రాష్ట్ర ప్రభుత్వం మీద ముఖ్యంగా హైకోర్టు ఉన్నత న్యాయస్థానం ఏ విధమైన స్ట్రిక్చర్స్ పాస్ చేసిందో – ఏ విధంగా అన్యాయం జరిగింది అని న్యాయశాస్త్ర నిపుణులు చర్చించారో ప్రజలందరికీ తెలుసు.

మిస్టర్ స్పీకర్:— మీరు అడిగేది అడ్జర్న్మెంటు మోషన్. దానిని గురించి అడగడం లేదు. లెక్చర్ కొడుతున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు:— వారు ఇచ్చారో, ఇవ్వలేదో నాకు తెలియదు. పై వారు అడిగారో లేదో మాకు తెలియదు. ప్రజలకు జరిగిన అన్యాయానికి ఈ ప్రజాస్వామిక ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి.

మిస్టర్ స్పీకర్:— యు వాంట్ టు ఎలౌ అడ్జర్న్మెంట్ మోషన్.

శ్రీ యన్.టి. రామారావు:— ఫుల్‌స్టాప్‌లు, కామాలు నేను మార్చలేదు అన్నారు. రికార్డులు ట్యాంపర్ చేశారన్నారు.

మిస్టర్ స్పీకర్:— అవన్నీ వద్దు.

శ్రీ ఎన్.టి. రామారావు:— కాబట్టి ఆరోగ్య శాఖామాత్యులు కూడా వెంటనే రాజీనామా చేయాలి.

మిస్టర్ స్పీకర్:— మీరు అడ్జర్న్మెంట్ మోషన్ గురించి చెప్పినప్పుడు చెప్పండి.

Sri N.T. Rama Rao:- We are again pressing adjournment motion. తప్పకుండా అవసరం. చాలా ముఖ్యమయిన సమస్య. ప్రజలకు సంబంధించినది మన పరువు ప్రతిష్టలకు సంబంధించినది. కాబట్టి ఎలా చేయమని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- I have disallowed. That is my decision. నేను ఇంకొక మోషన్ చెప్పాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు మాట్లాడడం మంచిది కాదు. కూర్చోండి

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక్క నిముషం సర్. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. హైకోర్టు తీర్పు తరువాత రాష్ట్రంలో దాదాపు అత్యవసర పరిస్థితిలాంటి పరిస్థితి ఏర్పడింది. రాజకీయ సంక్షోభం ఏర్పడింది.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇచ్చిన దాని మీద ఎలౌడా, కాదా అని అడగండి అంతే.

Sri Ch. Vidyasagara Rao:- I am standing on a different footing, Sir. అడ్జర్న్‌మెంట్‌మోషన్ వల్ల కానీ లేక మీరు ఇచ్చిన రెండు గంటల చర్చలో కానీ మనం అత్యవసరంగా చర్చించవలసిన అంశం హైకోర్టు తీర్పు తరువాత రాష్ట్ర రాజకీయాలలో - నాకు ఈ సోదరులంతా 5 సంవత్సరాలు పరిపాలన చేయాలని ఆకాంక్ష ఉంది. చాలా సక్రమంగా, బ్రహ్మాండంగా ఇప్పుడున్న మంత్రులను ఈ మంత్రులను సాధారణ సభ్యులుగా చూడాలనే ఉత్సాహం లేదు. ఖచ్చితంగా 5 సంవత్సరాల పాటు రాజ్యం చేయాలని ప్రజలకు నీతివంతమయిన ప్రభుత్వం ఇవ్వాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో వీళ్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుకునే వాళ్లలో నేను ఒకడిని. ఇప్పుడు రామారావుగారు మిగతా సభ్యులు మేము అందరమూ కోరే సమస్య అత్యవసరంగా ఈ సమస్య చర్చించినట్లయితే వారికే ఉపయోగం. మాకు కాదు. ఈ సమస్య వల్ల మీకు తెలుసు ఈ సమస్య హైకోర్టు జడ్జిమెంటు తరువాత కానీ మిగతా సమ్మతి అసమ్మతి కార్య క్రమాల వల్ల శాసనసభ సక్రమంగా నడవడం లేదు. అజెండా కార్యక్రమాలలో లేని అంశాలు జెండాకు ఎక్కుతున్నాయి. దీని కోసం సమయం వృధా అవుతోంది. ఈ అసెంబ్లీ కాకుండా మీ ఛాంబర్‌లో కూర్చుంటూ మినీ అసెంబ్లీ అవుతోంది. ఇంకో పెద్ద అసెంబ్లీ ఉంది. మూపనార్‌గారు వచ్చి కూర్చున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఎవరు ఎక్కడ కూర్చున్నారో వద్దు. మీకు కావలసింది చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దాని వల్ల కార్యక్రమాలు జరగడం లేదు. హైకోర్టు తీర్పు మీద చర్చ జరిగితేనే కానీ ఈ జడ్జిమెంటులో ఎవరయితే అభిశంసనకు గురయిన అధికారులున్నారో వారి మీద యాక్షన్ తీసుకోవడానికి అవకాశం కలుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- నేను చప్పాను కదా. నేను ఇంకో రూపాన ఎలో చేస్తాను. మీరు చెప్పినప్పుడు చేశాను. దాని మీద ఎక్కువ తీసుకోవద్దు. వేరే రూపాన ఎలో చేసాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఏ విధంగా ఎలో చేసారో, డిసలో చేశారో మీరు మొదలు చేశారు. చర్చ ఎలో చేశాను అన్నారు. రెండు గంటల చర్చ ప్రారంభిస్తున్నాను. నేను చర్చ ప్రారంభిస్తున్నాను. ఐ హేవ్ ఆల్‌రెడీ స్టార్టెడ్.

Mr. Speaker:- I will allow you.

Sri Ch. Vidyasagar Rao:- I have already started the discussion.

మిస్టర్ స్పీకర్:- స్టేట్‌మెంట్ ఉంది. స్టేట్‌మెంట్ అయిన తరువాత నేను ఎలో చేస్తాను నాకు ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరి అనుమతితో ఈ స్టేట్‌మెంట్ చేయబోయే ముందు ఒక మాట చెబుతాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు, హైకోర్టులో ట్యాంపరింగ్ ఆఫ్ రికార్డ్స్ జరిగిందని చెప్పారు. ఆరోగ్య శాఖామంత్రిగారు రాజీనామా చేయాలని అన్నారు. నేను డిస్కషన్‌లోకి పోవడం లేదు. రామారావు అంటే నాకు గౌరవం. వారు పెద్ద వారు అనే గౌరవం వుంది.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఎలో చేయండి. వారు అనేది అని, డిస్కషన్‌లో చెప్పమంటారా? వాళ్ళు మాట్లాడతారా?

శ్రీ కె విద్యాధరరావు:- అధ్యక్షా, డిస్కషన్‌లో అన్నీ చర్చిద్దాము.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అంత ఓపిక లేకపోతే ఎలా వారికి? ఈ డిస్కషన్‌లో ఈ పాయింట్స్ రెయిజ్ చేసి, అప్పుడు రాజీనామా చేస్తే మీకు అవకాశం వుంటుంది. ఒక్క నిముషం ఓపిక లేకుండా కక్కుర్తిపడితే ఎలా? వారు అన్ని మాటలు మాట్లాడి, నన్ను మాట్లాడవద్దంటారు ఏమిటి? ఇది ఏమిటండి?

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ మహానుభావుడికి అవకాశం యిస్తే మాకు వద్దు. ప్రజలు అవకాశం యిస్తే వస్తాము. అది ఖాయం.

శ్రీ కె రోశయ్య:- ప్రజలు స్పష్టమైన తీర్పు చెప్పి మీకు పరిపాలనార్హత లేదు. మీరు అక్కడ కూర్చోండి అన్నారు. మమ్మల్ని పరిపాలన చేయండి అని అన్నారు. ఇంకా ఏమిటండి?

Mr. Speaker:- Now the matter is over. I am coming to the discussion.

(INTERRUPTIONS)

ఇప్పుడు డిస్కషన్‌లోకి వెడదాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు డిస్కషన్‌లోకి పోదాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ప్రజలు స్పష్టమైన తీర్పును హైకోర్టు ద్వారా యిచ్చారు.

Sri K. Rosaiah:- You have permitted me to make a statement.

(INTERRUPTIONS)

Mr. Speaker:- Now I am allowing the discussion. It will come for the discussion.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ప్రజలు స్పష్టమైన తీర్పు యిచ్చి 5 సంవత్సరాలు పరిపాలించండి అంటే, సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రిని మార్చే గతి మీకు పట్టింది. మాట్లేడే నైతిక బాధ్యత వుందా ఆ మహానుభావుడికి? మళ్ళీ మాటలు ఏమిటి?

(శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ లేచి నిలబడి మాట్లాడడానికి అనుమతి కోరారు)

Mr. Speaker:- I have allowed him.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రజలు తీర్పు యిచ్చిన తరువాత కూడా, అసమ్మతి ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, విద్యాధరరావుగారు ఏవో, ఏవో మాట్లాడారు. వారు మాట్లాడకపోతే నేను జవాబు చెప్పవలసిన పనిలేదు. వారు మాట్లాడేది మాట్లాడి, నేను మాట్లాడతానంటే వద్దనడం ఏమిటి? ప్రజలకు తెలుసు. తగు సమయంలో తగు తీర్పులు ఇంతవరకు యిస్తూ వచ్చారు. భవిష్యత్తులో కూడా యిస్తారు. నువ్వు తొందరపడనక్కర లేదు. నేను తొందరపడనక్కరలేదు. ఏదో జబ్బులు వరమకోని వాపు కాదు బలం వచ్చింది అనకండి విద్యాధరరావుగారూ. ఓపిక పట్టండని మనవిచేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని):- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

شری محمد امان اللہ خان :۔ مانٹاریٹیز کے جو مسائل ہیں اس تعلق سے بی اے سی میں بڑی مشکل سے شامل کروادیا تھا۔ اس کو ملتوی رکھا گیا۔ پھر اس مسئلہ کو روز ایجنڈہ میں شامل کیا جارہا ہے۔

مسٹر اسپیکر:۔ آپ لوگ نہیں چلنے دے رہے ہیں۔ آپ لوگوں کی غلطی ہے۔

شری محمد امان اللہ خان:۔ میری دونوں جانب سے بھی درخواست ہے کہ مانٹاریٹیز کے مسائل پر بحث کرنے کیلئے آپ لوگ ہمارا ساتھ دیں۔ میرے بولنے کا مطلب یہ ہے کہ سوالات کو معطل کریں۔ میڈیکل کالجس کے مسئلہ کو بھی منسوخ کرتے ہوئے مانٹاریٹیز کے مسائل پر دونوں جانب سے بھی میری گذارش ہے کہ آدھا گھنٹہ کیلئے بحث کی اجازت دیں۔ وقف بورڈ، مانٹاریٹیز کمیشن، فینانس کارپوریشن اور اردو زبان کے مسائل ہیں۔ یہاں پر ایک کروڑ آبادی کا معاملہ ہے۔ دونوں جانب میری گذارش ہے کہ اسمبلی چلنا چاہیئے۔ موپنار صاحب حیدرآباد آئے ہوئے ہیں۔ چیف منسٹر رہتے یا چیف منسٹر جاتے ہیں ہمیں نہیں معلوم۔ میری درخواست ہے کہ مانٹاریٹیز کے مسائل پر آدھا گھنٹہ بحث کیلئے اجازت دیجئے۔

مسٹر اسپیکر:۔ پورے لوگ جو کہینگے اس پر چلنا چاہیئے۔

شری محمد امان اللہ خان:۔ پہلے مانٹاریٹیز کے مسائل پر بحث کیلئے لے لیجئے۔

مسٹر اسپیکر:۔ تمام اپوزیشن لیڈرس کہیں تو مجھے کوئی اعتراض نہیں ہے۔

شری محمد امان اللہ خان:۔ میں کہنا چاہتا ہوں کہ سارے اپوزیشن لیڈرس اور سرکاری بنچس سے درخواست کرتا ہوں کہ یہاں پر ایک کروڑ عوام کی آپ ھمدردی حاصل کیجئے۔

శ్రీ వై. రామకృష్ణుడు (తుని):- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

Mr. Speaker:- No point of order. ఒక్కసారి నా మాట వినండి నేను మిమ్మల్ని ఎలా వేస్తున్నాను.

(INTERRUPTIONS)

(Sri N. Chandrababu Naidu, Sri P. Nageswara Rao, Sri Y. Ramakrishnudu, Sri A. Madhavareddy are on their legs)

Mr. Speaker:- When I have allowed him, you must hear him.

Sri Mohd. Amanullah Khan (Chandrayanagutta):- This is my request to the House.....

Mr. Speaker:- I am not allowing now. Unless they come forward, I cannot allow now. This is my ruling.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మేము స్టేట్‌మెంట్ అడగలేదు.

(ఇంటరప్షన్స్)

(ఇంటరప్షన్స్ మధ్యలో శ్రీ కె. రోశయ్య తమ స్టేట్‌మెంట్ చదువుతూనే వున్నారు)

**ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన**
**ఆర్మూరు తాలూకాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద మునిగిపోయిన భూముల గురించి**

Sri K. Rosaiah:- With your kind permission, I will make a brief statement of a few lines.

The above main L.A.Q. has come up before the State Legislative Assembly orignially on 3-9-1992. Upon the request of Sri M. Venkateswara Rao, Hon'ble Member to obtain some more information the question was post-poned to 17-9-1992. On the day fixed, on behalf Hon'ble Chief Minister I have replied the question and supplementaries thereon to the House. At the persistant demand of the Members I have agreed to have a meeting for further examining the issue in the committee Hall of Assembly on 21-9-1992 at 4.00 P.M. Accordingly I was present with all the concerned Officers and records in the Committee Hall upto 5.00 P.M. on 21-9-1992 thinking the Hon'ble Members would attend. But unfortunately not a single Member interested in the subject has attended the meeting. This is submitted to the House for favour of information.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- నో, నో.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇది ఏమి బిజినెస్? ఈ బిజినెస్ నడుస్తుందా?

(ఇంటరప్షన్స్)

లేరు ఆయన. ఇది జరగలేదు. ఇది ప్రయారిటీగా తీసుకోండి అని అన్నాము కదా.

## ప్రకటన

## ప్రశ్నలు – సమాధానములు గురించి

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, మీరు స్టార్టు చేయండి· Before going to that I am to announce that all the questions are deemed to have been answered. *

## సభా కార్యక్రమము

9·40 శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- సార్, ఇప్పుడు నేను మీకు మనవి చేసేదేమిటంటే,
ఉ· ఈ సబ్జెక్టు ప్రధానంగా అడ్జర్న్మెంట్ మోషనా లేక రెండు గంటల డిస్కషనా? అనవాయితీ ఏమిటంటే, ప్రధాన ప్రతిపక్షనాయకుడు మూవ్ చేయాలి· I am also requesting him to move the motion. Before that, my humble submission is that.....సార్ ఇప్పుడు మీరు సభకు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది· మాతోబాటుగా సభా నాయకుడు ఇంతవరకు అయినా ఉంటే,··· ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నాడో లేదో మాకు డవుట్‌ఫుల్‌గా ఉంది· He must also assure the House that his Government is functioning. His Council of Ministers is there. సార్ ఇప్పుడు మాకు వచ్చిన అనుమానం ఏమిటంటే, ఈ వేళ మీరు మొత్తం ప్రోగ్రామ్ అడ్వాన్సు చేస్తున్నారని, అప్రాప్రియేషన్ బిల్లును ఈ వేళటికి అడ్వాన్సు చేసి, పాస్ చేయించి, నాయకుడిని మారుస్తున్నారని దాని కోసం మూపనార్ విమానంలో దిగారని, ఆయన మంతనాలు చేస్తున్నారని అనే విషయం వచ్చింది· ఇటువంటి సందర్భంలో అధ్యక్షా, ఒక ప్రెషర్ గ్రూప్ ఇక్కడ నుండి ఢిల్లీకి పోయింది· అందులో మా జీవన్ రెడ్డిగారు కూడ ఉన్నట్టున్నారు· ఆ ప్రెషర్ గ్రూప్ తరువాత రోశయ్యగారిలో ప్రెషర్ గ్రూప్ ఒకటి ఉంది· సమరసింహారెడ్డిగారి హై ప్రెషర్ గ్రూప్ ఉంది· రామచంద్రారెడ్డిగారి మీడియం ప్రెషర్ గ్రూప్ ఉంది· అధ్యక్షా, మంత్రివర్యులు అక్కడ ఉన్నారు – డాక్టర్ పి·వి· రంగారావుగారి సున్నితమైన గ్రూప్ కూడ ఉంది· ఆ సందర్భంలో ఏమి అవుతుందో ఎవరికి తెలియని పరిస్థితిలో ఎవరు ముఖ్యమంత్రి అవుతారో, ఎవరు మంత్రులుగా ఉంటారో తెలియటం లేదు· ఈ పరిస్థితులలో ఈవేళ మీరు అప్రాప్రియేషన్ బిల్లు తీసుకొంటున్నారా, లేదా? This is a very important thing. If we see all the newspapers, throughout the country, from the first page it is clear that Hon'ble Speaker is going to advance the Appropriation Bill today in due consultation with all opposition parties, only to facilitate the passing of the Bill here and to help the Congress Party to change the leadership of Andhra Pradesh.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి· నన్ను చెప్పనిస్తే చెబుతాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ··· అది చెప్పమనండి·

---

* అనుబంధంలో చూడనగును·

మిస్టర్ స్పీకర్:- మీరు నన్ను చెప్పమన్నారు కదా! నేను చెప్తుతాను. నేను ఏద్కెనా టూర్ మీద వెళ్ళితే అడ్వాన్స్ చేసుకోవచ్చు, లేదా నిర్ణయం తీసుకొంటాను. కాని ఈ రోజుకి అప్రాప్రియేషన్ బిల్లు అడ్వాన్స్ చేయమని నాకు ఎటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ లేవు. అడ్వాన్స్ చేసినట్లయితే అపొజిషన్ వారిని సంప్రదించి చేస్తాను. అలాంటిది లేదు కనుక నో డిస్కషన్స్. ఏ ప్రెషర్ లేదు. అందరూ ఉన్నారు. స్పీకర్‌కు ఎట్లా తెలుస్తుంది? విద్యాసాగర్ రావుగారికి తెలుస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మీ పేరు మెన్షన్ చేశారు సార్.

మిస్టర్ స్పీకర్:- నా పేరు ఏమి రాలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం చెబుతాను. ఈ సభ ప్రారంభించి నెల రోజులు దాటిపోయింది. నెల రోజులుదాటి పోయిన తరువాత అయినా బడ్జెట్ సమావేశం ప్రారంభించలేదు. దురదృష్టవశాత్తు ఒక్క రోజు కూడ బడ్జెట్ పైన చర్చ ఈ రోజు వరకు జరగలేదు. ప్రభుత్వం వారు తమ కార్య కలాపాలను ఈ సభలో చర్చించుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ సభలో మనం చేస్తున్న పని ఏమిటంటే, ఒకరినొకరు దూషించుకోవడంలో పోటీ పడటం తప్ప ప్రజల సమస్యల గురించి ఆలోచించ డానికి ఎవరూ ఇక్కడ కూర్చోలేదు. అంతకంటే ఎక్కువగా, కాంగ్రెస్ పార్టీ వారు అధికార పీఠాన్ని లాక్కోవడానికి పోటీ పడటంలో, తగాదాలలో పడి, ఈ సభలో జరుగుతున్నటువంటి విషయాలను మరచిపోతున్నారు. ఈ సభ ఉందనే విషయాన్ని మరచిపోతున్నారు. అధ్యక్షా, నా ఉద్దేశమేమిటంటే, ఈ సభలో మనం ఏమి చేయాలనేటటువంటి విషయాన్ని గుర్తు చేయాలనుకొంటున్నాను తప్ప అంతకు మించి వేరే ఉద్దేశ్యం నాకు లేదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- నేను చాల అప్రిషియేట్ చేస్తాను, అట్లా అందరూ గుర్తిస్తే.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ రోజు పరిస్థితి ఎలా ఉందంటే అధ్యక్షా, అసలు ఈ ప్రభుత్వం ఉందా, లేదా, అనేటటువంటి అనుమానం కల్గుతున్నది. ప్రభుత్వం పక్షం నుండి వారు ఇక్కడ చేసిన వాగ్దానాల ప్రకారం మాదాల జానకిరాం గురించి ఒక స్టేట్‌మెంట్, తెలంగాణా అభివృద్ధిని గురించి ఒక స్టేట్‌మెంట్ మాకు రావలసి ఉంది. ఇన్ని వాగ్దానాలు వదిలిపెట్టి, రోశయ్యగారు, "నేను నాలుగవ తారీఖున పెడితే ఎవరూ రాలేదు" అంటున్నారు. ఆయన ఎవరికి చెప్పకుండా రాలేదంటే ఎట్లా అధ్యక్షా. అంటే మళ్ళీ ఒక తగాదా మొదలు పెట్టాలనే ఉద్దేశమా?

శ్రీ కె. రోశయ్య:- నేను రమ్మని నోటీసు ఇచ్చాను అధ్యక్షా. లెట్ హిమ్ నాట్ డిస్టార్ట్ ది రికార్డ్స్. వారి అభిప్రాయం ఏద్కెనా చెప్పాలంటే చెప్పమనండి. అంతేకాని, Let him not distort the records. I have extended invitation on the floor of the House.

Mr. Speaker:- Open invitation to go over to the meeting was there.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇంతకూ నాకు కనపడుతున్నది ఏమిటంటే అధ్యక్షా. ఈ రోజు కూడ ఈ సభలో మరి ప్రజల సమస్యల గురించి చర్చించే ఉద్దేశం లేనట్లుగా ఉంది. ఎంత సేపటికి "అది నీవు తిట్టావు అంటూ, ఇది నీవు తింటావు అంటే" సమయం గడుపుతున్నారు. నేను ఎన్నికైన నియోజకవర్గానికి పోతే, "వీడిని ఎన్నుకొన్నాం. వీడిని ఎన్నుకొంటే మా ఊరికి మంచినీళ్ళు తీసుకొనిరాలేదు, రోడ్లు వేయించలేదు, పాఠశాలలో టీచర్ లేనటువంటి పరిస్థితి ఉంది" అని అందరూ తిట్టుతుంటే, జవాబు చెప్పలేని పరిస్థితి ఏర్పడుతున్నది. ఇక్కడ కూడ మేము తిడితే మీరంతా గమ్మున ఉండాలి కాని, తిట్టారని పోటీకి ఎందుకు తిడుతున్నారు? అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు తిడుతారు. ప్రజల సమస్యలు ఎన్నో ఉంటాయి. వాటిని పరిష్కరించడానికి మనం సభలో ఉన్నాం. దానిని గమనించి, సభను నడిపించుకోవాలి. ప్రజానీకాన్ని తృప్తిపరిచే ప్రయత్నం చేయాలి కాని, "నీవు అది తిట్టావు, నేను ఇది తిట్టాను", అంటూ సమావేశాల్లో కాలాన్ని గడుపుతున్నారు. ఇది మహా తప్పు ప్రజలు ఎప్పుడూ దీనిని సహించరనే విషయాన్ని మనమంతా గమనించాలని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మా అందరికీ ఒక మాట చెప్పాలి. ఎవరైనా ప్రభుత్వం పక్షం నుండి మాకు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు రాజీనామా చేశారా, లేదా, లేకపోతే చేయబోతున్నారా? లేకపోతే చేయడం లేదా? ఈ విషయాన్ని తేల్చి చెప్పితే గాని ముందుకు పోవడానికి వీలులేదు.

మిస్టర్ స్పీకర్:- రాజీనామా చేశారని మీరు ఎందుకు అనుకొంటున్నారు?

శ్రీ సి. నర్సిరెడ్డి:- వాళ్ళు చెప్పలేని పరిస్థితిలో ఉంటే రాష్ట్రం ఇదే విధంగా గందరగోళంగా ఉంటుంది. ప్రభుత్వం తమ యొక్క బాధ్యతను గ్రహించాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు సమయం అంతా తీసుకొంటున్నారు. మీరు అన్నది కరెక్టే. వాళ్ళ మాదిరిగా మనం కావద్దు అనే భావన రావాలి. మీరు తొందరగా ముగించండి. మీరే రెండు గంటలు తీసుకొంటే, తరువాత మైనార్టీల ఇష్యూ ఉంది. అది రాకుండా ఉండాలంటే మీరు రెండు గంటలు తీసుకోండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మైనార్టీల ఇష్యూ తప్పకుండా రావాలి అధ్యక్షా. కాని వారు ప్రభుత్వంలో ఉంటామో లేదో అనే అనుమానం ఉంది. వాళ్ళ నిర్ణయం ఏమిటో తెలిస్తే ఏదైనా ఆలోచించడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:- అది అంతా సరిగానే ఉంది. మీరు డిస్కషన్ చేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఉంటామని చెప్పడానికి కూడ వారు భయపడుతున్నారు. చెప్ప డానికి కూడ భయపడుతున్నారంటే అంత ధైర్యం లేదు అన్న మాట. అధ్యక్షా మాకు చెప్పించాలి... అసలు ఈ ప్రభుత్వం కొనసాగుతుందా? లేదా? అది చెప్పితే మా స్పందన ఎలా ఉంటుందో చెప్పుతాము.

మిస్టర్ స్పీకర్:- నాకు తెలిసినంతవరకు అందరూ ఉన్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మీకు తెలుసు, నాకు తెలుసు. కాని ఈ రోజు వాతావరణం ఎట్లా ఉన్నదంటే, ముఖ్యమంత్రిగారు రాత్రి రాజీనామా చేశారు అంటున్నారు. లేదు, ఇప్పుడు 10 గంటలకు చేశారు అంటున్నారు. ఏదైనా నిజం మాకు చెప్పవచ్చు కదా! చెప్పడానికి ఎందుకు సాహసించడంలేదు. సమరసింహారెడ్డిగారు ఊరికే జోరుగా లేస్తారు. ఈ మాటకు సమాధానం చెప్పమనండి. రోశయ్యగార్ని చెప్పమనండి.

(ఇంతలో ముఖ్యమంత్రిగారు సభలో ప్రవేశించారు)

ముఖ్యమంత్రిగారు వచ్చారు. చాలా సంతోషం. మా అనుమానాలన్నీ తీరిపోతాయి.

మిస్టర్ స్పీకర్:- ఆయన వచ్చారు కనుక తీరిపోయినట్లే మళ్ళా మీకు అనుమానం ఎందుకు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఉన్నారు కానీ పని చేస్తున్నారా, లేదా? ఏమి చేస్తున్నారు అనేది కావాలి.

మిస్టర్ స్పీకర్:- అందరూ పనిచేస్తున్నారు. డిస్కషన్ మొదలు పెట్టండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, పెద్దలు నర్సిరెడ్డిగారు నా పేరు ప్రస్తావించారు. అలాగే విద్యాసాగర్‌రావుగారు అదే ప్రస్తావిస్తున్నారు. అధ్యక్షా - మేము పని చేస్తున్నాం అండీ, ప్రభుత్వం ఉందండీ. పని జరుగుతూ ఉన్నదండీ. శాసనసభ నడుస్తూ ఉందండీ. బెల్లంకొట్టిన రాయిలాగా మేము ఏమి కూర్చోడం లేదు. మేము పనిచేస్తూ ఉన్నాం. దాని విషయంలో మీరు ఎలాంటి సంకోచం పెట్టుకోవద్దు. అని గౌరవసభ్యులలో మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు పనిచేస్తున్నందుకు చాల ధన్యవాదాలు. దయచేసి పూపనార్‌గారు ఏమి చేస్తున్నారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- అది విద్యాసాగరరావుగారికి బాగా తెలుసు. కాని అడుగుతున్నారు. విద్యాసాగరరావుగారికి బాగా తెలుసు కనుక అది రానివ్వకుండా మాట్లాడుతున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ మధ్యనే మన రాష్ట్రానికి మురళీమనోహర్ జోషిగారు వచ్చారు. పోయారు. ఉత్తరప్రదేశ్‌లోకి చాలామంది పోతున్నారు. వాళ్ళందరూ ఏం పని చేస్తున్నారో, వీళ్ళు కూడ అదే పని చేస్తున్నారు సార్. 9.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ రోజు 12 మెడికల్, 8 డెంటల్ కాలేజీలు ఇల్లీగల్‌గా యివ్వడంలో చాలా అవకతవకలు చేసుకోవడం జరిగింది. భారీ ఎత్తున అవినీతికి కూడ పాల్పడటం జరిగింది. ఈ రోజు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. సంచలనం సృష్టించిన ఈ విషయాన్ని మనం చర్చించడానికి ఎన్నో రోజులు నిరీక్షించిన తర్వాత ఈ రోజు ఎలవ్ చేయడం జరిగింది. ఈ విషయం మీద ఎడ్జర్న్‌మెంటు మోషను యిచ్చాం.

కాని రోశయ్యగారు అడ్జర్న్‌మెంటు మోషన్ కాదు అనే విధంగా ఏదో బిజినెస్సు ట్రాన్‌శాక్ట్ చేయాలని చూస్తున్నారు. అది కూడ లీగల్ కాదని తెలియజేస్తున్నాను. ఈ రోజు ముఖ్య మంత్రిగారు వెళ్ళిపోతున్నారు. ఆయన మీదనే ఆరోపణలన్నీ. ఆయన వెళ్ళిపోతే నేను ఎవరికి చెప్పాలి అని అడుగుతున్నాను అధ్యక్షా. వినండి. (ట్రెజరీ బెంచెస్ వైపు చూస్తూ) అయిపోయింది. ఇంకేమీ మాట్లాడడానికి మీకు రైట్ లేదు. వీళ్ళందరూ పాపం ... చెప్పేపది విని, దానికి సమాధానం చెప్పండి. అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రిగారి మీద నాకు ఒక డౌట్ వచ్చింది. రాత్రి ఒకటిన్నరా రెండు గంటలకు రెజిగ్నేషను యిచ్చారని అంటున్నారు. రిజిగ్నేషను యిచ్చి, ఆయన కొన్ని కండిషన్సు పెట్టాడు. నన్ను ప్రాసిక్యూట్ చేయకుండా చూడండి; నా మీద యాక్షను తీసుకోకుండా చూడండి; నాకు ఏదైనా పదవి కల్పించమని రాత్రి నుంచి నెగోషియేషన్సు జరుగుతున్నాయి. ఇది వాస్తవం కూడ. నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానంలో వున్నారు)

**వివరణ నిమిత్తం కోరిన అంశం:**

**రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషను అనుమతి కొరకు అభ్యర్థన**

చైర్మన్:- చంద్రబాబునాయుడుగారూ, వన్ మినిట్. ఇప్పుడు హైకోర్టు జడ్జిమెంట్ మీద మనం డిస్కస్ చేస్తున్నాం.

శ్రీ. ఎన్. చంద్రబాబునాయుడు:- అదే సార్. హైకోర్టు జడ్జిమెంటు మీదనే ప్రాసిక్యూట్ చేయకూడదని హైకమాండుని ప్రాధేయపడుతున్నాడు ముఖ్యమంత్రిగారు.

(అంతరాయం)

Sri D.K. Samarsimha Reddy:- Point of order, Sir.

Chairman:- What is the point of order?

Sri N. Chandrababu Naidu:- Who is he, Sir? Let him know that I am on my legs. Let him resume his seat.

(INTERRUPTIONS)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేనెవరో తెలియకపోతే కాస్త తెలుసుకోమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా,...... అధ్యక్షా....

ఛైర్మన్:– కూర్చోండి విద్యాధరరావుగారూ, మీకు యిస్తాను అవకాశం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– తమరి అనుమతితో నేను మాట్లాడుతున్నాను. గౌరవ సభ్యులు ఈ రోజు హైకోర్టు తీర్పు మీద ఒక నోటీసు యిచ్చారు. స్పీకర్‌గారు దానిని డిస్‌అలవ్ చేసి రెండు గంటల డిష్కషను యిచ్చారు. తీర్పు, ఆ తీర్పుకి సంబంధించిన అంశాలను గురించి ప్రస్తావించి, మాట్లాడమనండి తప్ప తమ ఊహాలలో, తమ కలల్లో ఏవేవో ఊహించుకుని వాటన్నింటినీ సభలో చెప్పడం సభా సంప్రదాయాలకు మంచిది కాదు. దానిని తాము కాస్త కంట్రోల్ చేయండి. ఎవరినిపడితే వారిని అరెస్టు చేయవద్దనీ, ప్రాసిక్యూట్ చేయవద్దనీ అంటున్నారంటే ... ఆయనకు తనసెక్కడ అరెస్టు చేస్తారేమోనని భయం ఉంటే చెప్పుకోమనండి గాని వేరే సంగతి మాత్రం ప్రస్తావించవద్దని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు.– ముఖ్యమంత్రిగారి తరఫున వకాల్తా తీసుకుని మాట్లాడుతున్నాడు ఈ మహానుభావుడు. ఈయన ఆశపడుతున్నాడు రేపు మార్పులో తన పేరు ప్రతిపాదిస్తారని తను ముఖ్యమంత్రిననే ఆశ ఉందేమో కాని ... చర్చలో మా యిష్టానుసారం మాట్లాడతాము. ఏదైనా అన్‌పార్లమెంటరీ వుంటే, రూల్సుకి వ్యతిరేకంగా వుంటే తమరివ్వండి గాని... లేకపోతే ఈ మహానుభావుడి సలహా కావాలా? ఉచిత సలహాకి బైట ప్రాక్టీసు పెట్టుకోమనండి, ప్రజా ప్రాక్టీసు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఈ సభలో బుద్ధికి వచ్చినట్లుగా, యిష్టానుసారంగా మాట్లాడటం మంచి సాంప్రదాయం కాదు. రూల్సు ప్రకారం చట్టబద్ధంగా వాళ్ళు ఏ నోటీసు యిచ్చారో దానికి సంబంధించి మాట్లాడమనండి. మేము జవాబు చెబుతాము. అంతేకాని వాళ్ళకు అనుమతి యిచ్చారంటే .... యివన్నీ రికార్డులోకి పోనిస్తే... యిటు బారెడు, అటు బారెడు తిప్పి కొట్టినప్పుడు మళ్ళీ దానికి అడ్డం రావద్దండి.

శ్రీ కె. విద్యాధరరావు:– ఈయనెవరండీ సమాధానం చెప్పడానికి! ముఖ్యమంత్రి చెప్పాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నేనెవరో తెలియడానికి అఫీషియల్ డైరీ తీసుకుని చదువుకోమనండి. తెలుస్తుంది.

ఛైర్మన్:– మనం ఏమి మాట్లాడుతున్నామో ప్రెస్ చూస్తోంది. దయచేసి నిశ్శబ్దంగా ఉండండి.

వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషను అనుమతి కొరకు అభ్యర్థన.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సమరసింహారెడ్డిగారికి డౌట్సు వచ్చాయి, నేను సబ్జెక్టు మాట్లాడలేదని. నేను సబ్జెక్టే మాట్లాడుతున్నాను. దయచేసి ఇంటరప్టు కాకుండా ఆఖరున ఆయన సమాధానం చెప్పమనండి. మెడికల్ కాలేజీలు యిచ్చినదానిలో డాక్యుమెంట్సు ఫోర్జరీ చేయడం జరిగింది. చీటింగు జరిగింది. కరప్షను జరిగింది. వీటిపైన యాక్షను తీసుకోవలసిన అవసరం వుంది. ఒక్క ముఖ్యమంత్రి దానికి బాధ్యుడు కాదు. ఇక్కడ కోర్టులో జడ్జిమెంటు, దాని పూర్వాపరాలూ చెబుతాను. ఆరోగ్యశాఖా మంత్రిగారు రోశయ్యగారు కూడ యిందులో బాధ్యులు. ఏదయితే ఎక్స్‌పర్టు కమిటీలో రిపోర్టు పెట్టారో ఆ రిపోర్టును టాంపర్ చేశారు. ఏదైతే ఎక్స్‌పర్టు కమిటీగా వేశారో అది కూడ బోగస్ కమిటీ. అందులో బోగస్ మెంబర్లని వేశారు. ఈ రోజు రోశయ్యగారు మిస్‌లీడ్ చేశారు. మొత్తంలో ఆయన చేయవలసిన డ్యూటీస్ చేయకుండా యివన్నీ యాక్టు చేయడం జరిగింది. మీ ద్వారా డిమాండు చేసేది ఐ.పి.సి. సెక్షను కింద.....

ఛైర్మన్:- చంద్రబాబునాయుడుగారూ.....

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):- గౌరవ సభ్యులు చంద్రబాబు నాయుడుగారు పత్రికలలో వచ్చినదానిని మాట్లాడే సంప్రదాయం ఈ ప్రతిపక్షంలో గతంలో ఎప్పుడూ లేదు. కాని పత్రికలలో చూసి హైకమాండు అని అడిగినాడు. హైకమాండు ఉందా, లో కమాండు ఉందా? "ఒకటే కమాండు మీకుంది. కోర్టులలో ఛీ కొట్టినా సిగ్గు లేదు. మీరు మాట్లాడుతున్నారా మా గురించి?"

(తెలుగుదేశం గౌరవసభ్యుల నుండి అభ్యంతరం)

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

ఛైర్మన్:- కూర్చోండి. ఆయనని రిప్లయ్ చెప్పనివ్వండి ముందు. మీకిస్తాను. లీడర్ ఆఫ్‌ది హౌస్ ఆయన. ఆయన మాట్లాడుతుంటే వినండి. ప్లీజ్. ప్లీజ్ సిట్ డౌన్. ప్లీజ్ సిట్ డౌన్. ముద్దుకృష్ణమనాయుడుగారూ మీకు యిస్తాను అవకాశం కూర్చోండి. మాధవరెడ్డిగారూ ప్లీజ్ సిట్ డౌన్.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- దయచేసి వినండి. కాంగ్రెసు పార్టీకి కొన్ని సంప్రదాయాలున్నాయి. సంప్రదాయాలు తప్పించి మేము పోము. వారికి మమ్మల్ని అనే స్థాయి రాలేదు. కోర్టులు ఛీ కొట్టినా పోనందువల్ల ప్రజాకోర్టు వారిని బైటకు పంపిందన్న సంగతి మీరు గుర్తుంచుకోండి. మీరు నవ్వి యిట్లాట్లా అన్నంత మాత్రాన పెద్దగా ఏమీ ప్రజలు మోసపోరు. మా కాంగ్రెసు పార్టీ, మా హైకమాండు. మా మధ్య ఏమి జరుగుతోందో తెలిసే అవకాశం లేని మీరు పత్రికల ద్వారా తెలుసుకోలేరు. అనవసర మైన మాటలతో దయచేసి.....

శ్రీ కె. విద్యాధరరావు:– అయితే మీరు చెప్పండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– "నేను చెప్పేటప్పుడు చెబుతానయ్యా. హోయిహోయి నీకు చెప్పాలా? విద్యాధరరావుకి చెప్పాలా? మీ పార్టీకి చెప్పాలా? ఎవరికి చెప్పాలో. ప్రజలకు చెప్పుకునే రోజు చెప్పుకుంటాం. దయచేసి మీరు అన్‌పార్లమెంటరీ అన్‌పపార్లమెంటరీ అంటూ ఏదో మాట్లాడినంత మాత్రాన ప్రజలు నమ్మరు. ప్రజలకు బాగా తెలుసు అన్న సంగతి మీకు మనవిచేస్తున్నాను."

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, వినండి...

ఛైర్మన్:– నేను చెప్పేది జడ్జిమెంటు మీద డిస్కషన్ ఎలవ్ చేశామని. జడ్జిమెంటు ఏమందీ, దానిని కోట్ చేస్తూ రీసెంట్ ఇన్‌సిడెంట్స్ పేపర్లలో....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను జడ్జిమెంటు కోట్ చేస్తూ మాట్లాడు తున్నాను. ఈ రోజు అసెంబ్లీలో చర్చ అవుతుంది అని నిన్ననే మేము ప్రిపేర్ అయ్యాము. మూడు రోజులు డిస్కషన్ జరగాలి. దీనిలో ఎన్ని చేయాలో అన్నీ చేశాం అధ్యక్షా. ఒక్క ముఖ్యమంత్రిగారే కాదు, యిందులో రోశయ్యగారికి కూడ భాగం వుంది. ఆయన కూడ కలిసి యివన్నీ నడిపించారు. ఇందులో చీటింగ్ జరిగింది. క్రిమినల్ కాన్స్పిరసీ జరిగింది. మిస్‌చీఫ్ జరిగింది. ఫోర్జరీ జరిగింది. అందుకనే అధ్యక్షా, మీ ద్వారా డిమాండు చేశాం. మీ ద్వారా గవర్నరును డిమాండు చేసేది ఐపిసి 120 ఎ క్రింద క్రిమినల్ కాన్స్పిరసీ ఒకటి. అదే విధంగా సెక్షను 204 – destruction of document to prevent production as evidence. సెక్షన్ 415 కింద చీటింగ్. సెక్షన్ 425 కింద మిస్చీఫ్. 463 కింద ఫోర్జరీ. సెక్షన్ 464 making a false document అధ్యక్షా, యిన్ని సెక్షన్ల కింద ముఖ్యమంత్రిగారిని ఐ.పి.సి కింద ప్రాసిక్యూషను చేయాల్సివుంది. ముఖ్య మంత్రి, రోశయ్యగారు యిద్దరూ కలిసి ఎన్ని చేయాలో అన్నీ చేశారు. ఇద్దర్నీ ప్రాసిక్యూట్ చేయాల్సిన అవసరం వున్నది. ఏదో రాజీనామా చేస్తే అయిపోతుందని ముఖ్య మంత్రిగారు అనుకుంటున్నారు అధ్యక్షా. అది కరెక్టు కాదు. రాజీనామాతో సరిపోదు. ఈ గవర్నమెంటుని డిస్‌మిస్ చేయాలి. ఫ్రెష్ మాండేట్ తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా ఈ రోశయ్యగారు, ఆయన అనుకుంటున్నాడు మాకు సంబంధం 10.00 లేదు, మొత్తం ముఖ్యమంత్రి అనుకుంటున్నాడు మొత్తం ఈ రోజు ముఖ్యమంత్రి ఉ. ఏదయితే చేశారో అన్నింటిలోనూ రోశయ్యగారు భాగస్వాములే. ఆయన అంగీకరించారు. అందుకే బ్రహ్మాండమయిన నిర్ణయం అన్నారు. కామాలు, ఫుల్‌స్టాపులు లేకుండా మొత్తం చూశారని, ప్రాఫిట్ చేశారని, ముఖ్యమంత్రిగారు దీనిని సాహసోపేతమయిన నిర్ణయంగా పొగిడారు. అలాంటి నిర్ణయం కాబట్టి బిజినెస్ రూల్స్ చూడకుండా ఏదయితే ఓత్ తీసుకున్నారో అది వయొలేట్ చేశారు కాబట్టి ఇక్కడ ముఖ్యమంత్రిగారిని, రోశయ్యగారిని

ఇద్దరిని డిస్మిస్ చేయడమే కాకుండా ప్రాసిక్యూట్ చేయవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. వారి మీద కేసు ఎస్టాబ్లిష్ చేస్తున్నాను. ఈ రోజు 12 మెడికల్ కాలేజీలు, 8 డెంటల్ కాలేజీలు యిచ్చారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 8 మెడికల్, ఒక డెంటల్ కాలేజీ ఉంటే 12 మెడికల్ కాలేజీలు, 8 డెంటల్ కాలేజీలు యిచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని నేను మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజు ఆలోచిస్తే కొన్ని విషయాలను గురించి మొదటినుండి ఆలోచించాల్సిన అవసరం ఉంది. మొట్టమొదటినుండీ కూడా ఒక పద్ధతి ప్రకారం ఈ కాలేజీలు యివ్వడం జరిగింది. డబ్బులకు ఆశపడి ఇవన్నీ యిచ్చారని తెలియజేస్తున్నాను. విద్యను వ్యాపారం చేయాలని, సారాయిని గానీ, టెండర్స్‌ను గానీ, రాష్ట్రంలో అన్ని పనులకు డబ్బులు వసూలు చేశారు. ఫైనల్‌గా ఆలోచించి ఈ విధంగా ఎడిషనల్‌గా ఆదాయం రావాలనేదాని కోసం ఈ కాలేజీలకు యిచ్చారని తెలియజేస్తున్నాను. అందరూ ఆలోచిస్తే సెక్షన్ 3 (ఎ) ఎమెండ్‌మెంట్ క్యాపిటేషన్ ఫీజ్ ఉంది. దీనికి ఎమెండ్‌మెంట్ చేసింది- 15.4.92వ తేదీన. దీన్ మీద నోటిఫికేషన్ యిచ్చారు; జి.వో ప్రైవేటు కాలేజీలను ఎలా చేయవచ్చునని జి.వో ఎం.ఎస్. నెం. 250/92, 22.5.1992న యిచ్చారు అధ్యక్షా, అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేశారు 25.5.92న అంటే జి.వో యిచ్చిన మూడు రోజుల్లో పేపర్ ఎడ్వర్‌టైజ్‌మెంటు యిచ్చి అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేశారు. లాస్టు డేట్ ఫర్ అప్లికేషన్స్ 8.6.92. 8.6.92 అంటే 13 రోజులలో అన్ని అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేశారు. క్వాలిఫికేషన్స్ ఏమి పెట్టారంటే ఒక కోటి రూపాయలు డిపాజిట్ చేయాలన్నారు. బ్యాంక్ గ్యారంటీ ఒక కోటి రూపాయలు యివ్వాలని, ఇవిడెన్స్ ఫర్ ఫైనాన్షియల్ లిక్విడిటీ 4 కోట్లు కావాలన్నారు. ఇన్ని కండిషన్స్ పెట్టి 13 రోజులు అప్లికేషన్స్ ల్యాస్టు డేట్ పెట్టారంటే ఎంత తొందరపడ్డారో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశారు. అది ఎప్పుడు వేశారంటే 6.6.92న వేశారు. గైడ్‌లైన్స్ ఎప్పుడు ఫ్రేమ్ చేశారంటే 28.6.92న ఫ్రేమ్ చేశారు. అయితే ఒక కమిటీ మెంబరు సి.వి. కృష్ణారావుగారు రోశయ్యగారి కంటే తెలివైనవాడు సార్. 28 గైడ్‌లైన్స్ ఫ్రేమ్‌చేస్తే 16, 18 రెండు రోజులలో 8 కాలేజీలు ఇనస్పెక్టు చేశారు. టు డేస్‌లో 8 కాలేజీలు ఇన్‌స్పెక్టు చేశారంటే రోశయ్యగారి కంటే బ్రహ్మాండమయిన తెలివిమంతుడు. ఎక్స్‌పర్ట్స్ కమిటీ 26.6.92న రిపోర్టు యిచ్చింది. వాళ్లు ఎప్పుడు యిచ్చారంటే 26వ తేదీన రోశయ్యగారు పాపం మా అందరికంటే తెలివైనవాడు 26వ తేది ఫుల్‌స్టాప్, కామాలు చూడకుండా అన్నీ కూడా ఇన్ టోటో ' 26వ తేదీన ఎండార్స్ చేశారు. ఆ రోజే ప్రొసెస్ చేయడం, సంతకం పెట్టడం కూడా జరిగింది. 25.6.92న అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేస్తే 27.6.92, సుమారు ఒక నెలలోపు కంప్లీట్ చేయగలిగారంటే ఎంత ఫాస్టుగా ఎంత జెట్‌స్పీడ్‌గా పనిచేశారో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఇది చాలదని చెప్పి జి.వో యిష్యూ చేశారు. ఏదయితే గవర్నమెంట్ భూములు ఉన్నాయో అవి మెడికల్ కాలేజీలకు యివ్వవచ్చునని జి.వో పాస్ చేశారు. అది కూడా మరి ఆలోచిస్తే రెవిన్యూ మినిస్టరుగారి దగ్గరకు పోలేదు. ముఖ్యమంత్రిగారు మరి – నెల్లూరులో 120 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలనే దురుద్దేశ్యంతో, ఈ 120 ఎకరాలు

5 కోట్ల రూపాయల విలువ చేస్తుంది. ఆ భూమిని సొంతం చేసుకోవాలనే దురుద్దేశ్యంతో ఈ జి.వో యిస్యూ చేశారు. తరువాత ఫైల్ సెక్రటరీగారికి పాస్ చేశారు. అది చూచి ఆయన ఇది కనుక తీసుకుంటే ఫ్లడ్ గేట్ ఓపెన్ చేసినట్లు అవుతుందనీ, రీకన్సిడర్ చేయమని చీఫ్ సెక్రటరీ పంపిస్తూ రీకన్సిడర్ చేయమంటే చేయలేదు. ముఖ్యమంత్రి ఫోర్స్ ఉంది కాబట్టి ఇది చేశారని తెలియజేస్తున్నాను. రెవిన్యూ మినిష్టరుగారికి ఫైల్ రాకుండా డైరెక్ట్‌గా సి.ఎం.గారి ఇనస్ట్రక్షన్స్ పైనే ఇది జరిగింది. ఇది వాస్తవమా, కాదా అని అడుగు తున్నాను. సమాధానం చెప్పాలి. చివరకు కోర్టులో స్టే యిచ్చారు. అలా 5 కోట్ల రూపాయలు విలువచేసే ఆస్తి కోర్టు కాపాడిందని తెలియజేస్తున్నాను. ఇవన్నీ మనం ఆలోచిస్తే చాలా దారుణంగా డబ్బులకోసం కక్కుర్తి పడి ఈ కాలేజెస్ యిచ్చారని తెలియ జేస్తున్నాను. ఈ కాలేజీస్ యిచ్చిన వాళ్ళు ఎవరంటే జనప్రియ ఎడ్యుకేషన్ ట్రస్టు, ఇందులో ముఖ్యమంత్రి సోదరుడు పద్మనాథ రెడ్డి సెక్రటరీ, ఆయన భార్య శ్రీమతి రాజ్యలక్ష్మి ట్రెజరర్. రెండవది మాగుంట రాఘవరెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ, ఒంగోలు, మాగుంట సుబ్బరామిరెడ్డి, ఎం.పి.గారిని ఆయన తిరుపతిలో బ్రహ్మాండమయిన ప్లీనరీ సెషన్ నిర్వహించారు. అందుకని ఆయనకు బహుమానంగా ఈ కాలేజీ యిచ్చారు. అదే విధంగా సబ్బ పాపరాజు ఎడ్యుకేషన్ సొసైటీ, భీమవరం, ఇది భూపతిరాజు విజయకుమార్ రాజు, ఎం.పి. మా పార్టీలో ఉన్నాడు. ఆయన డిఫ్యాక్టు చేసినదానికి, ఈ రోజు నైతిక విలువలు పక్కకుపెట్టిన దానికి, నీచాతినీచంగా పార్టీ నుండి బయటకు వచ్చినదానికి ఒక మెడికల్ కాలేజి, ఒక డెంటల్ కాలేజి కట్టబెట్టారని తెలియజేస్తున్నాను. అదేవిధంగా, అధ్యక్షా .....

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):— పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఒక గౌరవ పార్లమెంటు సభ్యులు, ఇక్కడ లేని వారిపైన కారెక్టర్ అసాసినేషన్ చేస్తూ మాట్లాడడం ఎంత వరకు సబబు? I am appealing all the Members that our behaviour should not be derogatory to any Member of the House and our conduct in the House should not be derogatory to the decorum of the House, and others outside the House. మీకు పర్సనల్ ఎనిమిటీ ఉంటే ఉండవచ్చు, కానీ యిక్కడ డిగ్నిటీ ఆఫ్ హౌస్ మైన్‌టైన్ చేయాలి. The dignity of the House has to be maintained.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ప్రభాకరరావుగారు మాట్లాడుతున్నారు. నేను వారిని అభ్యంతర పెట్టడంలేదు. నా క్లారిఫికేషన్ ఏమిటంటే — నేను వారి బాధ గ్రహించాను, మరి సగం, కొంతవరకు వారు సభ్యులుగా ఉన్నారు కాబట్టి డిఫెండ్ చేస్తున్నారు. ప్రజా స్వామ్య పద్ధతిలో ఒకపార్టీ నుండి ఎలక్ట్ అయిన తరువాత అతను ఆ విధంగా చేయడానికి వీలులేదు. రీకాల్‌గాని, ప్రభుత్వ రిఫరెండం కానీ పద్ధతి కాదు కాబట్టి ఏ పార్టీలో ఉన్న

వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషను అనుమతి కొరకు అభ్యర్థన.

సభ్యుడు ఆ పార్టీలోనే ఉండాలి. లేకపోతే రిజైన్ చేసి పోవాలి. అది నైతికధర్మం. గౌరవ సభ్యులంటే, అసలు గౌరవం ఎక్కడ ఉందని అడుగుతున్నాను. ఇది రాజకీయ వ్యభిచారత్వం కాదా అని అడుగుతున్నాను. ఇటువంటి మెంబర్ పార్టీ మారితే, ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా, ఓట్లు వేసి ఎన్నుకున్న వారి అభిప్రాయానికి వ్యతిరేకంగా మరొక పార్టీలో చేరితే అతన్ని – It is a very serious allegation – They must be deeemed to have been suspended – that should be the Laws – they must be dismissed.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు రాజకీయ నీతి, రాజకీయ వ్యభిచారం, ఈ పదాలు చాలా బాగున్నాయి అధ్యక్షా. మన సభలో సభ్యులు కాని వ్యక్తిని, పార్లమెంటు సభ్యుని గురించి వారిని కించపరిచే పద్ధతి, నోటీసు యివ్వకుండా వారికి సంబంధం లేకుండా ప్రస్తావించడం మన రూల్సుకు వర్తించదు. ఉదాహరణకు చంద్రబాబు నాయుడు మా దగ్గర ఉన్నారు. మూడు సంవత్సరాలు పాపం మంత్రిపదవి వెలగబెట్టారు. తరువాత అవసరపడితే మా మామకు కూడా నేను వ్యతిరేకంగా పోటీ చేస్తానని పుంఖాను పుంఖాలుగా ఉత్తరకుమార ప్రజ్ఞలు అప్పుడు చెప్పారు. తరువాత చాపక్రింద నీరులాగా అవతలకు చేరుకొని మామ అల్లుళ్ల రాజ్యం ఏలుకున్నారని సభలో ఉన్నా కూడా మేము ప్రస్తావించామా? కానీ రాజుగారు సభలో లేని వ్యక్తిని గురించి ఆయన పార్లమెంట్ సభ్యుడు, విద్యాసాగరరావుగారికి వాళ్ళ పార్లమెంట్‌లో మెయిన్ అపోజిషన్. వాళ్ళ అక్కడ నోటీసు పెట్టమనండి, డిస్కస్ చేయండి. తెలుగుదేశం పార్టీవారు 6, 8 మంది ఎం.పిలు ఉన్నారు. అక్కడ పెట్టండి కానీ ఈ సభలో లేని వ్యక్తి గురించి రికార్డులోకి పోవడం సబబు కాదు అధ్యక్షా, తమరు రికార్డు నుంచి తొలగించాలని కోరుతున్నాను.

10.10 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆయన లా మినిష్టరుగారు, ఆయనకు 'లా' బాగా తెలిస్తే నాకు ఏమీ అబ్జెక్షన్ లేదు. ఎంతసేపైనా మామ అలుళ్లని మాట్లాడుతున్నారు అబ్బా కొడుకులు అక్కడ రాజ్యం ఏలుతున్నారు, అది కూడా చూసుకో, తరువాత మాట్లాడుదాం. అదే కాకుండా అబ్బా కొడుకులు అని......

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఏమిటండి "నువ్వు కూడా చూసుకో"? నేను మంచిగా మర్యాదగా చంద్రబాబుగారు, మీరు అంటే, నువ్వు అనడం, ఇదేమి మర్యాదండీ? ఇదేమి భాషండి? ఇది భాషనా? ఆర్ యు ఎలౌయింగ్ ఆల్ దీజ్ టైప్ ఆఫ్ థింగ్స్? ఏమిటండి ఇది? మేము చెప్పలేమా? మమ్మల్ని కూడా చెప్పమంటారా చెప్పండి? వాటీజ్ ఆల్ ది రాంగ్? ఆల్ బుల్‌సిట్.

ఛైర్మన్:– చంద్రబాబు, కం టు ది సబ్జెక్టు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– బుల్‌షిట్, ఇంకొక షిట్, అన్నీ మాట్లాడతాము. అధ్యక్షా, ఆ రోజు కూడా నేను అధికారంకోసం ఈ పార్టీలోకి రాలేదు. కాంగ్రెసు పార్టీ కుళ్లి, క్షీణించిపోయిందన్న ఉద్దేశ్యంతోనే ఆ పార్టీలోంచి ఈ పార్టీలోకి వచ్చానని తెలియ జేస్తున్నాను. ఇంకా తెలియకపోతే, నేర్చుకోమంటున్నాను. అది గుర్తు పెట్టుకో మంటున్నాను.

(అంతరాయం)

మూసుకోపోతే మీరు ఏమి చేస్తారో అది చెయ్యండమ్మా, ఎవరికెమిటి?

ఛైర్మన్:– మీరు కూర్చోండి రాజకుమారిగారు, వాళ్లకే ఇస్తున్నాను కదా?

వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కె. బాపిరాజు):– అధ్యక్షా, గౌరవనీయులు చంద్రబాబుగారు – అందరు గౌరవనీయులే, అందుకే బాధపడుతోంది – అదృష్టం వచ్చినా, దురదృష్టం వచ్చినా గౌరవనీయులే. చంద్రబాబునాయుడుగారు, విజయకుమార్‌రాజుగారిని వారికి ఏదో, వ్యక్తిగతంగా, పార్టీపరంగా నమ్మి ఆ స్థానంలోకి తీసుకువెళ్లినా వారు ద్రోహం చేశారని బాధ గలిగి, ఆవేశంలో అని ఉండమ్చు. అంత డిటైల్సులోకి నేను వెళ్లను కాని చంద్రబాబునాయుడుగారు కాంగ్రెసు పార్టీ కుళ్లిపోయిందని, అది అయిపోయిందని, ఇది అయిపోయిందని, పైగా పదవుల మీద ఆశ లేదని, అధికారం కోసం వెళ్లలేదట, ఖాళీగా ఉన్నప్పుడు వెళ్లారట. ఎప్పుడు, ఈ అవకాశం వస్తుందని నేను అనుకోలేదు. ఇటువంటి అవకాశం రావాలని కోరుకునే మనిషినే కాదు. ఎవరు ఏమనుకున్నా, పార్టీ అపార్థం చేసుకున్నా, తనకు నాకు, వ్యక్తిగతంగా స్నేహం ఎక్కువ ఉంది. నేను క్లియర్‌గా చెప్పాను, చంద్రబాబునాయుడుగారికి, అల్లుడు మామ సవాలు అని పేపర్లో చూసిన వెంటనే చంద్రబాబునాయుడుగారికి చెప్పాను, "వద్దు – మీరు దయచేసి మీ మామగారు పార్టీ పెట్టారు, తప్పనిసరిగా కాంగ్రెసు ప్రభుత్వం ఉండదు, మీ మామగారు ముఖ్యమంత్రి అవుతారు, వెళ్ళు అని అంటే, లేదయ్యా, అది రాదు, అన్నాడు. నా మాట ఆయన విని నేను వెళ్లను అంటే, నేను ఏమి అన్నానంటే, "నాలాగే ఇందిరాగాంధీ పార్టీ ఉన్నా, లేకపోయినా అన్నట్లుగా, పరువు ఉన్నా, లేకపోయినా, చచ్చేదాకా కాంగ్రెసు పార్టీలో ఉండేటట్లు అయితే ఉండు, కాని అటువంటి పరిస్థితి ఉండదు, రేపు పొద్దున్న నువ్వు మారిపోతావు, ఇది అడ్వాన్సుగా చెబుతున్నాను. నాలాగే ఉండదలుచుకుంటే ఉండు, లేకపోతే మటుకు అడ్వాన్సుగా వెళ్లిపో, ఆయనకు అండగా ఉండు, ఆంధ్రరాష్ట్రంలో ప్రథమ డిఫెక్టరు నువ్వు అవుతావని నాకు అనుమానంగా ఉందని చెప్పాను. ప్రాణం పోతే జరుగదు అన్నారు. అధ్యక్షా, రికార్డు పూర్వకంగా చెబుతున్నాను. ఫస్టు డిఫెక్టర్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఓన్లీ చంద్రబాబునాయుడు ది గ్రేట్. నేను ఈ మాట ఎందుకు చెబుతున్నాను అంటే, ఆయన ఇది కుళ్లిపోయిందని ఇన్నీ మాటలు అన్నందుకు బాధపడి

చెబుతున్నాను. వ్యక్తిగతంగా ఆయనను ఏదో అని, బెనిఫిట్ అవ్వాలని కాదు. ఆవేళా ఆయన శ్రేయోభిలాషినే, ఈవాళ కూడా శ్రేయోభిలాషినే, ఇందులో ఏ రకమైన కృత్రిమం లేకుండా మాట్లాడుతున్నాను.

ఊరికే మనం అవకాశం వచ్చినప్పుడల్లా నీతిని గురించి, అవినీతినిగురించి అసెంబ్లీలో మాట్లాడడం చాలా బాధగా ఉంది. అవినీతి, నీతి గురించి మాట్లాడే వాళ్ళు అర్హత చాలా మంది కోల్పోయారు. నాకు బాధగా ఉంది. శంకరాచార్యులులాంటివాళ్ళు అవినీతికి ఎంతో దూరంగా ఉండేవాళ్ళు కూడా అవినీతిని గురించి మాట్లాడాలంటే, ఎంతో ఆలోచిస్తారు. ఏ ఆలోచన లేక, నిర్భయంగా అవినీతిని గురించి, ఎవరికి వాళ్ళకే మైకు ఇచ్చారు కాబట్టి కాన్స్టిట్యూషన్ ప్రొవిజన్ ఇచ్చింది కాబట్టి, ఏమీ నేరసం లేకుండా, మాట్లాడేస్తున్నారు. కాబట్టే బాధ కలిగి, అనేశాను తప్ప, ఆయన మీద నాకు ఎటువంటి దురుద్దేశ్యం లేదు. ఆయన లేచి మాట్లాడవచ్చు ఆయన ఎన్ని మాట్లాడినా మళ్ళా ఇంకొక అవకాశం అడగను. ఆయన ఎన్ని మాటలు అన్నా, జీర్ణించుకుంటానే తప్ప, చంద్రబాబునాయుడుగారు తిరిగి మాట్లాడారు, నాకు మరొక్క అవకాశం అని అడిగే మనిషినే కాదు. ఏ బాషలో మాట్లాడినా, నాకు ఏ రకమైన జ్ఞానోపదేశం ఇవ్వదలచుకున్నా, నేను హృదయపూర్వకంగా స్వీకరిస్తాను నా భావాలను కూడా స్వీకరించి, కొద్దిగా ఒళ్ళు దగ్గర పెట్టుకుని సమాజం గురించి మాట్లాడుకుని, మన వ్యక్తిగతాలు తగ్గించుకుని, కొంచెం ఆవేశాలు తగ్గించుకుని, ప్రజా సమస్యలు హెచ్చుగా మాట్లాడుకొని, ఈ సాంప్రదాయాలు కొద్దిగా నేర్చుకుని, సామరస్యంగా మాట్లాడే ప్రయత్నం చేస్తే మంచిదని చెప్పి హృదయపూర్వకంగా నేను ప్రాధేయపడి, మరోమారు కేవలం చంద్రబాబునాయుడుగారికి మాత్రమే విన్నవించుకుని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చాలా సంతోషం. మా మిత్రులు బాపి రాజుగారు చాలా హితబోధ చేశారు. ఎందుకంటే, ఆయన ఆ రోజు నాకు అడ్వైజ్ చేసినట్లుగా చెప్పుకుంటున్న విషయం వాస్తవం కాదు. అంతేకాకుండా, ఈ రోజు రాష్ట్రంలో ఏ పరిస్థితులు ఉన్నాయో, ఇంతకంటే కూడా ఇంకా దారుణమైన పరిస్థితులు 1982, 1983 సంవత్సరాలలో ఉన్నాయి. ఈ రోజు ఎట్లా ఉన్నాయో, ఆ రోజు కూడా ఇంటింటికి, ఒక్కొక్క గ్రూపు, ఒక్కొక్క మనిషి ఒక్కొక్క నాయకుడుగా, వారికొక గ్రూపుగా ఉండేవారు. అందుకని, ఆ రోజు నేను మినిష్టర్గా గాని యం.యల్.ఏ.గా గాని ఉండగానే ఆ పార్టీని చేయకూడదనే ఉద్దేశ్యంతోనే, ఓడిపోయేవరకు ఆ పార్టీలో ఉన్నాను. తరువాత నేను ఈ పార్టీకి వచ్చానని ఆయనకు తెలియజేస్తున్నాను. దీంట్లో ఆయనకు అబ్జెక్షన్ ఉండాల్సిన అవసరం కూడా లేదనే విషయం మీకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా, పాపం ఈ రోజు బాపిరాజుగారు అన్నారు,

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా,....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అయ్యా, సమరసింహారెడ్డిగారూ, అందరికి తెలుసు అందరి కథలు, వద్దులే, కూర్చో, అందరి కథలు ఉన్నాయి, కూర్చోండి.

ఛైర్మన్:– ఒకరి తాలూకు నోటీస్ మరొకరు డిస్కస్ చేయడానికి కాదు, హైకోర్టు జడ్జిమెంటు మీద డిస్కస్ చేయమని నేను సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను జడ్జిమెంటు గురించి మాట్లాడు తుంటే, అవతలివాళ్లకు పాములు జెర్రిలు పాకుతున్నట్లున్నాయి. ఎందుకో నాకు మరి అర్థం కావడం లేదు, ఎందుకో మరి ఆ విధంగా పాపం వణికిపోతున్నారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, పాములు పాకినా, జెర్రిలు పాకినా, వాటికన్నిటికి సమాధానం చెప్పేటువంటి యోగ్యత ఉంది, మేము మనవిచేసేది ఒకటే. చాలా టైమ్ తరువాత డిస్కషన్‌కు అవకాశం దొరికింది. మీరు డిస్కషన్‌కు కన్‌ఫైన్ అయి ఉండి జడ్జిమెంటు మీద మాట్లాడండి. లేదా, జడ్జిమెంటుకు తోడుగా జరిగినటువంటిదానిమీద ఏమి మాట్లాడాలను కుంటున్నారో మాట్లాడండి కాని, అధ్యక్షా, వారు తమ ఉపన్యాసం అంతా 1982లో కాంగ్రెసు రాజకీయాల గురించి, దాని గురించి మాట్లాడుతున్నారు, ఏదో సరుకు లేకపోతే మాట్లాడేదానికి, సరైనటువంటి వివరాలు సమాచారం లేనప్పుడు ఇలాంటివి వస్తాయి. డీవియేట్ అయితే ఏమవుతుంది అధ్యక్షా? మిగతా వాళ్ళు అంతా డీవియేట్ కావాలి. నేను చెప్పేదేమిటంటే, సబ్జెక్టు మీద మాట్లాడండి. వారి పద్ధతిలో మాట్లాడమనండి. మీరు ఏ విమర్శ చేసినా, మీకు యోగ్యం అనుకున్నటువంటి మాటలు వాడినా, మేము వినడానికి తయారుగా ఉంటాము. మేము జవాబు చెప్పేటప్పుడు కూడా తిరిగి ఓపిక పెట్టుకుని, బయటకు పోకుండా కూర్చుని, లేదా టైమ్ అయితే టిఫిన్ ఏదైనా చేసి వచ్చి అయినా దయచేసి కూర్చుని వినండి అని మాత్రం నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు నాకు హితోప దేశం చేస్తున్నారు సార్. నేను ఒక్కడిని మాట్లాడితే ఆ వైపు నుంచి 5 మంది ఇంటరప్టు అయ్యారు. వాళ్లకు చెప్పండి, ఆ వైపు వాళ్లకు చెప్పుకోండి. సబ్జెక్టు డీవియేషన్ కూడా నేను చేయలేదు, అవతలనుంచే చేశారు. సుబ్బతాతరాజు ఎడ్యుకేషనల్ సొసైటీ, భీమవరం దానికి యం.పి. అయిన భూపతిరాజు విజయకుమార్‌రాజు ఛైర్మన్ ఆఫ్ ది కమిటీ. అది మరచిపోతున్నారు. ఆ కమిటీ ఛైర్మన్ పేరు ఇక్కడ మెన్షన్ చేయకూడదని ఇక్కడ ఎక్కడైనా ఉందాండి? ఎందుకు మీరు డిఫెండు చేస్తున్నారు కాబట్టి నేను చెప్పింది. అక్కడ 30 బెడ్ హాస్పిటల్ ఒకటి అవసరం. అక్కడ, భీమవరంలో ఒక్కటేసారి మెడికల్ కాలేజి, డెంటల్ కాలేజి ఇచ్చేసారు. ఏ విధంగా రన్ చేయబోతున్నారు? మీరు ఏ విధమైన అవినీతి

 వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

లేకపోతే దీంట్లో మీరు న్యాయంగా చేయ్యాలనుకుంటే, బ్రహ్మాండమైన సంస్థలు ఇంకా వస్తే, ఈయనకే ఎందుకు కట్టబెట్టారండి? అది చెప్పమని నేను అడుగుతున్నాను అది గుర్తుపెట్టుకోమని మంత్రిగారిని కోరుతున్నాను. అదే మాదిరిగా ఇప్పుడు హిందూ ఎడ్యుకేషనల్ సొసైటీ, నిజామాబాదు, ఆర్థిక శాఖామాత్యులు సంతోషరెడ్డిగారికి ఇచ్చారు. అది నిజామాబాదుకే కాదు. నిజామాబాదుకు 35 కిలోమీటర్ల దూరంలో కాలేజి ఇచ్చారు. ఆ కాలేజికి ఆయన అండదండలుండి, ఆయన బంధువులను పెట్టి ఆ కాలేజి ఇప్పించారు అదే మాదిరిగా, ఈ రోజు జీవన జ్యోతి ఛారిటబుల్ ట్రస్టు. ఇది మన ప్రధాన మంత్రిగారికి సన్నిహితుడు కె.యస్. రెడ్డిగారు ఇది పెట్టడం జరిగింది ఆ విధంగా ఆయనకు పర్మిషన్ ఇచ్చారు. అదే మాదిరిగా, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ.....

(అంతరాయం)

మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఖమ్మంలో బి.వి. రాముగారు పెట్టారు. వీరు పెద్ద అబ్కారీ కాంట్రాక్టరు సర్. కాబట్టి ఆయనకు ఇచ్చారు. అదే విధంగా గీతా ఎడ్యుకేషనల్ ట్రస్టు సర్, మంత్రి సాంబశివరాజుగారి రికమండేషన్‌తో వీరికి ఇచ్చారు. అదే విధంగా మరి కృష్ణ దేవరాయ ఎడ్యుకేషనల్ అకాడమీ మంత్రి దివాకరరెడ్డిగారి సంస్థ. వారికి పర్మిషన్ ఇచ్చారు. బొమ్మిడాల బ్రదర్స్ మంత్రి రోశయ్యగారి ప్రోద్బలంతో వీరికి ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఆదోని ఎడ్యుకేషనల్ సొసైటీ, కర్నూలు – కేంద్ర మంత్రి విజయ భాస్కరరెడ్డిగారి బంధువు చంద్రశేఖరరెడ్డిగారు – ఆయన పి.సి.సి. ప్రెసిడెంటు, ఆయనకు ఇచ్చారు. అదే విధంగా రాయచోటి ఎం.ఎల్.ఎ. రామయ్య ఇద్దరి అధ్వర్యంలో అక్కడ డెంటల్ కాలేజి ఇచ్చారు. అదే మాదిరిగా రాజ రాజ నరేంద్ర ఎకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రాజమండ్రి. కొంతమంది శాసనసభ్యులు ఎ.సి.వై. రెడ్డి, మిగిలిన ఎం.ఎల్.ఎ.లు అందరికి ఈ కాలేజి ఇవ్వడం జరిగింది. మాడుగుల కృష్ణారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ, వనస్థలిపురం. ఇది ప్రధానమంత్రి కుమార్తె ఇందులో బోర్డు ఆఫ్ మేనేజిమెంటులో డైరక్టరుగా ఉన్నారు. దీనికి ఏమి చెబుతారండీ, ఇది నేను చెప్పడం కాదు ఇట్ ఈజ్ ఆన్ రికార్డు. ఎవరూ రికార్డులు చెరపలేదు. మీరు కాని, నేను కాని రికార్డులో ఉన్నప్పుడు ఎవరు, ఏమీ చేయ్యలేరు. ఇది వాస్తవం అవునా కాదా అని అడుగుతున్నాను. ఆ విధంగా మొత్తం కాలేజీలను కాంగ్రెసు వాళ్లే పంచుకోవడం జరిగింది అధ్యక్షా. దీనికంటే, బ్రహ్మాండమైన సంస్థలు వచ్చాయి అధ్యక్షా. ఈ రోజు మీరు ఆలోచిస్తే, ఆంధ్ర మహిళా సభకు 250 పడకల ఆసుపత్రి ఉంది. పర్మిషన్ ఇవ్వలేదు. మెడిసిన్ ఉంది, పి.డి.ఆర్. ఉంది, మెడిసెల్ ఉంది, నిమ్స్ ఉంది.

ఇవే కాకుండా....

(అంతరాయం)

సర్, నేను ఒకటి చెబుతాను వినండి సర్, వాళ్ళు మధ్యలో ఇంటరప్టు అయితే, నేను పూర్తిగా మాట్లాడేవరకు నాకు టైం ఇవ్వాలి.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా,.... 10.

ఛైర్మన్:- మాధవరెడ్డిగారూ, మినిష్టర్ రిప్లయ్ చెబుతారు. మీరు కూడా ఉ.
అప్పుడప్పుడు చిన్న క్లారిఫికేషన్స్......

క్రీడలు, యువజనుల శాఖామంత్రి (శ్రీ కె. లక్ష్మీనారాయణ):- ఈ రోజు దాకా చంద్రబాబునాయుడుగాన్, గౌరవనీయులు యన్.టి. రామారావుగాన్ ముఖ్యమంత్రి యన్. జనార్ధనరెడ్డిగారు కొన్ని కోట్ల రూపాయలు డబ్బులు తీసుకొని మెడికల్ కాలేజీలు, డెంటల్ కాలేజీలు ఇచ్చారని ఇప్పటిదాకా చెప్పారు. కానీ ఇప్పుడు చంద్రబాబునాయుడుగారి స్టేట్‌మెంట్ ప్రకారం మంత్రులంతా ఆయన చెప్పిన దానిలో పంచుకున్నారని, ఆ మంత్రికి బంధువు ఆయన, ఈ ప్రధాన మంత్రికి బంధువు ఆయన అని చెప్పిన దానిలో కాంట్రాడిక్షన్ కనబడుతుంది. దీనిని బట్టి అధ్యక్షా, ముఖ్యమంత్రి.....

ఛైర్మన్:- లక్ష్మీనారాయణగారూ, ఇది మినిష్టర్‌గారు చెబుతారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- చెప్పమనండి.

ఛైర్మన్:- అది చెబుతారు, హి మే గివ్ హిజ్ రిప్లయ్.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు తొందరపడిపోతున్నారు. తనకి వస్తాయని రాకముందే తొందరపడిపోతున్నారు. ఆ విషయమే చెబుతున్నాను. అన్నీ రాసుకున్నాను. డిటెయిల్డ్‌గా ఉన్నాయి. ఏమీ ప్రాబ్లింగు అవసరం లేదు. నేను ప్రిపేర్ అయి వచ్చాను. మీ మంత్రిగారు చెప్పినట్లు నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేక కాదు. కట్టలు కట్టలు రిపర్‌చేసుకొని వచ్చా, అంతా ఉంది, డిటెయిల్‌గా చెబుతాను. మీరేం తొందర పడకండి. ఇప్పుడు మీరు చూడండి. శ్రీ రాజీవ్‌గాంధీ మెమోరియల్ ట్రస్ట్ విజయభాస్కర రెడ్డిగారి బంధువులకు, అది కూడా ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఆంధ్ర మహిళా సభ ఉంది. దానికి 250 పడకల ఆసుపత్రి ఉంది, దానికి మీరు ఇవ్వలేదు. సౌత్ ఇండియా చర్చ్, మెదక్‌లో ఉంది. దానికి ఇవ్వలేదు. మెడ్‌విన్ హైదరాబాదులో బ్రహ్మాండమయిన ఆసుపత్రి ఉంది. దానికి ఇవ్వలేదు. సి.డి.ఆర్. వాళ్ళకూ ఇవ్వలేదు; మెడిసిటీ ఒకటి. యన్.ఆర్.ఐ. వాళ్ళు పెట్టుకున్నారు, దానికీ మీరు ఇవ్వలేదు. నిమ్స్ ఈ రోజు స్వయంప్రతిపత్తి కలిగిన ఆసుపత్రి. అవి బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారు. దానికి మెడికల్ కాలేజ్ ఇవ్వమంటే

ఇవ్వలేదు. అదే మాదిరిగా, సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సత్యసాయి ట్రస్టు. దీనికంటే దేశంలో మంచి సేవ చేసే ఇన్స్టిట్యూట్ ఏదయినా ఉందాండి? దానికీ ఇవ్వలేదు. తణుకులో ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ దానికీ ఇవ్వలేదు. అదే మాదిరిగా మహావీర్ హాస్పిటల్‌కి. ఈ విధంగా ఎవరయితే, ఇంతవరకూ సేవ చేశారో, ప్రజా జీవితంలో, వాళ్లకు కాలేజీలు ఇవ్వలేదు. వాళ్లకు కాలేజీలు ఇస్తే మీకు ఆదాయం రాదు. అదే మాదిరిగా మీకు డబ్బులు కావాలి. అదే మాదిరిగా మీకు కాలేజీలు కావాలి. ఏ మాత్రం అనుభవం లేని 20 మందికి ఏ ఉద్దేశ్యంతో మీరు కాలేజీలు ఇచ్చారని నేను అడుగుతున్నాను. ఒక్కరికయినా ఎలిజిబిలిటీ వుందా? అని నేను అడుగుతున్నాను. సారాయి కాంట్రాక్టర్లకు ఇచ్చారు, అంటే కాలేజీలలో సారాయి త్రాగుపిస్తారా అని నేను అడుగుతున్నాను. డబ్బులు కోసమండీ, యాభై కోట్ల రూపాయలు చాలా ప్రియం. ఈ రోజు జనార్ధనరెడ్డిగారి పేరు మరచిపోయారు. ధనార్ధన రెడ్డి అంటున్నారు. జనప్రియ పోయింది. ధనప్రియం అంటున్నారు. ఆ పరిస్థితి వచ్చింది, మేము చెప్పడం కాదు. ఇదీ పరిస్థితి. ఈ రోజు రాష్ట్రం అంతా అనుకొంటూ ఉంది. అందుకని మంచి కాలేజీలకు వీళ్లు పర్మిషన్‌లు ఇవ్వరు. సేవ చేసే వారికి వారు పర్మిషన్లు ఇవ్వరు. ఎవరు భారీ ఎత్తున ముడుపులు అప్పజెబుతారో, వాళ్లకే మీరు కాలేజీలు ఇచ్చారు. దాని పర్యవసానమే, ఈ రోజు వారికి ఈ పరిస్థితి వచ్చింది. డబ్బులకు కక్కుర్తిపడి ఈ రోజు వారు పదవి పోగొట్టుకుంటున్నారు అని వారికి నేను తెలియ జేస్తున్నాను. దొంగలు దొంగలూ ఊళ్లు పంచుకొన్నట్లు యం.యల్.ఏ.లు, మంత్రులు పంచుకోవడం ఏమిటి. మీరు ఎక్కడయినా విన్నారా అంటున్నాను. ఈ రోజు ఈ మంత్రు లందరూ మెడికల్ కాలేజీలు పంచుకుంటారాండీ? ఈ రోజు వారికి అధికారము ఎందుకు ఇచ్చారు? ప్రజలకు సేవ చేయమని ప్రజలకు సేవ చేసేదిపోయి ప్రజలకు షేవ్ చేస్తారు నున్నగా, అది వారు చేసే పని. ఈ రోజు తిరుపతి వెంకటేశ్వరస్వామి దగ్గరకు పోయే పని లేదు. ఈ కాంగ్రెస్ వాళ్ల దగ్గరకు వస్తే నున్నగా గుండు గొరిగిస్తారు. అదీ రాష్ట్రంలో ఈ రోజు పరిస్థితిని మీకు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా ఈ రోజు రోశయ్యగారికి ఎటూ గుండు ఉంది కాబట్టి అందరికీ గుండు చేసేయాలని చేస్తున్నారు అదే పరిస్థితి. ఈ రోజు నేను మీకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

తెగ బాధపడిపోతున్నారే, ఆ రోజు విద్యార్థులు ఎజిటేషన్ చేసారే .....

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- బహుశా నేను గొరిగించుకున్న గుండు, తిరుపతిలో గొరిగించు కొన్న గుండు కాదు. నాకు జన్మతహా వచ్చిన బట్టతల అధ్యక్షా. బట్టతల వాళ్లు ఎంతో అదృష్టవంతులు. బట్టతల కాకుండా పైన జుట్టు ఉండడం కాకుండా గడ్డం అంతా జుట్టు,

చేతులంతా జుట్టు ఉన్న వాళ్లు అదృష్టవంతులా? తెలియకపోతే తెలుసుకోమనండి. కొద్ది మందికే వస్తుంది; వారికి ఇది గుండు కాదు. జన్మతహా వచ్చిన బట్టతల. "నువ్వు వేయి తరాలు గోడకేసి కొట్టుకున్నా నీకు అట్లాంటిది రాదు." నీకు వొళ్ళంతా బొచ్చు తప్ప నీకు వచ్చేదేమీ లేదే, మహానుభావుడా. చిక్కగా వెంట్రుకలు ఉండి వొంటి మీద, గడ్డం మీద అక్కడక్కడా ఉంటే పొక్కులు లేచి అది లేచే దురద పుడ్తా ఉంటుంది. హాయిగా నెత్తికి నీళ్ళు పోసుకోవచ్చు. నువ్వు తపస్సు చెయ్యి నీకు కూడా బట్టతల రావాలని కోరుకో ఈ రంగులూ, ఈ పుళ్లూ లేకపోతే గోల, గోకుడూ ఈ మాత్రం తెచ్చుకోమని అందరినీ కోరమాక, వద్దని నిన్ను నేను కోరుతున్నాను."

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- రోశయ్యగారికి దేవుడు బట్టతల ఇచ్చారు. కానీ వారు మాకందరికీ గుండు చేయాలని చూస్తున్నారు, అదీ నేను చెప్పింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రోశయ్యగారు ఏదో హ్యూమరస్‌గా అన్నారు రోశయ్యగారిని నేను మూడు సంవత్సరాల నుంచీ చూస్తున్నాను. నాకు అనుమానం. గౌరవ నీయులు రోశయ్యగారూ తమకు స్వతహాగా వచ్చినటువంటి బట్టతల ..... గడ్డాలు తప్పవు కదండీ? ఎప్పుడొచ్చినా సందర్భం వస్తే, తమ యొక్క బట్టతల గురించి చర్చ జరగడం దానికి విస్తృత ప్రచారం ఇచ్చి దాని తరువాత సినిమాలో ఏమయినా అవకాశాలు రావాలని వారు చూస్తున్నారేమో!

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- ఈ రోజు ఇంత బాధ పడుతున్నారే. ఆ రోజు ఆంధ్రరాష్ట్రంలో ప్రజలంతా ఏదో ఆజిటేషన్ చేశారు. ఆందోళన చేశారు. స్టూడెంట్స్ అంతా కాలేజీలు బాయ్‌కాట్ చేసి రోడ్ల మీద పడ్డారు. అదే మాదిరిగా ప్రజలు అంతా తిరుగుబాటు చేశారు. ఆ రోజు మొత్తం హైదరాబాదులో ఆజిటేషన్ చేయడం జరిగింది. రిజర్వేషన్ పోయిందని హరిజనులు, గిరిజనులు, వెనుకబడినవర్గాలు అంతా కండెమ్ చేశారు. వారు కూడా కోర్టుకి వెళ్లారు. అయినా ఈ గవర్నమెంట్ ఏమీ పట్టించుకోలేదు. అంతేకాకుండా ఆ రోజు హైదరాబాదులో స్టూడెంట్స్ ఒక ర్యాలీ పెడితే సుమారు ఒక లక్ష మంది వచ్చారు. దానికి కౌంటర్‌గా మంత్రులందరూ ఈ డబ్బులు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి డబ్బులు పే చేశారు. ఒక్కో హెడ్‌కి నూరు రూపాయలు పే చేశారు. బిర్యానీలు ఇప్పించారు. పట్టాలు ఇస్తామన్నారు. ఆ మీటింగ్ మీద ఆలోచిస్తే అట్టర్‌ఫ్లాప్ అయ్యింది. వాళ్ళంతా బ్రహ్మాండంగా చెప్పుకున్నారు. ఏదో వచ్చేస్తున్నారు. దేశం అంతా తిరగబడిపోతుందనీ కానీ అట్టర్‌ఫ్లాప్ అయిపోయిందని నేను మీకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, రాష్ట్రంలో బంద్ నిర్వహించారు. స్వచ్ఛందంగా అందరూ ముందుకు వచ్చారు. ఆ విధంగా బ్రహ్మాండంగా సక్సెస్ అయ్యింది. అదే మాదిరిగా గవర్నమెంట్ డబ్బులతో ఎడ్వర్‌టయిజ్‌మెంట్ ఇచ్చారు. మేము ప్రైవేటు కాలేజీలు ఇచ్చాము. అవి బృహత్తరంగా ఉన్నాయని

అందరూ కూడా సమర్థించండని వీళ్ళు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు అని మీకు తెలియ జేస్తున్నాను. మేము కూడా అపోజిషన్‌లో ఉండి కండెమ్ చేశాము. కాలేజీలు ఇవ్వడం మంచిది కాదని షరతుగా మీరు కాన్సిల్ చేసుకోమని మేము డిమాండ్ చేశాము. ఆ మాత్రం కూడా ఈ గవర్నమెంట్‌కి చీమ కుట్టినట్లుగా కూడా లేకుండా పోయింది. అంతేకాకుండా ఆ రోజు సుప్రీమ్ కోర్టు డెసిషన్ వచ్చింది. అందులో కాపిటేషన్ రద్దు చేస్తూ ఆ రోజు వస్తే, కనీసం అప్పుడయినా కళ్ళు తెరిచారా వీళ్ళు? అక్కడ కూడా తెరవలేదు వీళ్ళు. ఆ రోజు ఒక మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చారు. దివాకర్‌రెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇస్తూ, అవసరం అయితే మళ్ళీ యాక్టు అమెండ్ చేసి మళ్ళీ మేము కాలేజీలు ఇస్తామనే పరిస్థితికి మీరు పోయారంటే ఎంత పట్టుదలకు పోయారో ఏ విధంగా మీరు పాటుపడ్డారో మీరు ఆలోచించు కోవల్సిందిగా నేను కోరుతున్నాను. అదే మాదిరిగా ఆ రోజు ఈ భాగవతమంతా చూసి సెంట్రల్ గవర్నమెంట్ ఒక ఆర్డినెన్స్ ఇష్యూ చేశారు. కనీసం ఆ ఆర్డినెన్స్ వచ్చినప్పుడు కానీ, కూనీ వీళ్ళు కొంచెము తెలివిగా ప్రవర్తించి ఉన్నట్లయితే ఈ రోజు ఈ పరిస్థితి
10·30 వచ్చేది కాదని మీకు తెలియజేస్తున్నాను. ఆ ఆర్డినెన్స్ వస్తే రోశయ్యగారు ఈ అసెంబ్లీ
ఉ. లోనే బ్రహ్మాండంగా సమర్థించారు. ఇది మాకు వర్తించదు కాబట్టి మేము ఏమీ పట్టించు కోము, కావాలంటే మేము కోర్టులోనే ఫైట్ చేస్తాం అని చెప్పి ఆ రోజు సమర్థించు కొన్నారు. ఈ రోజు ఏమైందని అడుగుతున్నాను. ఇవి అన్నీ ఎందుకు చేశారని అడుగు తున్నాను. స్వార్థంతో చేశారని నేను చెపుతున్నాను. ఈ రోశయ్యగారు చెప్పారు మేము కోర్టుకే పెడతామన్నారు, మేము మొన్న ఛాలెంజ్ చేశాము. ఈ ఎక్స్‌పర్టు కమిటీలో అవకతవకలు జరిగినాయి అవి మేము ప్రూవ్ చేస్తాము మీరు సిద్ధముగా పెట్టండి. ఒక వేళ ప్రూవ్ చేయకపోతే 74 మందిమి రాజీనామా చేస్తామని డిమాండ్ చేశాము. మీరు పెట్టరా అని అడుగుతున్నాను. పెట్టలేదు. ఎందుకు మీ యొక్క భాగోతం బయటపడుతుందని హౌస్ అడ్జర్న్ చేసుకొని వెళ్ళిపోయినారు. అది పెట్టలేదని మీకు మనవిచేస్తున్నాను. అవకతవకలు చేసినట్లు మీ పార్టీ వారే అంటున్నారు. వై.యస్. రాజశేఖర్‌రెడ్డి అజీటేషన్‌కి సపోర్టు చేశారు, జలగం ప్రసాదరావు ఈ కాలేజీలలో తమకు సంబంధం లేదు చూడలేదన్నారు. శ్రీ రవీంద్రారెడ్డి అన్నారు "కాబినెట్‌కి రాలేదు మాకు సంబంధం లేదని ఈ విధంగా యం.పీలు, యం.ఎల్.ఏ.లు చెప్పారు. అదే రామచంద్రారెడ్డిగారు చెప్పారు కాని ఏమీ పట్టలేదు దానికి కౌంటర్‌గా ఎవరు అయితే లాభం పొందారో వాళ్ళు స్టేట్‌మెంట్‌లు ఇచ్చారు. రోశయ్యగారు అన్నారు నేను ఇన్‌టోటో, కామా, ఫుల్‌స్టాప్ లేకుండా నేను ఫైల్ పంపాను. రెండవది సాహసోపేతమైన చర్య కాబట్టి నేను సమర్థిస్తున్నాను అన్నారు. శ్రీ దివాకరరెడ్డి అన్నారు అవసరమైతే యాక్టు మార్చి పారేసి క్రొత్త యాక్టు తెస్తాము ఎట్టి పరిస్థితులలో కాలేజీస్ వదిలే ప్రశ్న లేదని అన్నారు. శ్రీ సంతోష్‌రెడ్డిగారి స్టేట్ మెంట్‌లో ప్రజలు వద్దు అనుకుంటే మేము కాన్సిల్ చేస్తామని అన్నారు. అయ్యా ప్రజలు ఏమన్నారు ఈ రోజు. వద్దు అని ఆ రోజే చెప్పారు వారికి చెవులు లేవు కళ్ళు లేవు కాబట్టి

వారికి వినపడదు, కనపడదు అని మీకు తెలియజేస్తున్నాను; అందుకనే ఆ విధంగా ప్రవర్తించారు. నియంగారు స్టేట్‌మెంట్ల మీద స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అమ్మా పెట్టదు అడుక్కొ తిననివ్వదు అంటే ఎంత ఘోరము సార్! అంటే మేము చేస్తున్నామని. గురు దక్షిణ ఒక్కొక్క మెడికల్ కాలేజీకి 10 లక్షల గురుదక్షిణ అది ముఖ్యమంత్రిగారి సిద్ధాంతం. ఎవరికి ఈ దక్షిణ అని అడుగుతున్నాను. ఈ దక్షిణ పేరుతో ముఖ్య మంత్రిగార్కి ఇవ్వమంటారా? ముఖ్యమంత్రి రోశయ్యగారికి పెద్ద దేవుడు. ఆయన చిన్న దేవుడు, వారిద్దరికీ దక్షిణ పెట్టుకోవాలా? అదే విధముగా వాళ్ళ యం ఎల్ ఏ.లు చెప్పు కొంటున్నారు ముఖ్యమంత్రిగార్కి బంగారు బిస్కట్లు మరి ఈయనకు (రోశయ్య) కుక్క బిస్కటు ఇది మేము చెప్పింది కాదు. అసలు పరిస్థితిఏమంటే పాపము ఆయన బంగారు బిస్కట్లు తిని ఉంటే ఫరవాలేదు. ఆ చిన్న బిస్కట్లుకు ఇద్దైపోయి పాపం ఓవర్‌గా డిపెండ్ చేసి విశ్వాసం తగ్గకుండా కోరాడారు అధ్యక్షా, అదే పరిస్థితి ఆ రోజు జరిగింది. ఇంకో మాట అన్నారు క్షుద్రరాజకీయాలకు బెదిరిపోనని. ఎవరివి క్షుద్ర రాజకీయాలు అని అడుగుతున్నాను? క్షుద్ర రాజకీయాలు జరిపేటి వారు ఆ సంస్కృతి వారిదని మీకు తెలియ జేస్తున్నాను. గట్టిగా తప్పులు చేసేసి బల్లలు గుద్ది మాట్లాడితే తప్పులు ఒప్పులు కావు అధ్యక్షా ఇవి వాస్తవం. ఇటీవల ఒక మీటింగ్‌లో "అమ్మా పెట్టదు అడుక్కొ తిననివ్వదు" అని ముఖ్యమంత్రి అంటే శ్రీ నిజలింగప్ప ఏ.ఐ.సి.సి. ప్రెసిడెంట్ ఒక మాట అన్నారు ఆ రోజు ఈ రాష్ట్రములో ముఖ్యమంత్రి, కర్నాటకలో ఉండే ముఖ్యమంత్రి దినానికి ఒక కోటి రూపాయలు లేకుండా నిద్రపోరు అన్నారు ప్రజలు ఏమనుకొంటున్నారు. ఇది చాలా దారుణం అమానుషం. ముఖ్యమంత్రిగార్కి రోషము ఉంటే ఇక్కడ కౌంటర్ చేసి ఉండాలి, చేయలేదు సార్. తప్పించుకొని వెళ్ళిపోయారు. అంటే అది వాస్తవం కాబట్టి మీరు సమాధానం చెప్పే పరిస్థితిలో లేరని తెలియజేస్తున్నాను అధ్యక్షా ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అదే మాదిరిగా అధ్యక్షా ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. కోర్టులో నా మీద ఏమి స్ట్రిక్చర్స్ పాస్ చేయలేదని కోర్టు నాకు పెద్ద సర్టిఫికెట్ ఇచ్చిందని" మొన్న చెప్పారు. నిన్న మాత్రం అధ్యక్షా "హై కమాండ్ ఏమి చెపితే దానికి ఒప్పుకుంటా" అని మరి హై కమాండ్ ఈ రోజు క్లియర్‌గా చెప్పింది హైకోర్టులో స్ట్రిక్చర్స్ పాస్ అయినాయని మరి ఈ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగితే చాలా ప్రమాదము ఉంటుందని చెప్పారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు దిగిపోమంటే నిన్న పేపరులో చేశారా? ఏమి జరిగిందంటే 126 మంది సంతకాలు పెట్టి మూపనార్‌కి ఇచ్చి ఏ పరిస్థితిలో కూడా నేను ముఖ్యమంత్రిగా ఉండడానికి డిమాండ్ చేస్తున్నారు" అని రాయబారం పెట్టారు. ఒక వేళ ముఖ్యమంత్రిగా ఉంచకపోత ఏది అయితే ప్రాసిక్యూషన్ ఉందో దానిని అవాయిడ్ చేయమని ఆయన వారసునికే ముఖ్యమంత్రి పదవి ఇవ్వమని రేపు రాబోయే రోజుల్లో ఈ అవినీతి ఆదాయంలో భాగం కావాలని మళ్ళీ ఇప్పుడు భాగము పంచుకొనే పరిస్థితికి వచ్చారు అంటే అది న్యాయమా మీరు ఆలోచించండి అధ్యక్షా ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పారు. "నా కుమారుడు గెలాక్సీ గ్రానైట్‌లో

ఇన్‌వాల్వు అయినాడు కాబట్టి నేను వేరే మినిష్టర్‌కి పంపించాను" అన్నారు ఆ రోజు మినిస్టర్ పోర్టుఫోలియో కూడా మినిష్టర్‌ది కాదు. ఆ రోజు మినిస్టర్ పోర్టుఫోలియో లేకపోతే పంపించారు. ఈ రోజు జనప్రియలో ఆయన తమ్ముడు ఆయన భార్య ఇన్‌వాల్వు అయినారు. ఈ రోజు ఫైలు ఎందుకు పంపలేదండీ? ఏది కన్వీనియంట్ అయితే అది చేయడానికా అని అడుగుతున్నాను, ఈ రోజు ఆలోచన చేస్తే

(అంతరాయం)

అధ్యక్షా ఈ రోజు అందరి దగ్గరా జడ్జిమెంటు కాపీలు ఉన్నాయి, అందులో ఏమేమి (స్ట్రిక్చర్స్) పాస్ చేశారంటే అధ్యక్షా, పేజీ నెం. 76లో పేరా 41 లో జనప్రియ క్రింద చాలా క్లియర్‌గా చెప్పారు ముఖ్యమంత్రిగారు ఈ జనప్రియలో ఆయన తమ్ముడు, భార్య ఉన్నారు కాబట్టి ఇది ఇవ్వకుండా ఉండాల్సింది కాబట్టి ఈ ఫైల్లో సంతకం పెట్టకూడదని కాటగారికల్‌గా చెప్పడం జరిగింది అందులో లాస్టులో కొన్ని విషయాలు మాత్రం చెపుతాను అధ్యక్షా, "He would in fairness have avoided associating himself with the decision as he could have done under rules 5 and 7 of the rules of business. His association with that decision cannot but have the effect of vitiating the decision of unfairness due to bias...." క్లియర్‌గా ఇచ్చారు బయాస్‌తో. ముఖ్యమంత్రి యాక్టు చేశారని క్లియర్‌గా ఇస్తే దానికంటే స్ట్రిక్చర్స్ ఏమి పాస్ చేయాలని అడుగుతున్నాను. అదే మాదిరిగా అధ్యక్షా, పేరా 42లో చూడండి పేజీ నెంబరు 37 ఇందులో ఎంత క్లియర్‌గా ఇచ్చారంటే – "We are unable to accept this highly technical plea once we find that the impugned act amounted to mischievous executive action as in Chaitanya Kumari (19). Once such a perversion of the executive power is exposed to its gaze, the Court cannot shut its eyes and shirk its duty." ఇందులో క్లియర్‌గా చెప్పారు ఇంత కంటే పెద్ద పదాలు ఏమి వాడతారు అధ్యక్షా? అదే విధంగా అధ్యక్షా. మెడికల్ కాలేజెస్ గురించి ముఖ్యమంత్రి మీద స్ట్రిక్చర్స్ పాస్ చేశారు దీనికి సంబంధించిన జడ్జిమెంట్‌లో 3 పార్టులు ఉన్నాయి. మొదటి పార్టు ఏది అయితే కాపిటేషన్ ఫీజ్ గురించి. ఇది వాలీడ్ ఔనా కాదా? అదే మాదిరిగా రిజర్వేషన్ పాలసీ గురించి మాట్లాడారు అధ్యక్షా. సెకండ్ జడ్జిమెంటులో 3 పార్టు గురించి మాట్లాడారు, ఒకటి గవర్నమెంటు, ముఖ్యమంత్రి రోశయ్యగారి గురించి ఉంది అధ్యక్షా, రెండవ పార్టులో ఎక్స్‌పర్ట్ కమిటీ గురించి మాట్లాడారు. మూడవ పార్టులో టాప్ బ్యూరోక్రాట్స్ గురించి మాట్లాడారు. వీరు ముగ్గురూ కూడా చాలా అవకతవకలకు పాలుపడ్డారని డైరెక్టుగా చెప్పారు. ఈ రోజు ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు గురించి చూస్తే అక్కడ ఇచ్చిన కమిటీ రిపోర్టు మీరు పేపర్‌లో చూశారు. క్లియర్‌గా చెప్పారు. జిరాక్సు కాపీ ఇస్తే అందులో

సంతకాలు శేష అధ్యక్షా కోర్టులో అడిగారు. జిరాక్స్ కాపీ ఇచ్చారు. ఓరిజినల్ కాపీ
తెప్పించమని మళ్లీ ఆ ఓరిజినల్ కాపీ నాలుగైదు రోజుల తరువాత చూస్తే సంతకాలు టాలీ
చేసుకుంటే జిరాక్స్ కాపీ, ఓరిజినల్ కాపీ రెండూ టాలీ కాలేదు. ఇది కోర్టు వారు చెప్పారని
తెలియజేస్తున్నాను అధ్యక్షా. "There is considerable force in the submission of the counsel for the petitioners that the report produced earlier is not the exact reproduction of what is now claimed to be the original which the Advocate General has
produced later." మీరు ఇచ్చిన రిపోర్టుకు, ఈ రిపోర్టుకు ఏ మాత్రం కూడా 10.40
సంబంధం లేదు. ఇది ఫోర్జరీ చేశారు. డాక్యుమెంట్సు తారుమారు చేసారని క్లియర్‌గా ఉ.
చెప్పడం జరిగింది. అదే మాదిరిగా పేజి నెం. 45 మొత్తం 12 మెడికల్ కాలేజీలు, 8
డెంటల్ కాలేజీలు ఇచ్చారు. వీళ్లకి యిచ్చిన ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టులోనే 4 కాలేజీల
గురించి ప్రస్తావించారు. రాజరాజనరేంద్ర ఎకాడమి ఆఫ్ సైన్సు అంటే టెక్నాలజీ,
ఇందూరు మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ, మాడుగుల కృష్ణారెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషన్
సొసైటీ, సిద్దార్థ అకాడమీ ఆఫ్ జనరల్ టెక్నికల్ ఎడ్యుకేషన్. ఈ 4 కాలేజీల గురించి
క్లియర్ కట్టుగా చెప్పారు. ఏది అయితే ఇందూరు కాలేజీ సంతోషరెడ్డి కాలేజి ఉందో.
నిజామాబాదుకు 12 కిలోమీటర్ల అవతల ఉంది. అక్కడ అంతా కంపుగా ఉంది. లో
లెవెల్సులో ల్యాండ్సు ఉన్నాయి. అక్కడ కాలేజి పెట్టేందుకు వీలులేదు అన్నారు. మిగిలిన
కాలేజీలో మాడుగుల కృష్ణారెడ్డి కాలేజీ అయితే ట్రెసట్‌ల్ లీగల్ డీడ్ డిస్‌ప్యూట్సులో ఉంది
అన్నారు. అవసరం యితే లా సెక్రటరీకి పంపించాలి అని చెప్పారు. అదే మాదిరిగా రాజ
రాజనరేంద్ర కాలేజి, వీళ్ళు అయితే డిపాజిట్సు పే చేయలేదు అన్నారు. అవి కూడా
సక్రమంగా పే చేయలేదని క్లియర్‌గా చెప్పడం జరిగింది. రిపోర్టులో ఆ విధంగా చెప్పి
మళ్లీ ఎక్స్‌పర్టు కమిటీ ఈ కాలేజీలు శాంక్షన్ చేశారు అంటే ఎంత దారుణమో ఎంత
అమానుషమో ఒకసారి మీరు ఆలోచించాలి. అదే విధంగా వాళ్ళు మాట్లాడుతూ ఇంకో
విషయం కూడా అన్నారు. ఇంకా అన్నికాలేజీలు ఈ పరిస్థితిలో ఉన్నాయి. ఇంకా ఫర్దర్
డిటైల్సు ఇక్కడ తెలియజేయదలుచుకోలేదు అని వారు చెప్పారు అంటే అప్లికేషన్సు అన్నీ ఏ
విధంగా ఇచ్చారో మీరు ఆలోచించాలని మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా పేరా 53లో
క్లియర్‌గా కామెంటు చేశారు. డెంటల్ కాలేజీలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన అఫిడవిట్‌లో
గాని గవర్నమెంటు ఇచ్చిన అఫిడవిట్‌లో కాని ఒకే అప్లికేషన్ వచ్చింది అనే మాట ఎంత
వాస్తవమో చూడండి. ఎన్.ఆర్.ఐ. ఒక అతను క్లియర్‌గా డెంటల్ కాలేజీ పెడతాము అని
చెప్పి 25 లక్షల రూపాయలు కూడా పే చేశారు అవసరం అయితే డబ్బుకూడా తెస్తారని
చెప్పి 10 ఎకరాల భూమి కూడా చూపించారు అని మీకు మనవిచేస్తున్నాను. అవి అన్నీ
కూడా జడ్జిమెంటులో మెన్షన్ చేయడం జరిగింది. ఇక్కడ ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టు
గురించి ఒక్కమాట మాత్రం ఉన్నది. మీరు బయాస్‌గా .... రోశయ్యగారు వింటే మంచిది
రేపు ఇవి అన్నీ చదవలేదు అంటారు ఆయన. "We are pointing out the above

facts only to show that the Experts Committee had not applied its mind to the relevant considerations with any uniform applicable standards, nor did it discharge its duty in an appropriate manner with the seriousness which the situation demanded." అంటే ఇంత డామేజింగ్‌గా తల కూడా అప్లై చేయలేదు. సీరియస్‌గా అప్లికేషన్ కన్సిడర్ చేయలేదు. ఇవాళ అన్ని రికమెండు చేశారు అంటే ఇంకా ఏ మాత్రం స్ట్రిక్చర్సు పాస్ చేయాలని నేను అడుగుతున్నాను.

ఈ రోజు పేజి. 55 పేరా 56 ఎక్కడైతే సి.వి. రామకృష్ణారావు ఎవరైతే మెంబరుగా ఉన్నారో, ఎక్స్‌పర్టు కమిటి రిపోర్టులో అందరు కలిసి అన్ని పేజీలో సంతకం చేయాలి. సంతకాలు లేవు. ఎవరికి వారే-ఎమూనా తీరే అని చెప్పినట్లుంది. ఇనస్పెక్షన్ రిపోర్టులో కూడా అందరు సంతకం చేయాలని చేయవలసిన అవసరం ఉందని మీకు మనవిచేస్తున్నాను. అందులో మళ్ళీ కామెంటు చేయడం జరిగింది. శ్రీ రోశయ్యగారు ఇన్ టోటో అని చెప్పినారు. The Health Minister endorsed the file on 26-7-92 and the Chief Minister ordered approval of the list of grantees on 27-7-92. ఇది తొందరగా జెట్ స్పీడులో తీసుకుపోయి దీనిని బట్టి అర్థం అవుతుంది. వారు క్లియర్‌గా కామెంటు చేశారు. The Committee took scrupulous care not to refer to the guidelines anywhere in its report. దీని కంటే ఏమి కావాలండి. The Experts Committee whose report and the record leading to its expose the limits of shabby and scrabby manner in which a statutory Committee can discharge its solemn duties. దీని కంటే ఏమి కావాలి? శ్కాబి మానర్‌లో, శ్కాబి మానర్‌లో ఇష్టం వచ్చిన రీతిలో ఈ రిపోర్టు తయారు చేశారు. దీని కంటే తార్కాణం ఏమి కావాలని నేను అడుగుతున్నాను. పేజీ 75లో పేరా 58 చూడండి. After perusing the reports and on a comparision of other material on record, we cannot but observe that the entire exercise was nothing less than a disaster. ఇంకా కావాలంటే మీరు చేసిన ఎక్సేర్సైజ్ మొత్తం – గవర్న మెంటు కాని ఒక డిజాస్టర్ కోర్టు తీర్పు యిస్తే నేను అడుగుతున్నాను. అదే మాదిరి పేరా 59 ఇందులో క్లియర్‌గా ఉంది..... We are of the opinion that the Government abdicted its jurisdiction as the competent authority to grant or refuse permission...... దీన్ని బట్టి ఇప్పుడు రోశయ్య గారు ఇక్కడ కాన్సెంట్రేషన్ చేయడం లేదు.... పాపం ఆయన డిసిడెంటు యాక్టివిటి ఏమి జరుగుతున్నది. తాను ముఖ్యమంత్రిని అవుతానా లేదా లేకపోతే ఏమిటవుతుంది ...... ఇక్కడ కన్సెంట్రేషన్ లేకుండా పోయింది. ఎందుకు చెప్పడం మేము.

ఛైర్మన్:- మీరు జడ్జిమెంటును రిఫర్ చేస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా! వినతగినది వింటున్నాను వారికి తెలియదు ఏమో... నేను చెవులు రిక్కించుకొని వింటున్నాను. కాని ఇది సబ్జెక్టును వదలి ఏదో మాట్లాడుతూ - బిస్కట్ల ప్యాకెట్లు, ఫుడ్డు ప్యాకెట్లు తెచ్చుకొని, గ్లాసుతో మంచి నీళ్ళు త్రాగే అలవాటు నాకు లేదు. నేను ఇక్కడ వింటున్నాను. అనవసరంగా ఎలిగేషన్లు చేస్తే ఎట్లా?... ఒకటి కొంచెం గుండె ధైర్యం ఉంటే మంచిది, మందు మాకు తెచ్చుకొని కూర్చోండి. I will answer every allegation of yours. Don't be afraid.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా! రోశయ్యగారు! వారి కామెంట్లు ఆర్గుమెంట్లు ఇచ్చిన వారి కేసు ఎప్పుడో ఓడిపోయింది. ఎందుకంటే హైకోర్టులో ఎప్పుడైతే వారి కేసు పోయిందో అప్పుడే కేసు పోయింది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రెండు కాంట్రడిక్షన్లు - ఒక మాట కేవలం ఓడి పోయింది అంటూ ఏది అయితే మాట్లాడారో కంఠశోష ఎందుకు? ఉప్మా తీసుకొని తినడం మంచినీళ్ళు త్రాగడం ఎందుకు వస్తుంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా! రికగ్నేషన్ అయిపోయింది రోశయ్య గారిని ప్రాసిక్యూట్ చేయాలని అడుగుతున్నాము .... ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు గవర్న మెంటు ఇన్‌టోటో యాక్సెప్టు చేయడానికి వీలులేదు. ఎందుకంటే మీరు రూలింగ్ యిచ్చారు. కోర్టు చెప్పింది. Educational institutions under Section 20 and 21 of A.P. Educational Act, 1982 read with Rule 4 of the 1992 Rules. అంటే 1982 యాక్టు పాస్ అయినా 1992లో ఎమెండు చేసినా కూడా Expert Committee is only a recommending authority. దానికంటే వాళ్ళకు డ్యూటీ లేదు. అయితే వీళ్ళు వీళ్ళకు కన్వీనియంట్‌గా ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టును as it is recommend చేశారు. అందుకని కోర్టు అన్నారు - "on the pleading the Government reduced itself into a signing machine and issued the 20 orders impugned in these Writ Petitions. కొంత మంది చేతో డబ్బులు తీసుకోవడం. ఇంకా మిషన్ పెట్టుకోవడం. ముద్రణ వేయడం ఇది పరిస్థితి.. ఈ రోజు ప్రభుత్వం ముద్రణా యంత్రాంగంగా తయారు అయిపోయింది. డబ్బుకు సంతకాలు పెట్టే పరిస్థితి దిగజారింది. హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసినా - నేను చెప్పినట్లు రోశయ్యగారు ఆలోచించాలి కారణం ఉంది. ఏది అయితే ఎ.పి. ఎడ్యుకేషనల్ యాక్టు 20, 21 ఆఫ్ 1992, రూల్ 4 ఆఫ్‌ది 1992 ఎమెండుమెంటు

రెండు ప్రకారం ఏది అయితే, ఎక్స్‌పర్ట్సు కమిటీ రిపోర్టు ఉందో దాన్ని మీరు యాజ్ ఇటీజ్‌గా ఎన్‌డార్సు చేయడానికి వీలులేదు. దాన్ని ప్రాసెస్ చేయాలి. అదే మాదిరిగా టోటల్ అప్లికేషన్సు 57 మెడికల్ కాలేజెస్‌కు వచ్చినాయి. దీనిని బట్టి చూస్తే 97 అప్లికేషన్సు వచ్చినాయి. 20 కాలేజీస్ యిచ్చినారు. 77 అప్లికేషన్సు ఏమి చేసినారు? ఎక్కడ ఫైలో మెన్షన్ చేయలేదు. అప్లికేషన్సు లేవు. అంతా క్లియర్‌గా జడ్జిమెంటులో మెన్షన్ చేసినారు దాని గురించి. అందుకనే కోర్టు మిమ్ములను అనడం స్టెనింగ్ మిషన్ అన్నారు. అది వాస్తవం. "Obviously, it did not consider the applications in exercise of its statutory duty" స్టాట్యుటరీ డ్యూటీ ఏమంటే అన్నీ ప్రాసెస్ చేయాలి. వారు ప్రాసెస్ చేయకుండా తమకు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి సంతకం పెట్టి ఇన్‌టోటో యాక్సెప్ట్ చేశారు. దాని కోసం మిమ్ములను డిమాండు చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- ఈ జడ్జిమెంటు అన్ని న్యూస్‌పేపర్లో పబ్లిష్ అయినది. చెప్పింది వినండి. నేను ఎడ్వయిజ్‌చేస్తున్నాను వినండి. ఓపికలేకపోతే ఎలాగు? ఆల్‌రెడీ కొన్ని న్యూస్ పేపర్సు పబ్లిష్ చేశాయి. రాష్ట్ర ప్రజలందరు చదివారు. మీరు కంక్లూడింగు పోర్షన్ వాట్ ఈజ్ అవర్ డిమాండ్ – అలాగు రండి అంటున్నాను.

1.50 అదేవిధంగా ఎక్స్‌పర్ట్సు కమిటీ పైన పాస్ చేసిన రిమార్కుసు కాని స్ట్రిక్చర్సు కాని నేను చదివి వినిపింపాను. పేజ్ 73, 74 లో చూడండి. పేరా 78 ఒకసారి చూడండి. ఎంత దారుణంగా ఉంది అంటే – ఒక టాప్ బ్యూరోక్రసీ ఎవరైతే ఉన్నారో వారు వచ్చిన అప్లికేషన్సు అన్నీ ప్రోసెస్ చేసి ఏమైనా తప్పులు ఉంటే అవన్నీ పంపించాలి. వారు ఏమి చేసారు? చీఫ్ మినిస్టరుగారు తమ్ముడు, చీఫ్ మినిష్టరుగారి భార్య అందులో మెంబర్సుగా ఉంటే ఆ విషయంలో బిజినెస్ రూల్సు ప్రకారం చీఫ్ మినిస్టరుగారు సంతకం చేయడానికి లేదు. మామూలుగా అయితే వేరే వారికి పంపించాలి. అది కూడా వారు బ్రీఫ్ చేయలేదు. అదేవిధంగా ఏదైతే ఇంతకుముందు నేను చెప్పానో – సెక్షను 20, 21 ఆఫ్ ఎడ్యుకేషనల్ యాక్టు, రూల్ నంబరు 4, 1992 అమెండుమెంటు యాక్టు ప్రకారం హెల్తు మినిస్టరుగారు దీనిని ప్రోసెస్ చేయాలి. అది కూడా వారికి బ్రీఫ్ చేయలేదు. అందుకనే వీరు ఎంత ఇదిగా మాట్లాడారంటే – they seem to have trusted. అదేకాకుండా కోర్టులో కేసు నడుస్తూ ఉంటే తప్పుడు డాక్యుమెంట్సు సీనియర్ ఆఫీసర్సుకు పంపించారు. సీనియర్ సెక్రెటరీస్ రాంగ్ ఎఫిడవిట్ వేసారు. ముఖ్యమంత్రిగారు రాంగ్ ఎఫిడవిట్ వేసారు. అది కూడా కోర్టు కామెంటు చేయడం జరిగింది. ఆ ఆఫీసరు గురించి ఒక పేజి అంతా ఉంది. అది చదివి వినిపిస్తాను. "We are left with the impression that they have acted like boneless wonders indulging in a command performance."

రాష్ట్ర ప్రభుత్వంలో ఉండే యంత్రాంగాన్ని కూడా ఈ ముఖ్యమంత్రిగారు ఎంత అప్రతిష్ట పాలు చేసారో మీరు ఆలోచించాలి. వారు ఇదివరకు ఇండిపెండెంటుగా వ్యవహరించేవారు. అటువంటి వారిని కూడా భ్రష్టు పట్టించేవిధంగా చేసారు. ఈనాడు రాష్ట్ర యంత్రాంగానికి మొత్తం వేరే గ్రేడెన్సు ఇచ్చి ఈ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ బ్యూరోక్రసీ అంటే అప్రతిష్టపాలు చేసే విధంగా చేసారని మనవిచేస్తున్నాను. నేను చెప్పినట్లు ముగ్గురిప్పైన స్ట్రిక్చర్సు పాస్ చేసారు. హైకోర్టును మళ్ళీ అడిగారు. ఈ రోజున ముఖ్యమంత్రిగారికి, శ్రీ రోశయ్యగారికి భయం ఉంది. ఎందుకంటే 50 కోట్ల రూపాయలు తీసుకున్నారు. ఒకవేళ వారు కేసు సుప్రీం కోర్టులో ఎప్పీల్ చేయకపోతే 50 కోట్లు ఇమ్మని అంటారు. ఈ రోజున మీరు చేసారు. ముఖ్యమంత్రిగారు రాజీనామా చేసారంటే ఆయన ఇంటిముందు డబ్బు కలెక్షన్సు కోసం వచ్చారు. బాబు, - మా డబ్బులు ఇచ్చి వెళ్ళమని డబ్బులు అడిగే పరిస్థితికి ఈ రోజున వచ్చారంటే ఎంత అన్యాయమో ఒకసారి ఆలోచించుకోవాలని కోరుతున్నాను.

(ఇంటర్‌ప్షన్సు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, సబ్జెక్టు గురించి చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సబ్జెక్టేనండి.

ఛైర్మన్:- మినిస్టరుగారు చెబుతారు - రాజకుమారిగారూ - మీరు కూర్చోండి.

(ఇంటర్‌ప్షన్సు)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- చీఫ్‌విప్‌గారూ - కూర్చోండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- కూర్చోమనడానికి నీవు ఎవరు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఓపిక పట్టండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మర్యాదగా మాట్లాడమనండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- బెదిరిస్తావా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాజకుమారిగారు కూడా ఎవరినీ బెదిరించలేరు. మేము ఎంత గౌరవం ఇస్తామో ఆ గౌరవం ఆమె కూడా ఇవ్వాలి. అది ఆమె గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. ఇందులో హైకోర్టు క్లియర్‌గా సుప్రీం కోర్టుకు పోవలసిన అవసరం లేదు, దీనిలో పెద్ద లీగల్ పాయింట్సు లేవు కనుక పోవద్దని అంటే మీరు ఎందుకు

పోయారు? దీనినిబట్టి మాస్టారు. 50 కోట్లు తిరిగి పే చేయాలని భయపడి ఈ రోజున సుప్రీం కోర్టుకు పోతున్నారు. ఆ విషయంలో క్యాబినెట్ డిసిషను తీసుకోలేదు, క్యాబినెట్ చర్చించలేదు. ఈ రోజు రాష్ట్రంలో దీనికన్నా ముఖ్యమైన విషయం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. ఎందుకు మీ ముఖ్యమంత్రిగారికి, మీ మంత్రులకు ధైర్యం లేదని అడుగుతున్నాను. ఎందుకు మీ క్యాబినెట్లో చర్చించలేదని అడుగుతున్నాను. క్యాబినెట్లో చర్చిస్తే చీల్చి చెండాడుతారనే భయంతో క్యాబినెట్లో కూడా చర్చించకుండా సుప్రీంకోర్టుకు ఎప్పీల్ చేయాలని డెసిషను తీసుకున్నారు. ఇది దారుణమని మనవిచేస్తున్నాను. దీనిలో పూర్తిగా కానిస్టిట్యూషను వయొలేట్ చేసారు. ఈ రోజు హైకోర్టు జడ్జిమెంట్ ఈజ్ దేర్. The Government have violated the Art. 14, 15 and 254 (2).

(Interruptions)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను మనవిచేస్తున్నాను. శ్రీ చంద్రబాబు నాయుడుగారు జడ్జిమెంటు చదువుకొని జాగ్రత్తగా మాట్లాడితే బాగుంటుంది. ఎందుకంటే ఎవరు వయొలెట్ చేసారో కూడా అర్థం చేసుకోలేని పరిస్థితులలో ఉండి మాట్లాడితే ఎలాగ? ఏ చట్టం చేయబడిందో ఆ చట్టం వయొలేటెడ్ ఆర్టికల్ 14 అని అంటే ఎలాగ? దానిని అర్థం చేసుకోలేకపోతే నేను వారికి ఏమి చెప్పగలను?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఏమైనా అంటే మీరు బాధ పడతారు కాని మీరు కూడా పెద్ద న్యాయ కోవిదులు. మీరు ఎన్ని మాటలు మాట్లాడినా ఇటువంటి ఆర్గ్యుమెంట్సు చేసి ఉన్నటువంటి పరువును పోగొట్టుకొంటున్నారు. మేము దానికన్నా ఎక్కువ చెప్పలేము. మీరు ఆ మాటలు పెడితే బాధపడతారని చెప్పడం లేదు కాని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇంకా కూడా మీరు డిన్నై చేసుకోవాలని అనుకుంటే మాకేమీ నష్టం లేదు. మీ హైకమాండు రియల్లైజు అయింది. మీకు రియల్లైజు కాలేదు. అది మీ ఖర్మ.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మీరు చెప్పేది చెప్పండి. మీరు ఒక పద్ధతి మీద చెప్పండి, నేను వద్దని అనడం లేదు. ప్రతిపక్షం వారు ప్రభుత్వ పక్షాన్ని విమర్శించవద్దని నేను చెప్పను. ఏమైనా తప్పులు ఉంటే ప్రతిపక్షం లేవనెత్తవలసిందే, చూపించవలసిందే, విమర్శించవలసిందే. విమర్శ కూడా సహేతుకమైన విమర్శగా ఉండాలి; ఒక పద్ధతి ప్రకారం విమర్శ ఉండాలి కాని ఇదెక్కడి విమర్శ అధ్యక్షా. జడ్జిమెంటును వక్రీకరించి మాట్లాడితే ఎట్లాగ విమర్శ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జడ్జిమెంటు గురించి వక్రీకరించి మాట్లాడితే ప్రజలు డిసైడ్ చేసుకుంటారు.

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ప్రజలు డిస్కైడ్ చేసారు, నేను ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాను అని అంటారా? ఏమిటి ఈ వ్యవస్థ?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ఆర్టికల్ 14లో ఈ క్వాలిటీ బిఫోర్ లా అని ఉంది· ఎక్కడ ఇచ్చారు అందరికీ సమానంగా ఈ కాలేజీలు? మీ ఇష్ట ప్రకారం, డిస్క్రిమినేషనుగా ఇచ్చారు· అది క్లియర్ వైలేషను· ఆర్టికల్ 15 ప్రకారం రిజర్వేషన్సు ఫాలో కావాలి· అది వైలేట్ చేసారు· రిజర్వేషన్సు ఎత్తివేసారు· The judgment's specific finding which is in your favour is that Section 3 (a) of the Act is violative of Art. 14. అది చెప్పారు· అది చెప్పమనండి·

(ఇంటరప్షన్సు)

ఛైర్మన్:- రిప్లయిలో మినిష్టరుగారు చెబుతారు· మీరు చెప్పే విధంగా వారందరూ ఆలోచించి చెప్పాలంటే వీలుపడదు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- వక్రీకరించి రికార్డులలోకి పోతే ఎలాగుంటుంది? సభ్యునికి గౌరవం కాదు, శాసనసభకు కూడా గౌరవం కాదు అది·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- వారు చెప్పేది ఏదో సక్రమంగా చెప్పి ఉంటే మేము చెప్పేది వక్రీకరించినట్లుగా ఎందుకు ఉంటుంది? వారు ఎప్పుడు సక్రమంగా మాట్లాడలేదు· వారు అట్లాగ మాట్లాడితే ఎట్లాగు? ఆర్టికల్ 254 (2) ప్రకారం ప్రెసిడెంట్ ఎసెంట్ కావాలి· అది తెమ్పకోకుండా వారు కాలేజీలు తెమ్పకున్నారు· ముఖ్యమంత్రిగారు అనాడు ఓత్ తీసుకున్నారు· కానిస్టిట్యూషనుకు ఎబైడ్ అవుతాము· రాజ్యాంగబద్ధంగా ఏకుల చేస్తామని చెప్పారు· 11·0

"I, ....., do swear in the name of God that I will bear true faith and allegiance to the Constitution of India, as by law established that I will uphold the soverignty and integrity of India that I will faithfully and conscientiously discharge my duties as a Minister for the State and that I will do right to all manner of people in accordance with the Constitution and the law without fear or favour, affection or ill-will." అని ఓత్ తీసుకున్నారు· దీని కంటే యిక క్లియరు ఏమి ఉంది? కాలేజీలు వారి బంధువులకు యిచ్చి ఓత్ వారు వయలేట్ చేయలేదు అంటే – ఎవరు నమ్ముతారని అడుగుతున్నాను· దీనికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అయ్యా, వారి మీద మూడుసార్లు హైకోర్టు జడ్జిమెంటు యిచ్చి - ఛీ కొడితే, ఛో అని చెబితే అప్పుడు ఎక్కడకు పోయింది? అటువంటిది ఏమీ లేదు ఇప్పుడు.....

(ఇంటర్రప్షన్స్)

నా దగ్గర ఉన్నాయి. నేను చెప్పడం మొదలు పెడితే ఎక్కడ బట్టలు చింపుకుని పారిపోతావో అని భయమేస్తున్నది ......

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- గత ఆరున్నర సంవత్సరాలు మేము పరిపాలిస్తే మీరు ఏమి చేసినారు అని అడుగుతున్నారు - ఈ రోజున మీరు ఏమి చేసినారు? మీరు ఏమి చేసినారని అంటున్నారు. దానికి నాకేమీ బాధలేదు. మీరు చెప్పండి.... 50 కోట్ల రూపాయలకు కక్కుర్తి పడి ఆ రోజున కాలేజీలు అమ్ముకుని పోలేదయా, ఆ రోజున మేము ఏమి అట్లాంటి పనులు చేయలేదు. ఆ రోజున నాన్ అఫిషియల్‌కు పోస్టు యిస్తే దాని మీద దానికి దీనికి కంపేరు చేస్తే ఎట్లాగు? ఈ రోజున నా మీద కాంగ్రెసు పార్టీ వారు పెట్టారు. ఎవరో కాదు, శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ ఆయన కాంగ్రెసు పార్టీలో ఉండి ఆయన ఎలిగేషన్సు పెడితే ప్రయిమాఫేసియా ఎస్టాబ్లిష్ అయిందంటే - దేశం అంతటా చెప్పినారు - మీ మీద ఫైనల్ జడ్జిమెంటు వచ్చింది. దానికి సమాధానం చెప్పండి. గతములో మేము ఆరున్నర సంవత్సరాలు పరిపాలన చేశాము. వాటి గురించి చెబితే ప్రజలు వినడానికి సిద్ధముగా లేరు. మీకు చాకచక్యము ఉంటే, సామర్థ్యము ఉంటే, శక్తి ఉంటే, దీనికి సమాధానం చెప్పండి. హైకోర్టులో ముఖ్యమంత్రిగారు ఫైల్ చేసిన కౌంటర్ ఎఫిడివిట్ నమ్మలేదు. దాని మీద హైకోర్టు కామెంట్ చేసింది. శక్రటరి దాఖలు చేసిన కౌంటరు ఎఫిడివిట్ నమ్మలేదు. ఈ రెండు కౌంటరు ఎఫిడివిట్స్ తప్పుడు ఎఫిడివిట్స్ అని చెప్పడం జరిగింది. కోర్టు ఏమీ వాడలేదు అన్నారు. యింకా ఏమి పదాలు వాడాలి? ఎంతో పరుషంగా వాడింది అధ్యక్షా... బ్రెయాన్స్ అన్నారు, మిస్‌యూజ్ ఆఫ్ ఎక్జిక్యూటివ్ అన్నారు. పరవెర్షన్ ఆఫ్ పవరు అన్నారు. 'entire exercise is disasterous' 'Government is a signing machine', 'Oficers acted like boneless wonders'....... అని అన్నారు. యింకా ఏమి అనాలి. యింకా ఏమి పెద్ద పదాలు వాడాలి అని అడుగుతున్నాను. ప్రజలు అంటున్నారు. యింకా ఏమని అనాలి. యింకా ఏమి జరిగిందని అంటే ఏమి చెప్పాలి. "నికృష్టము, యిది నేరము, యిది పాపము, నీ ముఖాన ఉన్నది మచ్చ". యింకా ఏ భాషలో ఏ స్థాయిలో చెప్పాలి. కోర్టు వారి గోత్ర నామాలతో సంభోధించి - "తప్పుకో, దిగిపో, నువ్వు కొనసాగడం తగదు, తగదు తగదు" అని చెబుతుందా ఏమి? అట్లాగ ఏమి చెప్పదు? దిగిపోవలసిన బాధ్యత వారిది ఈ ఎలిగేషన్సు మీద దిగిపోవాలి. యం.యల్.ఏ. లు ఉన్నారు. రాష్ట్రములో మొత్తం

ప్రజలు అంతా చూస్తున్నారు. ఈ అవినీతికి పాల్పడిన కారణంగా మీరు ఒక నిముషం కూడా పదవిలో కొనసాగడానికి వీలులేదని చెప్పవలసిన బాధ్యత మన అందరిది అని తెలియ జేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు – మంత్రిగా వారు దిగిపోవాలి. యిన్ని జరిగినవి. వారు రాష్ట్రాన్ని పరిపాలించడానికి కాంగ్రెసు పార్టీ వారు అనర్హులు వారు ఒక నిముషం కూడా సీటులో కూర్చోవడానికి వీలులేదు. ఇమిడియేట్‌గా ముఖ్యమంత్రి, మంత్రులు దిగిపోయి ఫ్రెష్ మేండేట్‌కి రావలసిందిగా డిమాండు చేస్తున్నాను. ఈ రోజున ముఖ్యమంత్రిగారు దిగిపోయే పరిస్థితి వచ్చింది. రోశయ్యగారు కూడా యిదివరలో పదే పదే చెప్పేవారు – వీరిని ఐ.పి.సి. ప్రకారం ప్రొసిక్యూట్ చేయాలి. The Sectons are

Sec. 120(a) – Criminal conspiracy;
Sec. 415 – Cheating;
Sec. 425 – Mischief;
Sec. 463 – Forgery; and
Sec. 464 – Making a false document.

పై సెక్షన్ల ప్రకారం ఇమిడియెట్‌గా రోశయ్యగారి మీద – ముఖ్యమంత్రిగారి మీద ప్రొసిక్యూట్ చేయాలని కోరుతున్నాను. అప్పుడే రాష్ట్రం బాగుపడుతుందని మనవి చేస్తున్నాను. తమరు ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలియచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, స్థిరమైన ప్రభుత్వము, స్థిరమైన పరిపాలన, పవిత్రమైన పరిపాలన, అవినీతికి అతీతంగా ఉండే పరిపాలన తేస్తారని ప్రజలు ఆశించి 1989 సంవత్సరము ఈ కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఆరు కోట్ల ప్రజానీకం ఎన్నుకుని పంపించిన విషయం మన అందరికి తెలిసిన విషయమే. మూడు సంవత్సరములు పూర్తి అవుతూంది. ఈ మూడు సంవత్సరాలలో యిద్దరు ముఖ్యమంత్రులు మారి యింకొక ముఖ్యమంత్రి రాబోతున్నాడు. ఒక ముఖ్యమంత్రి పోయారు. యింకొక ముఖ్యమంత్రి పోబోతున్నారు. యింకొక ముఖ్యమంత్రి రాబోతున్నారు. మూడు సంవత్సరాలలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారి ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన దుర్భర పరిస్థితి ఏర్పడింది. కాని ఈ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వము అధికారములోనికి వచ్చాక వీరి గురించి ప్రజలు ఏమి ఆశించారో ఆ ఆశ నిరాశ అయినది. వీరి మూడు సంవత్సరాల పరిపాలన చూచినట్లయితే ఎంత అవినీతికంగా పరిపాలించారో దాని వలన ఈ అస్థిత్వము ఏర్పడడం మనం అందరం చూస్తూనే ఉన్నాము. యింత పెద్ద మెజారిటీ ఉందని కాంగ్రెసు ప్రభుత్వము ధీమాతో ఉండడము వలనే అస్థిరత్వము ఏర్పడింది, ముఠా తగాదాలు ఏర్పడినవి. దాని పర్యవసానంగానే అస్థిరత్వ పరిస్థితి ఏర్పడిందని నేను స్పష్టముగా చెప్ప దలచుకున్నాను. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికి ఆ సమస్యలు పరిష్కరించకుండా

ఈ మూడు సంవత్సరాలు పరిపాలించడం జరిగింది. ఈ కాంగ్రెసు పార్టీ ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అర్హతను కోల్పోయింది. చేనేత కార్మికుల సమస్యలు ఉన్నవి వ్యవసాయ కార్మికుల సమస్యలు ఉన్నవి. పరిశ్రమల విషయంలో ప్రొడక్షను పడిపోయింది. ఎంతోమంది తమ ఆత్మబలిదానంతో వచ్చినటువంటి భూసంస్కరణల అమలు జరపడంలో విఫలమైనది. ఈనాడు విద్యావిధానంలో సంపూర్ణంగా ఈ ప్రభుత్వము విఫలమైనది. పెండింగు ప్రాజెక్టుల విషయంలో మూడు సంవత్సరాలలో ———

ఛైర్మన్:– తమరు జడ్జిమెంటు గురించి చెప్పండి. మిగతా విషయాల్లోకి పోవడం ఎందుకు. మీరు జనరల్‌గా మాటాడితే ఎట్లాగు?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– జడ్జిమెంటు సమస్య కాదు. జడ్జిమెంటు కన్నా అస్థిరత్వము ఏర్పడడానికి ప్రధాన కారణాలు ఏమిటి? అస్థిరత్వము ఎందుకు ఏర్పడినది దాని గురించి చెబుతున్నాను – పెండింగు ప్రాజెక్టుల విషయం చూసినట్లయితే ఈ మూడు సంవత్సరాలలో ఏ ప్రాజెక్టు పూర్తి కాలేదు. మెజారిటీ ప్రభుత్వము అస్థిరత్వములో పడి పోయింది. దీనికి ప్రధాన కారణం మన అందరికి తెలిసినదే. ముఖ్యమంత్రిగారిపై బాధ్యత ఉన్నది. గ్రామ నీటి సమస్య వచ్చినప్పుడు గౌరవనీయులైన రామచంద్రారెడ్డిగారికి అప్పగించారు. వైద్య దంత కళాశాలల ఇష్యూలో ముఖ్యమంత్రిగారు నెత్తి మీద పెట్టుకోవడం జరిగింది. దాని పర్యవసానంగా తీవ్రమైన పరిణామాలు సంభవించాయి. దంత
11.10 వైద్య కళాశాల జనప్రియపై – వైద్య కళాశాలకు శాంక్షను యివ్వడంలో పక్షపాత వైఖరి
ఉ. వహించారని స్పష్టముగా దీనిపై తీర్పు యివ్వడం జరిగింది. వారు అతీతంగా వుండి; ఆ బాధ్యతను యింకొకరికి అప్పజెప్పి వుంటే బాగుండేది. వారి స్వంత పని కూడా తన నెత్తి మీద పెట్టుకొని నిందారోపణలకు గురయ్యారు. అదేవిధంగా ముఖ్యమైన విషయాలు ఏమంటే ఎవరికయితే ఆత్మవిశ్వాసాలుంటాయో, అటువంటి వారికి వైద్య కళాశాలను ఇచ్చి వున్నట్లయితే బాగుండేది. వారికి వైద్య దవాఖానాలు లేకుండానే వేరే వారికి అన్ని ఇష్ట మొచ్చిన వారికి ఇవ్వడం, దీనిలో విచక్షణ చూపడం దాని పర్యవసానంగా ఈ పరిణామం ఈ పరిణామం సంభవించింది. ఇప్పుడు ఒక ముఖ్యమంత్రి రాబోతున్నారు. ఇక రెండు సంవత్సరాల కాలము మిగిలి వుంది. ఈ రెండు సంవత్సరాలలో ఇంకా ఇద్దరు ముఖ్య మంత్రులు మారే అవకాశముంది. ఎందుకంటే కాంగ్రెసు బలం తగ్గిపోతున్నది. ఈ ప్రభుత్వానికి పరిపాలన చేసే సామర్థ్యత లేదు. రైతుల సమస్యలు, ప్రజల సమస్యలు పరిష్కరించే విషయంలో ప్రభుత్వము సంపూర్ణముగా విఫలమైంది. నేను స్పష్టంగా చెప్పదలచుకొన్నదేమంటే, ఈ ముఖ్యమంత్రిగారు న్యాయస్థానము తీర్పననుసరించి, వెంటనే రాజీనామా ఇచ్చి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసి వుండెనని మా పార్టీ భావిస్తున్నది. యింకో విషయం చెప్పి ముగిస్తాను. దురదృష్టమేమంటే, ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలో ఎప్పుడూ కూడా జరగలేదు, ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది.

35 డిమాండ్సు గెలిటిన్ అవుతున్నాయి. చర్చకు అవకాశం లేదు. ప్రజాస్వామ్యములో సమస్యల గురించి చర్చించుకొనడానికి వీలు కలుగలేదు. ఇంత దౌర్భాగ్య పరిస్థితి ఈ రాష్ట్రములో ఎప్పుడూ జరగలేదు. కారణం, ఈ ప్రభుత్వమే, ఈ కాంగ్రెసు పరిపాలనే, కాంగ్రెసు ప్రభుత్వమే. అందుకు వారు బాధ్యత వహించవలసి ఉంటుంది. నాకిప్పుడు తెలిసింది ఏమంటే, ఇంకా కొద్ది సమయం వున్నప్పటికీ ఎప్రాప్రియేషన్ బిల్లును పెట్టి, పాస్‌చేసి, బయటపడాలని కూడా ఒక ధోరణి వున్నట్లు నాకు తెలిసింది. ఇది కూడా ప్రజాస్వామ్య విరుద్ధమే. దీన్ని ఆలోచించవలసిన అవసరముంది. హైకోర్టు దృష్ట్యా, ముఖ్య మంత్రిగారు వెంటనే రాజీనామా ఇవ్వాలని నేను కోరుతున్నాను. వారి విషయంలో నిర్ణయం చేయవలసి వుంటుంది ఇది ప్రధానంగా మీ దృష్టికి తెస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను, హైకోర్టు తీర్పు ఇచ్చిన రోజే మా పార్టీ పైపు నుండి మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి చర్చించడానికి అవకాశమిమ్మని అడిగాము. ఆ రోజు చర్చించడానికి అవకాశము ఇవ్వలేదు సరే ఏదో రూపములో ఈ రోజు చర్చకు వచ్చింది. సంతోషం. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించి, దీనిలో కాపిటేషన్ ఫీజుకు సంబంధించినంతవరకు 1992 మార్చి 31వ తేదీన గౌరవనీయ రోశయ్యగారు వైద్య శాఖామాత్యులు ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు, చాలా స్పష్టంగా చెప్పాము. ఒకటికి రెండు సారులు చెప్పాము. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితిలోకి మీరు పోతున్నారని చెప్పాము. కాపిటేషన్ ఫీజు సరియైనది కాదు. ఇంత పెద్ద నిర్ణయం తీసుకొనబోయే ముందు, దీన్ని హడావిడిగా పాస్ చేయడం సరియైనది కాదని, దీన్ని ఉపసంహరించుకోమ్మని చెప్పాము. ఉపసంహరించుకొనేది లేదు, పెట్టేది పెడతాము అని అన్నారు; ఈ బిల్లును గురించి. కనీసం సెలెక్టు కమిటీకయినా పంపమని కోరాము. 'నో' అని తిరస్కరించారు. కనీసం ప్రజాభిప్రాయానికైనా పంపించమని అన్నాము. సరే, మీరు మెజారిటీ బలంతో అత్యంత దారుణంగా దుర్మార్గంగా బిల్లును ఆమోదింప జేసుకొన్నారు. ఆనాడు చేసిన తప్పులకు అనుగుణంగా మరొక పెద్ద తప్పు చేసి, ఈవాళ హైకోర్టుతో మొట్టికాయలు వేయించుకొన్నారు. ఇది ఆంధ్రదేశములో 12 మెడికల్ కళాశాలలు, 8 దంత కళాశాలలు ఇచ్చినప్పుడే, మేము మా పార్టీపైపు నుండి నిర్ద్వంద్వంగా ఖండించాము. ఈ జి.ఓ.ను విత్‌డ్రా చేసుకొమ్మని, ఇది పెద్దగా ప్రజలలో ఆందోళనను కలిగిస్తుందని అన్నాము. ఈ శాసనసభ సమావేశమైనప్పటి నుండి అదేపనిగా మేము చెప్పాము. దీనితోపాటుగా మీరిచ్చిన దానిలో పక్షపాతంగా వ్యవహరించారని, మీరు రూపొందించుకొన్న గైడులైన్సుకు కూడా విరుద్ధంగా వ్యవహరించారని, అనేక వార్తలు వస్తున్నాయి. మీరు, 'మేము అన్ని ఫార్మాలిటీస్‌కు సవ్యంగానే పాటించాము కాబట్టి, మేము ఇచ్చింది తప్పు కాదు, అని అదే పనిగా సమర్థించుకొన్నారు. కోర్టు ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టును పంపించకపూర్వం, తమరికి తెలుసు, తమరు కూడా మాతో పాలు పంచుకొన్నారు. రిపోర్టును శాసనసభ ముందు పెట్టమని అన్నాము. కాదు, మేము ఏ రకమైన పొరపాట్లు చేయలేదు అని తిరస్కరించారు. ఇప్పుడు ఫయినల్ తీర్పు వచ్చింది.

 

తీర్పులో నిర్ద్వందంగా ప్రభుత్వము ఏ రకమైన తప్పులకు పాల్పడిందో చాలా స్పష్టంగా చెప్పారు. ఆ కోర్టు తీర్పుకు సంబంధించి, గౌరవ ప్రధాన ప్రతిపక్షము నుండి చంద్రబాబునాయుడుగారు వివరుగా చెప్పారు. కనుక నేను ఆ వివరాల్లోకి పోను. కానీ ఒకటి రెండు ఉదాహరణలు చెబుతాను. కోర్టు తీర్పు వచ్చిన మరువెంటనే, మా పార్టీ వైపు నుండి చాలా స్పష్టంగా చెప్పాము. ఈ ప్రభుత్వము ఇటు సభను, అటు ఆంధ్రప్రదేశ్‌లో వున్న ప్రజానీకాన్ని, కోర్టును మోసగించే పద్ధతిలో వ్యవహరించారు. రాష్ట్రములో వున్న అత్యంత ఉన్నత న్యాయస్థానము తీర్పు యిచ్చిన తరువాత, మీరు నైతికంగా ప్రభుత్వములో కొనసాగే హక్కు లేదని మీరు రాజీనామా ఇవ్వాలని చెప్పాము. ఈ ప్రభుత్వము వెంటనే ఆ పని చేసి వుంటే బాగుండేదని నా అభిప్రాయం. నైతిక విలువల గురించి మాకు చెప్పేటప్పుడు, ప్రతిపక్షాలకు నైతిక విలువలు లేవని చెప్పేటప్పుడు, ప్రభుత్వ పక్షము నైతిక విలువలను ఏ విధంగా కాలరాస్తున్నదో చాలా స్పష్టంగా నగ్నంగా మరింత అర్థమవుతున్నది. అధిష్టాన వర్గము, అది మా పార్టీ పరిస్థితి అని అనుకుంటారు మీరు. దేన్ని ఆధారము చేసుకొని అంటారు? అధిష్టాన వర్గమే కాదు; దేశములో వున్న ప్రజలు, రాష్ట్రములో వున్న ప్రజలు ఏ మాత్రము మీరు అనుసరించే పద్ధతిపైన సరియైనదిగా లేరు. ప్రజాభిప్రాయాన్ని గమనించకతప్పదు. మీకు ప్రజాస్వామ్యముపైన విశ్వాసముంటే, రాజీనామా ఇమ్మని మేము కోరాం. మీరు చేసిన తప్పులకు 3–4 ఉదాహరణలు కోర్టు ఇచ్చిన తీర్పును గురించి చెబుతాను. జనప్రియ విషయంలో ముఖ్యమంత్రిగారి శ్రీమతి, వారి సోదరుడు వున్న విషయంలో కేవలం నాకేమీ పక్షపాతం లేదని చెప్పారు. దాని మీద చాలా స్పష్టంగా చెప్పారు; పక్షపాతం వుందా, లేదా అనే విషయంలో కోర్టు తీర్పులో. నేను ఆ మెరిట్‌లోనికి పోను. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన అనుసరించవలసిన పద్ధతి కాదిది, అని చాలా స్పష్టంగా వుంది. దీనిలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఎడ్వకేట్ జనరల్‌గారు వాదించే సందర్భములో ఇది వ్యక్తిగతమైనదని, దీన్ని కోర్టు తీసుకొనడానికి వీలులేదనే పద్ధతిలో వాదించినట్లు చాలా చెప్పారు. అదేవిధంగా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శివాజీరావు నీలంగేకర్ తన కుమార్తెకు సీటు ఇప్పించే విషయంలో పక్షపాతంగా వ్యవహరించారని కోర్టు తీర్పు ఇస్తూనే ఆయన వెంటనే రాజీనామా చేసిన విషయాన్ని ఇందులో మనము గమనములోకి తీసుకోవాలెను. కోర్టు తీర్పు 48 పేరాలు – కోర్టు తీర్పులో – ఈ కాలేజీలు పెట్టుకొనే వారి నుంచి అప్లికేషన్స్‌ను కోరారు. ఆ అప్లికేషన్స్ ఎంత స్పీడుగా జరిగినవో, ఎంత స్పీడుగా సంతకాలు జరిగాయో, ఆ వివరాలు అనేకం చెప్పారు. ఆ వివరాల్లోకి పోవడం లేదు. ఆ వివరాలు నా దగ్గరున్నవి. కానీ, ఏవయితే ఎడ్యుకేషనల్ సొసైటీలు, కాలేజీలు పెట్టుకొనడానికి అవసరమయిన నిబంధనలకు అనుగుణంగా మీరు రూపొందించిన గైడు లైన్స్ లేకపోయినా, కూడా మీరు ఆ కాలేజీలకు పర్మిషన్ ఇచ్చారని అంటే ఇది బాధ్యతా రహితం కాదా? ఈ ప్రభుత్వము పక్షపాతంతో వ్యవహరించిందనేది కాదా? ఈ ప్రభుత్వము బాధ్యతతో వ్యవహరించినట్లు ఏ రకంగా అవుతుంది? నేను ఉదాహరణలు అనేకం చెబుతాను.

రాజరాజ నరేంద్ర అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నిజామాబాదులో వ్యవహరించిన పద్ధతి, ఇంకా మాదుగుల కృష్ణారెడ్డిగారికి ఇచ్చిన సొసైటీలో లోపాలు అన్నీ ఏమేమి వున్నాయో, చాల స్పష్టంగా హైకోర్టు ఎత్తి చూపింది. నేను ఆ వివరాల్లోకి పోను మా మీద ఏమీ తీర్పు లేదని, ప్రభుత్వము మీద అభిశంసన లేదని చెప్పుకొనడానికి, సాంకేతికంగా సమర్థించుకొనడానికి ప్రభుత్వానికి హక్కు లేదని మనవిచేస్తున్నాను ఈ ఎక్స్‌పర్ట్సు కమిటీ ఏ రకముగా అంగికరించింది అనేది ఒక మిస్టరీగా ఉందని చెప్పి కోర్టు తీర్పులో తమ రిమార్కులలో పేర్కొంది. ఎక్స్‌పర్ట్సు కమిటీ 57వ పాయింటులో చెప్పింది ఏమిటంటే ఎక్స్‌పర్ట్సు కమిటీ తమ పరిశీలనకు కొన్ని గైడులైన్సు పెట్టింది ఆ గైడులైన్సుకి అన్నీ అనుకూలంగా ఉన్నాయా, లేదా అనేది తమ రిపోర్టు ఇవ్వడంలో ఏమీ తేడాలేదు. ఆ గైడులైన్సుకి అనుగుణ్యంగా ఉన్నాయి, లేదు అనేది కూడ ఎక్కడా వ్రాయకుండా జాగ్రత్త తీసుకుంది అంటే ఒక మిస్టరీగా ఉంది అని చెప్పింది. ఎంత తెలివిగా వ్యవహరించిందో అని తడుముకుండా అనే విషయాన్ని స్పష్టంగా జడ్జిమెంటులో చెప్పారు అధ్యక్షా. అదే విధంగా నాలుగు కోట్లు గ్యారంటీ, పొలము వగైరా వాటి అన్నిటిలోకి నేను పోను ప్రభుత్వం ఇచ్చినటువంటి పర్మిషన్ ఏదైతే ఉందో చాలా స్పష్టంగా ఒక స్టాట్యుటరీ కమిటీ తనకు ఉన్నటువంటి తన విద్యుక్త ధర్మాన్ని అది పాటించకుండా వ్యవహరిస్తే, దానిని ఏ మాత్రం పరిశీలనకు తీసుకోకుండా వ్యవహరిస్తే అనుమతి ఇచ్చే అధికారం, అనుమతి ఇవ్వకుండా ఉండే అధికారం ఉన్న ప్రభుత్వం ఈ రకమైనటువంటి పర్మిషన్ ఇవ్వడం అంటే యథాలాపంగా ఇది అంతా జరిగిందని భావించాలా, యథాలాపంగా వ్యవహరించవలసిన అవసరం ఉందా? ఆ ప్రభుత్వానికి బాధ్యత ఏమీ లేదా? అదే విధంగా 58వ పాయింటులో కూడ చాలా స్పష్టంగా చెప్పారు. ఏదో ప్రళయం ముంచుకొచ్చినట్లుగా వ్యవహరించినారు అన్నట్లు కోర్టు తీర్పులో ఇచ్చింది ఏ ప్రళయం ముంచుకొచ్చింది? అంత తొందరగా హడావుడిగా 12 మెడికల్ కాలేజీలు 8 డెంటల్ కాలేజీలు ఇచ్చింది అని కోర్టులో చాలా స్పష్టంగా అభిశంసన పాస్ చేసింది. మా పైన ఏమీ స్ట్రిక్చర్సు పాస్ చేయలేదు అని మీరు అనుకుంటే, మీరు సంతృప్తి పడితే లాభం లేదు. చాల స్పష్టంగా మీ ప్రతిబింబము కనపడు తుంది అని మనవిచేస్తున్నాను. నేను ముందే మనవిచేశాను ప్రభుత్వం అనేది అనుమతి ఇవ్వడానికి గాని నిరాకరించడానికి గాని అధికారము కలిగినటువంటి ఒక బాధ్యత కలిగినటు వంటి వ్యవస్థ అంత నిర్లక్ష్యముగా గైడు లైన్సుని పట్టించుకోకుండా తాను రూపొందించుకున్నటువంటి గైడు లైన్సును ఉల్లంఘించి బాధ్యతా రహితంగా వ్రాసినటు వంటి ఎక్స్‌పర్ట్సు కమిటీని ఏ మాత్రం పరిశీలించకుండా వదిలి పెట్టడం అంటే అది చాలా అన్యాయమని చెప్పి ఇది కేవలం సంతకాలు పెట్టే మిషనుగా దిగజారిపోయింది అనేది చాల కేటగారికల్‌గా 59వ పాయింటులో చాల చాల స్పష్టంగా హైకోర్టు తీర్పు ఉంది. కాబట్టి దీనిని మీరు ఏ రకముగా అంగీకరిస్తారు? ఆ దరఖాస్తులను పరిశీలించడంలో శాసన పరంగా ప్రభుత్వానికి ఉన్న అధికారాలకు తనకు తాను స్వీకరించి అది ఎక్స్‌పర్ట్సు కమిటీ

రిపోర్టు ఇచ్చింది దానిమీద మీరు యథాలాపంగా సంతకం పెట్టారు, బాధ్యతారహితంగా పెట్టారు. అందుకనే కోర్టు మిమ్ములను ఒక సంతకము పెట్టే మెషినుగా అభివర్ణించింది. ఎక్స్‌పర్ట్సు కమిటీకి కొన్ని గైడు లైన్సు ఉన్నాయి. తన గైడులైన్సుని తాను ఫాలో అవలేదు. ప్రభుత్వానికి రిపోర్టు పైన ప్రభుత్వం చేసే కొన్ని అధికారాలు ఉన్నాయి. ప్రభుత్వానికి తాను చేయవలసినటువంటి విధులు ఉన్నాయి. ఆ విధులను కూడ తనకు తాను స్వాధీనం చేసుకుంది ఎక్స్‌పర్ట్సు కమిటీ. అలాంటి దాని పైన మీరు కళ్ళు మూసుకుని సంతకము పెట్టారు. అందుకని అధికారులు సంతకాలు పెట్టేటటువంటి మెషీన్సుగా మారి పోయింది అని చెప్పడం అది బ్రహ్మాండమైనటువంటి రిమార్కు అది అపఖ్యాతితో కూడినటు వంటి రిమార్కు మీకు ఇస్తే మాకు అంతా ఖ్యాతి అని చెప్పుకుంటే మేము చేయకలిగింది ఏమీ లేదు. అదే విధంగా బ్యూరోక్రసీకి సంబంధించినంతవరకు 72వ పాయింటులో చాల స్పష్టంగా చెప్పారు. మన బ్యూరోక్రసీ యంత్రాంగం ఏ స్థితిలో ఉంది? ప్రభుత్వానికి ఈ బ్యూరోక్రసీ గైడు చేయాలి. ఈ మొత్తం పరిశీలించే సందర్భంలో కమిటీ రిపోర్టు ప్రేక్షక పాత్ర వహించవలసిందా? ప్రభుత్వానికి ఉన్నటువంటి బాధ్యత ఏమిటి? ఎక్స్‌పర్ట్సు కమిటీ రూపొందించినటువంటి గైడులైన్సు ఏమీ పట్టించుకోడంలేదు, అది అనుసరించిన వైఖరి ఏమిటి దాని సిఫార్సులు ఏమిటి అనేది ప్రభుత్వ యంత్రాంగం గైడు చేయాలి. మరి ఏ అదృశ్యహస్తం దీనిమీద పని చేసిందో, ఏమీ లేకుండా ప్రేక్షక పాత్ర వహించినటువంటి పద్ధతిలో వాళ్ళు వ్యవహరించారు. అందుకనే వాళ్ళు ఆక్షేపించారు. ఆ ఇంగ్లీషు పదానికి సరి అయిన తెలుగు నేను చెప్పలేను. అతి బ్రహ్మాండమైనటువంటి రిమార్కుని కోర్టు మీ మీద పాస్ చేసింది. అందువల్ల మీకు ఏ విధంగాను కూడ ప్రభుత్వ అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదు. ఆ హక్కుని వారు కోల్పోయారు. బాధ్యతారహితంగా బిల్లుని ప్రవేశ పెట్టిన నాడే అది ఏ రకంగా ప్రవేశ పెట్టారో అదే రకంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘించే పద్ధతులలో కేపిటేషన్ ఫీజు మీరు వసూలు చేయడానికి పూనుకుంటే సుప్రీము కోర్టు ఆనాడు స్పష్టంగా తీర్పు ఇచ్చింది. దానితోబాటు హైకోర్టు ఈ మొత్తం 20 కళాశాలలు మీరు ఇవ్వడానికి మీరు అనుసరించినటువంటి పద్ధతుల మీద చాల స్పష్టంగా స్ట్రిక్చర్సు పాస్ చేసింది. వాటిని స్వీకరించాలి ప్రజాస్వామ్యంలో. మనందరము కలిసి రూపొందించు కున్నాము రాజ్యాంగము. ఆ రాజ్యాంగాన్ని మీరు చెద పురుగులు లాగ తినేసే హక్కు మీకు లేదు. చట్టాలను మనం గుర్తించాలి. ఆ చట్టాలను గుర్తించకుండా వాటికి తిలోదకాలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి మీరు మొత్తం ఈ హౌసుని మిస్‌గైడు చేశారు. ప్రజలను మోసగించారు. అందుకని మీకు ఏ మాత్రము నైతికంగా ప్రభుత్వంలో కొనసాగే హక్కు లేదు, మీరు రిజైను చేయాలి అని మా పార్టీ తరఫున నేను చెబుతూ, ఇది వరకే మేము చెప్పాము, ఇప్పటికైనా మీరు భాష్యము లేకుండా రిజైను చేయాలి. ఇచ్చారంటున్నారు, ఇచ్చారో లేదో మాకు తెలియదు. ఇస్తే వెల్ అండ్ గుడ్. మంచిది. సంతోషం. ఆ మాత్రం కూడ స్పందన హై కమాండుకి గాని మరి లేకపోతే మీ దురదృష్టము, మేము

చెయగలిగింది ఏమీ లేదు. ఆ బాధ్యతను స్వీకరించి రాజీనామా ఇవ్వాలి అని మీతో మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మన రాష్ట్ర హైకోర్టు తీర్పు మెడికల్ కాలేజెస్‌కి, అదే విధంగా ఇంజనీరింగుకి, డెంటల్ కాలేజెస్ వీటి ప్రయివేటీకరణ గురించి వచ్చినటువంటి తీర్పు దృష్ట్యా ముఖ్యమంత్రిగారు గాని ఈ ప్రభుత్వం గాని రాజీనామ చేయ వలసినటువంటి నైతిక బాధ్యత ఉన్నది అనే అంశాన్ని మా పార్టీపరంగా కూడ మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ అంశం మీద ఇదివరకే చంద్రబాబునాయుడుగారు, మిగతా అందరు సభ్యులు కూడా జడ్జిమెంటులో ఉన్నటువంటి కొన్ని భాగాలు కోట్ చేసి చెప్పడం జరిగింది. ఈనాడు ఈ చర్చ కొనసాగుతుంది. బహుశ: మేమందరము, మనందరము మాట్లాడిన తరువాత ప్రభుత్వపరంగా జవాబు ఇచ్చే సందర్భంలో మరి ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి ఎన్.టి. రామారావుగారు వారి మీద ఉన్నటువంటి ఆరోపణలు హైకోర్టు ఐదుగురు జడ్జెస్ ఉన్నటు వంటి బెంచి నిర్ణయం చేసింది ఏడు అంశాల మీద. అప్పుడు శ్రీ ఎన్.టి. రామారావుగారు ఆ జడ్జిమెంటు మీద సుప్రీము కోర్టుకి పోను నేను ప్రజల మధ్యకు మళ్ళీ పోయి వారి తీర్పు కోరతాను అని అన్న తరువాత మళ్ళీ సుప్రీము కోర్టుకి పోవడం జరిగింది అని అటువంటప్పుడు మమ్మల్ని అనే అధికారం మీకు ఏమి ఉంది అనే కౌంటర్ ఆర్గ్యుమెంటు పెడతారు ఇందులో అని అనుకుంటున్నాను. ఏది ఏమైనప్పటికి ఇక్కడ తెలుగుదేశం పార్టీ గాని, కాంగ్రెస్ పార్టీగాని భారతీయ జనతాపార్టీగాని ఏ పార్టీ ఐనప్పటికి రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో మూడు అంగాలు ఉన్నాయి. ఎగ్జిక్యూటివ్, జుడీషియరి, లెజిస్లేచర్. లెజిస్లేచరు యొక్క బాధ్యత చట్టము చేసిన తరువాత చట్టము బాగుంటే ఉంటుంది, ఒకవేళ హైకోర్టుగాని సుప్రీంకోర్టులో తప్పుగా మనం చట్టాన్ని చేశాము అని చట్టాన్ని కొట్టివేస్తే దాని తరువాత మనం ఏమి చేయాలో చేస్తాము. హైకోర్టు ఆశ్రిత బంధు పక్షపాతము అని బయాస్డ్ అని, డిజాస్టరస్ అని ఇంకా కొన్ని కొన్ని పదాలు ఉపయోగించి నారు. ఆ పదాలు మనము ఏ విధంగా అర్థం చేసుకున్నప్పటికి ఒకటి మనము అర్థం చేసుకోవలసిన అంశం ఏమిటంటే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనేది ఒకటి. కేవలం ముఖ్యమంత్రి కాదు మొత్తం ప్రభుత్వం దానితోపాటు అధికారులు కూడా ఖచ్చితముగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు కేవలం ఒక యంత్రము లాగ ఉపయోగపడ్డారు, ఐ.ఎ.ఎస్. అధికారులు, ఉన్నత స్థాయి అధికారులు కూడా ఎలాంటి మైండ్ అప్లయి చేయకుండా ప్రభుత్వం ఏది చెపితే అది చెయ్యడం ఒక్క రోజులో పెద్ద రాకెట్ స్పీడులో ఫైల్స్‌ను కాలేజీలు ఓపెన్ చేయాలనే ఉత్సాహముతో చేసినటువంటి అభిప్రాయాన్ని హైకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. మరి హైకోర్టు అభిశంసించినప్పుడు రాజకీయ నాయకుడు ఈనాడు ఏమి చేయాలి. రాజకీయ నాయకుడు చట్ట సభలో కూర్చున్న తరువాత నైతిక

విలువలను పరిరక్షించవలసిన బాధ్యత ఉంది. ఈనాడు ఈ ప్రభుత్వంపోతే ఇంకో ప్రభుత్వం వస్తుంది. ఇంకెవరైనా అధికారానికి రావచ్చు. దానితోపాటుగా మన ఆంధ్రరాష్ట్రమే కానివ్వండి మొత్తం భారతదేశములో ఇటువంటి అంశాలు వచ్చినప్పుడు విజ్ఞులైనటువంటి రాజకీయ నాయకులు ఏమి చేస్తారనే ఆలోచన చూడవలసి వచ్చినప్పుడు గతములో సంజీవ రెడ్డిగారు భారతదేశానికి అధ్యక్షులుగా ఉండే అవకాశం వారికి కలిగింది. మనము హర్షించాలి, సంతోషపడాలి. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక చిన్న పాయింటులో because he could not file counter-affidavit in the Court. ఆయన ట్రెయిన్‌లో వస్తూ ఉంటే, మధ్యన ఆయనకు ఈ వార్త వస్తే అక్కడనే రిజిగ్నేషన్ ఇచ్చి పడేశారు. ఆ రిజిగ్నేషన్ గవర్నరుగారికి అందడములో ఆలస్యం అయితే ఆయనే విమర్శించారు. నేను ఇచ్చిన రిజిగ్నేషన్ గవర్నరుగారికి అందడములో ఎందుకు ఆలస్యమయిందన్నారు. ఆ సాంప్రదాయాన్ని మనము ఎందుకు తీసుకోకూడదు? మీరు ఎన్.టి.రామారావుగారి నుంచో మరెవరి నుంచో సాంప్రదాయం తీసుకోకండి. మీరు ఈనాడు ఆంధ్రరాష్ట్రాన్ని పరిపాలించినటువంటి ముఖ్యమంత్రిగా సాంప్రదాయాన్ని తీసుకోండి మిగతా సాంప్రదాయాలు అన్నీ తీసుకున్నప్పుడు రాజకీయ విలువలు పరిరక్షించండి. ఈనాడు డెమోక్రసీ మీద చాలా మందికి అనుమానం కలుగుతున్నది. మన శాసనసభ వల్ల కానివ్వండి, మన పద్ధతులు కానివ్వండి ప్రజలకు నచ్చడం లేదు. ఇటువంటి పరిస్థితులలో ప్రజలకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం కలిగించడం, ఆ నమ్మకం కలిగించేటటువంటి గురుతరమైనటువంటి బాధ్యత మనకు ఉన్నది. కాబట్టి ఈ ప్రభుత్వం నైతికంగా బాధ్యత వహించాలనే విషయం మీకు చెపుతున్నాను. ఈ కాలేజీలకు వస్తే రాజకుమారిగారిని నేను అభినందిస్తున్నాను. రాజకుమారిగారికి ఒక మెరుపులాంటి ఆలోచన వచ్చింది. జడ్జిమెంటు రాకముందు తీర్పు మాకు వ్యతిరేకముగా వస్తుందని ఆమె చెప్పేసింది. I must congratulate her. ఎందుకంటే తీర్పు వ్యతిరేకముగా వస్తుందనే ఆలోచన అందరికి తెలిసి పోతుంది. జడ్జెస్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కేసు హియరింగపుడు ప్రతి జడ్జి ఇచ్చినటువంటి కామెంట్స్‌ను ప్రధానముగా పేపర్స్‌లో ఫ్రంట్ పేజీలో వచ్చేసాయి. కామెంట్సే కాదు. ఏదో ఎక్స్‌పర్ట్ రిపోర్టు అంటే రోశయ్యగారిని తలుచుకున్న ఎన్నో సందర్భాలు, అసలు రోశయ్యగారు ఎక్కడ ఎక్కడ అని అడగవలసిన పరిస్థితి ఏర్పడింది. వారు ఒకటి – ఏమంటే ఒకసారి రిపోర్టు ఇచ్చారు. ఇంకోసారి ఇంకొకటి కూడా ఇచ్చారు. ఫోటోస్టాట్ కాపీకి ఒరిజినల్‌కు డిఫరెన్స్ ఉంది. ఇది ఎక్కడ? ఇంత అన్యాయమైనటువంటిది కోర్టులో ఇవ్వడం మనము ఎక్కడా చూడము. చాలా బాధ కలిగించే విధముగా నైతిక విలువలు దిగజార్చే విధముగా హైకోర్టులో ఈ ప్రభుత్వపరంగా చేసినటువంటి విధానాలు మీరు ఇచ్చినటువంటి డాక్యుమెంట్స్ పరస్పర విరుద్ధముగా ఉండడం రెండు రిపోర్టులు కాకుండా నోట్‌ఫైల్ కూడా మీరు పెట్టారు. మళ్ళీ మేము డిమాండు చేస్తే మరొక నోట్ కూడా పెట్టే దానికి సిద్ధముగా ఉన్నారు రోశయ్యగారు. దీనిని బట్టి చూస్తే అనిపించింది రాజకుమారిగారికి

వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

హైకోర్టు తీర్పు మాకు వ్యతిరేకముగా వస్తుందని. అంతేకాకుండా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పుడు ప్రైవేటు మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగు కాలేజీలు కాని ఖచ్చితముగా హైకోర్టు దానిని దృష్టిలో పెట్టుకుంది. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత ఆ జడ్జి మెంటులో ఉన్నటువంటి అంశాలనే హైకోర్టు తీర్పులో వారు ఉటంకించారు కేవలం రోశయ్యగారికో లేక కుమారస్వామిరెడ్డిగారో లేకపోతే ముఖ్యమంత్రిగారికో ఎక్కడ వాతలు పెట్టాలో అక్కడ కొన్ని వాతలు పెట్టి మెయిన్ జడ్జిమెంటు ఏమిటంటే సుప్రీంకోర్టు జడ్జి మెంటుకు అనుగుణంగా ఈ తీర్పు ఇచ్చారు. సుప్రీం కోర్టు జడ్జిమెంటుకు అనుగుణంగా ఈ తీర్పు వస్తుందని అనడం కామన్‌సెన్స్ ఈ రాజకుమారిగారికి వచ్చిన ఆలోచన ముఖ్య మంత్రిగారికో, రోశయ్యగారికో ఒక పదిహేనురోజుల ముందు వచ్చి, అయ్యా, ఈ ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు కానివ్వండి, ప్రైవేటు కాలేజీలు ఇచ్చినటువంటి జి.వో కాని ఉప సంహరించుకుంటామంటే అసలు ఈ సంక్షోభము వచ్చేది కాదు కదా! సుప్రీంకోర్టు జడ్జి మెంటు ఉన్నప్పుడు అడ్వకేట్ జనరల్ కాని, మీరు కాని, విజ్ఞులు ఉన్నారు అసలు మీకు ఆలోచన ఎందుకు రాలేదు? మీ డెత్ వారంట్ మీద మీరే ఎందుకు సిగ్నేచర్ చేసుకున్నారో నాకు అర్థం కావడం లేదు ఈనాడు ఈ మూపనార్ కాని, వీరు కాని వచ్చి ముఖ్యమంత్రిని దిగిపొమ్మని, లేకపోతే ఇంకో ముఖ్యమంత్రిని రమ్మనమని అనే అవకాశం లేదు. పాపం రాజకుమారిగారికి ఈ ఆలోచన ఎన్నో రోజుల ముందు వచ్చి ఎంతో చెప్పినా కూడా ఈమె మీరు ఉపసంహరించుకోండని ముఖ్యమంత్రి గారికి చెప్పినా, రోశయ్యగారికి చెప్పినా కాదు కాని ఇదే కాకుండా ఏదో గౌరవం ఉన్నా, ఇన్ని కాలేజీలు ఇచ్చాము, వీటిని రక్షించు కోవాలి – దీని లాభాలను గురించి నేను చెప్పను. సభ్యులందరు చెప్పారు సుప్రీం కోర్టు ఇచ్చినప్పుడు హైకోర్టు ఇవ్వకపోతుందా అనేటువంటి ఆలోచన రాలేదంటే మీరు ఆలోచించండి అధ్యక్షా. It is common sense. సుప్రీం కోర్టుకి ఎప్పుడయి ఉండి హైకోర్టు తీర్పు ఇస్తుందని ఇది ఖచ్చితముగా రద్దు చేయబోతున్నారు అని మీరు ఉప సంహరించుకొని ఉంటే చాలా గౌరవం దక్కేది, ప్రతిష్ట దక్కేది మిగతా అంశాలను మనము చర్చించే దానికి అవకాశం కలిగేది అందులో పొరపాటు చేశారు. ఇది ఆలోచనా రహితముగా చేసినటువంటి అంశం అని మీకు మనవిచేస్తున్నాను. ఇకపోతే కోర్టు అభిశంసించింది. కొంతమంది అధికారుల మీద ముఖ్యమంత్రి చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు ఈ ప్రభుత్వం ఈ విధంగా ఉండి అధికారుల మీద చర్య తీసుకొనేటటువంటి అవకాశమే లేదు. అధ్యక్ష తరహా పాలన కొన్ని రోజులు ఉంటే – ఈ అసమ్మతిని, అసమ్మతి, సమ్మతి మొదటి నుంచి ఉన్నాయి, ఎన్నో గ్రూప్స్ ఉన్నాయి వారి దానిలో, దీనికి తోడు ఈ హైకోర్టు జడ్జిమెంటు వచ్చింది. ఈ జడ్జిమెంటుకు అనుగుణ్యంగా మీరు అధికారులను శిక్షించాలంటే ఖచ్చితముగా ప్రెశిడెంటు రూల్ తాత్కాలికంగా ఈ రాష్ట్రములో విధించవలసినదే మరి ఈ అధికారుల మీద రోశయ్యగారు, లేక గౌరవనీయ ముఖ్యమంత్రిగారో, మరెవరో తీసుకొనే అవకాశం లేదు. కాబట్టి అది అనివార్యమని మనవిచేస్తున్నాను. ఇకపోతే

ప్రైవేటీకరణ గురించి వచ్చినప్పుడు కొన్ని వాస్తవాలు ఆలోచించవలసిన అవసరం ఉంది· కేవలం మనము ఒకటే జడ్జిమెంటు పట్టుకొని ఒకే ఆలోచనతో పోవడం కన్నా కాంగ్రెస్ పార్టీ ఉంది కాబట్టి, లేక ముఖ్యమంత్రిగారు దిగిపోవడానికి జడ్జిమెంటును ప్రధానముగా తీసుకొని కొన్ని వాస్తవాలు, పరిస్థితులు మనము ఆలోచించవలసిన అవసరం ఉంది· ఈనాడు ఈ జడ్జిమెంటు సందర్భముగా, సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చింది· It is obligatory on the part of the Government to give free education. As per the directive principles of the State Policy we have to give free education. It is also obligatory on the part of every Government to give free treatment to the patients. ఎడ్యుకేషన్ ఇవ్వాలి, అన్నము పెట్టాలి, ఇవన్నీ ఉన్నాయి· కూడు, గుడ్డ ఇప్పించాలి, అట్టడుగున ఉన్న ప్రజలను ఉన్నత-స్థాయికి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నది· ఇవన్నీ ఉన్నప్పుడు ఈ సుప్రీంకోర్టు కాని, హైకోర్టు కానీ వారు ఇచ్చినటువంటి తీర్పులకు ఖచ్చితముగా బద్ధులమై మళ్లీ ఆ తీర్పును రెవ్యూ చేయడానికి ఉంది· సుప్రీంకోర్టు ముందు మళ్లీ ఉంది· ఏమి అవుతుంది? ఒకవేళ సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి, ఇదివరకే ఉన్న తీర్పును రెవ్యూ చేస్తే మళ్లా వీరు పరుగెత్తుతారు· మళ్లీ మెడికల్ కాలేజీలు పెట్టడానికి పరుగెత్తే ఆలోచన వీరికి ఉంది, లేదని కాదు· ఏది ఏమి అయినప్పటికి మా పార్టీపరంగా ప్రైవేటీకరణ అనేది అనివార్యమనే అభిప్రాయాన్ని కూడా మనవిచేస్తున్నాను· ఎందుకంటే ఈ బిల్లు శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు దాదాపు ఈ బిల్లును మనమందరం సమర్థించాము పరోక్షంగా· సమర్థిస్తూనే సెలక్టు కమిటీకి పంపమన్నాము· సెలక్టు కమిటీకి పంపి ఇందులో ఉన్నటువంటి రూల్ ఆఫ్ రిజర్వేషన్ కానివ్వండి, కేపిటేషన్ ఫీజు లేకుండా ప్రైవేటులో స్వచ్ఛందముగా వచ్చే సంస్థలు ఉంటే వారు ప్రైవేటుగా విద్య ఇవ్వడానికి సిద్ధముగా ఉండే ఎన్నో మిషనరీస్ కానివ్వండి, ఎన్నో సంస్థలు కూడా ఉన్నాయి· వారికి మెడికల్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వలేదనుకోండి· వారందరికి ఇస్తే ఫరవాలేదు అనేటటువంటి అభిప్రాయముతో, దాదాపు మీరు రికార్డులు చూస్తే అన్ని ప్రతిపక్ష పార్టీలు మేము సమర్థించినాము· ప్రైవేటీకరణ సమర్థించినప్పటికి ఇంత పెద్దగా దీని మీద ప్రభుత్వం రాజీనామా చేసేటటువంటి పరిస్థితికి మీరు తీసుకవచ్చారు అంటే అది సమన్వయత లోపం వల్ల మీరు తీసుకువచ్చింది· కేవలం దీనిలో ఉన్న అవకతవకల వల్ల ఇది మీ యొక్క నాశనాన్ని మీరే కోరుకున్నారని చెప్పకతప్పదు· ఎందుకంటే ఈనాడు ఇంజనీరింగ్ కాలేజీల అవస్థ చూడండి· ఇంజనీరింగ్ కాలేజీలు వారు స్టార్టు చేసేసారు· హైకోర్టులో ఒకవైపు ఆర్గ్యుమెంట్స్ జరుగుతూ ఉంటే మీరు చేసినటువంటి పొరపాటు వల్ల ఎమ్‌సెట్‌కి ఇచ్చినటువంటి అప్లికేషన్ ఫారములో 50 శాతం మేనేజ్‌మెంటు కోటా అని ఒక చిన్న చీటీ అతికించి ప్రతి ఒక్క అప్లికేషన్ ఇచ్చేశారు· లీగల్‌గా, ఇది లెజిటిమేట్‌గా వీరందరు డొనేషన్స్ కూడా ఇవ్వడం

జరిగింది· దాదాపు ఆంధ్రరాష్ట్రములో అన్ని కాలేజీలలో ఫిలప్ అయిపోయాయి 50 శాతం సీట్స్· వీరి భవిష్యత్తు ఏమిటి? ఒకసారి రవోగిగారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చేసినారు· మీరు ఇచ్చినటువంటి డొనేషన్స్ చెల్లవని· పత్రికా స్టేట్‌మెంటు ఇస్తే కాదు· మీకు ఏ నమ్మకం ఉండినదో నాకు అర్థం కాదు· ఈ హైకోర్టు మీద కానీ, ఈ ప్రైవేటు కాలేజీలలో సీట్స్ భర్తీ చేసే విధంగా మీరు ఆలోచించారా? భర్తీ అయిపోయిన తరువాత మళ్లీ వారు ఫీజులు రిటరన్ చేయమన్నారు· వారి ఫీజులు రిటరన్ అవుతాయి; వాస్తవమే· ఆ విద్యార్థులు ఎక్కడికీ పోయేటటువంటి పరిస్థితి లేదు ఇప్పుడు· కర్నాటక, మిగతా రాష్ట్రాలకు పోయే పరిస్థితి లేదు· మరి వారి తల్లిదండ్రుల భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు ఏమి కావాలి? ఆ భవిష్యత్తును ఈనాడు విద్యార్థులను ఈ విధంగా మోసము చేసినటువంటి పరిస్థితి కూడా మీ ప్రభుత్వానికే దక్కుతుందని, మీరే కారణమని మనవిచేస్తున్నాను· కేవలం పేపర్ స్టేట్ మెంట్ ఇవ్వకుండా మీరు కాలేజీలకు స్ట్రిక్ట్‌గా సర్క్యులర్ ఇచ్చేది ఉండె· స్ట్రిక్ట్‌గా సర్క్యులర్ ఇచ్చి ఒకవేళ మీరు అడ్మిషన్స్ తీసుకున్నట్లయితే హైకోర్టు జడ్జిమెంటు కన్నా మొదలే అడ్మిషన్స్ తీసుకున్నట్లయితే మీ మీద చర్యలు తీసుకుంటామనో, ఏదో క్రిమినల్ కేసులు పెడతామనో ఒక భయం పెట్టి ఉంటే ఈనాడు వారు అప్లికేషన్స్ ఇచ్చే వారు కాదు· ఈనాడు ఇంజనీరింగ్ కాలేజీల పరిస్థితి చాలా గందరగోళముగా ఉంది· మరి ఏ విధంగా అవుతుందో భవిష్యత్తులో అన్నది ఆలోచించవలసిన అవసరం ఉంది·

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ఇక కాలేజెస్ విషయానికి వస్తే ముఖ్యంగా 'జనప్రియ' ఎడ్యుకేషనల్ సొసైటీ ముఖ్య 11·4
మంత్రిగారిది· ఇందులో బయాస్డ్ అన్నారు· ముఖ్యమంత్రిగారు కూర్చుని ఇచ్చే పరిస్థితి ఉ·
లేకుండా ఉంటే బాగుండేది· వారి శ్రీమతిగాని, బంధువులు ఉన్నారు కాబట్టి ఇది వారు చేయకుండా వుండవలసిందని మేము అంటే వారు ఏమన్నారంటే ఫైలును రోశయ్యగారికి సర్క్యులేట్ చేశామన్నారు· అయితే రోశయ్యగారు ఏమన్నారంటే నేను అందులో కామా, ఫుల్‌స్టాప్‌ను కూడా మార్చకుండా రిటర్న్ చేశానంటున్నారు· This indecent hurry in the process of the file clearly shows the guilt of the Hon'ble Minister and also Hon'ble Chief Minister. హైకోర్టులో చాలా స్పష్టంగా ఇది చెప్పడం జరిగింది కాబట్టి దీనికి శిరస్సు వంచక తప్పదని మనవి చేస్తున్నాను· మీరు ఇచ్చిన కాలేజెస్ లిస్టు ఉంది· మంత్రికి ఒక కాలేజీ ఇచ్చారు, తెలుగు దేశం పార్టీ నుంచి వచ్చినవారికి ఒక కాలేజీ ఇచ్చారు, సారా కాంట్రాక్టర్‌కు ఒక కాలేజీ ఇచ్చారు· ఈనాడు లక్షలాది మంది విద్యార్థులు హైదరాబాదుకు వచ్చారంటే ఇందులో అధికార దుర్వినియోగం జరిగింది, పేద ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఆలోచన ఉంది అనే అభిప్రాయం ప్రజలలో కలిగింది· మీరు ఒకటి; రెండు కాలేజీలు మాత్రం ఇచ్చివుంటే అది

వేరుగా ఉండేది. అంతేకాకుండా మీరు ప్రతిపక్షాలవారికి కూడా ఇచ్చారన్న వార్తలు వచ్చాయి. సామాన్యలు కాదు ఈ కాంగ్రెస్ మహాశయులు. ముఖ్యమంత్రిగారు మాలో వున్న ఒక ప్రతిపక్ష నాయకుడికి కాలేజీ ఇచ్చారు, వారు కోర్టులో డిపాజిట్ చేసినట్లు స్పష్టంగా వచ్చింది. జవాబులో దాని గురించి కూడా స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. ఏ విధంగానైతే నైతిక బాధ్యత వహించి ప్రభుత్వం రాజీనామా చేయాలని మేము కోరుతున్నామో అదే విధంగా ప్రతిపక్ష పార్టీలు కూడా నైతిక బాధ్యత వహించి ఒకవేళ తాము గానీ, తమ బంధువులుగానీ కాలేజీ తీసుకొని ఉంటే ఖచ్చితంగా రాజీనామా చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. రాజీనామా అంటే చంద్రబాబునాయుడుగారికి ఎందుకు భయమో నాకు అర్థం కావడం లేదు. ఈనాడు నైతిక విలువల్ని పరిరక్షించాలని మేము ప్రభుత్వాన్ని నిలదీసి అడుగుతున్నాం. To uphold the ideals of the democracy they must also resign if they get college. ముఖ్యమంత్రిగారి భార్య, అలాగే తమ్ముడో, అన్నో "జనప్రియ". సొసైటీలో వున్నారు కాబట్టి వారు రిజైన్‌చేయాలని ఏ విధంగా అడుగుతున్నామో అదేవిధంగా ప్రతిపక్షానికి చెందిన నాకో, నర్సిరెడ్డిగారికో, బోడేపూడి వారికో, పువ్వాడ వారికో, చంద్రబాబు నాయుడుగారికో వచ్చివుంటే వారు కూడా రిజైన్ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంజనీరింగ్ కాలేజీ కూడా ప్రామిస్ చేశారు, అది కూడా ఇవ్వాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇంజనీరింగ్ కాలేజీ ఇస్తామని ప్రామిస్ చేశారు, ఆ ప్రామిస్ ఎవరుచేశారో ఆ విషయం కూడా ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. బాబుగారు నాకు చెప్పివుంటే నేనే చెప్పేవాడిని ఇంజనీరింగ్ కాలేజీ గురించి. అందులో వారికి ఏమైనా హాత్తు వుందేమో నాకు తెలియదు కాని ఆ ఇంజనీరింగ్ కాలేజీ విషయం కూడా చెప్పాలని మనవిచేస్తున్నాను. హైకోర్టు జడ్జిమెంట్ వచ్చాక ప్రభుత్వంలో ప్రతిష్టంభన ఏర్పడింది. మన ప్రధానమంత్రి పి.వి. నరసింహారావుగారు కూడా ఇందులో ఉన్నారు. వారికి సంబంధించిన ఒక మహాశయుడికి – సంజీవరెడ్డిగారికి కూడా ఒక కాలేజీ ఇవ్వడం జరిగింది. ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలించే నైతిక హక్కు లేదని ఏ విధంగా అంటున్నామో అదేవిధంగా దీనిలో ప్రధానమంత్రిగారు కూడా జవాబు చెప్పవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. It is the duty of the.....

**Mr. Deputy Speaker:- As per Art. 121 of the Constitution you cannot refer to the name .......**

Sri Ch. Vidyasagar Rao:- I am not naming the Prime Minister. I am not spelling out the Prime Minister as P.V. Narasimha Rao. It is quite unbecoming to the office of Prime Minister, Sir. ప్రధానమంత్రిగారికి, ప్రధానమంత్రి కార్యాలయానికిగాని నేను ఆపాదిస్తున్నాను. లేకుంటే మూపనార్‌గారు ఇక్కడికి రావలసిన అవసరం ఎందుకు వచ్చింది? వారికి అవసరం వస్తే ఏం చేస్తాము, అవసరం రాకుంటే ఏం చేస్తారు అన్న అంశాలు పక్కా రానివ్వండి. నేను అనేది ఇప్పుడు రాజకీయ ప్రతిష్టంభన వచ్చింది. రాజకీయ ప్రతిష్టంభన ఏర్పడి మంత్రులలో కొన్ని గ్రూప్స్ ఏర్పడుతున్నాయి. ఈనాడు ఏజెండాలో ఉన్న అంశాలను మనం తీసుకోవడం లేదు. ఈనాడు ఎక్సైజ్ రిపోర్టుగాని, మెడికల్ కాలేజ్ వ్యవహారంలో ప్రధానమైన అంశాలు పోయాయని మనవిచేస్తున్నాను. అందుకు కారణం ఈనాడు అధికారంలో వున్న పార్టీనే అని మనవిచేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- విద్యాసాగర్‌రావుగారికి బాగా తెలుసు, రూల్స్ కూడా తెలుసు, తెలిసి కూడా ఒక్కొక్కసారి పరిహాసంగా అంటారో, ఎట్లా అంటారో నాకు తెలియదు కాని ప్రధానమంత్రి నేమ్ అన్న పద్ధతిలో, వారికి ఆపాదించే పద్ధతిలో ఇక్కడ మాట్లాడడం మంచిది కాదు. దానిని రికార్డులోంచి ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రధానమంత్రి పేరు తీయలేదు. హైకోర్టు తీర్పును కేవలం ఇక్కడ ముఖ్యమంత్రిగారు, సమరసింహారెడ్డిగారు గానీ లేక రోశయ్యగారు గానీ శిరసావహించవలసిన అవసరంలేదు, ప్రధానమంత్రి కూడా తలవంచుకోవలసిన దుస్థితికి మీరు తీసుకువచ్చారని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రధానమంత్రికి సంబంధం ఉందని కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈనాడు ఎన్నో గ్రూపులు అక్కడికి పోతున్నాయి, ఢిల్లీకి పోతున్నారు, వస్తున్నారు, ఎవరు ఉంటారో, ఎవరు పోతారో అనే అనిశ్చితమైన పరిస్థితి ఉంది. అందువల్ల ఈ అంశంపైన వెంటనే ప్రభుత్వం గద్దె దిగిపోవాలని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా మా ప్రతిపక్షాల సభ్యుల్లో ఎవరికి కాలేజి ఇచ్చారో అది కూడా స్పష్టం చేయాలన్న విషయాన్ని నొక్కిచెపుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, హైకోర్టు తీర్పు వచ్చాక మేమంతా ఈ సభలో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాము. కానీ దురదృష్టవశాత్తూ శనివారం రోజు వాయిదా తీర్మానాన్ని తమరు అంగీకరించలేదు. ఆ రోజు జడ్జిమెంటును గురించి మాట్లాడే అవకాశం మాకు కలగలేదు. ఇప్పుడు ఆ జడ్జిమెంట్‌పై మాట్లాడే అవకాశాన్ని తమరు కల్పించారు.

కానీ నా అభిప్రాయం ప్రకారంగా ఇందులో ఇప్పుడు చర్చించవలసింది ఏమీ మిగిలినట్లుగా కనిపించడంలేదు. ఎందుకంటే జరగవలసింది జరిగిపోయినట్లుగా మేము అర్థం చేసుకొంటున్నాం. ఇప్పుడు మాట్లాడితే ఇది ఎలా అనిపిస్తోంది అంటే చచ్చిన పామును మేమంతా కొడుతున్నట్లుగా కనిపిస్తోంది.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చిన్నయసూరి చెప్పినట్లు "గత జల సేతు బంధనం".లా ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఆ విధంగా కనపడుతోంది. చట్ట సవరణ రాజ్యాంగబద్ధంగా లేదని తీర్పులో చెప్పారు, అది రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని అన్నారు. దాని గురించి నేను తరువాత చెపుతాను. ఇక ఇప్పుడు జి.ఓ.లు చెల్లవని రద్దు చేశారు. నిపుణుల నివేదిక సమర్పణలో కూడా గోల్‌మాల్ చేశారన్నారు. ఇక అధికారులు బాధ్యతారహితంగా ప్రవర్తించారన్నారు. వారు చాలా నిర్లక్ష్యంగా ప్రవర్తించారని అన్నారు. కాలేజీల మంజూరీలో పక్షపాత వైఖరిని అవలంభించారు అన్నారు. ఇవన్నీ చూస్తే ఈ ప్రభుత్వం అధికారంలో కొనసాగే అవకాశాన్ని కోల్పోయిందనే భావన కలుగుతోంది. వీటన్నింటిని పురస్కరించుకొని ప్రభుత్వమే స్పందించి ఒక నిర్ణయం తీసుకొని రాజీనామా ఇచ్చివున్నట్లయితే మాకేమీ అభ్యంతరం ఉండేది కాదు. కాని ప్రజాస్వామ్య విలువలను కాపాడవలసిన బాధ్యత అటు ప్రభుత్వంపై, ఇటు ప్రతిపక్షాలపై ఉంది. ఈ ప్రభుత్వం ప్రజల యొక్క విశ్వాసాన్ని, వారి గౌరవాదరణలను పొంది పరిపాలిస్తే అది అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. ఆ విలువలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉంది. ఒక్కొక్కప్పుడు హైకోర్టు ఇచ్చిన తీర్పునే వేదవాక్కుగా భావించి, తూ.చా. తప్పకుండా అమలుచేయవలసిన అవసరం ఉందని భావించేవారిలో నేను ఒకణ్ణికాదు. కాని ఇచ్చిన తీర్పును ఈ ప్రజాస్వామ్యంలో ఎంతవరకు అమలులోపెట్టాలి అన్న ఆలోచన చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పడానికి నేను వ్యతిరేకిని కాదు. ఇలాంటి సందర్భంలో ప్రభుత్వంపై ఎలాంటి బాధ్యత ఉండి వుండవలసిందంటే ప్రభుత్వం ఈ సభలో ఉన్న ప్రతిపక్షాల వారిని పిలిచి ఈ తీర్పు వచ్చింది,
11.50 ఇందులో వున్న విషయాలు ఇవి అని చెప్పవలసింది. మీ అభిప్రాయం ఏమిటి? మేము ఏమి
ఉ. చేయాలి? అని సమాలోచన జరపవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంటుంది అని అనుకునే వారిలో నేను ఒకణ్ణి. అది కనుక ప్రభుత్వం చేస్తే యీ సభలో గందరగోళం వుండదు. ఈ సభలో యీ విధమైన వాదనలు వుండవు. అది ప్రభుత్వం పైన బాధ్యత వున్నది. ఆ బాధ్యతను ప్రభుత్వం విస్మరించినప్పుడు ప్రతిపక్షాల విశ్వాసాన్ని కోల్పోవడం కాకుండా ప్రజాస్వామ్యంలో, కూడా విశ్వాసాన్ని కోల్పోతుందనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలని యీ సందర్భంలో ప్రభుత్వానికి సలహా చెప్పుతున్నాను. ఎప్పుడు అయినా గాని, ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా యిలాంటి తీర్పులు అనేకం రావచ్చు; యీ తీర్పులో ఒక అంశాన్ని గురించి చెప్పవలసి వుంది. చట్టసవరణ రాజ్యాంగపరమైంది కాదని హైకోర్టు

చెప్పింది నేను అంగీకరించడం లేదు. హైకోర్టు తీర్పు సర్యైంది అనడంలేదు. ఎందుకంటే, ఎవరి అభిప్రాయాలు వారికి వుంటాయి. నేను యీ సవరణను తీసుకువచ్చిన రోజు కూడా బలపరిచినవారిలో నేను ఒకణ్ణి. ప్రైవేటీకరణ అనే అంశంలో హైకోర్టు వారు చెప్పింది సవరణ బాగా లేదు, ప్రైవేటీకరణ చేయవలసిన అవసరం లేదని చెప్పింది. యీ రోజు యిన్ని సంస్థలు ఉన్నాయి, ప్రైవేటు రంగంలో – ప్రైమరీ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు డిగ్రీ కళాశాలలు వున్నాయి. యివన్నీ వున్నాయి. ఇంకా ముందుకు పోవాలంటే, ప్రైవేటు రంగంలో ఇంజనీరింగు, మెడికల్ కాలేజీలు వున్నాయి. వాటి గతి యీ రోజు ఏమిటని అడుగుతున్నాను. అన్నీ రద్దు చేస్తారంటారా. అంటే, అవసరం లేదంటారు. నేను అందుకని వ్యతిరేకిస్తున్నాను. యీ రోజు ప్రభుత్వం స్వతహాగా అందరికి యీ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఎన్నో పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఆ మేరకు ఏర్పాటు చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్న విషయం మనందరికి తెలుసు. అలాంటప్పుడు, ప్రత్యామ్నాయ పరిస్థితులను, అవకాశాన్ని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది కదా? చాలా ముఖ్యమైన సమస్య. యీ రోజు ప్రభుత్వం ముందు దాని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రైవేటు రంగంలో యీ కాలేజీలను గాని, పాఠశాలలను ఏర్పాటు చేసి ఎక్కువ డబ్బు వుండే వారికి అవకాశం కల్పించాలనే ఉద్దేశం లేదనే మాటగా నేను యీ సందర్భంలో మనవిచేస్తున్నాను. నిజంగా, ప్రభుత్వం యీ రాష్ట్రంలో దేశంలో యిక్కడ ప్రజానీకానికి విద్యను అభ్యసించే సౌకర్యాలు కల్పించాలంటే ఏమి చేయాలి? ప్రభుత్వం ఆ ఏర్పాట్లను చేసే పరిస్థితిలో లేనప్పుడు ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలనే ఆలోచన కూడా యీ రోజు ప్రభుత్వానికి వున్నది. మనందరికి తెలుసు – యీ రోజు ఒక డాక్టరు కావాలంటే, 6 లక్షలు, 7 లక్షలు 10 లక్షలు అంతకంటే ఎక్కువ డబ్బు ప్రభుత్వ కాలేజీలలో పెడుతున్నారు; అటువంటప్పుడు యీ 6, 7 లక్షల డబ్బు వుండేవారు చదవగలిగినవారు వున్నారు. బిసి; ఎస్‌సి; ఎస్‌టి. రిజర్వేషన్ క్లాసులు వున్నాయి. వారి గతి ఏమిటని మనం ఆలోచింపకోక తప్పదు. యివన్నీ దృష్టిలో వుంచుకొని, వారికి కూడా అవకాశం కల్పిస్తూ, ప్రైవేటు కాలేజీలు స్థాపించినప్పుడు ఆ రిజర్వేషన్‌ను పాటించి అవసరమైతే వేరందరికి సబ్సిడీ యిచ్చి యింత మోతాదులో యీ కాలేజ్ ఫీజు తీసుకునే మాట చెప్పవచ్చు. క్యాపిటేషన్ ఫీజు తీసుకునే విషయం ఎలా చేసి రిజర్వేషన్స్ ఏర్పాటు చేయాలి. డబ్బు ఉన్నవారి దగ్గర కలెక్టు చేసి డబ్బులేని వారికి రిజర్వేషన్ కల్పించి ఉచితంగా చదువుకునే వారికి అవకాశం కల్పించి కాలేజీ నడిపిస్తే తప్పు ఏమీ కాదు. అలాంటి ఎన్నో అవకాశాలు వున్నాయి. మనం ఆలోచించి, యీ రంగంలో చేసేటివిగాని ప్రభుత్వం కూడా నిరంకుశంతోపాటు మేము చెప్పిందే సాగాలని చెప్పడంలో బాగా లేదు. ఏ విధమైన ఏర్పాట్లు చేస్తే ప్రజానీకానికి మనం ఒక ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి వారికి సమానమైన హక్కులు కల్పించి, లేని వారికి కూడా విద్యాసంస్థలు కల్పించే పరిస్థితులను గురించి ఆలోచించాలి. కాబట్టి, ప్రభుత్వం భవిష్యత్తులో ప్రజాస్వామ్యంలో అక్కడ కాంగ్రెసు వారు, యిక్కడ ప్రతిపక్షం వారు,

వారూ, వీరూ తిట్లలో పోటీ పడడం జరుగుతున్నది. సమస్యలు పరిష్కారం చేసుకుని, ప్రజానీకానికి లాభం కల్పించే ఆలోచనలు ఏమీ లేవు అని యీ నెల రోజులలో గడచిన సమావేశాలలో చూస్తే తెలుస్తుంది. అందుకని నిర్మాణాత్మకంగా ప్రభుత్వం ఏమి పొరపాటు చేస్తూ వున్నది, పర్ఫామెన్సు ఏ విధంగా వున్నది? వారు పొరపాట్లు చేస్తే ఎత్తి చూపె పరిస్థితి ఎప్పుడూ వున్నది. మా బాధ్యత వున్నది. వారు చెప్పే సూచనలు సలహాలు మీరు ఒక్కరోజు కూడా అంగీకరించిన పాపాన పోలేదు. యిది కనుక డెమాక్రసీ అనుకుంటే, మనం యీ దేశాన్ని నాశనం చేస్తున్నాం. సదుద్దేశ్యంతో ఆలోచించండి? కాని, ఎప్పుడూ కూడా బాగుపరచే ప్రయత్నం చేయడంలేదు. యిప్పుడు అయినా గాని కళ్లు తెరచి కలిసి మెలిసి సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం వుంటుందని నా సలహా చెప్పుతూ మీరు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు చెప్పుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు (తిరువూరు):- ప్రైవేటు మెడికల్ కాలేజీలపైన యిది మూడవసారిగా చర్చించడం వ్యక్తిగతంగా, చాలా దురదృష్టకరమని, విచారకరమని నేను భావిస్తున్నాను. యీ సభలో చర్చించవలసిన అనేక ప్రాముఖ్యం గల సమస్యలకు ప్రాధాన్యం యివ్వకుండా, కేవలం ఒకే సమస్యపైన యీ సభా కాలాన్ని వృథా చేశాము. ఇది మనమే కాదు, ప్రజలు కూడా చాలా బాధపడుతున్నారనే విషయాన్ని నేను తమ ద్వారా సభలో వున్న గౌరవసభ్యులకు గుర్తుచేస్తున్నాను. అధ్యక్షా, జీవో వచ్చినప్పుడు చర్చించాము; కోర్టులో అర్గ్యుమెంట్సు వచ్చినప్పుడు వాదోపవాదాలు చేసుకున్నాం; జడ్జిమెంటు వచ్చిన తరువాత చర్చిస్తున్నాము. ఒకవేళ ముఖ్యమంత్రిగారు రాజీనామా చేస్తే మళ్ళీ దాని మీద కూడా చర్చించాలని పట్టుపట్టడం యిది ఏమంత ధర్మంగా వున్నది? ప్రజలచేత ఎన్నుకోబడిన మనం ఏమి న్యాయం చేస్తున్నాము. మన హృదయం మీద చేయి వేసుకుని ఆలోచన చేయువలసిన అవసరం వున్నది. తరువాత ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. పోతే, పెద్దలు చంద్రబాబునాయుడుగారు చెప్పుతూ, ప్రాసిక్యూట్‌చేయాలి రోశయ్యగారిని, ముఖ్యమంత్రిగారిని ప్రాసిక్యూట్ చేయాలని అంటే, జడ్జిమెంటు యొక్క విలువలు, పవిత్రతను గుర్తించిన పెద్దలుగా, ఎంత ఆవేశంతో, ఉద్రేకంతో మాట్లాడారు. ఎవరిని ప్రాసిక్యూట్ చేయాలో, ఎవరిని సస్పెండు చేయాలో, ఎవరికి పర్మైన పట్టం కట్టాలో ప్రజలు చూస్తున్నారు. ఈ సభలో పవిత్రను భావిస్తున్నటు వంటి ప్రాముఖ్యత కలిగిన యీ జడ్జిమెంటును అత్యున్నతమైన న్యాయస్థానం యిచ్చిన జడ్జిమెంటును ఎక్కడ పెట్టమని యీ సభలో వున్న ప్రతిపక్షనాయకుడు ఉపన్యాసం చెప్పారో మీకు కాని యీ సభలో ఉన్న గౌరవసభ్యులకు గాని, మొత్తం ప్రజానీకానికి తెలియనిది కాదు. కనుక జడ్జిమెంటు విషయం ఏ పరిస్థితికి వచ్చింది? యీ ఉన్నతమైన
12.00 సభలో జడ్జిమెంటును ఎక్కడ పెట్టుకొమన్నారో దాన్ని యీ సభలో మళ్ళీ మళ్ళీ
మ. చెప్పవలసిన అవసరం లేదు. ఎవరిని ప్రాసిక్యూట్ చేయాలి? ఎవరిని సస్పెండ్ చేయాలి?

సభలో సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడిన వారికి ఏ విధమైన శిక్ష విధించాలో, తమరు చేయలేకపోయినా, మనం తీర్పు చెప్పలేకపోయినా, రేపు తప్పకుండా ప్రజలు తీర్పు చెబుతారు. ఆబాలగోపాలం ఎంత అసహ్యంచుకుంటున్నారో, ఎంత బాధపడుతున్నారో బయటకు వెడితే కనబడుతుందని మనవిచేస్తున్నాను. అంతే కాదు, ముడుపులు తీసుకున్నారు, కాలేజీలు యిచ్చారు అని చెబుతున్నారు. ప్రజలు చెప్పుకునే మరొక విషయం కూడా ధైర్యంగా చెప్పదలచుకున్నాను. ఈ కాలేజీల పైన ఉద్యమాలను నిర్వహిస్తున్న ప్రధాన ప్రతిపక్షం, ప్రక్క రాష్ట్రంలో వున్నవారు, ఈ రాష్ట్రంలో వున్న ప్రజల ద్వారా కోట్లాది రూపాయలను గడిస్తున్న ప్రక్క రాష్ట్రాల సంస్థల వారు, కోట్లాది రూపాయలను యిచ్చి ఈ ఉద్యమాలను నడిపిస్తున్నట్లుగా ప్రజలు చెప్పుకుంటున్నారు. ఆ విషయంలో ఏమి చెప్పగలుగుతారో చెప్పమనండి. ఊరికే నోటికి వచ్చినట్లు మాట్లాడడం కాదు. ఒక రాష్ట్రం యొక్క పురోభివృద్ధి కోసం, విద్యాభివృద్ధి కోసం, ప్రజలందరికీ సమానమైన న్యాయం కలిగించడం కోసం, ఎక్కువ కాలేజీలు పెట్టి ప్రజలు యిక్కడ నుండి వలసపోయి కోట్లాది రూపాయలను, వందల కోట్లాది రూపాయలను యితర రాష్ట్రాలలో పెట్టకుండా వారి బిడ్డలు వారి దగ్గరే వుండి చదువుకునే అవకాశం కల్పించి, రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు, పేదలకు, మధ్యతరగతి వారికి సమాన విద్యావకాశాలను ఈ రాష్ట్రంలో కల్పించేందుకు ప్రభుత్వం దీన్ని తలపెట్టింది. ప్రజలు యివ్వ గలిగి, యిచ్చే డబ్బుతో వారికి విద్యావకాశాలను కలిగించాలనే సదుద్దేశంతో, దూరదృష్టితో చేసిన నిర్ణయంగా నేను భావిస్తున్నాను. కాంగ్రెస్ వాదిగా కాకుండా, సామాన్య కుటుంబంలో జన్మించిన వ్యక్తిగా మాట్లాడుతున్నాను. దీనిలో దురుద్దేశం వుందని, మరేదో వుద్దేశం వుందని, అనవసరమైన చర్చను ఈ యొక్క ఉన్నతమైన, ప్రాముఖ్యత గలిగిన ఈ సభలో గోరంతలు కొండంతలు చేసి మాట్లాడడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. అంతే కాదు అధ్యక్షా. కాలేజీలను యివ్వడానికి వీలు లేదని ప్రధాన ప్రతిపక్షం వారు అన్నారు. దేశంలో విద్యను అమ్ముతున్నారు అని వారన్నారు. మరొక వైపు ఆంధ్రమహిళా సభకు ఎందుకు యివ్వలేదు? మెడ్విన్‌కు ఎందుకు యివ్వలేదు అని అంటున్నారు. మొదట కాలేజీలు మంచిది కాదన్నారు. స్థిరమైన అభిప్రాయం వారికి లేదా? కాలేజీలు అభివృద్ధి నిరోధకమైనవని, రాష్ట్రాన్నిపాడు చేస్తున్నాయని, ఈ కాలేజీల వల్ల రాష్ట్రం సర్వనాశనం అవుతున్నదని అంటున్నారు. మీ వుద్దేశాన్ని ప్రజలు గుర్తిస్తారని, తమ ద్వారా ప్రధాన ప్రతిపక్షానికి మనవిచేస్తున్నాను. వృత్తి విద్యా కళాశాలలను పెడితే విద్యార్థులు చదువుకున్న తరువాత నిరుద్యోగులు కారా? నిరుద్యోగం పెరుగుతున్నది. ఎట్లా పరిష్కారం చేస్తారు? అని అడిగారు. ఒప్పుకుంటున్నాము. సంవత్సరానికి రూ. 150 కోట్ల రూపాయలు ప్రక్క రాష్ట్రంలో ఖర్చు చేసి విద్యాభ్యాసం చేసి డాక్టర్లయి వస్తూ వున్నారు. సంవత్సరానికి రూ. 150 కోట్లు ఖర్చు చేసి పొరుగు రాష్ట్రంలో చదువుకొని నిరుద్యోగులైతే ఫరవాలేదు. డబ్బు వున్నవారే చదువుకోవాలా? డబ్బు వున్నవారు ఎక్కడైనా చదివే అవకాశం వుంది. ఈ రాష్ట్రంలో కాలేజీలు పెట్టి, 600 సీట్లు ప్రభుత్వం తీసుకొని, దూరప్రాంతాలకు

వెళ్ళకుండా, తల్లిదండ్రుల దగ్గరే వుండి, మెరిట్ వున్న విద్యార్థులు, పేద విద్యార్థులు రిజర్వేషన్స్ ద్వారా యస్.సి, యస్.టి· బిసిలకు కలిపి 300 సీట్లు – చదువుకునే అవకాశం కల్పిస్తూ వుంటే పేద వారు చదువుకోవడానికి వీలులేదు అనే సంకుచిత మనస్తత్వంతో, దురాలోచనతో, దురుద్దేశంతో వ్యతిరేకించారు తప్ప, ఈ కాలేజెస్ విషయంలో వ్యతిరేకించ వలసిన అవసరం లేదు·

శ్రీ యం· రఘుమారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్·

(ఇంటరప్షన్స్)

శ్రీ కోనేరు రంగారావు:– నేను కరెక్టుగా మాట్లాడాను· మాట్లాడే వారిని మాట్లాడ నివ్వండి· నా అభిప్రాయం చెప్పిన తరువాత వారి అభిప్రాయం చెప్పమనండి· చంద్రబాబు నాయుడుగారు హైకోర్టు తీర్పుకు కన్‌ఫ్యూజ్ అయ్యే మాట్లాడారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– వారు చెప్పింది కరెక్టే· వారు ఎప్పుడూ ఎందులోనూ యింటర్ ఫియర్ కాలేదు·

శ్రీ యం· రఘుమారెడ్డి:– అధ్యక్షా, రంగారావుగారు, ఇక్కడ క్రొత్తగా కాలేజెస్ పెడితే తప్పు ఏమిటి అంటూ ఆర్గ్యూ చేస్తున్నారు· ఇది కోర్టు ఫైండింగ్స్‌కు కాంట్రాడిక్షన్ కాదా? కోర్టు క్యాపిటేషన్ ఫీజు వద్దంది· రిజర్వేషన్స్ స్ట్రిక్టుగా అమలు జరగాలని అన్నది· మేము ఏదో ప్రైవేటు కాలేజీలు వద్దన్నట్లు, పేదలకు విద్య వద్దన్నట్లు వారు మాట్లాడుతున్నారు· వారు ప్రైవేటు కాలేజెస్‌లో క్యాపిటేషన్ ఫీజు తీసుకోవచ్చునని సపోర్టు చేస్తూ మాట్లాడుతున్నారు· మాకు ఆ రకంగా అర్థం అవుతోంది· చెప్పే దానిలో క్లారిటీ వుండాలి·

శ్రీ కోనేరు రంగారావు:– అధ్యక్షా, చాలా సంతోషం· పాపం, కోర్టుల యొక్క పవిత్రతను గురించి, తీర్పుల యొక్క ప్రాముఖ్యతను గురించి చంద్రబాబునాయుడుగారు చాలా కష్టపడి, ఆర్గ్యుమెంట్ చేసి అందరినీ ఒప్పించడానికి ప్రయత్నం చేశారు· అధ్యక్షా, గురివింద గింజలాగా, పాలు త్రాగే పిల్లిలాగా మాట్లాడితే దాని అర్థం ఏమిటి? కర్షక పరిషత్ పైన వీరు కసరత్తు చేస్తే, ఎక్సర్‌సైజు చేస్తే····· how many times, the Court have given their Judgments and what is the importance you have given to them? మీరు దానికి సమాధానం చెప్పగలరా? మూడుసార్లు మీరు చేసిన నిర్ణయాలు మంచివి కాదని చెప్పలేదా అని అడుగుతున్నాను· ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి అని చెప్పారు· టెలిఫోన్స్ ఫాక్టరీ పెట్టడానికి అనేకమంది అర్జీలు

పెడితే, ఆనాడు ఎన్.టి. రామారావుగారి అల్లుడు నరేన్ రాజన్‌కు అన్ని రూల్సు, రెగ్యులేషన్స్‌ను ప్రొసీజర్‌ను ధిక్కరించి, వారికి యిచ్చారు అధ్యక్షా. దానిపై కోర్టు ఏమి తీర్పు యిచ్చిందో .....

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ తీర్పు విలువను గుర్తించి, యిప్పుడు ప్రతిపక్షంలో వున్న పార్టీ పరిపాలనలో వుండగా ఏమైనా విలువ యిచ్చిందా? ఏమైనా పవిత్రతను కాపాడి, గౌరవించిందా? అంతే కాదు...

(హౌస్ కమిటీ వేశారు అంటూ టిడిపి గౌరవ సభ్యులు అన్నారు.)

ద్రోణంరాజు సత్యనారాయణగారు 190 ఎలిగేషన్స్ వేశారు అధ్యక్షా. కోర్టులో ధర్మాసనం 196 ఎలిగేషన్స్ మీద చర్చ జరపము అని, ప్రత్యేకంగా 7 పాయింట్స్ తీసుకొని వాటి మీద చర్చ జరుపుతామని అన్నారు.

(ఇంటరప్షన్స్)

పవిత్రమైన హైకోర్టు అన్ని పాయింట్స్ మీద చర్చ జరపలేదు. అన్నింటి మీద అక్కడ ఆర్గ్యుమెంట్స్ జరుగలేదు. 7 పాయింట్స్ తీసుకొని, చర్చ జరిపి ఇందులో నూటికి నూరు పాళ్ళు నేరస్థులు, మీరు దురుద్దేశంతో చేసిన కార్యక్రమాలు యిందులో యిమిడి వున్నాయి. ప్రైమా ఫేసీ వున్నది అని హైకోర్టు చెప్పినా, కోర్టులకు మీరు ఏమి విలువ యిచ్చారు? కోర్టుల పవిత్రత ఆనాడు ఏమయింది? అనేకసార్లు ముఖ్యమంత్రిగా 12.10 ఉన్నప్పుడు రామారావుగారిని అభిశంసించడం జరిగిందే. తమరు ప్రతిపక్షంలో ఉన్నారు. మ. ఎంతో ఆవేదన చెందారు. గౌరవ సభ్యులందరకూ తెలిసినదే. వాటికి ఏదో విలువ ఇచ్చినట్లా? కోర్టులను గౌరవించినట్లా? వారు గౌరవించినట్లు, మేము కోర్టులను గౌరవించలేని పార్టీకి చెందిన వారం అన్నట్లుగా మాట్లాడడం సమంజసం కాదు. కోర్టులను గౌరవించడం, ప్రేమించడం, కోర్టు తీర్పులను శిరోధార్యంగా భావించడంవంటి సంస్కారం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. పుట్టుకతో వచ్చిన గౌరవం. పక్షపాతం, దురుద్దేశం అని చెబుతున్నారే. విఠల్‌రెడ్డిగారు మాట్లాడారు. ఎంతో ఉన్నతమైన సమస్యలను వదిలిపెట్టి, ఈ విషయాల మీదనే చర్చిస్తున్నారని అన్నారు. నిజమే. అందరికీ ఆవేదన ఉంది. ఈ విధంగా మాట మాటకూ చర్చలు జరుగుతుంటే, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో పెద్దలున్నారు కదా, ఇది ముఖ్యమైన సమస్య కాదని ఎందుకు చెప్పలేదు, ఎందుకు మాట్లాడలేదు? ఇది విచారకరమైనది. ప్రపంచం చూస్తుంది. సభలో ఏది చర్చించాలి, దేనికి ప్రాముఖ్యత ఇవ్వాలి, ఏం చేస్తున్నాము అనేది ఉండాలి. గంభీరంగా ఉపన్యాసాలు ఇచ్చాము, పేపర్స్‌లో

 వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

నెగెటివ్‌గా వ్రాశారు, వాటికే విలువ ఇచ్చారు అని కాదు కానీ మన మీద ఆశలు పెట్టుకున్న ప్రజలు, వారి సమస్యల పైన మనం ఇచ్చిన విలువను గమనిస్తున్నారు. ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కుళ్లిపోయిందన్నారు. కంపు కొడుతోందన్నారు. ఆ విధంగా చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించి, ఈ దేశాన్ని ఏ విధమైన పరిస్థితికి తెచ్చారో, ఏ విధంగా నష్టాలు చేశారో దానిపై ప్రజలు వారికి తీర్పు చెప్పారు. వేరే చెప్పనక్కరలేదు. రెండు రూపాయల కిలో బియ్యం సర్వాంగసుందరం అన్నారు. గోచి గుడ్డ, రవిక ఇస్తే సర్వాంగ సుందరం అయిందనుకున్నారు. ఇస్తుండగానే ప్రజలు తీర్పు ఇచ్చారు. మాకూ తెలుతారు. దురుద్దేశంతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఏదో ఒక సమస్య దొరికితే దానిని నెగెటివ్‌గా తీసుకోవడం కానీ, ఇది ప్రచారం చేసే సమస్య కాదు. విద్యను బజారులో అమ్మారని అన్నారు. ఎవరు అమ్మారు? కోఆపరేటివ్ కాలేజీలు వారు పెట్టారు. ఎక్కడో పల్లెటూరులో ఉంటే, ఆ మేనేజిమెంట్ సిటీలలో రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టి, లక్షలు, కోట్ల రూపాయలు గడించారు. పబ్లిక్ స్కూల్సు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లలో క్యాపిటేషన్ ఫీజులు లేవా? మన పిల్లలను చదివించుకునే పెద్ద పెద్ద కాన్వెంట్స్‌లో, ఎకడమిక్ సంస్థలలో లేదా? వేలాది రూపాయలు చెల్లించి, మన వల్ల కాకపోయినా, పలుకుబడి గల పెద్దలను ఉపయోగించుకుని పిల్లలను వాటిలో చేర్చి, చదివించడం లేదా? ఎంత మంది గౌరవ సభ్యులు తమ పిల్లలను జిల్లాపరిషత్ స్కూల్స్‌లో, ప్రభుత్వ స్కూల్స్‌లో చదివిస్తున్నారు? ఆలోచించండి. విమర్శించడం కాదు. విద్యా ప్రయివేట్ అయితే, సామాన్యులు తమ పిల్లలను చదివించుకునే పరిస్థితి లేకపోతే, విద్య చెప్పేవాడే లేకపోతే, పోటీ పడి, వ్యాపారం చేస్తున్న దానికి, వారి ప్రభుత్వ హయాంలో రకరకాల పేర్లతో విద్యను బజారులో అమ్మే అవకాశం కల్పించి, ఈ రోజున బజారులో విద్యను అమ్మడానికి వీలులేదని పెద్ద పెద్ద కేకలు వేస్తే ప్రజలు హర్షించరు. జనప్రియ విషయం ఉంది — ప్రతిపక్షం వారు, కాలేజీలలో సభ్యులయితే రాజీనామా చేయాలని అంటున్నారు. విద్య కావాలని ప్రతిపక్షంలో ఉన్నా, ప్రభుత్వ పక్షంలో ఉన్నా కూడా కాలేజీలు పెట్టడం తప్పా? నేరమా? కాలేజీలు కావాలనుకున్నవారి పిల్లలే చదువుకుంటారా? ఎవరూ చదువుకోరా? ఆ కోరిక పొరపాటా? ఆ సిఫార్సు నేరమా? ఆలోచించండి. నర్సిరెడ్డిగారు చెప్పారు. కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత నేను దాని గురించి మాట్లాడదలచుకోలేదు. పవిత్రమైన కోర్టు జడ్జిమెంటును శిరసావహిస్తాము. కాంగ్రెస్ పార్టీ కల్చర్ ఇది. ప్రయివేట్ కాలేజీలలో లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎవరూ కూడా వారి పిల్లలను చదివించుకోవడం లేదా? కర్నాటకలో, మళ్లీ ప్రయివేట్ కాలేజెస్ ఇవ్వలేదా? ఒక దానికి ఒక రాయి, ఇంకొక దానికి ఇంకో రాయి ఉండదు. ఆలోచించండి. దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ మీద అపవాదు వేయాలని, నాయకుడు వెంటనే తొలగిపోవాలని వేస్తున్నారు. కోర్టులకు విలువ ఇచ్చాము. విద్యాధరరావుగారు చెప్పారు. నిజమే. సంజీవరెడ్డిగారు కూడా ఈ పార్టీలో ఉండే, కోర్టుల పవిత్రతను కాపాడారు. ఎవరు విలువ ఇచ్చినా, కాంగ్రెస్ పార్టీ వారే విలువ ఇచ్చారు తప్ప, ఎవరూ కాదు. కోర్టులను గౌరవించే సభ్యతా, సంస్కారం ఈ పార్టీకి

ఉంది. జనప్రియ అనే సంస్థ ఈనాడు పెట్టింది కాదు. అందులో సభ్యులు చాలా ఏండ్ల జనప్రియ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఉన్నారు. వారు ప్రయివేట్ ప్రాథమిక పాఠశాలలు నుంచి ఉన్నత పాఠశాలల వరకూ, కాలేజీల వరకూ, ఇంజనీరింగ్ కాలేజీతో సహా నిర్వహించారు. కీర్తిశేషులు బాలకృష్ణారెడ్డిగారు భరత్‌భూషణ్ బిరుదును సంపాదించారు. వారు ఏ విధంగా విద్యను పవిత్రంగా భావించి సామాన్యులకు అందించారో.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 'జనప్రియ' ఎప్పుడో వచ్చిందన్నారు. అది కరెక్టు కాదు. 11.4.92న రిజిస్టర్ చేశారు. ఇది వాస్తవం. మెంబర్‌కు తెలియకపోతే తెలుసుకోమనండి. అది వేరు.

శ్రీ కోనేరు రంగారావు:- 'జనప్రియలో' గల సభ్యులు ఈ విద్యాసంస్థలను నిర్వహించిన వారే. మరొక సంస్థను పెట్టాలనే ఆలోచన వచ్చింది.

(ఇంటరప్షన్స్)

కాలేజీలు ఎన్నయినా పెట్టాలి. విద్య తప్పకుండా అవసరం. 20, 30 కాలేజీలు ఇచ్చినా కూడా క్యాపిటేషన్ ఫీజుకు పోటీ తగ్గుతుంది. సంవత్సరానికో, రెండు, మూడు సంవత్సరాలకో ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశముంది. క్యాపిటేషన్ ఫీజు పోటీ పడి కలెక్టు చేసే పద్ధతి పోతుంది. ఈ కాలేజీలు దురుద్దేశంతో పెట్టారనే, దీనికి ప్రాముఖ్యత ఇచ్చి, ప్రచారం చేసి, అసలు చర్చించవలసిన విషయాలను ప్రక్కకు పెట్టడం సమంజసం కాదు. కోర్టు తీర్పు ఇచ్చింది. దాని మీద చర్చించే అవసరమే లేదే?

---

شری محمد امان اللہ خان:- جناب ڈپٹی اسپیکر صاحب اس ریاست آندھرا پردیش میں خانگی ۱۲ میڈیکل کالجس اور ۸ ڈنٹل کالجس کے تعلق سے حکومت جو اجازت نامہ دیئے تھے اور جن جن اداروں کو دیئے تھے اسکے خلاف احتجاج کیا گیا۔ بعض لوگ ہائی کورٹ سے رجوع ہوئے تھے۔ ہائی کورٹ میں کافی مباحث ہونے کے بعد لیعنی ۴۰ دن بعد ہائی کورٹ نے اپنا فیصلہ دیا۔ ایکسپرٹ رپورٹ کے تعلق سے آپ نے جو ادعا کیا تھا کہ ایکسپرٹ رپورٹ کو اسمبلی میں پیش نہیں کر سکتے۔ اسکو ہائی کورٹ میں پیش کئے ہیں۔ ہائی کورٹ نے ایکسپرٹ رپورٹ کے تعلق سے اظہار کیا کہ اصل رپورٹ الگ ہے زیراکس رپورٹ الگ ہے۔ جو بھی میڈیکل کالجس دیئے گئے ہیں اس کے اجازت ناموں کے تعلق سے کابینہ کی مشترکہ ذمہ داری ضرور ہے۔ اس میں حکومت کی بیوروکریسی اور چیف منسٹر ذمہ دار ہیں۔ اس لحاظ سے ہائی کورٹ کے فیصلہ کے اندر کئی تنقیدیں پاس ہوئی۔ چیف منسٹر کے بھائی کو جیتا پریا کے نام پر میڈیکل کالج دیا گیا۔ یہ غلط اقدام ہے۔ جیتا پریا

جو ایجوکیشن سوسائٹی ہے وہ پرانی نہیں ہے اس کی زندگی ایک سال کی بھی نہیں ہے ۔صرف کالج لینے کے لئے سوسائٹی قائم کی گئی ۔ جتنے بھی ۱۲ میڈیکل کالجس اور ۸ ڈینٹل کالجس ہیں ان کے پاس کوئی ریکارڈ نہیں ہے ۔ان کے پاس کوئی ایجوکیشن سوسائٹی نہیں ہے ۔کوئی ٹرسٹ نہیں ہے کوئی ہاسپٹل نہیں ہے ۔کوئی آفس نہیں ہے ۔البتہ صرف اپولو ہاسپٹل کے پاس ہے۔ جن لوگوں کو آپ میڈیکل اور ڈینٹل کالجس منظور کئے ہیں اسمیں آپ کا ذاتی مفاد تھا ( Political rehabilitation and political differences ) کے لئے آپ منظور کئے ہیں ۔ اس لئے ہائی کورٹ نے اتنے بڑے ریمارکس پاس کئے ہیں۔ ہائی کورٹ نے اپنے فیصلہ کے اندر کہیں بھی خانگی کالجس نہیں ہونا نہیں کہا ہے ۔ ہم بھی اس بات کا ادعا کرتے ہیں کہ خانگی کالجس ہونا چاہیئے اور تعلیم عام ہونا چاہیئے ۔جس بنیاد پر حکومت نے ۵۰ فیصد سیٹس پر کالجس پر ذمہ داری ڈال دی اور ۵۰ فیصد پر میرٹ کے اوپر داخلہ دینے کیلئے کہا یہ بڑی اچھی بات ہے ۔اپوزیشن پارٹی لیڈرس صرف خانگی میڈیکل کالجس کے تعلق سے اختلاف کرتے ہیں ۔ کیوں خانگی کالجس ' خانگی جونیر کالجس ' ڈگری کالجس ' کے جی سے لیکر پرائمری اسکولس تک خانگی ہیں اس پر کیوں تنقید کر رہے ہیں ۔جتنے بھی ممبرس اسمبلی میں بیٹھے ہوئے ہیں ان کے بچے خانگی اسکولوں میں پڑھ رہے ہیں ۔مشنری اسکولس میں پڑھ رہے ہیں ۔ اس کا مطلب یہ بھی ہے کہ گورنمنٹ اسکولس میں تعلیمی معیار گر گیا ہے ۔اس لئے لوگ خانگی اسکولس میں پڑھا رہے ہیں اور ان اسکولوں کی ہمت افزائی بھی ہو رہی ہے ۔بیرونی ملکوں جیسے امریکہ اور رشیاء وغیرہ میں ( Privatisation ) کردیئے ہیں۔

یہاں ایک بات کیپٹیشن کے تعلق سے ۔یہاں پر جو غریب لوگ ہیں اگر وہ کیپٹیشن فیس نہیں دے سکے تو میڈیکل تعلیم حاصل نہیں کر پا رہے ہیں ۔ ہمارے بچوں کو یہاں پر داخلہ نہیں ملنے کی وجہ سے کرناٹک اور مہاراشٹرا جاکر تقریباً ۵ لاکھ ۶ لاکھ روپیہ دیکر داخلہ لے رہے ہیں ۔ اس طریقہ سے آندھرا پردیش کا ۲ کروڑ روپیہ سالانہ دوسری ریاستوں کو جا رہا ہے ۔ ہائی کورٹ نے اسٹرکچر پاس کئے ہیں وہ بیوروکریسی ' چیف منسٹر اور ہیلتھ منسٹر پر پاس کئے ہیں ۔ کانگریس پارٹی کہتی ہے کہ تلگو دیشم کے زمانے میں بھی ۵ مرتبہ جی اوز کالعدم ہوگئے تھے ۔کئی مرتبہ ہائی کورٹ کے فیصلہ آئے لیکن تلگو دیشم اپنا اقتدار نہیں چھوڑی ۔وہ استعفیٰ نہیں دیئے ۔ کانگریس اپنی تہذیب نہیں چھوڑنا چاہیئے ۔جس طریقہ سے سنجیوا ریڈی صاحب ایک معمولی واقعہ پر اپنا استعفیٰ پیش کردیا تھا ۔ ہائی کورٹ کا کوئی فیصلہ ان کے خلاف نہیں تھا ۔سنجیوا ریڈی صاحب کانگریس کی تہذیب کو برقرار رکھے تھے ۔ وہ اپنا استعفیٰ پیش کردیئے تھے ۔ڈاکٹر ایم چناریڈی صاحب کے زمانے میں ان کو اقتدار سے ہٹانے کیلئے کون فرقہ وارانہ فساد کرائے تھے وہ الگ بات ہے لیکن فرقہ وارانہ فساد ہونے کے بعد ڈاکٹر ایم چناریڈی صاحب ہائی کمان کو اخلاقی طور پر اپنا استعفیٰ پیش کردیا تھا یہ کانگریس پارٹی کا کلچر تھا ۔اب آپ کانگریس کے کلچر کو بھول گئے ۔تلگو دیشم کی مثال دے رہے ہیں کہ ادھر بھی اسٹرکچر پاس ہونے کے باوجود بھی وہ اقتدار نہیں چھوڑی تھی ۔ اس لئے تلگو دیشم پارٹی ادھر بیٹھی ہوئی ہے اور آپ کو اقتدار ملا ہے۔

آپ سنجیوا ریڈی صاحب کے جیسے استعفیٰ پیش نہیں کرینگے تو آپ ادھر نہیں بیٹھ سکیں گے۔ تلگودیشم پھر ادھر آجائیگی۔
آپ پر ہائی کورٹ اتنی بڑی تنقید کرنے کے بعد بھی آپ استعفیٰ نہیں دے رہے ہیں۔ آپ کو چاہیئے کہ اپنا استعفیٰ پیش
کردیں۔ کوئی دوسرے کو چیف منسٹر بنایا جائے۔ ہم تو چیف منسٹر بننے والے نہیں ہیں۔ آپ اچھی صاف ستھری گورنمنٹ
دیجئے۔ گورنمنٹ for The People to The people ہونا چاہیئے۔ چیف منسٹر پر Personal
attack Personal remarks کئے ہیں۔ اس لحاظ سے چیف منسٹر کو چاہیئے کہ اپنا استعفیٰ
دے دیں اور جوڈیشل کا احترام کریں۔

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, కేవలం ఈ సమస్య మీద చర్చ ఉంటుందని రావలసి వచ్చింది. నా ఆరోగ్యం బాగాలేదు. నన్ను మధ్యలో ఆపకండి. మ. ఇంటరప్టు చేయకండి. సమస్యను బట్టి చెబుతాను. 12.20

హైకోర్టు తీర్పు తత్ సంబంధించి ఉత్పన్నమయిన రాజకీయ పరిస్థితులు ఈ రెండింటినీ ఎవరయినా సరే ఒక రాజకీయవాది అనుకునే వాడు నిష్పక్షికంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ముందు హైకోర్టు తీర్పులో ఒక భాగాన్ని పరిశీలిస్తాము. హైకోర్టు తీర్పు అన్నది ఈ ప్రభుత్వం మీద స్ట్రిక్చెస్ పాస్ చేసినట్లా లేదా అన్నది కాస్త ముందుగా మనం చూడవలసి ఉంది. ఏ.పి. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రెగ్యులేషన్స్ ఆఫ్ అడ్మిషన్స్ అండ్ ప్రొహిబిషన్ ఆఫ్ క్యాపిటేషన్ ఫీ యాక్టు 1983కి ఏదయితే సెక్షన్ 3 (ఎ) మనం సవరణ చేసామో దానిని వాళ్ళు కొట్టేసారు. ఆ కొట్టేసినప్పుడు చెప్పిందేమంటే అది ఆర్టికల్ 14కి వ్యతిరేకం అన్నారు. ఇదివరకు కర్నాటకలో ఈ క్యాపిటేషన్ ఫీ లో దాఖలయిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దీనికి వర్తిస్తుంది కాబట్టి ఆ విధంగా కూడా ఇది విరుద్ధం అన్నారు. విద్య కంకరెంటు లిస్టులో ఉండడం వల్ల, కేంద్ర ప్రభుత్వం యొక్క ఏజెన్సీ కాబట్టి ముఖ్యంగా యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ లేకపోతే ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్, డెంటల్ కౌన్సిల్ వాటి యొక్క నిర్ణయాలు, తీర్పులు వాటికి వర్తిస్తాయన్నారు. వాటికి అనుకూలంగా ఇది లేదన్నారు. అట్లాగే ఈ మెడికల్ కాలేజీలను, డెంటల్ కాలేజీలను ఇవ్వడానికి మీరు ఏర్పాటు చేసిన సబ్ కమిటి పని తీరు సవ్యంగా లేదన్నారు. ఖండించేసారు. తత్ సంబంధమయిన అధికారులు దమ్ములు లేని విధంగా వ్యవహరించారన్నది కూడా చెప్పారు. ప్రభుత్వం ఏదయితే ఉన్నదో కేవలం సంతకం పెట్టే సంస్థగా దిగజారిపోయిందని విమర్శించారు. జనప్రియ విద్యాసంస్థ బంధుప్రీతి అని బయాస్ అని వాడారు. ఆ విధంగా వ్యవహరించారన్నారు. ఈ విధంగా దీనిని జాగ్రత్తగా చూసినప్పుడు ఖచ్చితంగా స్ట్రివేసే. చట్టరీత్యా ఈ ప్రభుత్వం రాజీనామా ఇవ్వవలసి ఉందా? ఇవ్వకూడదా? అంటే చట్టరీత్యా

వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన·

ఇవ్వడం ఇవ్వకపోవడం అంటే ఇవ్వాలని లేదు· నైతిక విలువల రీత్యా ఇంకా నైతిక బాధ్యత రీత్యా తప్పనిసరిగా ఈ ప్రభుత్వం రాజీనామా ఇవ్వవలసిన అవసరం ఉంది· అయితే దురదృష్టం ఏమంటే ఈ తీర్పులో హైకోర్టు వారు అన్ని కొట్టేసారు· బాగానే ఉంది· కానీ దానితోబాటు పాజిటివ్‌గా సూచనలు చేయవలసి ఉంది· ముఖ్యంగా రూలాఫ్ రిజర్వేషన్స్‌కు సంబంధించి ఎన్ని సీట్లు వర్తింపచేయవలసి ఉంది అన్నది ఎందుకు చెప్పకూడదు? అదే విధంగా క్యాపిటేషన్ ఫీ అక్కరలేదు కానీ ప్రైవేటు కాలేజీలు నడుపుకోవడానికి అయ్యే ఖర్చు ఏ బేసిస్ మీద అంచనా వేయాలన్నది, ఏ బేసిస్ మీద ఎంత ఇవ్వాలన్న నిర్ణయం ఎందుకు వేయలేదు? అదే విధంగా విద్య కంకరెంట్ లిస్ట్‌లో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో ఒకే విధమయిన యూనిఫామ్ పాలసీని అమలు జరపలేదన్న మాట ఎందుకు అనలేదు· మొత్తం మీద ఆ రకంగా ఏకపక్షంగా ప్రధానమయిన విషయాలు గాలిలో వదిలి పెట్టేస్తే అవి మంచిగా అనిపించడం లేదు· కానీ ఇప్పటికయినా మనం చూడవలసింది ఈ ప్రైవేటు కాలేజీలు ఇంత లిటిగేషన్‌లో పడడానికి ఈ రకమయిన స్థితికి రావడానికి కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యత నూటికి నూరుపాళ్ళు ఉంది· ఈ సంగతి మనం మర్చిపోకూడదు· అంతకుముందే కర్నాటకలో మిగతా చోట్ల ప్రైవేటు కాలేజీలు ఉన్నప్పుడు అప్పుడు రాని జీ·ఓలు మొన్ననే ఎందుకు చేయాలి? జీ·ఓలు చేసే ముందు అంతకు ముందు మీరు యాక్ట్ చేసి హడావుడిగా ఈ కాలేజీలు చేస్తున్నప్పుడు అప్పుడే ఎందుకు ఆపమని చెప్పలేదు? ఒక రకంగా చెప్పాలంటే ఈ రాష్ట్రాన్ని ఇంత తీవ్రమయిన సంక్షోభంలో, అధోగతిలో దించ డానికి కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పుడు చర్యలే· చాలా బాధ్యత కలిగిన వారు చేయవలసిన పని కాదు· దానిని ఖండించక తప్పదు· అయితే ఇప్పటికయినా ప్రయివేట్ మెడికల్
12·30 కాలేజీలను, ఇంజనీరింగ్ కాలేజీలను మొత్తంగా మానుకోవడం మంచిది కాదు· అవి వుండ
మ· వలసిందే· అయితే దానికి అనుసరించవలసినవి కొన్ని వున్నాయి· సామాజిక న్యాయం రీత్యా నూటికి నూరు సీట్లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వర్తింపజేయండి· ఆ తరువాత రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించని సీట్లలో మాత్రం 50 శాతం మేనేజ్‌మెంట్ కోటాగా యివ్వండి· అలాగే వాళ్ళు నడుపుకోడానికి న్యాయసమ్మతంగా అవసరం అయిన ఖర్చులు లెక్క వేసి దాని ప్రకారంగా ఫీజు అది క్యాపిటేషన్ ఫీజు అనుకున్నా ఏ పేరు పెట్టినా ఆ ఫీజు ఇచ్చే విధంగా వుండండి· ఏ ఫీజు లేకుండా ఉత్తగా ప్రయివేట్ మెడికల్ కళాశాలలు, డెంటల్ కళాశాలలు నడుస్తాయని అనుకోవడం ఎవరు వూహించవలసిన అవసరం లేదు· అంతేకాదు, ఒక వైపున హైకోర్టులో ఇది నడుస్తూ వున్నది· కేంద్ర ప్రభుత్వం జి·ఓ·లు ఇచ్చినప్పటికి కూడా కర్నాటకలో ఈ మధ్యనే వారం రోజుల క్రిందట మరిన్ని ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చారు· ఇదంతా చాలా జాగ్రత్తగా చూస్తే తెనాలి రామలింగడి కథ మాదిరి 'మూతి కాలిన పిల్లి పాలు చూడగానే పారిపోయే విధంగా తయారు కాకూడదు· కాబట్టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వంద శాతానికి యివ్వండి· అలాగే ఎఫిషియంట్ స్టాఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా వుండి నడుపుకో గలిగిన వాళ్ళకు ఇప్పటికయినా ఇవ్వడం అవసరం· అవసరమయిన విధంగా చట్టాన్ని సవరించండి· ఇకపోతే రాష్ట్ర పరిస్థితి – ఇది చాలా బాధగాను, బాధ్యతగాను చెబుతున్నాను

వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

---

'పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటంగా' తయారు అయింది. గత కొన్ని వారాలుగా నడుస్తున్న వ్యవహారం చూసినప్పుడు కాంగ్రెస్ 'ఐ' పార్టీ అంతరంగిక రాజకీయ వ్యవహారం రాష్ట్ర పరిపాలన మీద పడిపోయింది. కాబట్టి ఇప్పుడు రాష్ట్ర పరిపాలనంతా క్రింద మీద అస్తవ్యస్తం అయిపోయింది. ముఖ్యంగా శాంతిభద్రతలు రాజ్యాంగం మీద అతి తీవ్రంగా పనిచేస్తున్నది. పోలీసులు ముఖ్యంగా ఉగ్రవాదులతో వ్యవహరిస్తున్న తీర్పుపై పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఒక తీవ్రమైన గందరగోళం బయలు దేరింది. ఈ ముఖ్యమంత్రి పోతే రేపు వచ్చే ముఖ్యమంత్రి ఎవరు? ఈ పీపుల్స్ వార్ గ్రూప్‌లో నిషేధాలు ఎత్తివేస్తారా? మరల కేసులు రీ ఓపెన్ చేస్తారా? ఇంకా ఏమి చేస్తారో, మనం వాళ్ల జోలికి ఎందుకు పోవాలనే పరిస్థితి ఏర్పడి ఒక అనిశ్చితమైన స్థితి కొనసాగుతున్నది. నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి ప్రజలు పెద్ద మెజారిటీ ఇచ్చారు. ఇంత మెజారిటీ వుండి కూడా అస్థిరమైన స్థితికి ఎందుకు దిగజారాము. దీని మూల కారణాలు కూడా వారు జాగ్రత్తగా ఆత్మపరిశోధన చేసుకోవలసివస్తుంది. మూల కారణం ఒక్కటే వున్నది. ఎన్నుకోబడ్డ శాసనసభ సభ్యులకు ఇష్టం వచ్చిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఎనుకునే అధికారం వారికి ఇవ్వలేదు. అది ఎక్సర్‌సైజ్ చేసుకోవడం లేదు. కేవలం ఢిల్లీ నుంచి నామినేషన్ పద్ధతి మీద మూడు సంవత్సరాలలో ముగ్గురు ముఖ్య మంత్రులు మారే దగ్గరికి వచ్చిన తరువాత ఏమి ప్రభుత్వం? ఏమి పార్టీ, ఏమి మెజారిటీ? తొలగించే అధికారం, ఎన్నుకునే అధికారం శాసనసభ్యులకు లేకుండా, ఇంత పెద్ద ప్రజాస్వామిక సంస్థ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం ఏ రకమైన ప్రజాస్వామ్యం అనుకోవాలి? ఇదే గనుక అయితే రేపు వచ్చే ఏ ముఖ్యమంత్రి అయినా ప్రభుత్వాన్ని నడుపుతారా? ఆరు సంవత్సరాలు కూడా నడపలేరని చెప్పవచ్చు. ఏడాదికి ఒక ముఖ్యమంత్రి ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రిని మార్చుతే మంత్రివర్గంలో వున్న సగం మంది బయటకు వెళ్లి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా మాట్లాడుతారు. వారికి ఒక రూల్స్ కానీ, చట్టాలు కానీ లేవు. ఇలాంటి పిచ్చి చేష్టలు చేస్తూ వుంటే, వారి ఇష్టం వచ్చినట్లు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ వుంటే మేము కళ్లు మూసుకుని చూడవలయునా అని ప్రజలు అనుకొంటున్నారు. అందుకని దీని విషయంలో కేంద్ర ప్రభుత్వ హై కమాండ్ అనండి, ఇంకా ఏదన్నా పేరు పెట్టండి, వాళ్ల పాత్ర నూటికి నూరుపాళ్ళు వున్నది. 'దూడకు దిగవేస్తున్నారు, బర్రెకు ఎగవేస్తున్నారు'. ఇద్దరి మధ్యన పెట్టి ఏ నిశ్చయం చేయకుండా, ఏ నిర్ణయం తీసుకోకుండా చూస్తున్నారు. అప్పుడు బయటపడి ఇలా అల్లరి చేస్తున్నారు, వద్దని కేంద్రం చెప్పవలసి వుండెను. ముఖ్యమంత్రిని దిగిపొమ్మని చెప్ప వచ్చు. అలా చెప్పకుండా ఇంతవరకు ఎందుకు నానబెట్టారు. ఇంత అల్లరి జరిగే వరకు, ఒక నెల రోజులబాటు శాసనసభలో బిజినెస్ ట్రాన్సాక్షన్ జరగనటువంటి దుస్థితి కల్పించడానికి కేంద్రం ఎందుకు కళ్లు తెరవకుండా కూర్చున్నది? ఇవన్నీ చూస్తూ వుంటే చాలా బాధ కలుగుతున్నది. అయితే దీనికి పరిష్కారం ఏమిటి? మాకు వ్యక్తులుగా ఒకరు మట్టం

కాదు, ఒకరు శత్రువు కాదు. ఈ ప్రభుత్వం పోయి ఇంకొక ప్రతిపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చేది లేదు. కానీ వచ్చిన వాళ్ళు ఎవ్వరయినా సజావుగా నడుపుతారనే నమ్మకం మాకు లేదు. అందుచేత కనీసం ఒక సంవత్సరం పాటు రాష్ట్రపతి పాలన పెట్టాలని స్పష్టంగా చెబుతున్నాను. ముఖ్యంగా శాంతి భద్రతల పరిస్థితి, ఈ పీపుల్స్ వార్ గ్రూప్ యొక్క హింసాత్మక కార్యకలాపాలను ఒక దారిలో పెట్టవలసిన అవసరం వున్నది. పరిపాలనా యంత్రాంగం క్రింద మీద అయిపోయింది. అవినీతి కంపుకొడుతున్నది. చివరకు ఇవాళ కాంగ్రెస్ వాళ్ళు ఏ పని చేసినా దాని వెనుక ఏమయినా అవినీతి వున్నదేమో అని చూడడమే తప్ప దాని గురించి నిజాయితీగా ఆలోచించి నమ్మే స్థితి లేదు. ఈ సందర్భంలో అప్పుడప్పుడు టి.డి.పి. వారి తప్పులను ఆదర్శంగా తీసుకుంటున్నారు. ఒక తప్పు మరొకరికి ఆదర్శం కాకూడదు. టి.డి.పి. వారు చేసిన తప్పులు కూడా మేము ఖచ్చితంగా వ్యతిరేకించాము. మినిట్స్ చూస్తే అందులో కూడా బోధ పడుతుంది. ఇప్పటికే కాలం చాలా చెయ్యిజారిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర వ్యవహారాలను ఎలా చక్కబెడతారో.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ప్రభుత్వం కాదు గదా.

శ్రీ ఎం. ఓంకార్:- తమరు కరెక్టు చేసినందుకు చాలా ధన్యవాదాలు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వారే ప్రధానమంత్రిగా వుండడం వలన రెండు పర్యాయపదాలుగా వస్తున్నది. తమరు అన్నది టెక్నికల్‌గా నూటికి నూరుపాళ్ళు కరెక్టు. తమకు నేను చాలా కృతజ్ఞుడిని. కేంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రాష్ట్రాన్ని ఈ దుస్థితికి తీసుకు వచ్చారు. ఇప్పటికయినా ఈ అనిశ్చిత స్థితి, అయోమయ స్థితి కొనసాగకుండా వుండాలి. తక్షణమే రాష్ట్రపతి పాలన ఒక సంవత్సరం వరకు విధించితే ఈ రాష్ట్ర పరిస్థితి బాగుపడు తుంది. ఈ ప్రభుత్వం మాత్రం ఇంకా స్ట్రిక్చర్స్ చేశారా, లేదా, అని ఇంకా మీనమేషాలు ఎందుకు? అంతా అయిపోయిన తరువాత కూడా ఇంకా ఎందుకు? శుభ్రంగా కాంగ్రెస్ పార్టీయే వాస్తవంగా చెప్పాలంటే రిజైన్ చేయాలి. కాంగ్రెస్ లెజిస్లేటర్స్ అందరికి నా మనవి ఏమిటంటే ప్రజలు మనలను ఎన్నుకున్నారు. మన నాయకుడిని ఎన్నుకునే అధికారం మన చేతిలో వుండవలయునా, లేక డిల్లీకి అప్పజెప్పవలయునా? కావున ఆ పద్ధతి మానుకుని మన పార్టీ నాయకుడిని మనమే ఎన్నుకోవాలనే విధంగా వారి హక్కులను వారు అసర్టు చేసుకోవాలని కాంగ్రెస్ 'ఐ' శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందులకు చాలా సంతోషం. ముందుగా విద్యాసాగరరావుగారు నా పేరు చెప్పారు కాబట్టి ఒక చిన్న సవరణ. కోర్టు తీర్పు మీద రోజూ జరుగుతున్న వాదోపవాదాలు పేపర్లో చదువుతున్నాను. ఈ

కళాశాలల వల్ల ఒక వైపు నిరుద్యోగం పెరుగుతోందని, క్యాపిటేషన్ ఫీజు కూడా ఎక్కువగా వసూలు చేయడం వలన ధనవంతులు మాత్రమే చదువుకోగలరని వాదోపవాదాలు వింటున్నాను. ఈ విధంగా ప్రచారం కొనసాగడం వల్ల, కోర్టు తీర్పు వ్యతిరేకంగా రావచ్చని నేను అన్నానే కానీ, నాకు ఏమీ జ్యోతిష్యం తెలియదు, న్యాయశాస్త్రం అంతగా తెలియదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సీరియస్‌గా చెప్పలేదు. ఏదో జోక్‌గా అన్నారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– నవ్వుతూనే అన్నారు. నేను కూడా అదే చెబుతున్నాను. దయచేసి అలా మాత్రం అనుకున్న మాట వాస్తవం ఏది ఏమయినా న్యాయ స్థానాన్ని నేను గౌరవిస్తాను. అయితే ఈ కోర్టు తీర్పు మాత్రం నాలాంటి తల్లి దండ్రులకు అనేక మంది విద్యార్థులకు చాలా నిరాశ కలిగించింది. ఒక రకంగా నేల కూల్చింది. ఇక్కడ చాలా మంది కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదు కాలేజీలు వాళ్ళకు రాలేదు, వీళ్ళకు రాలేదు అని మాట్లాడారే కానీ కాలేజీలు అక్కరలేదని ఎవరు కూడా మాట్లాడలెదు. నా ఉద్దేశ్యం ఏమంటే కాలేజీలు చాలా అవసరం ఎంత అవసరం వున్నదంటే మరల నిన్న, మొన్న పత్రికలలో చూస్తే – కర్నాటకలో మరల 9 కాలేజీలకు పర్మిషన్ ఇచ్చారు. ఎందుకు ఇచ్చారంటే – ఆంధ్రప్రదేశ్‌లో కోర్టు ఈ విధంగా తీర్పు ఇచ్చింది కాబట్టి ఇస్తున్నాం అని చెప్పారు. నేను నిన్ననే మా అమ్మాయిని రెండవ సంవత్సరం మెడిసిన్ చదువుకోడానికి బెంగుళూరులో వదిలి వచ్చాను. అక్కడ మెడిసిన్ సీటుకు మూడు లక్షలు డొనేషన్ వున్నది. నేను మా అమ్మాయిని రామయ్య మెడికల్ కాలేజీకి తీసుకు వెళ్ళినప్పుడు అదృష్టవశాత్తు మా అమ్మాయికి 92 శాతం మార్కులు వచ్చినందున డొనేషన్ తీసుకోలేదు. సీటు ఇచ్చారు. కావాలంటే రుజువు చేస్తాను. డబ్బు ఇచ్చి చదివించలేదు. అది నా అదృష్టం కానీ అందరు కాదన్నారు. ఒక గవర్నమెంట్ చీఫ్ విప్‌గా వున్నాను అని కానీ, అదీ గాక మాస్కోలో చదువుతూ వుంటే అక్కడ క్రైసిస్ వచ్చి ఇక్కడకు తీసుకురావలసి వచ్చి నందున డొనేషన్ లేకుండా సీటు ఇచ్చారు. అనేక మంది విద్యార్థులు సఫర్ అవుతున్నారని నేను చెప్పుకోవడం వల్ల కానీ మొత్తానికి సీటు వచ్చింది. మన తెనాలి తాలుకానుంచి, గుంటూరు జిల్లా నుంచి అనేకమంది చదువు నిమిత్తం ఇక్కడకు వస్తే రు 10 లక్షలు డొనేషన్ అడిగారు. ఇంతకు క్రితం రు. 3 లక్షలు వుండే సీటు రు. 5 లక్షలకు పోయింది. ఇప్పుడు రు. 10 లక్షలు అడిగారు. దీనికి కారణం ఏమిటంటే ఆంధ్రాలో కాలేజీలు పెట్టే అవకాశం లేదు కాబట్టి కర్నాటకలో సీటు రేటు కూడా పెరిగింది. ఇది ఎంతో బాధకరమైన విషయంగా నాకు అనిపించింది. చాలా మంది నాకు తెలిసిన పిల్లలు అక్కడ చదువుతున్నారు.

మొన్న ఈ మధ్యనే అక్కడ మెడిసిన్ చదువుతున్న ఇద్దరు అమ్మాయిల్ని హత్య 12·4
చేసినట్లు పత్రికలలో వచ్చింది. ఎందుకు హత్య చేశారంటే, అక్కడ వారు ప్రాంతీయతత్వంతో మ.

ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన పిల్లలు డామినేట్ చేస్తున్నారని లేకపోతే బాగా మార్కులు వచ్చి ముందుకు పోతున్నారనే భావంతో హత్యలు చేస్తున్నారు. రోశయ్యగారికి తెలుసు – మన తెనాలిలోని వి.యస్.ఆర్.కాలేజిలో పని చేస్తున్న బసవపున్నారావుగారి అబ్బాయి రమేష్‌ను హత్య చేయడం జరిగింది. ఈ విధంగా అనేక చోట్ల హత్యలు జరుగుతున్నాయి. మేము ఏదో మా కుమారుడిని తమిళనాడుకు పంపించాము. అట్లాగే శమంతకమణి పిల్లలు బెంగుళూరులో ఉన్నారు. ఇవన్నీ చూచి, మేమందరం కూడ ఈ బిల్లు ప్రవేశపెట్టాలని రోశయ్యగారితోనూ, ముఖ్యమంత్రిగారితోను చెప్పి, మీ అందరి అనుమతితో ఈ ప్రయివేటు కాలేజిలు పెట్టడానికి అనుమతి కోరామండి. శాసనసభ్యుల మెజార్టీ ప్రకారం బిల్లు పాస్ అయింది కాబట్టి, తప్పనిసరిగా కాలేజీలు వస్తాయి అనుకొన్నాం. కాని దురదృష్టవశాత్తు కొంతమంది కోర్టుకు వెళ్లతారనుకోలేదు. కర్నాటక వాళ్లు మూటలు అప్పచెప్పితే, అక్కడ ఏదో కాలేజీలు దెబ్బతింటాయి ఈ డబ్బులు రావడం మానేస్తే, కాని అక్కడ ఉన్న మూటలు దాచేసుకొని ఉద్యమం చేస్తారని మేము ఊహించలేదండి, ఇప్పుడు మేము కర్నాటకకు వెడితే తెలిసింది ఏమిటంటే, ఎవరైతే ఇందాక అన్నారో, అక్కడ మూటలు తీసుకోవడం జరిగిందని ఆ మూటలు మాత్రం కోర్టు తీర్పు వచ్చిన తరువాత మూడు రోజుల నుండి, ఇక్కడ కాలేజీలు పెట్టడానికి అవకాశం లేదని తెలిసినప్పటి నుండి మూటలు తిరుగుతున్నాయి, ఆయన ఇంటి చుట్టూ, ఇంకొక నాయకుడు ఇంటి చుట్టూ శుభ్రంగా ప్రధానంగా ప్రతిపక్షమైన టి.డి.పి. నాయకుల చుట్టూ డబ్బుల మూటలు తిరుగుతున్నాయి. కర్నాటకలో కూడ మాకు చెప్పారు. కాని నేను ఏమనుకొంటున్నానంటే. ఈ రాష్ట్రంలో పిల్లలు చదువుకోడానికి అవకాశం లేకుండా చేసి కొంతమంది పుణ్యం కట్టు కున్నారు. కోర్టు కూడ ఒకసైడేవిని, ఎట్లా చేశారో నాకు తెలియదు కాని, కోర్టును నేను ఏమి అనడంలేదు. చాలా దురదృష్టకరమైన పరిస్థితి మాత్రం ఈ రాష్ట్రంలోఉంది. ఇందాక విద్యాసాగరరావుగారు అన్నారు–పిల్లలు అటు ఇటు కాకుండా పోయారని. దీంట్లో తప్పు ఏమి ఉంది అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చదువుకోవాలనుకోవడం తప్పు కాదు కదా! ఇంకొక రాష్ట్రానికి వెళ్ళి, అక్కడ హాస్టల్‌లో ఉంది, అంత దూరం ఛార్జీలు పెట్టుకొని వెళ్ళిన తరువాత, అక్కడ భోజనం సరిపడదు, వంట వండే వారు ఉండరు హాస్టల్‌లో భోజనం బాగుండదు. తల్లిదండ్రులకు దూరంగా ఉండి, మానసికంగా పిల్లలు బాధపడు తుంటారు. ప్రతి తల్లిదండ్రులు కూడ తమ పిల్లలు తమ దగ్గరే ఉండి చదివించాలను కొంటారు. కాని అనేక వేలాది మంది తల్లిదండ్రుల ఆశనిరాశ అయింది. వేలాది మంది చదవాలనుకొన్న పిల్లలు చదువలేకపోయారు. కాంగ్రెస్–ఐ వాళ్ళు ఉద్యమం చేసారంటున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావుగారు ఎన్నిసార్లు మాట్లాడింది మీకు తెలుసు. ఎన్ని సార్లు ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చింది – కాలేజీలు వద్దని అందరికీ తెలిసినదే. వాళ్ళు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కాని ఏ రోజు ఈ పార్టీ నుండి మంత్రులు గాని, శాసనసభ్యులు గాని ఊరేగింపులో పాల్గొనలేదండి. ఇది అంతా ఎందుకు చెప్పుతున్నానంటే, వాళ్ళు అన్నారు– పెద్ద వాళ్ళు వచ్చారు, డబ్బులు ఇచ్చి తెచ్చారు అని పెద్ద వాళ్ళకు డబ్బు ఇచ్చి తీసుకొచ్చామన్నది ఎంత అబద్ధం ఉండి? వాళ్ళను డబ్బు ఇచ్చి తీసుకోనిరాలేదు. పాపం వారు స్వచ్ఛందంగా వచ్చారు. ఇందులో కాంగ్రెస్ ప్రమేయం

లేకపోయినా, ఎవరి నాయకత్వం లేకపోయినా, డబ్బు ఇచ్చి తీసుకొని వచ్చారనే మాట ఎంతవరకు సబబో మీరే ఆలోచించండి అధ్యక్షా. ఆడవాళ్ళు వచ్చారు, ముసలి వాళ్ళు వచ్చారు అంటున్నారు. ఏ తల్లిదండ్రులు మా పిల్లలకు ఇక్కడ చదువుకోడానికి అవకాశం ఇవ్వండి అని రాకూడదా? అట్లాగే ఇంతకుముందు కోనేరు రంగారావుగారు వెంకయ్యగారు అన్నారు "ఏమండీ రాజకుమారిగారు మీలాంటి ఫార్వర్డ్‌క్లాస్ పిల్లలకు ఇక్కడ సీట్లు రాకపోయినా వేరే రాష్ట్రాలకు వెడతారు. నాశనం అయింది మా పేద పిల్లలే. ఇక్కడ నాలుగు కాలేజీలు వస్తే, 400 సీట్లు, 12 కాలేజీలు వస్తే 1200 సీట్లు పేద పిల్లలకు వస్తాయి అనుకొన్నాం. కాని మా పిల్లలకు సీట్లు రాలేదు. ఉన్న వాళ్ళకు ఇక్కడ సీట్లు రాకపోతే, ఏ మద్రాస్, కర్నాటకకో వెళ్ళిపోతారు. నష్టం జరిగింది మా పిల్లలకే", అని హరిజన లీడర్లు, బి.సి., యస్.సి. వాళ్ళు అంటున్నారు. కోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకించడం కాదు. దీని వలన ఏర్పడిన పరిణామాలు గురించి ఇక్కడ మాట్లాడుకొందాం. ఒక మంచి పని చేయాలనుకొన్నారు ముఖ్యమంత్రిగారు. రాష్ట్రంలో విద్యను పెంపొందింప చేయాలని, ప్రభుత్వానికి శక్తి లేనపుడు, ప్రజల ద్వారా దానిని తీసుకొని రావలెనని కోటి శాసనసభ్యులందరూ రోశయ్యగారికి, ముఖ్యమంత్రిగారికి రికమెండ్ చేసినపుడు ఈ కాలేజీలు ఇవ్వడంలో తప్పులేదు. ఇకపోతే అధ్యక్షా– అక్కడ రాలేదు, ఇక్కడ రాలేదు అంటున్నారు. పేర్లు చెబితే పాపం బాధపడతారు. XXX ఈ పార్టీ అని, ఆ పార్టీ అని కాదు, XXX వారు ముఖ్యమంత్రి దగ్గరకు వచ్చి ఇక్కడ కాలేజీలు కావాలని డిమాండ్ చేయడం నేను చూశాను. ఏ పార్టీ వారు వ్రాతపూర్వకంగా ఇవ్వలేదు. మేము ఎవరం కూడ ఇక్కడ కాలేజీలు కావాలని అడుగలేదు. నేను అడుగలేదు. మిగతా వారి విషయం నాకు తెలియదు. కొంత మంది వ్రాత పూర్వకంగా వ్రాసినటువంటి XXX సభ్యుల లెటర్లు నేను చూశాను అధ్యక్షా. ముఖ్యమంత్రికి చెప్పమని కొంతమంది నా దగ్గరకు వచ్చారు. నేను కలుగజేసుకొనని చెప్పాను అధ్యక్షా. మేమందరం చూస్తూ ఉండగానే చాలా మంది లెటర్స్ పట్టుకొని ముఖ్య మంత్రి దగ్గరకి వచ్చి, ఫలానా, ఫలానా చోట కాలేజీలు కావాలని అన్నారు. అంటే విద్య కావాలని అందరూ అనుకొన్నారు. అధ్యక్షా, విద్య వద్దు అని ఎందుకు మనం అనాలి. కోర్టు నిర్ణయం గురించి ఎక్కువగా మాట్లాడడం లేదు అధ్యక్షా, ఎందుకంటే గతంలో కాని, ఎప్పుడైనా కానీ ఏ ప్రభుత్వం ఉన్నా, ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా, ఎవరైనప్పటికీ సరే, ఈ కోర్టు తీర్పు తాత్కాలికమే అని నేను భావిస్తూ, మళ్ళీ ఏదైనా సుప్రీం కోర్టు వారు ఆలోచన చేసి, అనేకమంది తల్లిదండ్రులు, లేపోతే బిడ్డలో, అయ్యా! మా రాష్ట్రంలో చదువుకోవడానికి అవకాశం ఇవ్వండి, ప్రయివేట్ కాలేజీలకు అవకాశం ఇవ్వండి" అని ఎవరైనా బాగా వాదించగలిగి, తెచ్చుకొంటే, నేను కోరేది – ఒక్కటే – ఎవరూ దానిని వ్యతిరేకించవద్దని నేను చేతులెత్తి ప్రార్థిస్తున్నాను. మనం డెంట్లో న్యాయం, చట్టాలను పాటిస్తున్నాం ఒకసారి ఆలోచించండి. ఎలిమెంటరీ స్కూల్ సీటు ఖరీదు ఎంతో మీకు

---

XXX Expunged as ordered by the Chair.

తెలుసు. ఎలిమెంటరీ స్కూళ్లలో మూడేళ్ల పాపకు, యల్.కే.జీ., యు.కే.జీ.కి హైదరాబాదులో ఈ రోజు 10 వేల రూ.లు అడుగుతున్నారు. అదే ఫస్టు క్లాసుకు 20 వేలు మొదలుకొని 50 వేల రూ.ల వరకు ఫీజు వసూలు చేసే పబ్లిక్ స్కూళ్లు ఉన్నాయి. పేర్లు మీకు చెప్పను. కాని.....

(బెల్)

చెప్పనీయండి సార్. అసభ్యపదజాలం ఉపయోగించి గంటల తరబడి మాట్లాడే వారికి అవకాశం ఇచ్చి, వాస్తవాలు చెబుతుంటే వినడానికి అందరికీ ఓపిక ఉండాలి. కాలేజీలు అక్కరలేదని, దాని మీద ఉద్యమం చేసినప్పుడు, కాలేజీలు కావాలని మాట్లాడటంలో తప్పు లేదండీ. ఆంధ్రప్రదేశ్‌లో మెడిసిన్ సీటు ఎవరికి వస్తున్నదంటే, ఎన్‌ట్రెన్సు కోచింగ్ తీసుకొన్న పిల్లలకు మాత్రమే వస్తున్నాయి. ర్యాంక్ వచ్చిన పిల్లలు ఎక్కడవారంటే, నెల్లూరులో ఫలాన చోట లేకపోతే గుంటూరులో ఫలాన చోట అని ఉంటుంది తప్ప, చిన్నప్పటి నుండి కాన్వెంట్‌లో పునాదులతో చదివిన చదువు మాత్రం కాదని నా అభిప్రాయం. నా కొడుక్కి 92 శాతం, నా కూతురికి 90 శాతం ఉన్నా, శమంతకమణి వాళ్ల పిల్లలు, అలాగే వెనుకబడిన వర్గానికి చెందిన పిల్లలకు మెరిట్ ఉన్నప్పటికీ కూడ ఇక్కడ సీట్లు లేకుండా, కేవలం మూడు నెలలు ఎంట్రెన్సు కోచింగ్‌కు 30 వేలు, ఆరు నెలల కోచింగ్‌కు 60 వేలు, సంవత్సరం పొడుగుతా చెప్పిన దానికి రు. 80 వేలు ఇచ్చి చదివించి, వేరే రాష్ట్రాలకు పంపుతున్నాం. ట్యుటోరియల్ కాలేజీలు పుట్టగొడుగుల్లా పుడుతున్నాయి. ఈ ట్యుటోరియల్ కాలేజీలను మనం ఎక్కడైనా ఆపగల్గుతున్నామా? వృత్తి విద్యా కోర్సుల్లో డబ్బు ఇచ్చి చదివించే దానిని అపగల్గుతున్నామా? ఈవేళ మైనార్టీల కాలేజీల్లో మిషనరీ కాలేజీలో బి.ఇడి సీట్లు కోసం డబ్బు తీసుకొని సీట్లు ఇస్తున్నారే, కొన్ని గవర్నమెంట్ సీట్లు అయితే, కొన్ని కోటా సీట్లు అయితే, కొన్ని ర్యాంక్ సీట్లు అయితే, కొన్ని డబ్బు ఇచ్చి ఇతర సబ్జెక్టులలో తీసుకొంటున్నారే, అక్కడ మెరిట్ అక్కరలేదా? అక్కడ టెక్నికల్‌గా మెరిట్ అక్కరలేదా? వృత్తి విద్యా కోర్సుల్లో మెరిట్ అక్కరలేదు కాని కేవలం మెడిసిన్‌లో మెరిట్ కావాలా? ఆరు నెలల కోచింగ్‌తో 80 వేలు డబ్బు కట్టి కొన్న దాంట్లో మెరిట్ అవసరం లేదా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా. నేను ఏదో రాజకీయాల్లో హడావుడిగా వుండి, పిల్లలు ఇద్దర్ని కోచింగ్‌కి ప్రిపేర్ చేయలేదు. డబ్బు కట్టలేదు. ఏదో వ్రాశారు. అయితే ర్యాంక్ చాల వచ్చింది కాని దగ్గరి వరకు రాలేకపోయారు. "మెరిట్ ఉన్న పిల్లలు కాదు, డబ్బు ఇచ్చి చదువుకొన్న చదువు" అని పాపం వెంకటేశ్వరరావుగారు అంటున్నారు. అసలు మెరిట్ లేకుండా కాదు, మెరిట్ ఉండాలి. ఇదివరకన్నా సీట్లు ఎక్కువైనపుడు, ప్యానల్ ప్రకారం, మెరిట్ ప్రకారం సీట్లు వస్తాయి అని చెప్పి ఈ మెరిట్‌నే ప్రాతిపదికగా తీసుకోవాలి. ఈవేళ రిజర్వేషన్లు ఉన్నాయి. రిజర్వేషన్లకు నేను వ్యతిరేకిని కాను. రిజర్వేషన్లు ఉండవలసిందే. అయితే రిజర్వేషన్లో మనం ఏమి చూస్తున్నాం? కులాన్ని ప్రాతిపదికగా తీసుకొన్నాం. కులాన్ని ప్రాతిపదికగా తీసుకొని, 45, 50 శాతం మార్కులు

ఉంటే అతను డాక్టరు చదువుతున్నాడు. ఇక్కడ మెరిట్‌ను తీసుకోకుండా, కులాన్ని ప్రాతిపదికగా తీసుకొని, ఎంట్రన్స్ అంటున్నాం. ఎంట్రన్స్ కోచింగ్‌లో కూడ మనం కులాన్ని ప్రాతిపదికగా తీసుకొని సీట్లు ఇస్తున్నాం. అప్పుడు మెరిట్ ఏమి అయింది? దాని జోలికి పోతే ఇంకా రాజకీయం అవుతుంది. కాబట్టి దాని జోలికి పోను. కాని మన సమాజం వెనుకబడిన వర్గాలను విద్యాపరంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఉద్యోగాలలో ఏ విధంగా రిజర్వేషన్లు పెట్టామో, అదే విధంగా వాళ్ళకు కూడా మార్కుల ప్రాతిపదిక తీసుకొంటే న్యాయం ఉంది అని చెప్పి న్యాయం చేస్తున్నాం. అట్లాగే, ఈ ఎంట్రన్స్ మార్కుల వరకే తీసుకోవాలంటే వారికి చాల అన్యాయం జరుగుతుందే అనే దానితో ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. పాస్ చేయించడం జరిగింది. దురదృష్టవశాత్తు కొన్ని స్వార్థపరశక్తులు కోర్టుకు వెళ్ళడం వలన కొన్ని గందరగోళ పరిస్థితులను రాజకీయాలకు ఉపయోగించడం వలన ఈ ప్రభుత్వం మీద బురద చల్లాలనే అపవాదు చేయడం వలన, ఆ వాదించే వాళ్ళు ఒక వైపు నుండే వాదించడం వలన, ఈ పిల్లలకు ఇక్కడ చదువుకోవడానికి అవకాశం కల్పించాలనే ఆలోచన, మాట్లాడే శక్తి కొంత మందికి తక్కువగా ఉండడం వలన న్యాయస్థానం తీర్పు ఈ విధంగా వచ్చింది అని నేను భావిస్తున్నాను. ఈ తీర్పును శిరసావహించాలంటారు అందరు. నేను శిరసావహించకుండా ఎదురు తిరిగే దానిని కాదు. ఈ తీర్పు కారణంగా అనేక మంది తల్లిదండ్రులకు, బిడ్డలకు ఆవేదన కలిగి, మళ్ళీ ఈ రాష్ట్ర విద్యార్థులు, ప్రజలు పెట్టె, బేడా పట్టుకొని ఇతర రాష్ట్రాలకు పోయే పరిస్థితి, తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదువుకొనే పరిస్థితి ఏర్పడింది. ఈ రాష్ట్రంలో పేద, బలహీన వర్గాలకు చెందిన 1000, 1200 మంది చదువుకొనే అవకాశం లేకుండా ఆ పుణ్యాత్ములు పుణ్యం కట్టుకొన్నారు. నేను వారికి ఏ విధంగా జోహార్లు అర్పించాలో అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు ఒక మంచి పని చేయాలనుకొన్నారు. దానికి పరిస్థితులు అనుకూలించలేదు. అంతేకాని, కేవలం మెడికల్ కాలేజీల విషయంలో రాజీనామా చేయాలని, కోర్టు తీర్పు ప్రకారం రాజీనామా చేయాలని కోరడం ఉచితం కాదు. కోర్టు తీర్పు ప్రకారం ఎవరు రాజీనామా చేశారో ఒకసారి మీరు ఆలోచించండి. ఇందాకా రంగారావుగారు చెప్పినట్లు, టెలిఫోన్లు ఫ్యాక్టరీ విషయంలో కాని, నాదారం, గండిపేట కుటీరాల విషయంలో కానివ్వండి. కర్షకపరిషత్ విషయంలో కానివ్వండి – ఛీ ఛీ ఛీ అని ఛీ కొట్టినా, అడ్డంగా, నిలువుగా వాతలు పెట్టినా రాజీనామా చేయని వారికి రాజీనామా చేయమని అడిగే హక్కు లేదు. ఇంకెవరైనా చెప్పితే మేము వింటాము. దయచేసి రాజీనామా చేయమని వారిని అడుగవద్దు. మా ముఖ్యమంత్రిగారు ఒక మంచి పని చేయాలనుకొన్నారు. అనుకూలించ లేదు అనే బాధతో మీ దగ్గర నుండి సెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):- ఇందాక రాజకుమారిగారు మాట్లాడుతూ అన్ని పార్టీలూ ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళి మెడికల్ కాలేజీలకు దరఖాస్తు పెట్టుకున్నారు అన్నారు. అది వాపసు తీసుకోవాలి. రికార్డుల నుంచి తొలగించాలి. మా పార్టీ మాత్రం 12·50 మ.

వెళ్ళలేదని మనవిచేస్తున్నాను. ఇది రుజువు చేస్తే ఆమె రాజీనామా యివ్వాలి అధ్యక్షా. ఇది మాత్రం చాలా పొరపాటు అధ్యక్షా. ఎవరు యిచ్చారో స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. బి.జె.పి. అనో కమ్యూనిస్టు పార్టీ అనో, సి.పి.ఐ. అనో, సి.సి.ఎం. అనో, తెలుగుదేశం అనో ప్రత్యేకించి చెప్పాలి గాని యిలా సభను తప్పుదోవ పట్టించడం న్యాయం కాదు. మంచి విధానం కాదు. ఇది రికార్డుల నుంచి తొలగించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కండెమ్ చేశారు కదా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- చాలా పార్టీలు లెటర్సు యిచ్చినట్లు సాక్ష్యాలున్నాయి. వ్రాతపూర్వకంగా సంతకంతో సహా. ఆయన పార్టీ యిచ్చివుండక పోవచ్చు. బి.జె.పి. అని నేను అనలేదు. అయినా అన్ని పార్టీలూ అన్న మాట వెనక్కు తీసుకుంటున్నాను. చాలావరకు పార్టీలు లెటర్సు యిచ్చాయని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది స్వీపింగ్ రిమార్కమ్మా. చాలా ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయమ్మా. XXX అన్న మాట ఎక్స్‌పంజ్ చేస్తున్నాను, అది వేగ్‌గా వుంది కాబట్టి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరసిల్ల):- అధ్యక్షా, గౌరవనీయులు నన్నపనేని రాజ కుమారిగారు మాట్లాడుతూ అన్ని XXX అని అన్నారు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది తీసేశాము కదా? అది రికార్డుల్లో లేదు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- తీసివేయడం కాదు సార్. ఆ రకమైన ఆరోపణ సరైనది కాదు. ఫలానా రాజకీయపార్టీ, ఫలానా రాజకీయనాయకుడు అనాలి గానీ స్వీపింగ్ మొత్తంగా అనకూడదు. తెలుగుదేశం పార్టీమీద ఆమె ఏమి అంటున్నదో తెలియదు కాని ఈ రకంగా ఆరోపణ సరైనది కాదు. తొలగించడం కాదు, ఉపసంహరించుకోవాలి. అధ్యక్షా, ఈ రోజు క్యాపిటేషను ఫీజుకు సంబంధించి హైకోర్టు యిచ్చిన తీర్పుకు సంబంధించి మీరు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. అయితే ఈ క్యాపిటేషను ఫీజు వసూలు చేయడానికి చట్టానికి సవరణ చేసినప్పుడు మంత్రి రోశయ్యగారు ముఖ్యమంత్రి పక్కన ప్రవేశపెట్టినపుడు మొట్టమొదటగా ఈ శాసన సభ నుంచి నిరసనగా వాక్ అవుట్ చేసింది నేను ఒక్కడిని మాత్రమే. ఈ రోజు మెడికల్, డెంటల్, ఇంజనీరింగ్, వృత్తికళాశాలల గురించి హైకోర్టు యిచ్చిన తీర్పు చాలా బ్రహ్మాండమైనదనీ, ఉత్తేజకరమైనదనీ అంటున్నారు. అది ఘన విజయమని ఒకరంటే మరొకవైపు సంపూర్ణ విచారకరమని అంటున్నారు.

---

XXX Expunged as ordered by the Chair.

ఈ సందర్భంగా చెప్పేది ఒక్కటే. ఇంకా కొద్ది కాలంలోనే మరో ఉన్నతమైన, భారతదేశంలోనే పెద్దదైన న్యాయస్థానం ... అనగా సుప్రీం కోర్టులో మరొక తీర్పు దీనికి వ్యతిరేకంగా వచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ రోజు ఈ సామాజిక పరిస్థితులలో మొత్తం డబ్బు గలవారు హైకోర్టులో గాని, సుప్రీం కోర్టులో గాని ఏ రూపంలో అయినా తమకు అనుకూలంగా మార్చుకోగలిగిన శక్తి వుంది. ఈనాడు పాలకవర్గం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా హైకోర్టు యివ్వలేదు, రేపు సుప్రీం కోర్టు కూడ యివ్వదు. ఈ రోజు ఈ హైకోర్టులో ఓడిపోయినదానిని మళ్ళీ సుప్రీం కోర్టులో గెలిపించుకున్నా ఆశ్చర్యం లేదు. అందుకని ఈనాడు పాలకవర్గాలు ఎంత అవినీతితో దుర్గంధం కొడుతున్నాయో హైకోర్టు, న్యాయస్థానాలు కూడ అందులో భాగాలే కాని, అతీతం కాదు. అందుకని నేను హైకోర్టు తీర్పు సంపూర్ణంగా బ్రహ్మాండమైన తీర్పు అని అనడం లేదు. అయితే ఇలాంటి పరిస్థితులలో హైకోర్టు యిప్పుడున్న ఈ పరిపాలనా వ్యవస్థపై 200 పేజీల జడ్జిమెంటు యిస్తూ, ప్రతి పేజిలో కూడ చీఫ్ మినిస్టరును, కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్సును, బ్యూరోక్రాటిక్ యంత్రాంగాన్ని అన్ని రకాలా దుయ్యబట్టింది. అందువల్ల ఈ రోజు హైకోర్టు యిచ్చిన తీర్పు ప్రైవేటైజేషనుకు వ్యతిరేకంగా కాదు. ప్రైవేటిషేషనును ఒక్క మాట కూడ అనలేదు. అధ్యక్షా, ఒక చిన్నమాట. దీనికి రూట్సు యిక్కడ కాదు వుండేది. పాలక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావిధానంలో 30 సంవత్సరాలుగా మనం పరిశీలన చేస్తే ఎలిమెంటరీ, హైస్కూలు, కాలేజీల్లో గాని గవర్నమెంటు ఆధ్వర్యాన నడుస్తున్న విద్యాలయాలలో గాని... అక్కడ చదువు రావడం లేదు. కాన్వెంట్లు, సూపర్ కాన్వెంట్లు అంటూ అనేకరకమైన ప్రైవేటు విద్యా సంస్థలు వెలిశాయి. వాటిల్లోనే చదువు వస్తుందని అందరికి తెలుసు. అక్కడికే వెడుతున్నారు. దీనిని గ్రాడ్యువల్‌గా సిస్టమేటిక్‌గా దిగజార్చారు. ఈ రోజు జీరో క్లాసులో రికగ్నైజుడు కాన్వెంటులో చదివించాలంటే 5 వేలు, 10 వేలు క్యాపిటేషను ఫీజు. డబ్బు లేకుండా కాన్వెంటులో చదువుకోలేరు. ఈ రోజు పరిస్థితి .... 45 సంవత్సరాలుగా మీరు రిజర్వేషను అమలుపుతున్నా, కోటానుకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామంటున్నా భారత దేశ వ్యాప్తంగా నూటికి 65 మంది చదువు రానివారే. అందులో వారందరూ షెడ్యూల్డు కాస్టు, ట్రైబు, బి.సి.లే ఎక్కువ మంది. అందువల్ల ఈనాడు పైన కూర్చుని ప్రైవేటు కాలేజీలు యివ్వడం సరైందా కాదా అనేది ఆలోచించే ముందు ఎలిమెంటరీ ఎడ్యుకేషను మొదలుకొని ఉన్నత విద్య వరకు ప్రైవేటు రంగంలో జరుగుతూ కొమ్మలు పట్టుకున్నంత మాత్రాన సరిపోదు. రాజకుమారిగారు తమ బిడ్డలకు లక్షలూ, కోట్లు ఖర్చు పెట్టి ఎక్కడో చదివించుకోవచ్చు. మన బిడ్డల గురించి కాదు. దేశంలో రాష్ట్రంలో ప్రజలందరూ చదువుకోడానికి అవకాశాలు వున్నాయా? అందుకని ఈ మెడికల్, డెంటల్, ఇంజనీరింగు కాలేజీలు ప్రభుత్వ రంగంలో పెట్టాలి గాని, ప్రైవేటు రంగంలో పెట్టకూడదు. ప్రభుత్వ రంగంలో పెట్టడానికి డబ్బులు లేవంటున్నారు. ఎందుకు డబ్బులు లేవు? ఎక్కడికిపోయింది డబ్బంతా? ఈ రోజు హైదరాబాదే కాదే అనేక నగరాలలో 25 సంవత్సరాల నుంచి

వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

ఆకాశాన్నంటే మేడలు కడుతున్నారు. ఎక్కడినుంచి వచ్చిందీ డబ్బంతా? మీరే చెబుతున్నారు,
బడ్జెటులో అంగీకరిస్తున్నారు. రెండు లక్షల కోట్ల రూపాయల నల్లడబ్బు ఈ దేశంలో
రిజర్వు బ్యాంకులో చెలామణి అవుతోందని. ఈ నల్లడబ్బును వెలికి తీసి లాగడానికి అవకాశం
లేదా? మీకా శక్తి లేదా? బైటి ప్రపంచంలో, ధనవంతుల వద్ద ఉన్న నల్ల డబ్బు సంగతి
చూసే ముందు ఈ రోజు చిత్తశుద్ధితో ఈ అసెంబ్లీ సభ్యుడిగా రావడానికి ముందు అతని
ఆస్తి ఎంత, తర్వాత అతని ఆస్తి ఎంత; మంత్రి కాకముందు ఆస్తి ఎంత, తర్వాత ఎంత;
ముఖ్యమంత్రి కాకముందు ఆయన ఆస్తి ఎంత, తర్వాత ఎంత చూడాల్సిన అవసరం ఉంది.
అధ్యక్షా, చిత్తశుద్ధి వుంటే, ఈ శాసనసభలో వుండే ధనవంతుల డబ్బు లాగితే దానితో
అనేక ఇంజనీరింగు, డెంటల్ కాలేజీలు కట్టుకోవచ్చు. అలా కాకుండా దేశంలో వుండే
డబ్బంతా, ఏదో ఒక రూపంలో అనేక రకాల అపసవ్య మార్గాలలో మొత్తం రాజకీయ
పార్టీలలో వుండే వాళ్ల దొంగ డబ్బు మనం చెలామణిలోకి తెస్తే ... ఊరికే ఉపన్యాసాలు
యిస్తే లాభం ఉందా? ఆ చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుంటే; మొట్టమొదట వాళ్ళు
అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుంచో, వరల్డు బ్యాంకు నుంచో, ఐ.ఎం.ఎఫ్ నుంచో
వాళ్ల షరతులకు అంగీకరించి పరిశ్రమలను, విద్యను, వ్యవసాయ రంగాన్ని అన్నిటినీ
1·00 ప్రైవేటు రంగానికి అప్పచెప్పడానికి, యివ్వడానికి అంగీకరించారు. లేకపోతే ఈ దేశంలో
మ· మొత్తం అన్నింటినీ ప్రైవేటు రంగానికి, ఒక జపాన్‌కో, మరొక అమెరికాకో, లేకపోతే
ఇంగ్లాండ్ వాళ్లకో ఇటలీవారికో యివ్వడానికి పాలకవర్గంలో దీనిలోపల ఉన్న మూలాన్ని
కాంగ్రెస్ పార్టీలో వున్న ఎస్.సి; ఎస్.టి., బి.సి. శాసనసభ్యులు ఆలోచించవలసిన
అవసరం ఉంది. చిత్తశుద్ధి ఉంటే ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా జీరో క్లాస్ మొదలు ఉన్నత
స్థాయి వరకు ప్రైవేటు రంగంలో విద్య నడిపితే మంచిదే. చదువుకోడానికి అవకాశం
ఏర్పడుతుంది. అందుకని అధ్యక్షా, దీంట్లో కూడా స్పష్టంగా ఈ జడ్జిమెంట్‌లో, చెప్పడం
జరిగింది. ఈ రోజు ఈ సవరణ ద్వారా రిజర్వేషన్‌లకు తిలోదకాలు యిచ్చారు; అని
స్పష్టంగా చెబుతున్నాను. వీళ్ళు రిజర్వేషన్‌కు వ్యతిరేకం. అంతేకాదు మెడికల్, డెంటల్
కాలేజీలు యిచ్చినందువలన మొత్తం పై నుండి క్రింది స్థాయి వరకు ఏర్పడిన పరిస్థితి
ఆసాంతం చూస్తే, జడ్జిమెంట్ వచ్చిన తరువాత ఏ మాత్రం అయినా ప్రజాస్వామిక విలువలు
అనేవి ఉంటే ప్రజాస్వామిక విలువల ప్రకారం మెజారిటీ, మైనారిటీ ఉండదని కాదు. ఈ
రోజు శాసనసభలో సభ్యులుగా ఎన్నికయిన వారు ఏ సారాయి మీద, ఏ కల్లు మీద ఏ
బ్రాందీ మీద కుల, మత ప్రాంతీయ తత్వాల మీద గెలిచిన వారే చాలా మటుకు వున్నరనే
విషయం – 150 మంది వున్నారు, 170 మంది వున్నారు అనేది సమస్య కాదు, నైతిక
విలువలు పోయాయి. ప్రజాస్వామిక విలువలు దగ్ధం అయినాయి. హైకోర్టు తీర్పు
వచ్చిన తరువాత ఒక క్షణం కూడా ఆ కుర్చీలో కూర్చునే అర్హత లేదు. మినిష్టర్లకు
కూడా అర్హత లేదు. ప్రజాస్వామిక విలువలు దిగజార్చారని ప్రజలు ఆలోచిస్తున్నారని,
పార్లమెంటరీ ప్రజాస్వామికం నాటికి నూరుపాళ్ళు ఫెయిల్ అయిందని సమాజ శాస్త్రజ్ఞులు
చెబుతున్న ఈ సమయంలో ఇంకా కూర్చుని మాకు మెజారిటీ ఉందని అనుకోవడం సరైనది

కాదు. ఒక విషయం చంద్రబాబునాయుడుగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ రోజు జనార్ధనరెడ్డిగారు కానీ ఏ మంత్రివర్గం కానీ రాబోయే వారు కానీ ఇంత ఘాతుకం చేసిన వాళ్ళ ఐపిసి 121 (ఎ) 121, 122, 132, 124 క్రింద అరెస్టు చేసి దేశద్రోహులుగా ప్రకటించాలి. వాళ్ళ రాజీనామా చేయడం కాదు. ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి. దీనికి కారకులు అయిన ముద్దాయిలను 121 (ఎ) దేశద్రోహ సెక్షన్ క్రింద పెట్టి యాక్షన్ తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు:– అధ్యక్షా, చరిత్రాత్మకంగా హైకోర్టు యిచ్చిన తీర్పుకు మొదట హైకోర్టు జడ్జీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను మొదటినుంచి 50 పర్సంట్ రిజర్వేషన్ విషయంలో మీరు 50 పర్సెంట్ పెడితే మిగతా 50 పర్సెంట్ ఉండ దంటున్నారు అని నేను మొదటినుండీ ప్రభుత్వాన్ని అడుగుతూనే వస్తున్నాను. పేద ప్రజలకు దీని ద్వారా ఎంతో అన్యాయం జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు అనే విషయం సభాదృష్టికి, ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. అయితే మరి దిక్కులేనివాళ్లకు దేవుడే దిక్కు అన్నట్లుగా ఖచ్చితంగా, కోర్టు ముందుకు వచ్చి ఈ జి.వో. రద్దు చేయడమే కాక ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను మొత్తం కూడా తేట తెల్లం చేయడమే కాక జి.వోను రద్దుచేసిన పద్ధతి, పేదప్రజలకు ఎంతో మేలు చేసిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈనాడు ఈ జి.వోను రద్దుచేయడానికి, ఈ ప్రభుత్వం మీద ఈ విధమయిన స్ట్రిక్చర్స్ పాస్ చేయడానికి కారణం ఏమిటి? ప్రజలందరికీ తెలుసు. పత్రికలలో రాశారు. అందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు కూడా కొద్దిక్షణాల్లో వార్తలు అన్నట్లు ఈవేళో, రేపో రాజీనామా చేస్తున్నట్లు ఈనాడు అందరూ అనుకుంటున్నారు. అధ్యక్షా, వారే స్వయంగా హైకోర్టు తీర్పు వచ్చింది కాబట్టి – ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వం అనుసరిస్తున్న పక్షపాత ధోరణి గానే, బంధుప్రీతి గానే ఈ విధంగా చేయడం ఎందుకంటే డబ్బులు వారికి ముట్టినందువలన ఈ ప్రభుత్వం పని చేసినట్లు కనిపిస్తుంది తప్ప మరొకటి కాదు. జడ్జిమెంట్‌లో ఉన్న సారాంశం. కోర్టులో డైరెక్టుగా డబ్బులు తీసుకున్నారని చెప్పలేదుగానీ, బంధుప్రీతి, పక్షపాతం అంటే అర్థం ఏమిటి? రిజర్వేషన్‌లను పాటించకుండా, అమ్ముకోడానికి అవకాశం యిచ్చే పద్ధతిలో ఈ మీనింగ్ ఉంది. ఈనాడు ప్రజలు అర్థం చేసుకొన్న పరిస్థితి ఇది. అందుకని ముఖ్య మంత్రిగారు ఈ జడ్జిమెంట్ వచ్చిన తరువాత స్వయంగా వారంత వారే దిగిపోతే ఎంతో హుందాతనంగా ఉండేది. సంపాదించుకున్నంత సంపాదించుకున్నారు ఫరవాలేదు. దిగి పోవడమయినా సంతోషంగా దిగిపోతే బాగుండేది. ప్రజలు కూడా ఈ విధానం అనుసరించి నందువల్లనే మెడబట్టి గెంటేశారు, హైకోర్టు అర్బరు వస్తే మెడబట్టి గెంటేశారు అనే పద్ధతిలో వచ్చిందంటే చాలా హీనకరం అయిన విషయం.

నాలాంటి యువకులు, హరిజన కుటుంబంలో పుట్టి, ఇండిపెండెంట్‌గా గెలిచి, ఈ సభలో కూర్చొని వింటుంటే ఏ నీతిని ఈ సభలో పాటిస్తున్నారు అనుకుంటే ముఖ్యమంత్రి

స్థాయిలో ఉన్న పెద్దమనిషి ఎవరయినా నీతిని కాపాడవలసిన అవసరం ఉంది. ప్రజల ముందు తప్పు ఒప్పుకునే నైతిక సామర్థ్యం ఉండాలి. ఒప్పుకునేదానికి నైతిక శక్తి కావాలి. నైతిక శక్తి, నైతిక విలువలు పక్కకుపెట్టి — మహేంద్రనాథ్‌గారు ఆర్థిక శాఖామంత్రిగా ఉండగా రెండు మాటలు చెప్పారు. దేశంలో నైతిక దరిద్రులు, ఆర్థిక దరిద్రులు అని ఇద్దరున్నారని చెప్పారు. మరి ఈ ముఖ్యమంత్రిగానీ, ప్రభుత్వం గానీ నైతిక దరిద్రంతో పీడింపబడుతున్న విషయం గమనించాలి. ముఖ్యమంత్రిగారు స్వయంగా తమంత తాము జరిగింది బయటకు చెప్పుకోగలిగితే కొంత ఆలోచన చేయడానికి, ప్రజలలో కూడా ఫరవాలేదు ఏదో తప్పు చేశారు తెలవక అనుకోవడానికి అవకాశం ఉంది. తెలిసి తప్పు చేసి జడ్జిమెంట్ వచ్చినా సరే ఈ తప్పుచేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వం చేశారు; నేను చేసిన తప్పు ఏమిటి అని అంటే ఎంతో సిగ్గుపడవలసిన అవసరం ఉంది. ఇది చాలా సిగ్గు పడవలసిన విషయం. తెలుగుదేశం ప్రభుత్వం చేసింది కాబట్టి మేము కూడా చేస్తాము అంటే ఇందులో వున్న ఆలోచన ఏమిటి? తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. తెలుగుదేశం ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని మేము ముందుకు సాగుతున్నాము అనే పద్ధతిలో పోవడం మంచి పద్ధతి కాదు. ప్రజాస్వామిక బద్ధంగా మహాత్మాగాంధీ ఆలోచించిందీ, అంబేద్కర్ ఆలోచించిందీ, నెహ్రూ ఆలోచించిందీ కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ముందుకు సాగాలని. లాల్ బహాదూర్ శాస్త్రిగారు ఎక్కడో ట్రైన్ యాక్సిడెంట్ జరిగితే, రైల్వే మినిస్టర్‌గా వున్నప్పుడు ఎక్కడో జరిగిన దానికి ఆయన రాజీనామా చేసినట్లు విన్నాము. ఇది చరిత్ర పుటల్లో రాబోయే యువతరానికి మార్గదర్శక విధానంగా ఉండాలి గానీ స్వలాభాపేక్షతో రాజకీయాలు మలుపుకోవడం అనే విషయం మంచిది కాదు. అధ్యక్షా, ఒకమాట చెబుతున్నాను. మెడికల్ కాలేజీలు యివ్వడంలో మైనారిటీలకు కాలేజీ యిచ్చారా? హరిజను లకు కాలేజీ యిచ్చారా? కాలేజీ పెట్టుకునే వాళ్ళు చాలామంది వున్నారు. ఎవరికిచ్చారంటే రాజకీయంగా డబ్బులు పెట్టేవాళ్ళకు, సారా కంట్రాక్టర్లకు అవసరం ఉన్నప్పుడు బ్లాక్ మెయిల్ చేయగలిగిన వ్యక్తులకు యివ్వడం సమంజసం కాదు. మంత్రి రోశయ్యగారు వుండవచ్చు. వారికి ఎంతవరకు తెలునో తెలియదు గానీ ముఖ్యమంత్రిగారు దీనికి బాధ్యులు అని నా వాదన. ఈ క్యాబినెట్‌లో ముఖ్యమంత్రిగారు ఎవరికీ తెలియకుండా చేశారనే ప్రజలలో ఉన్న భావన. ఈనాడు స్వయంగా ముఖ్యమంత్రిగారు బాధ్యత వహిస్తూ స్వయంగా తాము ఈ సభకు వచ్చి తమ వలన కొంత పొరబాటు జరిగిందనీ, సేద ప్రజలకు తమ ద్వారా అన్యాయం జరిగిందని చింతిస్తూ, రాజీనామా చేయవలసిన అవసరం ఉంది.

1.10 మ. శ్రీ ఎ. మాధవరెడ్డి:— అధ్యక్షా, ఈ శాసనసభ సమావేశాలు మొదలైన రోజుల్లోనే ఈ ప్రభుత్వం నియమనిబంధనలకు నీళ్ళు వదిలి మెడికల్ కాలేజీలకు మంజూరు ఇవ్వడం జరిగింది. ఆ జి.ఓ.లు రద్దు చేయాలని మేము ఆ రోజు డిమాండు చేయడం జరిగింది. డిమాండు చేయడమే కాకుండా, ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు కూడా శాసనసభలో పెట్టాలని ఈ ప్రభుత్వాన్ని కోరినప్పటికి, అడిగినప్పటికీ, డిమాండు చేసినప్పటికి, ఎన్నిసార్లు

చెప్పినప్పటికి, చెవిటివాని చెవిలో శంఖం ఊదినట్లు ఉందే తప్ప, ప్రభుత్వం స్పందించని సందర్భంలోనే నియమనిబంధనలకు నీళ్ళు ఒదిలి ఈ రోజు మెడికల్ కాలేజి మంజూరుకు జి.వో.లు ఇచ్చారనే విషయం తేటతెల్లమవుతుందనే మీకు మనవిచేస్తున్నాను. ముఖ్యంగా, మీకు అందరికి తెలుసు, గత శాసనసభ సమావేశాలలో ఇదే ముఖ్యమంత్రిగారు ఒక ప్రశ్నకు అనుబంధ ప్రశ్నగా – అయ్యా, ప్రైవేటు విద్యాలయాలకు సంబంధించి ప్రశ్న వేసినప్పుడు మీకు ఆంధ్రరాష్ట్రంలో ప్రైవేటు మెడికల్, ఇంజనీరింగు కాలేజీలు ఏమైనా మంజూరు ఇచ్చే ఆలోచన ఉందా అని ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌ను చూసి అడిగిన సందర్భంలో, ఆ రోజు చాలా సంతోషంతోటి, ఉత్సాహంతోటి, రెడీగా, ఇవ్వాలనుకుంటున్నాం అని ఆయన చెప్పడం జరిగింది. చెప్పిన 15 రోజులలోపలే శాసనసభలో మరో ఎమెండ్‌మెంట్ సెక్షన్ 3–ఎ తీసుకువచ్చిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అయితేనేమి, ప్రతిపక్షపార్టీ శాసనసభ్యులైతేనేమి, అందరు కూడా ఈ ప్రభుత్వాన్ని, ఈ అమెండుమెంటు తీసుకురావడం మంచిది కాదు, ఇది కేవలం మీ స్వార్థం కోసమో స్వార్థ ప్రయోజనాల కోసమో మీరు ఈ అమెండ్‌మెంటు తీసుకొస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదు, ఇది మీరు మిస్–యూజ్ చేస్తారు, ఇది మీరు స్వార్థం కోసం వాడుకోబోతారు అని మేము హెచ్చరించడం జరిగింది. ఆ రోజు మేము క్లియర్‌గా చెప్పాము, మీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలుగాని, ఇంజనీరింగు కాలేజీలుగాని మంజూరు చేయాలంటే, ప్రభుత్వపరంగా వెనుకబడ్డ ప్రాంతాలు చూసుకుని, అనుమతి ఇవ్వండి, గత తెలుగుదేశం ప్రభుత్వంలో మేము కొన్ని మంజూరు చేయడం జరిగింది. వాటిని అమలుపరచండి అని ఆ రోజు ప్రభుత్వాన్ని మేము అడగడం జరిగింది. అయినప్పటికి కూడా, బలవంతంగా, మెజారిటీ ఉన్నది కాబట్టి, ఎమెండ్‌మెంట్ ఆ రోజు చేయడం కూడా జరిగింది అని మీకు మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి ఎంత తొందర అంటే, వీలైనంత తొందరగా మంజూరు చేసుకోవాలి, సంపాదించుకోవాలి, ఆస్తులు పెంచుకోవాలనే ఆలోచనతోటి వెంటనే మే 22, 1992 నాడు జి.ఒ. కూడా విడుదల చేశారు. అదే విధంగా మెడికల్ కాలేజెస్ కోసం 25 మే, 1992 నాడు అప్లికేషన్సు కాల్ ఫర్ చేశారు. అప్లికేషన్లు స్వీకరించె ఆఖరు తేది 8–6–92. ఎక్స్‌పర్ట్ కమిటీ కన్‌స్టిట్యూటెడ్ ఆన్ 6–6–92. అదే కాకుండా, ఎక్స్‌పర్ట్ కమిటీ పరిస్థితి చూసినట్లయితే, వాళ్ళ గైడ్‌లైన్స్ ఫ్రేం చేసింది; 22–6–92 అయితే, ముఖ్యంగా అంత క్రితమే కృష్ణారామగారు 16 నుంచి 18 వరకు ఇన్‌స్పెక్షన్ కోసమని వెళ్లి, 2 రోజుల్లో 8 కాలేజీలు ఇన్‌స్పెక్షన్ చేయడం జరిగిందని కూడా, ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను. వాళ్ళు పెట్టిన కండిషన్స్ ఏమిటంటే డిపాజిట్ ఒక కోటి రూపాయలు కట్టాలని, బ్యాంకు గ్యారంటీ ఒక కోటి రూపాయలు కట్టాలని, ఎవిడెన్సు ఫర్ ఫైనాన్స్ లిక్విడిటీ 4 కోట్లు, లాండ్ 60 ఎకరాలు కావాలని, కూడా ఆ ఎక్స్‌పర్ట్ కమిటీలో వారు ఆ విధమైన కండిషన్సు పెట్టారని కూడా, ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. ఇక్కడ కూడా, కొందరు బ్యాంకు డిపాజిట్లు చేయనప్పటికి, మరి కొందరు వాస్తవానికి భూమి చూపించనప్పటికి, భూమి లేనప్పటికి కూడా, వారు నియమ నిబంధనలకు నీళ్ళు ఒదిలి

 వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

వారి స్వార్థం కోసం, వాళ్ల పార్టీకి సంబంధించిన యం.పి.లకు, మంత్రులకు, శాసన సభ్యులకు, డబ్బులు ఇచ్చిన వాళ్లకు మెడికల్ కాలేజెస్ ఇవ్వాలనే దురుద్దేశ్యంతోటే ఆ రోజు 12 మెడికల్ కాలేజీలు, 8 డెంటల్ కాలేజీలు మంజూరు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.

అధ్యక్షా, అదే విధంగా ఈ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం మొదటి నుంచి కూడా గత 3 సంవత్సరాల క్రితం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి, అబద్ధాలు చెప్పి, వాగ్దానాలు చేసి, కండ బలంతోటి, ధన బలం తోటి, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, హామీలను కూడా అన్నిటినీ మరచిపోయి, ఈ రోజు అవినీతి కుంభకోణాలలో కూరుకుపోయిందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఈ ముఖ్య మంత్రిగానీ, మంత్రులు గానీ, ఒకటే అనుకుంటున్నారు. ప్రజలు మాకు ఏదో అధికారం ఇచ్చారు, మాకు ఇష్టం వచ్చింది చేస్తాము, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరనే అనుకుంటున్నారు. అంటే వాపును చూసి బలుపు అనుకుంటున్నారు. అది కేవలం వాపు మాత్రమేనని, బలుపు కాదని, ఈ కాంగ్రెస్ నాయకులకు మనవిచేస్తున్నాను. అధ్యక్షా, మీరు మెడికల్ కాలేజీలు ఇచ్చింది ఎవరికి అంటే, 'జనప్రియ' వారికి. మరి 'జనప్రియ' వాస్తవానికి, ఆ రోజు చెప్పాము, అయ్యా. ఈ 'జనప్రియ' ఎప్పుడు పుట్టింది? ఈ ఇన్‌స్టిట్యూషన్ ఎప్పుడు రిజిస్ట్రేషను చేశారంటే, మరి మే నెలలో రిజిస్ట్రేషన్ చేశారు. ఆ రోజు అడిగాము, ఇది ముఖ్యమంత్రికి సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్ మరి ఈ విధంగా నియమనిబంధనలకు నీళ్లు ఒదిలి ఇవ్వడం మంచిది కాదని అంటే, ముఖ్యమంత్రిగారు ఆ రోజు స్టేట్‌మెంటు ఇచ్చారు. అయ్యా, నాకు ఏమీ సంబంధం లేదు ఇందులో నా బంధువులకు కూడా ఏమీ సంబంధం లేదు అని XXX అడారు. ఈ రోజు, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో అనేక XXX ఆడి, ప్రజలను నమ్మింపచే ముఖ్యమంత్రి ఎవరైనా ఉంటే, అది జనార్ధనరెడ్డిగారేనని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– XXX అనే మాట తీసెయ్యండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వినండి అధ్యక్షా, వాస్తవానికి 'జనప్రియ'లో ఆయన అన్నగారు సెక్రటరీ. మరి రాజ్యలక్ష్మిగారు, ఆయన భార్య ట్రెజరర్. కొడుకు డైరెక్టర్. ఇవన్నీ కూడా ఉన్నాయి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మాధవరెడ్డిగారు, రెపిటీషన్ అంటారా, లేకపోతే క్రొత్త పాయింటు ఏమైనా ఉందా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను చెప్పేది అది కాదు అధ్యక్షా, కోర్టు జడ్జిమెంటును చెప్పారు. వాస్తవానికి, .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడు చెప్పింది అదే. కొత్త పాయింట్లు ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారు చెప్పిందే వినమంటారా సర్? నన్ను చదవనివ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు చెప్పిందే వినక్కర లేదు. రెపిటీషన్ కాకుండా, క్రొత్త పాయింటు ఉంటే చెప్పండి. క్రొత్త పాయింటు ఉంటే, ఎన్ని పాయింట్లు అయినా కాని చెబితే, రెండు గంటలు కాదు, నాలుగు గంటలు అయినా కాని ఇస్తాను చంద్రబాబు నాయుడుగారు చెప్పిందే మీరు రిపీట్ చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఈ ముఖ్యమంత్రిగారికి మేము, శాసన సభలో అన్ని ప్రతిపక్షాలవారు డిమాండు చేశాము, అన్ని విద్యార్థి సంఘాలు డిమాండు చేయడం జరిగింది. అయ్యా, మీరు ఈ జి.ఓ లను రద్దు చేసుకోవాలని చెప్పాము 12 మెడికల్ కాలేజీలు, 8 డెంటల్ కాలేజీలు కేవలం డబ్బులు తీసుకుని, మీ రాజకీయ నాయకులకు, యం.పి.లకు, శాసనసభ్యులకు ఇచ్చారు. అదే విధంగా పార్టీలు మార్చిన వాళ్ళకు, తెలుగుదేశం పార్టీని చీల్చి, 6 గురు యం.పి.లు వెళ్ళిపోయిన సందర్భంగా ఎవరో కన్న బిడ్డను, ఎవరో ఎత్తుకుని ముద్దుపెట్టుకున్నట్లు, ఈ రోజు భూపతిరాజు విజయకుమార్ రాజుకు కూడా ఒక కాలేజి ఇచ్చారు అనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ కాంగ్రెసు పార్టీ వాళ్ళెవరికి మెడికల్ కాలేజీలు, డెంటల్ కాలేజీలు ఇచ్చారో ఏమి చేశారో అనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను మరి వాస్తవానికి, మెడికల్ కాలేజెస్ కోసం 57 మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు. అదే విధంగా డెంటల్ కాలేజీల కోసం 45 మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు. మొత్తం 95 అప్లికేషన్లు మెడికల్ కాలేజీలు కావాలి, దానికి కావలసిన సదుపాయాలు అన్నీ కూడా మేము కల్పిస్తామని కూడా వారు కోరినప్పటికి, కూడా, ఏ మెడికల్ కాలేజీ గాని, ఏ డెంటల్ కాలేజీగాని, మరి కనీసం నోట్ ఫైల్లో వ్రాయకపోవడం, కేవలం వారికి అవసరం ఉన్నవారికోసం ఆ 24 కాలేజీలు శాంక్షన్ చేయడం జరిగింది. ఎక్స్పర్ట్ కమిటీలో సభ్యుల నియామకం కూడా, వారు దురుద్దేశ్యం తోటే, వారు ఎట్లా చెబితే అట్లా వినే వాళ్ళనే ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వినేవాళ్ళనే వారు రికమెండ్ చేయమన్నది చేసేవాళ్ళనే సభ్యులుగా నియమించడం జరిగిందని ఈ సభకు మనవిచేస్తున్నాను. మరి వాస్తవానికి, మిగతా కాలేజీల గురించి, వాళ్ళు పేర్కొనడం జరగ లేదు. ఎంతోమంది మెడికల్ కాలేజీల కోసం అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఆంధ్రమహిళా

సభలో 250 బెడ్స్ ఉన్నాయి· మెడిసిన్ కాని, సి·డి·ఆర్· కాని, మెడ్‌సెట్ కాని, నిమ్స్ కాని, అదేవిధంగా కాకినాడలో కాని, హైదరాబాదులో కాని ఎడ్యుకేషనల్ సొసైటీ కాని, సాయి కిడ్నీస్ సెంటర్ కాని, సూపర్ స్పెషాలిటీస్ ఆసుపత్రి కాని, తణుకు, ముళ్లపూడి సంస్థ వారు, వారందరు కూడా అప్లికేషన్సు పెట్టుకున్నారు· ఆ సంస్థల గురించి ఎంక్వైరీ చేయడం గాని, ఇన్‌స్పెక్షన్ చేయడం గాని ఏ మాత్రం కూడా చర్చించకపోవడం, మాట్లాడకపోవడం, కాని జరిగింది· ఈ ప్రభుత్వానికి మొదటి నుంచి కూడా, దురదృష్టం ఏమిటంటే వాళ్ల వాళ్లకు ఇవ్వాలనే దుర్బుద్ధితోటే మరి ఆ కాలేజీలను ఇవ్వడం జరిగింది· అని, మీకు ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను· ముఖ్యంగా, ఈ ప్రభుత్వాన్ని మేము మొదటినుంచి అడుగుతున్నాను· గత 3 సంవత్సరాల నుంచి కూడా చెబుతున్నాము· అయ్యా, అవినీతి కుంభకోణాలలో కూరుకుపోతున్నారు, అది మంచి పద్ధతి కాదు, ముఖ్య మంత్రి జనార్ధనరెడ్డిగారు గాలక్సీ గ్రానైట్ వాళ్ల కొడుక్కు ·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— అవన్నీ ఎందుకండీ ఇప్పుడు?

శ్రీ ఎ· మాధవరెడ్డి:— అధ్యక్షా, గాలక్సీ గ్రానైట్ వాళ్ల కొడుక్కు రు· 3500 కోట్లకు సంబంధించినది ఇచ్చినటువంటి జీ·ఓ·లు రద్దు చేయించారు· సర్, ఆ రోజు కూడా జి·ఒ·లు రద్దు చేయించడం జరిగిందని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను· అంతే కాకుండా, నేను చెప్పడం కాదు సర్, మీ కాంగ్రెసు శాసనసభ్యులే స్టేట్‌మెంట్ ఇచ్చారు· ముద్రగడ పద్మనాభం స్టేట్‌మెంట్ ఇచ్చారు, ఈ ముఖ్యమంత్రికి రోజుకు కోటి రూపాయలు టిఫిన్ ఉంటేనే టిఫిన్ చేస్తారు, లేకుంటే ఆయనకు నిద్ర కూడా పట్టదని ఆయన చెప్పారని మీకు మనవిచేస్తున్నాను·

(అంతరాయం)

1·20 అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా సొలిసిటార్ జనరల్ ఓపీనియన్ కూడా
మ· తీసుకొన్నారు· సి·యం· షుడ్ రిజైన్ అని వాళ్ళు ఒపీనియన్ ఇవ్వడం జరిగింది· జడ్జిమెంట్ వచ్చినప్పటికీ ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిగారు కుర్చీని పట్టుకొని వేలాడడం జరుగుతోంది తప్ప వదిలి పెట్టడం జరగడం లేదు· ఇప్పటికి కూడా నేను మనవిచేస్తున్నాను ఇందులో మంత్రిగార్కి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారికి అదే విధంగా రోశయ్యగారికి సంబంధం ఉందని, రోశయ్యగారు ఎందుకు ఆ రోజు శాసనసభలో చెప్పారు, నేను కామా, ఫుల్‌స్టాప్‌లు చూడకుండా గుడ్డిగా సంతకాలు పెట్టాను అని మరి ఏమీ చూడలేదు అని· నేను అవేది ఏమంటే మంత్రులు, కామా, ఫుల్‌స్టాప్ ఏమీ చూడకుండా సంతకాలు పెడితే — ఈ గతి ఈ రాష్ట్రానికి పడితే ఈ రాష్ట్రాన్ని కూడా అమ్ముకుంటారు·

శ్రీ కె· రోశయ్య:— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్· నేను ఫైల్ ఇలా నడిచిందనే మాట చెబితే గౌరవసభ్యులయినటువంటి ఏ· మాధవరెడ్డిగారు గుడ్డిగా గుడ్డిని అని

రికార్డ్‌లోకి వెబుతారండి. నాకు గుడ్డితనము రాలేదు, ఇంకా ఏమీ చత్వారం రాలేదు, గొంతు కీరబోలేదు, నాకు ఏమీ రోగం రాలా, నేను శుభ్రంగా ఫైల్ చూసి రొటీన్ మానర్‌లో ఫైల్ ఏలా నడపాలో ఫైల్ పోయిన పద్ధతి చెప్పా. గుడ్డిగా అంటారేంటి? ఫైల్ చూడకుండా పంపారు అనండి దటీజ్ యువర్ రైట్. ఇష్టం వచ్చినట్లు క్రిటిసైజ్ చేయ వచ్చు. కానీ గుడ్డి, కుంటి అని మమ్ములను పట్టుకొని అంటారేమిటండి? "నీకు ఏమయినా ఉండవచ్చును. నీకు ఉన్న రోగాలు మాకు ఎందుకు ఆపాదిస్తావు" ఒక విధానంలో జనరలైజ్ చేసి, ఆలోచన లేకుండా చేశారంటే అర్థం ఉంది. మంత్రి చూపకుండా గుడ్డిగా పెట్టారు అంటారేమిటండి? ఇది సబబాండీ? ఇది మర్యాదాండీ?

శ్రీ కె. విద్యాధరరావు:— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. మిత్రులు ఏ. మాధవరెడ్డి గుడ్డిగా పెట్టారనీ, నాకు చత్వారం రాలేదనీ, తలనొప్పి రాలేదని అంటే చత్వారం వచ్చిందని కాదు. మీ ఘనత ఇదివరకే ఉన్నది. హైకోర్టు చెప్పింది చెబుతున్నారు ఐ విల్ రీడ్ అవుట్ ది ఎక్స్‌ట్రాక్ట్స్ ఫ్రమ్ హైకోర్టు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— అక్కర లేదు.

శ్రీ కె. రోశయ్య:— నేను గుడ్డిగా పెట్టాను అంటే, గుడ్డి అనే మాట ఉంటే నేను ఇక్కడే రిజైన్ చేస్తాను. చెప్పమనండీ లేకపోతే మీరు కూడా రిజైన్ చేయండి. నువ్వు ఆ మాట చూపించు నేను స్ట్రైట్ అవే బయటకు వెళ్ళకుండా ఇక్కడే రాజీనామా ఇచ్చి వెళతా, గుడ్డిగా నేను సంతకము చేసాను అనే మాట లేకపోతే దయచేసి నువ్వు కానీ, మాధవ రెడ్డిగారు కానీ రాజీనామా చేయడానికి తయారుగా ఉన్నారా? రెడీగా ఉన్నారా? ఆయన అంటారు గుడ్డిగా చేశారంటారు. వీరు ఉపనాయకులు కాబట్టి ఇంకో మాట చేర్చి హైకోర్టు అంది అధ్యక్షా అని అంటారు. హైకోర్ట్ చెప్పిన మాటలు యథాతథంగా చదివి వినిపించండి. ఇంటర్‌ప్రిటేషన్ మీరు చెప్పండి, మీ డిమాండ్ మీరు చేయండి. ఇవాళ కాదు, 1989 డిసెంబర్ 3వ తారీఖున రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అప్పటి నుంచే ఏ రోజు అయినా మీరు దిగండీ మేము కూర్చుంటాము అనకుండా ఉన్న రోజు ఒకటుందాండీ శాసనసభలో. మీరు అడగండీ, ఎంతవరకు అడుగుతారు, ఇంకా రెండు సంవత్సరాలు అడగండి ఇంకో 5 సంవత్సరాలు అడగండీ. కానీ హైకోర్టు చెప్పని మాటలు దయచేసి మీరు ఇంటర్‌ప్రిటేషన్‌లో తప్పుగా చెప్పవద్దు. చదివి వినిపించండీ ఆ మాట, ఇంటర్‌ప్రిటేషన్ చెప్పండి. ఐ యాం ప్రిపేర్డ్ ఫర్ ఇట్. నేను గుడ్డిగా చేశాననే మాటలనే మళ్ళీ రీ—ట్రాక్ట్ చేస్తున్నాను. నేను మళ్ళీ ఇంటికి వెళ్ళనక్కర లేదు. ఇక్కడ నుంచి ఇక్కడే మీకు శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చేశాను. కమాన్ నువ్వు తయారుగా ఉన్నావా ఛాలెంజ్‌కి అని అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- "క్షమించు మహానుభావా, కూర్చో.".

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారు అనేది ఏమంటే, రోశయ్యగారే చెప్పారు గుడ్డిగా సంతకం పెట్టి అని అన్నారు, కానీ రోశయ్యగారు ఆ మాట చెప్పలేదు. నేనూ విన్నాను ఆ రోజు సభలో ఆయన చెప్పింది. కానీ రోశయ్యగారే అన్నారని వారు చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి వినండి. పత్రికలలో ఒక ఐటెమ్ చూసాము. నేను గుడ్డిగా అనలేదు. కామా, ఫుల్‌స్టాప్ అని అన్నాము కానీ కోర్టు మటుకు ఒక మాట అన్నది, దయచేసి వినండి అర్థం మీరు కూడా చెబుతారు కానీ 'Preferringly, it (Government) looked on in careless abandon. Perhaps even encouraged the Committee to arrogate the power and jurisdiction which the statute and the rules confined only in the Government on the pleadings, the Government reduced itself into a signing machine.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గవర్నమెంట్ జనరల్‌గా అంది ఈ ఎక్స్‌పర్ట్స్ కమిటీ, దానికి ఉన్న అధికారాలు మరచిపోయి వారు అవకాశాలు ఇచ్చి గుడ్డిగా సంతకాలు పెట్టారు అని కాదు కదా.

శ్రీ కె. విద్యాధరరావు:- కళ్ళు మూసుకొని సంతకాలు పెట్టే స్పైనింగ్ మిషన్‌గా దిగజారిందంటే వారు, గుడ్డిగా అని – మేము మొరటుగా అన్నాము, కాస్త తెలివితేటలుగా ఆయన చెప్పారు. దీని ఉద్దేశ్యం ఏమంటే వీళ్ళు అసమర్థులు, వీళ్ళకి ఫైల్స్ కూడా పరిశీలించే శక్తి లేదు. వీళ్ళు ఊరికే కళ్ళు మూసుకొని సంతకాలు పెట్టారని అర్థం కాదు. అయితే డిఫెండ్ చేసుకోవడానికి ఎందుకు ప్రయత్నం? ప్రజలకు ఇది తెలియజేయడం తప్ప ఇంకోకటి కాదు. హైకోర్టు ఇచ్చాక ఇంకేమిటి డిఫెండ్ చేస్తారు? రెడ్యూస్డ్ ఇట్ సెల్ఫ్ ఇన్‌టూ ఏ స్పైనింగ్ మిషన్ అని అందుకని అంతకన్నా ఇంకో పదాలు ఏమి ఉన్నాయి? నీకు జ్ఞానం లేదనాలా, ఆలోచించే శక్తి లేదనాలా, సమర్థించేది లేదు అనాలా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఒకటే మాట చెప్పాను. మీరు హైకోర్టులో చెప్పిన మాటలు చెప్పి మీ సొంత ఇంటర్‌ప్రిటేషన్‌తో మీకు ఎంత శక్తి ఉంటే అంత కవిత్వంతో అన్ని భాషలలో తిట్టండి నాకు అభ్యంతరం లేదు' అన్నాను. మీరు ఏ రోజు తిట్టి లేదు? కానీ హైకోర్టులో చెప్పినటువంటి మాటలు నాకు ఆపాదించడం కానీ ఈ శాసన సభలో కానీ బయటకానీ నేను ఎప్పుడూ పొరపాటున కూడా నేను గుడ్డిగా సంతకము

పెట్టాను అనలేదు. మాధవరెడ్డిగారూ, నేను అనేది ఏమంటే, కామా, ఫుల్‌స్టాప్ మార్చ కుండా నేను ఫైల్ పంపించాను అనే చెప్పాను. అంత చెప్పి పంపడం గుడ్డితనమా చెప్పండి? మీకు ఎంత భాషా పరిజ్ఞానం ఉంటే ఆ భాషలో చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఇప్పటికే మనము నాలుగున్నర గంటల నుంచి ....

శ్రీ కె. విద్యాధరరావు:— ఇప్పుడు హైకోర్ట్ క్లియర్‌గా చెప్పింది. మీరు అన్నారు, ఫుల్‌స్టాప్, కామాలు ..... (పేపర్ పట్టుకొని చదవబోయారు)

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, ఆయన దగ్గర ఒక జడ్జిమెంట్ ఉంది. మా దగ్గర ఎట్‌లీస్టు 10 జడ్జిమెంట్‌లు మేము నోటితో చెప్తాం. ఎగ్జాక్ట్‌గా వర్డింగ్ చదివి వినిపిస్తాం. వారికి వదిలిపెడతాం అర్థం చేసుకొనడానికి. మీరు ఒక కాగితం పట్టుకొని పొద్దున నుంచే ఇదిగో ఇలా ఉందని అననక్కర లేదు, ఇదుగో టోటల్ జడ్జిమెంట్ ఉన్న బుక్ మన గ్రంథం (చేతిలో పట్టుకొని చూపించారు) మన బ్రహ్మాండమయిన చరిత్ర. ఒక్క మాట గూడా దీనికి భిన్నంగా చెబితే ఇప్పుడు అడగండి దీనిలోనిదే చదివి వినిపిస్తాను మీరు ఏమిటో మేము ఏమిటో మేము నల్లగా ఉన్నాము. వీరు ఎర్రగా ఉన్నారు. రంగులు తెలుస్తాయి

శ్రీ కె. విద్యాధరరావు:— అధ్యక్షా, నాకు అబ్జెక్షన్ లేదు. ఆపరేషన్ సక్సెస్‌ఫుల్, పేషంట్ డెడ్ అన్నట్లుగా ఉంది. నా దగ్గర ఫైండింగ్ ఉంది. జడ్జిమెంట్‌లూ ఉన్నాయి, ఎందుకు అధ్యక్షా అంటే వాట్‌ఈజ్ ఇట్ ట్రయ్ టు డిఫెండ్ ఇట్. మీ హయాంలో మీరు తప్పు చేశారు. కాబట్టి మేము తప్పు చేశాము అని ఒక్క మాట చెప్పు మహానుభావా.

శ్రీ కె. రోశయ్య:— మీ నాయకుడూ, మీరు వచ్చి తప్పు చేశామని ఒప్పుకుంటే తరువాత మేము ఏమి చెప్పాలో ఆలోచించుకొని చెబుతాము. మీరు చెప్పండి. ఆ యోగ్యత ఉంటే ఆ ఆత్మస్థైర్యంతో ఉంటే మీరు వచ్చి చెప్పండి మేము తప్పు చేశామని. చెబితే మేము ఏమి చెప్పాలో ఆలోచిస్తాము. కానీ మీరు మాకు ఇలా చెప్పండి అంటే ఎలా వింటాము?

శ్రీ కె. విద్యాధరరావు:— ఇంత బట్టబయలుగా ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. కేబినెట్‌లో నిర్ణయాలు తీసుకోలేదు. మీరు ఒక్కటే చెప్పండి. మంత్రిగారు చెప్పారని, కామాలు, ఫుల్‌స్టాప్‌లూ కూడా మార్చకుండా ఫైల్ పంపించాను అన్నారు. వారు అన్నది దాని మీద కోర్టు కామెంట్ చేసింది. దానిని ఇంటర్‌ప్రెట్ చేసి మాధవరెడ్డిగారు చెప్పింది ఎందుకు అంటున్నాను. గుమ్మడి కాయ దొంగ అంటే భుజాలు తడుము కుంటున్నారు.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- రోశయ్యగారిని నేను గుడ్డివారు అని అనలేదు. కొందరు పెద్ద మనుషులు ఉంటారు. మంచివి కొన్ని విషయాలు వాళ్ళకు అవసరం ఉన్నవే విన్నట్లు చేస్తారు. అవసరం లేనిది నాకు వినపడలేదు అని అంటారు, కొందరు అట్లానే.... వారు
1.30 గుడ్డివారు అని నేను అనలేదు. కామా ఫుల్‌స్టాప్ చూడకుండా అంత గుడ్డిగా ఎందుకు
మ. సంతకాలు పెట్టవలసి వచ్చింది? ఇలాంటి మంత్రులు ఉంటే రేపు ఏదైనా ఫైల్స్‌లో మరి సెక్రటరీస్ తీసుకువచ్చి రాష్ట్రాన్ని కుదవపెట్టే పరిస్థితి ఉంటే కూడా అదే సంతకాలు పెట్టే పరిస్థితి ఉంటే చాలా కష్టమని తెలియజేస్తున్నాను. నేను గుడ్డివారు అనలేదు. బంగారు బిస్కట్‌లు ముఖ్యమంత్రిగారు తిని కుక్క బిస్కట్‌లు రోశయ్యగారు తిని సంతకాలు పెట్టారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మరి ఆ మాటే పదే పదే అనడం సరదానా ఏమి? రిపిటీషన్ ఎందుకు మీరు సీనియర్ మెంబర్, సమయం వ్యర్థం చేయకండి.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- కోర్టు జడ్జిమెంట్‌లోని విషయాలు చెప్పాలనుకొంటున్నాను అసలు.....

Mr. Deputy Speaker:- That shows you have no other points except that.

Sri K. Rosaiah:- Mr. Chandra Babu Naidu spoke for an hour. నేను ఏమైనా అభ్యంతరం చెప్పానా చెప్పండి, వారికి ఆ మాత్రం సహనం లేకపోతే ఎట్లా అధ్యక్షా. గౌరవనీయ చంద్రబాబునాయుడు నేను ఇన్వాల్వు అయినాను అన్నారు, ఏవేవో చెప్పారు, వాటన్నిటికి సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నాయుడుగారి ఇన్వాల్వుమెంటు అదే ఆయన చరిత్ర ఏమిటి? రోశయ్యగారి చరిత్ర ఏమిటి? అన్నీ తరువాత ఓపిగ్గా మాట్లాడుకొందాము. రెండవది కోర్టు తీర్పు దయచేసి వినిపించండి కోర్టు చెప్పిన మాట, కోర్టు చెప్పనటువంటి మాట కోర్టు ఇట్లా అంది రోశయ్యగారిని అనడం మంచిది కాదు. అని distortion of records and facts.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- సార్ కోర్టు చెప్పేది ఏమున్నది! చెప్పేకాడికి చెప్పింది మనము అర్థం చేసుకొనేది ఉంది. అది ఒక్కటే చెప్పాను. కొందరు పెద్దమనుషులకు వాళ్ళకు అవసరం ఉన్న మాటలే వినబడతాయి వాళ్ళకు అవసరం ఉన్న విషయాలే చూస్తారు. అందుకని కోర్టులు ఇంకా ఏమి చెప్పాలి సార్? ముఖ్యంగా ఈ మెడికల్ కాలేజీలు వాస్తవానికి మెడికల్ మినిస్టర్‌గారి స్వార్థము కూడా ఉంది అందుకని కామా, ఫుల్‌స్టాప్ చూడకుండా ఎందుకు సంతకాలు పెట్టవలసి వచ్చిందంటే వారికి సంబంధించిన కాలేజెస్ ఉన్నాయి. బొమ్మిడాలా బ్రదర్స్ కాని, మిగతావన్నీ కూడా, మరి ముఖ్యమంత్రిగారు

తక్కువ వారేమి కాదు సార్ ఎక్కువగా ఎవరైనా మాట్లాడేవారు ఉన్నా ఎదిరించే వారు మంత్రులను శాసనసభ్యులను ఎట్లా మానేజ్ చేసుకోవాలో ఆయనకు బాగా తెలుసు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అపోజిషన్ సభ్యులను కూడానా?

శ్రీ ఏ· మాధవరెడ్డి:- అందరినీ· ముఖ్యమంత్రిగారు ఆ స్థాయినుండి వాకాడు నుంచి ఈ రోజు ముఖ్యమంత్రి స్థాయికి వచ్చారంటే వాస్తవానికి రాజకీయంలో ఎవరిని ఎట్లా మ్యానేజ్ చేసి ఎత్తుకు పై ఎత్తు ఎట్లా వేయాలో మరీ పైకి ఎట్లా ఎదగాలి అనే ఉద్దేశ్యంతో పైకి వచ్చారు· అందుకనే మొన్న జరిగిన ఈ కాలేజీల విషయంలో కూడా మంత్రులు శాసనసభ్యులు గొడవచేసే వాళ్ళ నోరు మూయించడం జరిగింది మరి వాళ్ళు ఇప్పటి వరకూ వాస్తవాలు ఒప్పుకొన్నారు మాకు సంబంధం లేదు అని మంత్రులు శాసన సభ్యులు దానిని ఖండించలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను అదే విధంగా శ్రీమతి రాజకుమారిగారు చెప్పారు అన్ని ప్రతిపక్ష పార్టీలకు సంబంధం ఉందని, సార్ మేము మొదటి నుంచి కూడా క్యాపిటేషన్ ఫీజ్ గాని ప్రయివేటు కాలేజీలకు వ్యతిరేకమని శాసనసభలో చెప్పాము బయట కూడా చెప్పాము· మా సిద్ధాంతం మేము క్లియర్‌గా చెప్పడం జరిగింది· అందుకని మా పార్టీ మా పార్టీ శాసనసభ్యులు ఎవరూ వారి దగ్గరకు వచ్చి అడుక్కోవలసిన గతి పట్టలేదని ఈ సందర్భంగా వారికి మనవిచేస్తున్నాను

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- తెలుగుదేశం శాసనసభ్యులు కాలేజీలు ఇక్కడ పెట్టాలి అక్కడ పెట్టాలి అని రికమెండ్ చేసిన లెటర్స్ నేను నిరూపిస్తాను నిరూపించకపోతే నేను రాజీనామా చేస్తాను· వాళ్ళ మొత్తం సభ్యులను కనుక్కోండి· వాళ్ళు రాజీనామా చేస్తారా సార్ అడగండి·

శ్రీ ఏ· మాధవరెడ్డి:- మేము ప్రయివేటు కాలేజీలకు వ్యతిరేకం· మా వారు ఎవరైనా గవర్నమెంటు కాలేజీలు పెట్టమన్నారే తప్ప ప్రయివేటు కాలేజీల కోసం మేము భుజాలు ఎగరేసుకొని తిరగలేదు· ప్రయివేటు కాలేజీల కోసం మేము ఎవర్ని అడగవలసిన అవసరం లేదు· ముఖ్యంగా సార్ మొదటి నుంచి కూడా ప్రయివేటు కాలేజీలకు వ్యతిరేకంగా శాసనసభ్యులు బయట ఉన్న పార్టీ నాయకులు కూడా ఇది మంచిది కాదు అని వ్యతిరేకించడం జరిగింది· ముఖ్యమంత్రిగార్కి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు ఇది మంచిది కాదని చెప్పారు· కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పార్లమెంటు సభ్యులు 25 మంది ప్రధాన మంత్రికి మెమోరండం ఇవ్వడం జరిగింది· మేము మొదటి నుంచి చెపుతున్నాము XXX

**Mr. Deputy Speaker:- I expunge that, I object that, I expunge it from the records i.e., about the XXX దయచేసి కూర్చోండి**

---

**XXX Expunged as ordered by the Chair.**

వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- సార్ 12 మెడికల్ కాలేజీలు, 8 డెంటల్ కాలేజీలు ప్రమోటర్స్ లిస్టు సభ ముందు పెట్టండి వాళ్ల బంధువులు కాని, వాళ్ల కొడుకులు గాని, అల్లుళ్ల పేర్లు లేకపోయినట్లైతే మేము నిరూపిస్తాము XXX సంబంధించిన వారే, వారి బంధావులే.

Mr. Deputy Speaker:- I expunge it from the records about the XXX ఆర్టికల్ 121 ఆఫ్ ది కాన్స్టిట్యూషన్ చదువుకురండి వైడ్ అలగేషన్స్ ప్రోవకేటివ్ లాంగ్వేజెస్ అలవాటు అయిపోయింది.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- నేను చెప్పేది వినండి 20 కాలేజీల్లో....

Mr. Deputy Speaker:- Anything unfounded, scandalous against everybody and anybody.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- 20 కాలేజీల్లో ఎవరెవరు డైరెక్టర్లో సభముందు పెట్టండి మేము చూపిస్తాము అందులో మంత్రులకు శాసనసభ్యులకు XXX బంధువులు ఉన్నారు మేము చూపిస్తాము కదా?

Mr. Deputy Speaker:- Any reference to the Prime Minister shall not go on records.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- అది కాదు సార్ చేసే తప్పులన్నీ చేసి కూడా ఆ ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు పెట్టమంటే పెట్టరు అఖరుకు కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ 20 కాలేజీలకు ఇచ్చిన ప్రమోటర్స్ ఉన్నారో, ఆ మెంబర్స్ ఎవరో సభముందు పెడితే ఈ శాసనసభలో నిరూపిస్తాము. నేను ఒకటే మనవిచేస్తున్నాను. మీరు సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక వనరులు చేపట్టండి. మీ స్వార్థం కోసం ముఖ్యమంత్రి పదవి కాపాడు కోవడం కోసం ఈ అవినీతి విధానాలు మానండి. కుంభకోణాలు మానండి అని ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. మంచిపనులు, అభివృద్ధి కార్యక్రమాలు, అట్టడుగు వర్గాల సంక్షేమం చేపట్టాలన్నా బీద రైతాంగం కోసం రాయితీలు ఇవ్వాలంటే ఈ ప్రభుత్వం ఏ మాత్రం చిత్తశుద్ధితో చేయడం లేదు. మరి ఈ రోజు రాష్ట్ర బడ్జెట్ పెరగడం లేదు మరి ఈ రోజు ముఖ్యమంత్రి, మంత్రుల సొంత బడ్జెట్ మాత్రం పెరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. మేము మూడు సంవత్సరాలనుండి కూడా అవినీతి కుంభకోణాలు బయటపెట్టాము. జి.ఓ.లు రద్దు చేయించాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవన్నీ ఎందుకండీ ఇప్పుడు?

---

XXX Expunged as ordered by the Chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవన్నీ ఎందుకండీ ఇప్పుడు? you are going beyond extraneous matters. You please don't go to extraneous matters.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- పెద్ద పెద్ద వ్యాపారస్థులకు, ఇండస్ట్రియలిస్ట్లకు అమ్ముడుపోతున్నారు వాళ్ళ కోసం ఈ జి.ఓ. ఇస్తున్నారు. అదే విధంగా మెడికల్ కాలెజెస్ విషయంలో కూడా డబ్బులకు ఆశ పడే ఇవ్వడం జరిగింది. ఇది మేము చెప్పింది కాదే మీ కాంగ్రెస్ శాసనసభ్యులు చెప్పినవే. మాజీ మంత్రి శ్రీ సుధాకర్‌రావు ఏమన్నారు సార్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాళ్ళను నమ్ముకొంటే మీరు మునిగిపోతారు.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- వాళ్ళు ఏమి చెప్పారు? XXX

Mr. Deputy Speaker:- That shall not go on records. It is unfounded and irrelevant.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- సార్, లాస్ట్ డిమాండ్, ఇందులో ముఖ్యంగా సి.యం.గారు అయితే నేమి, రోశయ్యగారు అయితేనేమి నైతిక బాధ్యత వహించి వారు రిజైన్ చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటి వరకు కూడా వాళ్ళు కుర్చీలు పట్టుకొని కూర్చోవడం జరుగుతోంది కాబట్టి ముఖ్యంగా ఈ రాష్ట్రములో ఈ కాంగ్రెస్ పార్టీ గత మూడు సంవత్సరాలకు ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతూ అవినీతి కుంభకోణాలతో కూరుకుపోయింది. శాంతిభద్రతలు క్షీణించిపోయినాయి. వెంటనే ఈ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా జనార్ధనరెడ్డి, రోశయ్యగార్లు నియమ నిబంధనలకు వ్యతిరేకముగా ఈ జి.ఓ.లను ఇచ్చారు కాబట్టి వాళ్ళను ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(ఇంటరప్షన్)

Mr. Deputy Speaker:- This is two hours discussion. మీరు అయిదు గంటలకు పైగా తీసుకొన్నారు ఇంకా అవకాశం లేదు కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్ ఈ రెండు గంటల డిస్కషన్ గురించి మూడు రోజులు పోరాడవలసి వచ్చింది రేపు మధ్యాహ్నం పెట్టమనండి దీని మీద చర్చకు .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక రోజూ ఇదే పాట

---

XXX Expunged as ordered by the Chair.

 వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక రోజా ఇదే పాట No new point is coming up though a number of Members have spoken. The same thing is beig repeated. మొత్తం నాలుగున్నర గంటలు తీసుకొన్నారు రిపిటీషన్ తప్ప న్యూ పాయింటే లేదు. ఇతర మెంబర్స్ నుండి అసలు సమాధానం రావడం లేదు. More than
1.40 sufficient time was granted మీరు ఎంత సేపటికి ఒక స్పైడు వాయిద్యం
మ. వాయించి వెళ్ళిపోవడం తప్ప. మీరు రిప్లయ్ వినడానికి ఏమి సిద్ధంగా లేరండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా! వారు మాట్లాడింది మాట్లాడి రిప్లయ్ వద్దు అంటే అది న్యాయం కాదు. 2 గంటలు డిస్కషన్ అని చెప్పి టైము కాలిక్యులేట్ చేయండి. ఇప్పటికి 4 1/2 గంటలు అయినది. రిప్లయ్ రెండు గంటల్లో అయిపోవాలి. 4 1/2 గంటలు ఇప్పటికి మీరు మాట్లాడి, మాకు టైము ఇవ్వండి అంటే న్యాయం కాదు. మిగిలిన అటువంటి బిజినెస్సు ఉంది. అందరూ కూడా వెంటనే గుర్తించవలసిన అవసరం ఉంది. వారు మాట్లాడవలసింది మాట్లాడారు. మరల ఇద్దరు ముగ్గురు.... మీకు మరల అవకాశాలు వస్తాయి. ఇష్టం వచ్చిన బాషలో వారు విమర్శచేయడానికి అడ్డము ఏమీ రాము, చేయండి. My appeal to you and to the Opposition is that we must have a chance to reply.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ రూలింగ్ పార్టీకి తరువాత యిచ్చినాను వారికి చాలా తక్కువ టైము ఇచ్చినాము. మీకు ఇద్దరికి యిచ్చినాము, చాలా ఎక్కువ టైము ఇచ్చినాము. ఆల్ పార్టీస్‌కు అవకాశం ఇచ్చినాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా! నేను చాలా క్లుప్తంగా మాట్లాడతాను వాళ్ళు కొంచెము... వెంకటేశ్వరరావుగారు రిప్లయ్ వచ్చే సరికి ఆకలి భోజనం అంటే ఏమి న్యాయం అండి. 2 గంటల డిస్కషన్ అంటే 4 1/2 గంటలు మాట్లాడారు.

శ్రీ వి. వాగేశ్వరరావు:- అధ్యక్షా! We are ready to hear the reply. మాకు వర్కింగ్ లంచ్ పెట్టించండి. లేకపోతే తినివస్తామండి. అర్థగంట వాయిదా వేయండి. నా కోరిక ఏమిటంటే దీనికి న్యాయం జరగాలి అండి దీనికి అన్యాయం జరగాల్సిన అవసరం లేదండి. మీ ఇష్టం వచ్చిన టైముకి రమ్మంటే వస్తాము. We are ready to hear the reply and we want some clarifications also.

Mr. Deputy Speaker:- Emergent matter for immediate discussion రోజు ఎడ్జెరన్‌మెంటు మోషన్సు వస్తున్నాయి..... వాళ్ళ రిప్లయ్ రాకుండా ఎందుకండీ?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా! వాళ్ళని అంగికరించమని కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా! మేము వినకుండా పోయే ప్రసక్తి లేదు రోశయ్యగారు చెప్పింది. అందుకని దయచేసి 3 1/2 లేక 4 1/2 అ టైము పెట్టండి. రోజు 2, 3 గంటలు అవుతుంది. మేము ఆకలితో చచ్చిపోతున్నాము, రోశయ్యగారు పెద్దలు వినండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా! వెంకటేశ్వరరావుగారూ! మీరు సరిగా చెప్పాలి. కానీ ఇలాంటి మాటలు మాట్లాడి.... మీరు రెండు గంటలు డిస్కషన్ అంటే 4 1/2 గంటలు మాట్లాడారు మేము కూర్చొన్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారూ! కంటిన్యూగా 5 గంటలు కూర్చొన్నాము, 6 గంటలు కూర్చొన్నాము ఈ సెషన్‌లో ఏమిటి ఇంత బాధగా ఉంది రిప్లయ్ వినడానికి There must be some fairness on the part of all of us and some co-operation from all. విద్యాధరరావుగారు దయచేసి కోఆపరేటు చేయండి. రోజూ ఇదే పని పెట్టుకొని బిజినెస్ ఉన్నది ఎడ్జర్న్ చేసుకోవడం న్యాయం కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా! ఇప్పటికి 3 రోజులు పోరాడితే ఈ రెండు గంటల డిస్కషన్ మీరు ఇచ్చాము అంటున్నారు. ప్రభుత్వం చెప్పేది వినందే పోము. ప్రభుత్వం వర్షన్ వినవలసిన అవసరం ఉంది. కోర్టు జడ్జిమెంటు అక్కడ సొలిసిటర్ జనరల్ ఏదో సలహా ఇచ్చారని పత్రికల్లో చూశాము. ప్రధాన మంత్రి ఏదో నిర్ణయం తీసుకొన్నారని విన్నాము. ఏఐసిసి జనరల్ సెక్రటరీగారు కూడా ఏదో చెప్పారని విన్నాము. మీరు చెప్పింది కూడా విన్నాము. దయచేసి దీని యొక్క ప్రాముఖ్యత గురించి ఈనాడు ఒక ముఖ్యమంత్రిని మార్చే పరిస్థితి వచ్చింది, ఈ తీర్పు గురించి. అందుచేత దయచేసి ఇంకా కొంతమంది సభ్యులు చెబుతామని అన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జడ్జిమెంటు మీద 4 1/2 గంటలు డిస్కస్ చేశారు....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా! మీరు రాత్రి 10 గంటలవరకు కంటిన్యూ చేయండి. రోశయ్యగారి సమాధానము మేము వినాలి. ప్రభుత్వం ఏ రకంగా సమర్థిస్తుందో మేము వినాలి. వినకుండా వెళ్ళిపోతామని .... రోశయ్యగారికి భయం అక్కరలేదు. మీరు

చెప్పుకోవలసింది ప్రజలు వినాల్సి ఉంది. వినకుండా మేము వెళ్ళి పోవాలని ఆలోచించలేదు. కాని మాట్లాడే వాళ్ళను మాట్లాడనీయండి. కొంతమంది మాట్లాడకుండా వైండ్ అప్ చేయడం న్యాయం కాదు. We will continue till he answers. Let it be midnight. I would like to be the last speaker.

Mr. Deputy Speaker:- It is purely a technical matter, purely the judgement of the High Court, but even extraneous matters have also been discussed.

Sri K. Vidyadhara Rao:- I will tell only technical points.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా! దీని వల్ల అర్థం ఏమవుతుంది అంటే వీళ్ళు రిప్లయ్ వినేటటువంటి వాతావరణం కాని, రిప్లయ్ వింటానికి తయారుగా లేరు. మేము మాట్లాడిందే, అది మాత్రమే వినాలి. తిరిగి రిప్లయ్ చెబుతామని, మాకు కొంచెము తలకాయవంపుకోవలసిన పరిస్థితి వస్తుందని మా సత్యాలలోని బండారము అంతా బయట పెడతామనే భయంతో వీళ్ళు రిప్లయ్ రావడానికి వీలు లేకుండా అడ్డు తగులుతున్నారు. ఆత్మస్థైర్యం ఉంటే మీరు చెబుతూ మాట్లాడుతుంటే నేను వింటూ కూర్చొన్నాను. నేను మీ గురించి హైకోర్టు మిమ్మలను గురించి చెప్పిన చరిత్ర చెప్పింది చెప్పడానికి వింటానికి కూర్చోమని కోరుతున్నాను. మేము చెబుతాము మేము మాట్లాడతాము. మేము నిందలు వేస్తాము. నీవు మాత్రం మాట్లాడవద్దు అంటే ఇది ఎక్కడ న్యాయం అండి. ఇది ఎక్కడ పద్ధతి అండి. కుర్చీకికాని దేనికైనా సరే సమానమైనటువంటి పద్ధతి ఉండాలి. సమాన మైనటువంటి తమరు రిఫరీగా ఉన్నారు. ఏమి పద్ధతి ఇది మీరు మాట్లాడారు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రోశయ్యగారు రిప్లయ్ ఇవ్వండి.

(Interruptions)

Please cooperate. This is not the way. This is not fair on your part. You have taken abundant time and you are not allowing the Government to reply. After all, the whole discussion is to have a reply from the Government. Please hear the reply of the Government.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా! వాళ్ళకు వినే దానికి ఇష్టము లేకపోతే వాళ్ళు రోజూ అనుసరించే పద్ధతిలోనే మేము వెళతాము. వాళ్ళను పొమ్మనండి. నాకు ఏమీ

అభ్యంతరం లేదు. వినడానికి తయారుగా ఉన్నటువంటి వాళ్ళకి నేను చెబుతాను. వినడానికి ఇష్టం లేని వాళ్ళను బలవంతంగా కూర్చోబెట్టి వినిపించేదానికి ప్రయత్నం చేయను. దయచేసి ఇష్టం ఉంటే కూర్చోమనండి. లేకపోతే వెళ్ళిపోమనండి. అంతేకాని మిమ్ములను కూర్చొమని మీరు వినాల్సిందే ఈ విషాన్ని కూడా మీరు మింగవల్సిందే మిమ్ములను గురించి కోర్టులు తిట్టినవన్ని మీరు శ్రవణానందంగా వినమని చెప్పను. వినే ఓపిక లేకపోతే దయచేసి You can take your own decision. నేను ఏమీ అనడంలేదు. మీ డెసిషన్ మీరు తీసుకోండి. కాని నేను మాట్లాడవలసిందే. మీరు అనుమతి ఇచ్చారు. నేను స్పష్టంగా సమాధానము చెప్పవలె. చెప్పకుండా ఉంటే అనిశ్చితము అవుతుంది

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా! ఎవరు మాట్లాడాలి, ఎవరు రిప్లయ్ ఇవ్వాలి అనేటటువంటి అంశాన్ని గురించి మేము చెప్పుకొనే అంశం కాదు. స్పీకర్‌గా మీరు నిర్ణయం చేయండి. మీరు అన్నారు. వారు చెప్పింది ఆలోచించి వేరు చెప్పింది ఆలోచించి కంటిన్యూ చేద్దామా, భోజనానికి పోదామా! రోశయ్యగారు అన్న దానికి ప్రాధాన్యత ఇద్దామా; మీరు ఆలోచించి, మీరు నిర్ణయం చేయండి. సమాధానము ఇవ్వండి మేము కూర్చొంటాము. We will abide by your decision. You are the best judge.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారు ఇప్పుడు సమయం ఇవ్వడం ....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా! మనము దీన్ని గురించి చర్చించే అవసరం లేదు. మేము వింటాము. We are prepared to resume out seats.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మెయిన్ అపోజిషన్‌కి యిన్సియేషన్, వైండింగ్ అప్ ఇద్దరకు ఇచ్చాము. వీళ్ళు ఒక ఆయన గంట తీసుకొన్నాడు. ఇంకో ఆయన ముప్పావు గంట తీసుకొన్నాడు. మరి తక్కిన పార్టీలకు అందరికి ఒక్కొక్కరికి అవకాశం ఇచ్చాము. రూలింగ్ పార్టీలో ఇద్దరికి అవకాశం యిచ్చాము. ఇద్దరు కలిపి ముప్పావు గంట తీసుకున్నారు. రూలింగ్ పార్టీకి పెద్ద టైము అవసరంలేదని నచ్చచెప్పాను నేను. మిగతా పేర్లు ఉంటే డ్రాప్ చేశాను నేను. మరి యాంపుల్ డిస్‌కషన్ క్లియర్‌గా జరిగిపోయింది. జడ్జిమెంటు మీద ఇంకా ప్రతి ఒక్కరు మాట్లాడాలి అంటే ఏమీ ఉద్దేశ్యాలు పెట్టుకొని అంటున్నారో నాకు తెలియదు కాని అర్థంలేదు. ప్రతి ఒక్కరు మాట్లాడాలి, ఇంకా సమయం కావాలి అనడంలో అర్థం లేదు. రెండు గంటలకు టెర్మినేట్ కావలసిన డిస్‌కషన్ – 4 1/2 గంటలు అయింది.

మైనారిటీస్ ఇస్యూ ప్రతి రోజు పోస్టుపోన్ అవుతున్నది. ఏ బిజినెస్‌కు వెళ్ళకుండా 1.50 దీనితో వేస్టు చేస్తే ఎలాగ? దయచేసి కోఆపరేట్ చేయండి. ఇప్పుడు శ్రీ కె రోశయ్యగారు.మీ.

రిప్లయి ఇస్తారు· That is all. I hope that all the Members co-operate to proced further. The Government will give reply on the discussions that have been made.

(ఇంటర్రప్షన్స్)

మీరు ఏమైనా ఉంటే క్లారిఫికేషన్స్ అడుగుదురు కాని·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, నేను శ్రీ బి· వెంకటేశ్వరరావుగారికి, శ్రీ పి· నాగేశ్వరరావుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను· మాకు చాలా సందర్భాలలో అమూల్యమైన సూచనలు, సలహాలు ఇస్తున్నారు· సభలో రిప్లయి చెప్పడానికి కావలసిన వాతావరణాన్ని కల్పించే విషయంలో మీ సలహా ఇవ్వండి, తోడ్పడండి అని కోరుతున్నాను·

(ఇంటర్రప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు ఇంకా ఏమైనా డౌట్స్ ఉంటే క్లారిఫికేషన్సుకు సమయం ఇస్తాను· అప్పుడు క్లారిఫై చేసుకొందురుగాని· You will have opportunity to ask then.

(Interruptions)

If you have got genuine doubts you will have opportunity to ask clarifications.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రి శ్రీ రోశయ్యగారి రిప్లయి మంచి వాతావరణంలో వినడం చాలా అవసరం· మేము ఇంటర్రప్ట్ చేయకూడదు· ఎందుకంటే మేము మాట్లాడిన మాటలకన్నింటికీ మీ వైపు నుంచి సమాధానం ఇచ్చుకునే హక్కు మీకు ఉంది· మేము చెప్పినప్పుడు మీరు వినాలి, మీరు చెప్పేది మేము వినాలి· కాని దయచేసి మా రిక్వెస్టును మీరు అర్థం చేసుకోండి· మీరు తిరిగి 2 1/2 కు కాని 3 గంటలకు కాని పెట్టండి, మాకు అభ్యంతరం లేదు· మేము మాట్లాడము, మీ రిప్లయి మేము వింటాము· 8, 9 గంటల వరకు కూర్చుంటాము· ఆకలి అవుతున్నది, దయచేసి ఆ విధంగా చేయండి· మీకు ఆకలి కావడం లేదా?

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, వారికి ఆకలి అవుతూ ఉంటే ఆకలితో కూర్చున్న మనిషిని ఇక్కడే కూర్చోబెట్టి నేను శిక్ష వేసే దానికి తయారుగా లేను· నేను ఒక్కటే సబ్మిట్ చేస్తున్నాను· రిప్లయి చేయవలసి వస్తే ఇన్ ఆల్ ఫెయిర్నెస్ 4 1/2 గంటల చర్చ జరిగిన

తరువాత నాకు అవకాశం ఇవ్వాలి నేను ఎక్కువ సమయం కూడా తీసుకోను. కాని రిప్లయి అక్కర లేదని వారి ఉద్దేశం అయితే, తమరు కూడా దానికి ఆమోదిస్తే సభను మీ ఇష్టం వచ్చిన ప్రకారం ఎడ్జర్న్ చేయండి. I am not prepared to answer unless they also respect the Government. గవర్నమెంటు వ్యూస్ కూడా వినాలి. ఇది ఏమి ధర్మం, ఎవరు చెప్పారండి. ఆకలి అవుతూ ఉంటే శ్రీ వెంకటేశ్వర రావుగారు 1 1/2 గంటలకు లేచి ఈవేళ ఆపుదాము, ఇక చర్చ వద్దు అని చెప్పవచ్చు కదా. అప్పుడు మీకు తోచలేదు. సొంతం అయిపోయి, 4 1/2 గంటలు చెప్పిన మాట చెప్పకుండా ఎడాపెడా, ఎడాపెడా వారికి తెలిసిన సంగీతం అంతా వినిపించిన తరువాత నేను రిప్లయి చెప్పేటప్పుడు శ్రీ వెంకటేశ్వరరావుగారికి ఆకలి అవుతున్నది. ఇదేమి న్యాయమండీ?

(ఇంటర్‌ప్షన్స్)

Mr. Deputy Speaker:- Vidyadhara Rao garu, let us proceed further. You will have ample opportunity for clarifications.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను ఒంటి గంటకు మీ దగ్గరకు వచ్చి 1-30 నిముషములకు అడ్జర్న్ చేసి మళ్ళీ 4-30 నిముషములకు లేకపోతే రేపు ఉదయం కాని - ఏదైతే అది తిరిగి సమావేశమై చర్చ మొదలు పెట్టండి, తరువాత వారు రిప్లయి చెబుతార అని చెప్పాను. వారి రిప్లయి మేము వినకుండా వెళ్ళిపోతామని వారు అన్నారు. We will hear. We want to hear further more. We want to know the stand of the Government. We want to get the reply. This is a very important issue on which the High Court has given a historic judgement. The Congress Party in the State has been totally shattered. It is shaky. ఇటువంటి చారిత్రాత్మకమైన తీర్పు మీద 3 గంటలు చర్చ, 4 గంటలు చర్చ జరిగింది అని అనడం ఏమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు చర్చకు పట్టుబట్టారు. ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతారు, వినండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం విని లేచి వెళతాము. వినకుండా మాత్రం లేచి వెళ్ళం. కంటిన్యుయిటీలో ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడాలి. దయచేసి ఆ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇంకా 10 మంది సభ్యులు మాట్లాడాలి, 30 మంది సభ్యులు మాట్లాడాలి అని అనడంలో అర్థం లేదండి. షష్కుమ్ థరోగా, డిటెయిల్డుగా డిస్

చేసి వేసారు· There is nothing more to be dealt with by anybody. Therefore, there is no need to waste further time of the House.

శ్రీ బి వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మేము గం· 1·30 నిముషములకు ఆపమని చెప్పాము·

శ్రీ కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, మినిస్టరుగారు గం· 1·30 నిముషములకు రిప్లయి మొదలుపెడితే ఈ టైముకు కొంతవరకు అయి ఉండేది· 3 రోజుల నుంచి ఎడ్జర్నమెంటు మోషను మూవ్ చేయాలని ప్రతిపక్షాల వారు పట్టుపట్టారు, చివరకు డిస్కషను ఎలౌ చేసారు, సంతోషం· ఇదివరకు ఈ సభలో ఎన్నోసార్లు 4–30 వరకు కూర్చున్నాము· ప్రభుత్వం తరఫున రిప్లయి అరగంటలో చెబుతామని అంటున్నారు· కనుక తొందరగా పూర్తిచేసి అందరం వెళ్ళిపోవచ్చునని మనవి చేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, మేము ఇంకా మాట్లాడవలసి ఉంది· మేము మాట్లాడిన తరువాత మంత్రిగారిని సమాధానం చెప్పమనండి కంటిన్యువస్‌గా·

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతనగర్):– అధ్యక్షా, నేను ఒక సజెషను చెబుతున్నాను· పట్టింపులు, పంతాలకు పోకుండా – ఇవతల వైపు ఒకరిద్దరు మిగిలి ఉన్నారని అంటున్నారు· ఆ మిగిలినవారిని మాట్లాడనీయనిచ్చి, ఇది కంటిన్యూ చేయాలనే వాంఛతో ఉన్నాను· అది నా సజెషను· ఒకరిద్దరిని కన్సిడర్ చేయండి, వారు మాట్లాడ డానికి అవకాశం ఇవ్వండి· ఎవరు మాట్లాడాలో నాకు తెలియదు· ఇంకా ఏమైనా స్పీకర్సు ఉంటే వారికి అవకాశం ఇవ్వండి, కంటిన్యూ చేద్దాము, సూర్యుడు అస్తమించే వరకు కూర్చుందాము·

శ్రీ కె· రోశయ్య:– సూర్యోదయం వరకు కూడా కూర్చోవడానికి మేము తయారు· అది కాదు· ఒక పద్ధతిలో ఉండాలి· ఇది 2 గంటల డిస్కషను అని తమరు అనుమతినిచ్చారు వారందరూ అంగీకరించారు· 4 1/2 గంటలు డిస్కషను అయింది· అందరూ మాట్లాడుతూ ఉన్నప్పుడు మేము ప్రశాంతంగా విన్నాము· నేను కూడా మనవిచేసేది ఏమిటంటే – మా వైపునుంచి – మీరు చేసినటువంటి ఎక్స్‌ప్రెషన్సుకు నేను ఏమీ జవాబు చెబుతాను· రోజూ చేస్తున్నాను, రోజూ చేయండి, రేపు కూడా చేయండి· నేను కొన్ని సబ్‌మెంట్ పాయింట్సుకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది· లేకపోతే ప్రజలలో మీరు చెప్పినటువంటి భావన ఒకటి మీరు వినిపించే దానికి అవకాశం ఉంటుంది· అది ఏ పద్ధతిలో కూడా న్యాయం కాదనే ఉద్దేశంతో నేను మనవిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాను·

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అభ్యంతరం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ కేకలు ఏమిటండీ? అదేమి సాంప్రదాయమండీ?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు ఇందాకా ఒక మాట అన్నారు. 1-30 నిముషముల వరకు మెదలకుండా ఉన్నటువంటి వెంకటేశ్వరరావుగారు ఇప్పుడు నేను మాట్లాడుతూ ఉంటే వద్దు అని అన్నారని అంటున్నారు. నేను 1-30 ని.లకు ఆపు చేయమని స్పీకరుగారిని కోరాను. కాని మేము వినడానికి సిద్ధంగా ఉన్నాము.

Sri K. Rosaiah:- Many, Many thanks.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మాకు అభ్యంతరం ఏమీ లేదు, వినడానికి సిద్ధంగా ఉన్నాము. నేను ముందే చెప్పాను. మీరు అందరి పట్ల ఒకే రిమార్కు చేస్తారని ఇందాకా చెప్పాను. వినడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రశాంతంగా మంచి వాతావరణంలో వింటే మీరు ఇచ్చే అన్సరుకు కాని మేము అడిగే క్లారిఫికేషన్సుకు కాని న్యాయం జరుగుతుందని అన్నాము తప్ప అంతకన్నా వేరే అన్నది ఏమీ కాదు. అందుకని మీకు ఏమైనా ఇది ఉంటే 4 గంటలకు తిరిగి పెట్టండి, మేము ఓపికగా వింటాము. మీరు 2 గంటలు రిప్లయి చెప్పండి, మాకు అభ్యంతరం లేదు, లేకపోతే 3 గంటలు చెప్పండి, మాకు అభ్యంతరం లేదు. వినడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వం యొక్క అన్సరు మేము వినాలి, వినకూడదని మాకు ఏ రకమైన దురుద్దేశం లేదు. లేదా మీ ఇష్టం, కంటిన్యూ చేస్తామని అంటారు చేసుకోండి, మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు అనుమతిస్తే నేను ఇప్పుడు జవాబు చెప్పడానికి తయారుగా ఉన్నాను. లేకపోతే నేను జవాబు చెప్పడానికి తయారుగా లేను, సాయంత్రం, రేపు అంటే నేను జవాబు చెప్పను. తమరు ఎట్లాగ నిర్ణయిస్తే అట్లాగ.

Sri K. Vidyadhara Rao:- Sir, you please give opportunity at least to two of our Members.

Mr. Deputy Speaker:- If I give opportunity for two or three Members to your party I must also give opportunity to the other side. There is no need. I feel that there is absolutely no new material to speak. There is no material now available. The existing material has been thoroughly exhausted and most of the Members have already spoken. The Members who spoke have thoroughly covered the subject.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చి ఉంటే ఈ 10 నిముషములలో
2·00 నా రిప్లయి కూడా అయిపోయేది· వారు రిప్లయి వినకూడదని, నా మంచి రిప్లయి
మ· రాకూడదని, రిప్లయి ప్రజలకు తెలియకూడదని వారి భావన· మిగిలిన ప్రతిపక్ష నాయకులు మీరు హితవు చెప్పే దానికి ప్రయత్నం చేస్తున్నా - ఎవరు చెప్పినా హిత బోధ వినకుండా మీ ధోరణి మీదే - రిప్లయి వినడానికి వారిని ఆత్మస్థైర్యం లేదు అధ్యక్షా····

శ్రీ కె· విద్యాధరరావు:- మంత్రిగారు ఈ విధంగా మిస్‌కోట్ చేస్తున్నారు· యిప్పటి వరకు యింతమంది సమర్పైక్ చేస్తూ, యింతమంది సాక్ష్యం ఉంటే మేము వినడానికి సిద్ధంగా లేము అనేది యిదేమి పద్ధతండి· యింకా మా వైపు నుంచి ముగ్గురు మాట్లాడాలి· మేము యిచ్చిన ఎడ్జర్న్‌మెంటు మెషను మీద మాట్లాడడానికి మా వైపు నుంచి యింకా యిద్దరు ముగ్గురు మాట్లాడాలి· ఆ తరువాత ఎడ్జర్న్‌మెంటు మోషను మీద మంత్రిగారిని సమాధానం చెప్పమనండి· వారికే కూర్చుని చెప్పే ఆత్మనోస్థమత లేదు· ముఖ్యమంత్రిగారు దిగిపోయే పరిస్థితి వచ్చింది· ముఖ్యమంత్రిగారిని దౌర్జన్యంగా దింపే పరిస్థితి వచ్చింది· ఎటువంటి పరిస్థితులలో వారిని దింపుతున్నారో······.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మిగతా వారికి నేను క్లారిఫికేషన్సుకు అవకాశం యిస్తాను There is no provision in the rules to give more than 2 hours. However, I have allowed a discussion for about 5 hours. Still if you are not satisfied, I cannot help it. Your Telugu Desam Party has taken about two hours. Please cooperate .....

Sri K. Vidyadhara Rao:- This is an adjournment motion. We want a discussion in detail...... ఖరోగా దీని మీద చర్చ అవసరం· యింకా యిద్దరు ముగ్గురు మాట్లాడవలసిన అవసరం ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరం లేదు· మాట్లాడే అవకాశం యిస్తే - అటు వైపు వారు ఉన్నారు· There is no end for it.

శ్రీ కె· విద్యాధరరావు:- మంత్రిగారికి లేదా ఆత్మస్థైర్యం - మాకు లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యింక రూల్సు పుస్తకాలు ఎందుకండీ?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- వాదాలు వింటున్నాము· యిప్పటికే 15 నిముషాలు అయిపోయింది· 16వ నిముషంలో పడుతున్నాము· మీరు మాట్లాడమంటే మాట్లాడాలి· దీని మీద మీరు రూలింగు యివ్వండి· మీరు మాట్లాడమంటే మాట్లాడమనండి - లేకపోతే ఎడ్జర్న్ చేయండి· దీని మీద డిస్కషన్ అవసరం లేదు· తమరు నిర్ణయం చేయవచ్చును·

Mr. Deputy Speaker:- I give a ruling that it does not require any further discussion. Only the Minister has to give a reply. I request the Hon'ble Minister for Medical and Health to kindly give reply. It does not require any further discussion except reply.

(ఇంటరప్షన్స్)

యిది ఎడ్జర్న్‌మెంటు మోషను మీద చర్చ కాదండి. టు అవర్ డిస్కషన్ మీద నోటీస్ యిస్తే ఎలౌ చేసిన దాని మీద చర్చండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- యిది ఎడ్జర్న్‌మెంటు మోషను మీద జరుగుతున్న చర్చండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టు అవర్ డిస్కషన్ మీద శ్రీ సిహెచ్. విద్యాసాగర రావుగారు యిచ్చినటువంటి నోటీసు మీద తీసుకున్నటువంటి చర్చ. ఎడ్జర్న్‌మెంటు మోషను మీద కదండి ఈ చర్చ. దాని చరిత్ర ఐపోయింది.

శ్రీ కె. రోశయ్య:- వేరు ఎడ్జర్న్‌మెంటుమోషను యిచ్చిన మాట నిజం. మిగతా వారు ఎడ్జర్న్‌మెంట్‌మోషను యిచ్చిన మాట నిజం. కాని నేను వారికి రీకాల్ చేస్తున్నాను. ఎడ్జర్న్ మెంటుమోషను డిజ్‌ఎలౌ చేసిన తరువాత-వేరే టైప్ ఆఫ్ డిస్కషన్‌కు ఎలౌ చేస్తాను, టు అవర్ డిస్కషన్‌కు నోటీసు యివ్వండి అని చెబితే శ్రీ సిహెచ్. విద్యాసాగరరావుగారు టు అవర్ డిస్కషన్‌కు నోటీసు యిస్తే స్పీకర్‌గారు ఎలౌ చేశారు. స్పీకరుగారు మోర్నింగు చెప్పారు. నిన్న కూడా చెప్పారు, అందరు గౌరవ సభ్యులు టు అవర్ డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేసినారు. వారు ఎన్నో సలహాలు యిచ్చారు. టు అవర్ డిస్కషన్ మీద అయిదు గంటల వరకు మాట్లాడిన తరువాత నేను యిక్కడ జవాబు చెప్పే అవకాశం లేనటువంటి వాతావరణం ఉంటే ఎట్లాగు అధ్యక్షా - నేను ఏ నోటీసు అయితే యిచ్చానో ఆ నోటీసే ఆమోదం కావాలి. స్పీకరుగారు దానిని మార్చడానికి వీలులేదు, నేను కుర్చోమంటే కూర్చోవాలి, నేను లెగమంటే లెగాలి. చర్చించాలి అంటే చర్చించాలి వద్దంటే ఆపాలి అంటే - యిదెక్కడ డిక్టేటర్‌షిప్పో నాకు అర్థము కావడం లేదు. యిక్కడున్నటువంటి 294 మంది శాసనసభ్యులు, మంత్రులు అయినా కూడా శాసనసభ్యులుగా తమరు యిచ్చిన రూలింగుకు లోబడి పని చేయాలి. తమరిని ధిక్కరించడానికి లేదు. చైర్ నుంచి డిజ్‌ఎలౌ చేశాను అని మీరు చెప్పిన తరువాత, మీరు ఆ విధముగా అన్న తరువాత నో నో డిజ్‌ఎలౌ కాలేదు, యిది ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మీద, కాదు అంటే - యిది ఏమైనా సభా? యిది ఏమి సాంప్రదాయం? యిందుకేనా ఈ విధముగా నడిపించే దానికేనా మనం యిక్కడికి వచ్చింది అని అడుగుతున్నాము. స్పెషల్‌గా

 వివరణ నిమిత్తం కోరిన అంశం : రాష్ట్రంలో ప్రయివేటు వైద్య దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంటు మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

తమరు యిచ్చిన రూలింగ్ కూడా నేను అర్థము చేసుకున్నంతవరకు - సబ్జక్టు టు కరక్షను - ఈ చర్చ ఎడ్జర్న్‌మెంట్ మోషను మీద చర్చ కానే కాదు. ట్రాన్సక్టు అయిన బిజినెస్ అంతా నా స్టేటుమెంటు ఒకటి అయినది - చర్చ మొదలు అయినది. స్పీకరుగారు క్వశ్చన్సు అండ్ ఆన్సర్సు విషయంలో "They are all deemed to have been answered" అని చెప్పారు. యిప్పుడు వచ్చి అట్లాగ కాదు, యిట్లాగు కాదు అంటే యిది ఏమి న్యాయం? ఈ సభలో ఈ కార్యక్రమాలు ఏ కోవలో నడుస్తున్నాయో, ఏ విధంగా నడుస్తున్నాయో దయచేసి తమరు కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యిక రూలింగ్ యివ్వనవసరం లేదు. ఎడ్జర్న్‌మెంటు మోషన్ డిస్‌ఎలౌ చేశారు. టు అవర్ డిస్కషన్ మీద చర్చ జరిగింది. దానికి మంత్రిగారు రిప్లయి యివ్వాలి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- స్పీకరుగారు ఎనౌన్సు చేయలేదు. పెండింగులో ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎడ్జర్న్‌మెంటు మోషను పెండింగులో లేదు. దాని మీద చర్చ జరగలేదు. టు అవర్ డిస్కషన్ మీద చర్చ జరిగింది. రోశయ్యగారూ - రిప్లయి యివ్వడానికి దయచేసి ప్రయత్నం చేయండి. I appeal to all the Hon'ble Members to kindly allow him to give reply, Reply is important for the discussion.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- ఈనాడు ప్రధానమైన సమస్య - రెండు కోణాలుగా - రెండు భాగాలుగా విభజించి ఆలోచించాలి. న్యాయస్థానం యిచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వము ఏమి చేయాలనేది ఆలోచన ఒకటి. ప్రయివేటు ఇంజనీరింగు, మెడికల్, డెంటల్ కాలేజీలకు పర్మిషను యివ్వాలా అనే విషయంలో .....

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు లేచి బల్లల మీద చరచడం మొదలు పెట్టారు)

నాకు తెలుసు అధ్యక్షా - They are not prepared to hear the reply. They do not have the strength. They do not have the courage to listen to our reply. They are timid people. నోటికి వచ్చినట్లుగా చిన్నపిల్లలలాగ నోరుజారుతూ ఉంటే - ఆత్మస్థైర్యం ఉంటే కూర్చోండి. మీరు చెప్పినదంతా విన్నాము. అయిదు గంటలు మేము ప్రశాంతంగా విన్నాము. మేము చెప్పేది - మీకు వినే యోగ్యం లేదా? ఇట్లాగే ఉంటే కమాన్, మీరు రిప్లయి ఇచ్చేటప్పుడు మీరు మాట్లాడే టప్పుడు మేము ఏమి చేయాలో - మాకు పాఠాలు నేర్పనక్కరలేదు. స్వతహాగా మాకు

తెలియకపోయినా – మహానుభావులు మిమ్మల్ని చూస్తైనా నేర్చుకుంటాము, మంచి గుణాలు రావడం కష్టం గాని చెడ్డ గుణాలు చాలా తొందరగా వస్తాయి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంటు సైడు నుంచి రిప్లయి లేకపోతే యింత వరకు జరిగిన చర్చకు ఏమి విలువ ఉంటుంది· మంత్రిగారిని రిప్లయి యివ్వనివ్వండి· రికార్డులోకి పోవాలి· తరువాత డౌట్స్ ఉంటే తరువాత మీకు క్లారిఫికేషన్సుకు అవకాశం యిస్తాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ యస్· యతిరాజారావు:– యిద్దరికి అవకాశం యిస్తామన్నారు – మీరే కదా చెప్పింది· యిద్దరికి మా వైపు నుంచి అవకాశం యివ్వండి·

Sri K. Subba Reddy (Koilkuntla):- I am raising two points of order. The first one is whether the Speaker is empowered to restrict the time on this kind of discussion. The second point is Mr. Rosaiah, as a Minister, has no right to reply this debate.

Mr. Deputy Speaker:- This is two hours discussion, on a notice given by Mr. Vidyasagar Rao.

Sri K. Subba Reddy:- Now the discussion is allowed. It is not a debate on a motion. You may please refer rule 290. "Whenever the debate on any motion in connection with a Bill or any other motion becomes unduly protracted, the Speaker may, after taking the sense of the House, fix a time-limit for the conclusion of discussion..." Here the discussion is not on a motion or a motion connected with a Bill. So there is no Bill and there is no debate. What is now discussed is neither a Bill nor a motion conncetion with a Bill. So the Speaker is not empowered to restrict the time. That is one point. The next point is whether Mr. Rosaiah has got a right to reply. రోశయ్యగారు పదే పదే ఆ షెల్ఫ్ సంబంధించి ఫుల్‌స్టాప్, కామాలతో సహా పంపించామని చెప్పారు·

(ఇంటరప్షన్స్)

2.10 అంటే దాని అర్థం ఏమంటే, దాని మెరిట్స్ కానీ, డీ మెరిట్స్ గాని కన్సిడర్ చేయలేదు.
మ. He has not exercised his rights and duties as a Minister. సంబంధించిన ఫైల్ తన ముందుకు వచ్చినప్పుడు, he has sent the file without changing the commas, without changing the full stops - అంటే తనకు క్యాబినెట్ మినిష్టరుగా ఏ ఏ పవర్స్ వున్నాయో, ఆ మెరిట్స్, డీ మెరిట్స్‌ను గాని కన్సిడర్ చేయలేదు. ఇప్పుడేమో పదే పదే అపోజిషన్ మెంబర్ల్సను మీకు ఆత్మ స్థైర్యముంటే మీకు ధైర్యముంటే వినండని అన్నారు. ఆనాడు ఈ ఫైల్ కన్సిడర్ చేసేటప్పుడు ఆయన ధైర్యము ఎక్కడకు పోయింది? He has refused to sanction as a Minister. This is my submission. So, on that day itself he ceased to be the Medical & Health Minister. Now he has no right to reply on the matter. This is my submission, Sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నా పాయింటాఫ్ ఆర్డరు కూడా వినాలి.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- స్పీకరుకు కూడా పవర్స్ ఎంపవర్ చేయడానికి రూలును అమెండ్ చేయాలి. That is my submission.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- గౌరవనీయ సుబ్బారెడ్డిగారిని నేను బాగా గౌరవిస్తాను. వారొక రూలును చూపారు. ఆ రూలింగ్ ప్రకారం ఈ ప్రక్కన సభ్యులు కూడా అప్రొప్రియేషన్ బిల్లు మీద కూడా చర్చ చేయవచ్చు. రోశయ్యగారు మాత్రం చర్చ చేయడానికి వీలులేదని ఒక బ్రహ్మాండమైన రూలు చూపారు. నా మనవి ఏమంటే, ఒకసారి మీరు రూలింగ్ ఇచ్చిన తరువాత సభను క్రమశిక్షణతో, ఒక పద్ధతిలో నడుపుకోలేదు. ఇరవయి నిముషాల తరువాత, ఎంతో పోరాడితే మీరు రూలింగ్ ఇచ్చారు. ఆ రూలింగ్ ప్రకారం రోశయ్యగారిని రిప్లయి ఇమ్మని అడిగారు. దాని మీద మరల పాయింటాఫ్ ఆర్డరు, ఆ తరువాత మరల రూలింగ్, ఇవన్నీ వుండటానికి వీలు లేదు. స్పీకరుగారి రూలింగును మనం శిరసావహించవలసిందే - Ruling is a ruling. Nothing is left in the House. రోశయ్యగారు జవాబు ఇవ్వవలసిందే. అది తప్ప ఇంకేమీ లేదు.

Mr. Deputy Speaker:- I agree with the remarks of Sri Vidyasagar Rao. However, in order to satisfy the Hon'ble Member Sri Subba Reddy I would like to clarify the postion to him. మీరు మెదట రోశయ్యగారికి టూ అవర్స్ లోపల అని ప్రొటెక్షన్ చేశారు. కాబట్టి, ఎంత దూరమయినా ప్రొటెక్షన్ చేయవచ్చు అనే దానికి అర్థం లేదు. టూ అవర్స్ డిస్కషన్ జరిగింది. టూ అవర్స్ ఎక్కువయి, చాలా దూరం వెళ్ళాం. సబ్జెక్టు కూడా థరోగా

కవరయ్యాయి కూడా. If the entire House agrees, I can further protract. But most of the Members are not agreeing to further protracting the matter. The concensus of the House is against protracting the matter further. Therefore, a discussion may have a reply. I, therefore, ask Mr. Rosaiah to reply. In so far as the other aspect of his competency is concerned, he is quite competent to give reply. He is very much the Health Minister. There is no other man competent to give reply on this. He alone is competent.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. యతిరాజారావు:- తమరు ఏమన్నారంటే, ఇటు వైపు నుండి ఇద్దరు మాట్లాడిన తరువాత, రోశయ్యగారు సమాధానము చెబుతారని అన్నారు. అందువల్ల, ఇద్దరిని ఇటువైపు నుండి మాట్లాడనీయండి. అది మీరన్నదే, కావాలంటే రికార్డు చూడండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఇద్దరికి ఇస్తానని ఎక్కడా అనలేదండి. ఒకవేళ మాటల సందర్భములో పొరపాటున దొర్లితే, దాన్ని విత్‌డ్రా చేసుకొంటాను తప్ప అది వ్యాలిడ్ కాదు. నేను క్లియర్‌గా, ఇంటెన్షనల్‌గా, ప్లెయిన్‌గా, నంబర్ ఆఫ్ టైమ్స్ చెప్పానండి. ఇప్పుడు థరోగా డిస్కషన్ అయిపోయింది. No further opportunity to anybody. I have told this number of times. Therefore, there is no point in your futher raising the issue now.

(ఇంటరప్షన్స్)

If you are prepared to hear the reply, please listen to it. Otherwise you adopt your rights. You use your rights available under democratic process. Under Parliamentary Democracy you have got so many rights. You please exercise your rights if you are not willing to hear the reply of Mr. Rosaiah, but do not obstruct the proceedings of the House. That is not your right. In that way you cannot ransack the House. You cannot take the House to ransack.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రాష్ట్ర ప్రజలందరి దృష్టికి ఆకర్షించినటువంటి ఒక సమస్యపైన .....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కోఆపరేట్ చేస్తారా లేదా? You are obstructing the proceedings of the House time and again.

శ్రీ కె. రోశయ్య:- నేను రిపీటెడ్‌గా చెబుతున్నాను. Their intentions are different. They are not prepared for a reply. They have no patience to hear the reply. They want to somehow or other prolong and they want to go like this. This is not fair for them. They have made lot of accusations. After all, in Government we will have to reply them, not in their tone and tenor, but in a humble way we have to reply to all those things.

(Interruptions)

దయచేసి కూర్చోమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మాకు ఒక్కరికి అవకాశం ఇవ్వండి మాట్లాడటానికి. ఇద్దరికి ఇస్తామని అన్నారు. ఒకరికివ్వండి.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారూ, ప్రభుత్వము మీద అసంతృప్తి యున్నా లేక కష్టమున్నా మీకున్న పార్లమెంటరీ రైట్స్‌ను యూజ్ చేసుకోండి తప్ప, ఈ సభ యొక్క ప్రొసీడింగ్స్‌కు మాత్రం అబ్‌స్ట్రక్టు చేయకూడదని మనవిచేస్తున్నాను ప్రొసీడింగ్స్‌కు అంతరాయం కలిగించడం బాగా లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇద్దరికి మాట్లాడటానికి ఇస్తామని అన్నారు. ఒకరికయినా ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ సభలో వారేదో డిక్టేట్ చేసి, మేము ఎంత మందికి ఇమ్మంటే అంత మందికి ఇవ్వాలి, మేము ఎంత సేపు ఇమ్మంటే అంతసేపూ ఇవ్వాలి, ఇంకెవరూ మాట్లాడకూడదు అని అంటే ఇదెక్కడి ఘోరమండి? 5 గంటలలో 2 గంటల

ప్రైవేటులకు టైం తీసుకున్నారు· మరల మేము మాట్లాడాలంటే ఇదే పద్ధతండీ? లోకమంతా చూస్తున్నది· ఒక స్థాయిలో ఈవాళ వాయిదా వేయాలంటారా? మరల మా మనిషి మాట్లాడా లంటారా, ఏం పద్ధతండి?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- పది నిముషాలు మాత్రమే టైం ఇవ్వండి· ఒకరికి మాత్రమే టైం ఇవ్వండి ····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రోశయ్యగారూ మీరు కంటిన్యూ చేయండి·

శ్రీ కె· రోశయ్య:- ప్రజలందరి దృష్టిని ఆకర్షించినటువంటి ఒక ప్రధానమైన సమస్య గురించి ఈ సభలో తమరు రెండు గంటల చర్చకు అనుమతి ఇచ్చారు· రెండు గంటల చర్చ, ఇప్పటివరకు 5 గంటల వరకు మాట్లాడుతున్నాము· సంతోషం· ఎన్నో సలహాలు చెప్పారు· ఓంకార్‌గారు, విద్యాసాగరరావుగారు, నరిశిరెడ్డిగారు ఎన్నో అమూల్యమైన సలహాలు చెప్పిన వారున్నారు· అదే సందర్భములో గౌరవనీయ మిత్రులు కొందరు వారికున్న ఆగ్రహాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎన్ని శాపనార్థాలు వారికి తెలునో, వారి పరిభాషలో వున్నాయో, అన్ని శాపనార్థాలు కూడా పెట్టినటువంటి పెద్ద మనుషులున్నారు······

(Repeated Interruptions)

Mr. Deputy Speaker:- The discussion is deemed to have been replied. The House is adjourned to meet again tomorrow i.e. 23-9-1992 at 8.30 A.M.

(The House then adjourned at 2-18 P.M. till 8-30 A.M. on Wednessday, the 23rd September, 1992.)

## అనుబంధము

### రోగ నిర్ధారణ కేంద్రాలకు పరికరముల సరఫరా

211-

*6593-సర్వశ్రీ ఎన్· చంద్రబాబునాయుడు, జి· ముద్దుకృష్ణమనాయుడు, కె· విద్యాధరరావు, కె· కళావెంకటరావు:- వైద్య ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఉస్మానియా ఆస్పత్రిలో నిర్మింపబడుతున్న రోగనిర్ధారణ కేంద్రానికి అత్యంత ఆధునిక పరికరాలను ఉచితంగా సరఫరా చేయుటకు జపాను ప్రభుత్వం వాగ్దానం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, స్వప్రయోజనపరులైన కొందరు జంటనగరాలలోని ఇతర పెద్ద ఆస్పత్రులతో ఏకమై, వారు యివ్వజూపిన పరికరాలను ఉపయోగించుటకు శిక్షణ పొందిన సిబ్బంది లభ్యముగా లేనందున వాటిని నిరాకరించుటకు ప్రయత్నించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ విషయం ప్రస్తుతం ఏ దశలోనున్నది?

సమాధానం

(అ) అవునండి.

(ఆ) లేదండి.

(ఇ) జపాన్ ప్రభుత్వం సహాయం చేసే పరికరాల కోసం ప్రాజెక్టు నివేదిక వివరాలతో ప్రతిపాదనలను 1991 అక్టోబరులో కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. అయితే, ఈ పథకం జపాన్ ప్రభుత్వపు సహాయ పథకం క్రింద లేనందున ఇందుకు జపాన్ అంగీకరించలేదన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం 1992 జూలైలో తెలియజేసింది. యోగ్యమని భావించు విధంగా సహాయ గ్రాంటుకు గాని లేదా సాంకేతిక సహకారానికిగాని, జపాన్ ప్రభుత్వం రూపొందించిన నమూనా ప్రకారం ప్రాజెక్టు ప్రతిపాదనను మార్పు చేయవచ్చునని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఆ ప్రకారంగా తదుపరి చర్యను తీసుకోవడమవుతున్నది.

ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. పనులు కంట్రాక్టర్లకు అప్పగించుట

212—

*7192—సర్వశ్రీ టి. పురుషోత్తమరావు, పి. శంకరరావు, సి. నర్సిరెడ్డి:— గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) ఖర్చును తగ్గించటానికి రెగ్యులరు వర్కర్లను నియమించకుండా అదనపు జాబ్ వర్కులను కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రతిపాదన ఏదైనా ఎపిఎస్ఆర్టిసి వద్ద వుందా?

(బి) అయితే, కాంట్రాక్టర్లకు అప్పగించదలచిన ప్రతిపాదిత పనుల వివరాలేమిటి?

(సి) కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులకు ప్రస్తుతం చెల్లిస్తున్న మొత్తం ఎంత?

<u>సమాధానం</u>

(ఎ), (బి) కాంట్రాక్టర్లకు అదనపు జాబ్ వర్కులను అప్పగించే ప్రతిపాదనలు ఏవీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వద్ద లేవు. అయితే, సంస్థ వద్ద అవసరమైన మౌలిక సౌకర్యాలు లభ్యంగాలేని చోట్ల, కొన్ని నేడిబేసుడు జాబ్ వర్కులను బయటి ఏజన్సీలకు అప్పగించడం జరుగుతున్నది.–

1. బస్సు బాడీ మరమ్మతులు;

2. డిపోలలో బస్సులలో; బస్సు స్టేషన్లను కడగడం;

3. స్ప్రింగులకు మరమ్మత్తులు;

(సి) బస్సు బాడీ మరమ్మత్తులు, డిపోలలో బస్సులు కడగడం, స్ప్రింగుల మరమ్మత్తు పనులకు సంబంధించి 1991, ఏప్రిల్ నుండి 1992, జూలై వరకు సంస్థ రూ. 56.58 లక్షల మొత్తం చెల్లించింది.

## తీర ప్రాంతాల అభివృద్ధి సంస్థ

213–

*4213–సర్వశ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టి. సీతారాం, టి. పెంచలయ్య, . వివేకానంద, చిక్కాల రామచంద్రరావు, ఎన్. చంద్రబాబునాయుడు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వెయ్యి కిలోమీటర్ల పొడవున ఆంధ్రప్రదేశ్ కోస్తాను అభివృద్ధిపరచుటక్కై రప్రాంతాల అభివృద్ధి సంస్థ బృహత్ప్రణాళికను రూపొందించినదా;

(ఆ) సదరు బృహత్ప్రణాళికలోని ముఖ్యాంశములేవి ;

(ఇ) సదరు బృహత్ప్రణాళికను ఎప్పటికి అమలుచేస్తారు;

(ఈ) కేంద్ర ప్రభుత్వం నుండి, అంతర్జాతీయ సంస్థల నుండి నిధులను రాబట్టే ప్రయత్నాలు జరుగుతున్నవా?

<u>సమాధానం</u>

(అ) అవునండి.

(అ) ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల ఏకీకృత అభివృద్ధికి ఉద్దేశించినట్టి బృహత్ ప్రణాళికలోని ముఖ్యాంశాలు జతపరిచిన వివరణలో పేర్కొన్నట్లుగా వున్నాయి.

(ఇ) బృహత్ ప్రణాళికను 15 సంవత్సరాల కాలంలో అమలుపరచడమవుతుంది.

(ఈ) తీర ప్రాంతాల అభివృద్ధి సంస్థ బృహత్ ప్రణాళికను యధాతథంగా పేర్కొంటూ ఇంతవరకూ ఎట్టి ఏజెన్సీ నుండి సహాయాన్ని కోరలేదు. అయితే, ఈ ప్రణాళికలోని కొన్ని అంశాలను తుఫాను అత్యవసర పునర్నిర్మాణ ప్రాజెక్టులో చేర్చడం జరిగింది. ఈ ప్రాజెక్టును పురస్కరించుకుని ప్రపంచ బ్యాంకు కొంత సహాయాన్ని అంద జేసింది. మిగిలిన ఇతర అంశాలను పేర్కొంటూ అత్యధిక ప్రాధాన్యతప్పై అంతర్జాతీయ సహాయాన్ని గాని, ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గాని కోరే విషయాన్ని పరిశీలించడ మవుతున్నది.

ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల అభివృద్ధి బృహత్ ప్రణాళికలోని అంశాలు:

I మత్స్య పరిశ్రమ:

(I) సముద్ర జలాలలో మత్స్య పరిశ్రమ.

(II) ఉప్పు కయ్యలో్గ చేపల పెంపకం.

II అడవుల పెంపకం:

(I) షెల్టర్ బెల్టు మొక్కల పెంపకంతో సహా అడవుల పెంపకం.

(II) రావి చెట్లులాంటి చెట్లను (మాన్ గ్రోవ్స్‌ను) పెంచడం.

III ఉప్పు అభివృద్ధితో సహా పరిశ్రమలు:

IV పర్యటన:

V నీటి నిర్వహణ:

VI విపత్తులను తగ్గించడం:

VII రవాణా, కమ్యూనికేషన్లు:

(I) రోడ్లు, వంతెనలు.

(II) దేశీయ జలమార్గాలు.

(III) ఓడ రేవులు.

VIII. పరిసరాల సంబంధ ప్రణాళిక రచన:

IX. సంక్షేమం:

(I) త్రాగునీరు.
(II) విద్య.
(III) గృహ నిర్మాణం.
(IV) విద్యుదీకరణ.
(V) ఆరోగ్యం.

### చేపల పెంపకం కోసం భూముల కేటాయింపు

214-

*6291-సర్వశ్రీ టి. బాల్‌రెడ్డి, వి. జయపాల్, సిహెచ్. విద్యాసాగరరావు, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, టి. రాజేశ్వరరావు.- మత్స్యగారముల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) రాష్ట్రంలో చేపల పెంపకమును అభివృద్ధిపరచుటక్కై భూమిని కేటాయించుటకు ఏదైనా పథకముకలదా;

(ఆ) అయినచో, భూమిని సహకార సంఘాలకు మాత్రమే కేటాయించెదరా లేక టెక్నోక్రాట్లయిన వ్యక్తులకు కూడానా;

(ఇ) ఎస్.సి., ఎస్.టి. వర్గాలకు ఏవైనా రాయితీలను కల్పించినారా;

(ఈ) రాష్ట్రంలో ఫిషరీస్ కళాశాలను ప్రారంభించు ప్రతిపాదన ఏదైనా వున్నదా?

### సమాధానము

(అ) అవునండి.

(ఆ) భూమి కేటాయింపును ఈ క్రింది మూడు వర్గాలకు చేయడమవుతుంది

| | | |
|---|---|---|
| (1) మత్స్యకారుల సహకార సంఘాలు | - | 60 శాతం. |
| (2) టెక్నోక్రాట్లు | - | 20 శాతం. |
| (3) వ్యాగతిశీల బొల్యాపాక పారిశ్రామిక వేత్తలు | - | 20 శాతం. |

(ఇ) లేదండి.

(ఈ) అవునండి. నెల్లూరు జిల్లా, ఈపూరులో మత్స్య పరిశ్రమ కళాశాల కోసం 1-8-1991 తేదీన శంకుస్థాపన చేయడమయింది.

## మార్కెట్ యార్డులకు వెలుపల వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం

215-

*7389-శ్రీ చిక్కాల రామచంద్రరావు:- మార్కెటింగు శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మార్కెట్ యార్డులకు సరైన రోడ్డు సౌకర్యములు లేనందువల్ల మార్కెట్ యార్డుల పరిధిలోని పెక్కు గ్రామాలలోని రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ప్రయివేటు వ్యాపారులకు విక్రయిస్తున్నందున ప్రభుత్వ ఖజానాకు అనేక కోట్ల రూపాయల రాబడి నష్టం కలుగుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) మార్కెట్ రుసుములతో గ్రామాలకు లింకు రోడ్లను వేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

సమాధానం

(అ) కాదండి.

(ఆ) అవునండి మార్కెటు యార్డులకు లింకు రోడ్లను నిర్మించేందుకు వీలుగా మార్కెటు సంఘాలు తమ నిధుల నుండి 20 శాతాన్ని ప్రత్యేకించడానికి ప్రభుత్వం వాటికి అనుమతినివ్వడం జరిగింది. సదరు ఉత్తరువులు ఆహార, వ్యవసాయ శాఖ, 27-2-1992 తేదీ, ఎం.ఎస్.నెం. 311 జి.ఓ.లో జారీ అయ్యాయి.

## జంటనగరాలలో మూడవ జనరల్ ఆస్పత్రి

216-

*6385-సర్వశ్రీ ఎం. ఓంకార్, టి. బాల్‌రెడ్డి, సిహెచ్ విద్యాసాగరరావు:- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జంటనగరాలలో మూడవ జనరల్ ఆస్పత్రి కోసం వివిధ వర్గాల ప్రజలు ఆందోళన చేయుచున్న విషయం ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) ఎర్రగడ్డ వద్ద గల ఆం. ప్ర. ఛాతీ వ్యాధుల ఆస్పత్రిని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిగా మార్పు ప్రతిపాదన 1988 నుండి ప్రభుత్వ తీవ్ర పరిశీలనలోనున్నదను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ విషయం ఏ దశలో నున్నది?

సమాధానం

(అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) ఆంధ్రప్రదేశ్ ఛాతి వ్యాధుల ఆసుపత్రిని జనరలు ఆసుపత్రిగా మార్పు చేయటానికి సంబంధించిన అన్ని విషయాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయటానికిగాను 26-6-92 తేదీ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ జి.ఓ.ఆర్.టి. నెం. 1002 లో నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలరు డా. డి. భాస్కరరెడ్డి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఆ సంఘం నివేదిక అందవలసి వుంది.

గ్రామీణప్రాంతాలలో వైద్య సదుపాయాలు

217—

*7240—సర్వశ్రీ జి. ముకుందరెడ్డి, జి. రత్నాకరరావు, సి నర్సిరెడ్డి:— వైద్య, ఆరోగ్య శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని గ్రామీణప్రాంతాలకు ఆరోగ్య, వైద్య సేవలు అందుటలేదను విషయం, డాక్టర్లు, ప్రత్యేకించి మహిళా డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలలో పోస్టింగులను అంగీకరించుటకు యిష్టపడుటలేదను విషయం వాస్తవమేనా;

(ఆ) వైద్య కళాశాలలో ప్రవేశమునకు, పి.జి. తరగతులలో ప్రవేశమునకు, పట్టా ప్రదానము చేయుటకు ముందు వారు కనీసం 5 సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాలలో పనిచేయాలనే ముందు షరతును విధించుటకు ప్రభుత్వం పరిశీలన చేస్తుందా,

(ఇ) లేనిచో, గ్రామీణ వైద్య అవసరాల పట్ల ఈ ఉదాసీనతను ప్రభుత్వం ఏ విధంగా అరికట్టనున్నది?

సమాధానం

(అ) కాదండీ.

(అ), (ఇ) ప్రస్తుతం ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదు.

హోంగార్డుల దినసరివేతనాల పెంపుదల

218—

*7323—సర్వశ్రీ వి. జయపాల్, సిహెచ్ విద్యాసాగరరావు, ఎ. నరేంద్ర, టి. బాల్‌రెడ్డి, టి. రాజేశ్వరరావు:— హోం శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హోంగార్డుల దినసరివేతనాన్ని రూ. 35/—లకు పెంచుటకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఎప్పుడు జారీచేశారు;

(ఇ) కానిస్టేబుల్స్ విషయంలోవలె సంవత్సరానికొకసారి హోంగార్డులకు ప్రభుత్వం యూనిఫారాలను సరఫరాచేస్తున్నదా?

సమాధానం

(అ) కాదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) రెండు సంవత్సరాలకు ఒకసారి హోంగార్డులకు రెండు జతల కాటన్ యూనిఫారం దుస్తులు సరఫరా చేయడమవుతున్నది.

రాజహంస బస్సు సర్వీసు

219—

*7194—సర్వశ్రీ పి. శంకరరావు, టి. పురుషోత్తమరావు, సి. నర్సిరెడ్డి, టి. నాగిరెడ్డి:— రవాణా శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎ.పి.యస్.ఆర్.టి.సి. వారు హైదరాబాదు, సికందరాబాదు జంట నగరాలలో 'రాజహంస సర్వీసు' ను ప్రవేశపెట్టినారా;

(ఆ) సదరు సర్వీసులో ఛార్జి చేసే రేట్లు చాలా విపరీతంగానున్న విషయం, అవి మామూలు బస్సులకంటే చాలా తక్కువ వేగంతో, చాలా కొద్ది మంది ప్రయాణీకులతో నడుస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) ఢిల్లీ రవాణా సర్వీసు మాదిరిగా, గమ్యస్థానం నుండి గమ్యస్థానానికి రూ. 3/- ల ఒకే రేటును ఛార్జీచేస్తూ ఆర్.టి.సి. సదరు సర్వీసును నడిపెదరా?

సమాధానం

(అ) అవునండీ.

(ఆ) కాదండీ. రాజహంస సర్వీసులలో వసూలు చేస్తున్న ఛార్జీలు చాలా సబబుగా ఉన్నాయి. ఈ సర్వీసులలో నడుపుతున్న బస్సులు అతి తక్కువ వేగంతో నడుస్తున్నాయన్న మాట వాస్తవం కాదు. ప్రయాణీకుల సంఖ్య కూడా క్రమేణా పెరుగు తున్నది.

(ఇ) లేదండి. ఢిల్లీ రవాణా సంస్థ "గ్రీన్ లైన్ సర్వీసులు" అనే సర్వీసులను నడుపుతున్నది. అందులో పెద్దలకు, పిల్లలకు కూడా తలా ఒక్కింటికి రూ 4/- ల ప్లాటు రేటు వంతున ఛార్జీలు వసూలు చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ప్రయాణ దూరాలను బట్టి వేరు వేరు రేట్లను వసూలు చేస్తున్నది.

రైతుల కొరకు నూతన పరపతి విధానము

220-

*5674-సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు, డి. శివరామరాజు, టి పంచలయ్య, ఎమ్. ఓంకార్, చిక్కాల రామచంద్రరావు, జి. నాగిరెడ్డి:- సహకార శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రములోనే రైతులకొరకు నూతన పరపతి విధానమును ప్రవేశ పెట్టుటకు రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించిన విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ నూతన విధానం వివరములెవ్వి?

సమాధానం

(అ) కాదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

220-ఎ

*7459-ఐ-సర్వశ్రీ ఎం. మహీధరరెడ్డి, కె.పి. కొండారెడ్డి, గోడె వెంకటరెడ్డి, జి. ముకుందరెడ్డి:- గౌరవనీయులైన సహకార శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) ఒంగోలు సూపర్ బజార్ మేనేజిమెంటు పదవీకాలం ఒక సంవత్సరం క్రితమే ముగిసినప్పటికీ కోర్టు ఉత్తరువును పురస్కరించుకొని అదే బోర్డు కొనసాగుతున్న సంగతి నిజమేనా?

(బి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

(సి) ఆ సంఘానికి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు?

(డి) కళ్యాణి ఫాస్టు ఫుడ్సుకు భూమి కౌలుకు ఇచ్చే విషయానికి సంబంధించి ప్రకాశం జిల్లా కలెక్టరు ఏద్కైనా నోటీసు జారీ చేశారా?

<u>సమాధానం</u>

(అ) అవునండీ.

(ఆ), (ఇ) ఒంగోలులోని ఒంగోలు సహకార కేంద్ర స్టోర్సు లిమిటెడుకు తేదీ 16–7–91న ఎన్నికలు జరపాలని నిర్ణయిస్తూ సహకార శాఖ కమీషనరు, సహకార సంఘాల రిజిష్ట్రారు ఉత్తరువులు జారీ చేశారు శాసనసభ్యులు శ్రీ కె.వి. కొండారెడ్డిగారు తదితరులు సమర్పించిన విజ్ఞాపనప్తై, సంఘం సభ్యులు తమ వోటు హక్కును విని యోగించుకోవటానికి, అదే విధంగా ఎన్నికలలో పోటీ చేయటానికి వీలుగా ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాలకు, పాల సంఘాలకు ఎన్నికలు నిర్వహించేంత వరకు సదరు సూపరు బజారుకు ఎన్నికలు వాయిదా వేస్తూ 2–7–91 తేదీన ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. ఈ ఉత్తరువులను పురస్కరించుకొని ఎన్నికల అధికారి ఎన్నికలను నిలిపివేసారు. ఈ దశలో, ప్రస్తుతం వున్న మేనేజింగు కమిటీని పెర్సన్స్–ఇన్–ఛార్జిగా నియమించి, తదుపరి ఉత్తరువులు జారీ అయ్యేవరకు కొనసాగించవలసిందని 11–7–91న హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తరువులో ఆదేశించింది. ఈ తాత్కాలిక ఉత్తరువులను తొలగించటానికి చర్య తీసుకోవలసిందిగా సహకార శాఖకు చెందిన ప్రభుత్వ ప్లీడరును కోరడం జరిగింది. హైకోర్టు స్టే ఉత్తరువులను తొలగించిన తరువాత ఎన్నికలు నిర్వహించటం జరుగుతుంది.

(డి) అవునండీ. కళ్యాణి ఫాస్టు ఫుడ్సుకు సబ్–లీజుకు ఇచ్చిన భూభాగంలో వున్న అనధీకృత నిర్మాణాన్ని తొలగించటానికి చర్యలు తీసుకోవలసిందిగా ఒంగోలు సూపర్ బజారు మేనేజింగు డైరెక్టరుకు 5–5–92న ఒంగోలు జాయింటు కలెక్టరు నోటీసు జారీ చేశారు.